# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

మంగళవారము, జూన్ 22, 2004

12 వ శా. స. I (II) స. వాల్యూం -- III సంబరు -- 2

శక సంవత్సరము - 1926, ఆషాఢం - 1

## TUESDAY, THE 22nd JUNE, 2004

**12 L.A. I (II) S. VOL-- III No. - 2**

1 - Ashada , 1926 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్  శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ సి. నర్సిరెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. జి. కుతూహలమ్మ<br>శ్రీ డి. శ్రీధర్ బాబు<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ  కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీమతి  వి. జయకుమారి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ  పి. వెంకటరామారావు<br>శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి<br>శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ  డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ డి. నర్సింహులు |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)

( మొదటి సమావేశం కాలంలోని రెండవ సమావేశపు రెండవ రోజు )

మంగళవారము, జూన్ **22, 2004**

సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

**22-6-2004**

## విషయ సూచిక

1. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు
2. జీరో అవర్
3. సభా సమక్షంలో ఉంచిన పత్రములు
4. ప్రభుత్వ బిల్లులు
    1. 2004, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసులకు నియామకముల క్రమబద్ధీకరణ మరియు సిబ్బంది తీరును, వేతన స్వరూపమును హేతుబద్ధముచేయు (సవరణ) బిల్లు

       (ఎల్.ఎ.బిల్లు నెం.4 )
    2. సైబరాబాదు పోలీసు బిల్లు, 2004 – చర్చ
5. వ్యవసాయ శాఖామంత్రి స్టేట్‌మెంట్

-----------

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు–వ్రాతపూర్వక సమాధానములు

### శేర్లింగంపల్లి మండలంలోని చెరువుల దురాక్రమణ

ప్రశ్న నెం. 1 (104)

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి  (మలక్‌పేట) – గౌరవనీయులైన రెవిన్యూ శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలియజేయండిః

ఎ. కొంతమంది అసాంఘిక శక్తులు సంబంధిత అధికారులతో కుమ్మక్కై, శేరిలింగంపల్లిలోని సరస్సులను ఆక్రమించిన విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా ?

బి. అయితే ఒక్కొక్క సరస్సు క్రింద ఆక్రమించిన భూమి విస్తీర్ణం ఎంత, ఈ భూములను తిరిగి తీసుకోవడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి ?

సి. బాధ్యులైన వ్యక్తులపై ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి ?

**రెవిన్యూ, సహాయ మరియు పునరావాస శాఖా మంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు)ః**

ఎ. అవునండీ.  రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలంలోని చందానగర్, మియాపూర్ గ్రామాలలోని కొన్ని చెరువు గర్భ భూములను బలహీన వర్గాలకు చెందినవారు ఇండ్లు నిర్మించుకోవడం ద్వారా హఫీజ్‌పేట గ్రామంలో స్థానిక నాయకుల తోడ్పాటుతో స్థానిక ప్రజలు రోడ్డు వేయడం ద్వారా ఆక్రమించుకున్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది.

| వరుస సంఖ్య గ్రామం పేరు 1 | సర్వే నెం. 2. | వర్గీకరణ 3. | విస్తీర్ణం ఎకరాలు 4. | సరస్సు/చెరువు కుంట పేరు 5. | ఆక్రమణల సంఖ్య 6. |
|---|---|---|---|---|---|
| 1. చందానగర్ | సర్వే నెంబరు ః సర్వే నెం.36 శిఖం సర్కారీ | | 9.36 | వేముకుంట | 275 |
| 2. మియాపూర్ | స.నెం.102, | | 10.07 | మాసానికుంట | 337 |

శిఖం సర్కారీ

3. మియాపూర్ 99,శిఖంసర్కారీ 2.02 కుమారికుంట 183

4. మియాపూర్ 96,శిఖంసర్కారీ 3.15 వడ్లబోయినికుంట 119

5. మియాపూర్ 70,శిఖంసర్కారీ 8.00 పటేల్ చెరువు 110

6. హాఫీజ్‌పేట 48 18.32 కైదమ్మకుంట -- స్థానిక నాయకుల తోడ్పాటుతో చెరువు గర్భ భూమిలో స్థానిక ప్రజలు అక్రమంగా రోడ్డు వేసారు.

-----------------------------------------------------------------------------------------------------

హాఫీజ్‌పేట గ్రామంలో స్థానిక ప్రజలు అక్రమంగా వేసిన రోడ్డును 19-6-01, 22-6-01, 16-11-2002, 18-11-2002 తేదీన తొలగించడమైంది.

సి. ఎ.పి.టి.ఎ. సాగునీటి చట్టంలోని 49, 5 విభాగాల క్రింద ఈ క్రింది ఉద్యోగులపై చర్యను ప్రారంభించడం జరిగింది.

సర్వశ్రీ :

1. సత్యనారాయణ యాదవ్, కౌన్సిలర్
2. సయ్యద్ షర్ఫుద్దీన్, కోఆప్టెడ్ సభ్యుడు
3. ఎం.ఎ.గౌస్, స్థానిక మైనారిటీల అధ్యక్షుడు
4. శ్రీమతి కాంతి ప్రమీల, కౌన్సిలర్

అంతేకాకుండా రోడ్డు వేసినందుకు, మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ నిర్వహిస్తున్న అధికారిక విధులకు విఘాతం కలిగించినందుకు మియాపూర్ పోలీసు స్టేషనులో (లింగంపల్లి) నేరం నెం.186/02 గా శ్రీ భిక్షంరెడ్డి, ఇతరులపై పోలీసు కేసును కూడా నమోదు చేయడం జరిగింది.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన సమాధానానికి సంబంధించి బలహీన వర్గాలకు ఇస్తే మాకు అభ్యంతరం లేదు. కాని కుంట శిఖాలలో ఇండ్ల నిర్మాణాలు కాని లేకపోతే ఇంకా ఏదైనా కట్టడాలు కాని రావడానికి వీలు లేదని నిబంధనలు చెబుతున్నాయి. దానికి వ్యతిరేకంగా అక్కడ కొంతమంది పైరవీకారులు, అదేవిధంగా అక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న కొంతమంది వ్యక్తులు పూర్తిగా ఆ కుంటను బండరాళ్లతో పూడ్చివేసి, దానిని రోజురోజుకూ కబ్జా చేస్తున్న పరిస్థితి ఇప్పటికీ వుంది. అక్కడ వున్న పరిస్థితిని చూస్తే, బలహీన వర్గాల గృహాలు లేవు. 1, 2 కాంపౌండ్ వాల్స్ కట్టుకున్నారేమో కాని, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్లాట్స్ చేసి అమ్ముకున్న పరిస్థితి అక్కడుంది.

అవసరమైతే రంగారెడ్డి జిల్లాలో, హైదరాబాదు సరౌండింగ్స్‌లో కుంటలు, చెరువులు ఎన్ని వున్నాయి, ఎన్ని కబ్జాకు గురయ్యాయి, ఆ విధంగా కబ్జాచేసిన వారిపై ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంది, చర్యలు తీసుకుంటే ఎన్నిటిని రక్షించగలిగారు అనే వివరాలు డిటెయిల్డ్‌గా ఇవ్వాలి. రంగారెడ్డి జిల్లాలో, హైదరాబాదు సరౌండింగ్స్‌లో దాదాపుగా వందలాది ఎకరాల మేరకు కుంటలు, చెరువుల పేరుతో, కుంట శిఖాల పేరుతో అన్యాక్రాంతం అవడం జరిగింది. రంగారెడ్డి జిల్లాలో, హైదరాబాదు సరౌండింగ్స్‌లో పురపాలక సంఘాల పరిధిలో వున్న హైటెక్ సిటీకి ఆనుకుని ఈ చెరువులు, కుంటలు వున్నాయి. హైదరాబాదు నగరంలో, హైటెక్ సిటీకి ఆనుకుని వున్న ప్రాంతాలలోనే కబ్జాకు గురైతే దాని గురించి ప్రభుత్వం ఇంతవరకూ ఏ చర్యా తీసుకోకపోవడం చాలా అన్యాయం. రంగారెడ్డి జిల్లాలో వున్న చెరువులు, కుంటలు ఎన్ని కబ్జాకు గురయ్యాయి, ఎన్నిటిపై

ఇప్పటివరకూ చర్య తీసుకున్నారు, చర్య తీసుకోకపోతే భవిష్యత్తులో వాటిని ఏమి చేయబోతున్నారనే వివరాలను క్లియర్‌గా మంత్రిగారు చెప్పాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె.అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం): అధ్యక్షా, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఎప్పుడూ జరగని విధంగా గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో వున్న చెరువులన్నిటికీ భారీ స్థాయిలో డబ్బులు వెచ్చించి ఆక్రమణలను తొలగించి చాలా చక్కగా కార్యక్రమాలు చేయడం జరిగింది, అది అందరికీ తెలుసు. నేను మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను, అటువంటి చెరువులు, కుంటలు మళ్లీ ఆక్రమణలకు గురయ్యే అవకాశం కనపడుతోంది కాబట్టి, మనం రోజూ ఇరిగేషన్ గురించి ఇక్కడ మాట్లాడుతున్నాము కాబట్టి మళ్లీ ఆక్రమణలు జరగకుండా ఒక కఠినమైన చట్టాన్ని తీసుకొచ్చే అవకాశం వుందా అని అడుగుతున్నాను. అదే విధంగా ఇంకా ఏమైనా చెరువులు, కుంటలు ఆక్రమణలకు గురై వుంటే వాటిని వెకేట్ చేయించే ఆలోచన ప్రభుత్వం దగ్గర వుందా అని అడుగుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రెకల్): అధ్యక్షా, నేను తమరి ద్వారా మంత్రిగారిని కోరేది, ఇప్పటికే జంటనగరాల సరౌండింగ్స్‌లో వుండే కుంటలను సంఘ వ్యతిరేక శక్తులు, రాజకీయ ప్రాబల్యంతో ఆక్రమించుకున్నట్లుగా పత్రికలలో వచ్చింది. ప్రత్యేకంగా కుంటలకు సంబంధించి నేను స్వయంగా మంత్రిగారికి అప్పుడు ఫిర్యాదు చేసాను. వాటికి సంబంధించిన కేసులు పెండింగ్‌లో వున్నాయి. ఇది ఇంపార్టెంట్ సబ్జెక్ట్ కాబట్టి ప్రజలకు సంబంధించిన ఆస్థిని కొంతమంది కొల్లకొట్టుకుపోయి లీగలైజ్ చేసుకుంటున్నారు కాబట్టి ఎక్కడెక్కడ కుంటలు ఆక్రమణ చేయడం జరిగిందో ఒకసారి విచారించండి. ఆ విధంగా ఆక్రమణలు చేసిన వారు ఏ రాజకీయాలతో సంబంధం లేనివారు కానే కాదు. కాబట్టి దాని మీద ఖచ్చితమైన విచారణ జరిపించి తగిన విధంగా రక్షణ కల్పించకపోతే అవి వుండనే వుండవు. ఈ విషయంలో సుప్రీం కోర్టు ఒక డైరక్షన్ ఇచ్చింది. కుంటలు, చెరువులను ఇతర అవసరాలకు వాడనే కూడదని చెప్పింది. కాబట్టి ఈ విషయంలో పెండింగ్‌లో వున్న దరఖాస్తులను తీసి వాటిని ఇమ్మీడియట్‌గా పరిష్కరిస్తారా లేదా, ఎన్ని రోజులలో పరిష్కరిస్తారో చెప్పండి.

శ్రీ చాడా వెంకటరెడ్డి (ఇందుర్తి): అధ్యక్షా, చెరువులు, కుంటలకు సంబంధించి, చాలా అన్యాక్రాంతం జరుగుతోంది. పట్టణాలలో సహజంగా ఒక గజం భూమి రేటు వేల రూపాయల్లో వుంటుంది కాబట్టి అక్కడ ఇది ఎక్కువగా జరుగుతోంది. జిల్లాలలో కూడా పట్టణ ప్రాంతాలను ఆనుకుని వున్న గ్రామాలలో కూడా ఈ విధంగానే వుంది. ఉదాహరణకు కరీంనగర్ జిల్లా కేంద్రం ప్రక్కన వున్న బొమ్మకల్ గ్రామంలో 3 ఎకరాల కుంట భూమి మొత్తం ఆక్రమణ అయిపోయింది. అది చట్టబద్ధంగా లేదు. బలం వున్న వారు స్వాధీనం చేసుకున్నారు. వాస్తవంగా పేదలకు అందవలసినవి వారికి అందడం లేదు. ఇటువంటి వాటిపైన సమగ్రంగా జిల్లా స్థాయిలో సర్వే చేసి రికార్డు ప్రకారంగా అక్కడ ఏముందనేది పరిశీలించి చర్య తీసుకుంటే సరిపోతుంది. మనకు ఇరిగేషన్‌కు ఈ చెరువులు, కుంటలు చాలా ముఖ్యమైనవి. అవి ఆక్రమించబడితే మనకు ఉపయోగం వుండదు. వాటిపైన ఏమి చర్యలు తీసుకుంటున్నారో తెలియజేయాలని కోరుతున్నాను.

డా. జి.విజయరామారావు : స్పీకర్ సర్, మంత్రిగారి జవాబులో చెరువులు, ప్రభుత్వ శిఖం భూములు ఆక్రమణలకు గురయ్యాయని చెబుతున్నారు. ముఖ్యంగా బలహీన వర్గాలకు సంబంధించిన వ్యక్తులు ఆక్రమణ చేసారని అంటున్నారు. వారు బలహీన వర్గాలకు సంబంధించిన వారు కాదు. వారు భూమి లేని, ఇళ్లు లేని నిరుపేద వర్గాలకు సంబంధించిన వారు కానే కాదు. వారు ఖచ్చితంగా బడా భూస్వామి వర్గాల వారు.

ఉ.8.40

ఈ భూ ఆక్రమణదారులు నగరంలో, నగరం చుట్టుప్రక్కల ఉన్న ప్రభుత్వ భూములన్నీ ఆక్రమణ చేసి వ్యాపారాలు చేస్తూ కోట్లాది రూపాయలు సంపాదిస్తున్నారు. హైదరాబాదు, సికిందరాబాదు జంట నగరాలలో చాలా మంది ఇళ్లు లేని నిరుపేదలు ఉన్నారు. చాలా మంది కూలి చేసుకునే రోజువారీ పని వారు ఉన్నారు. ఆటోరిక్షా నడిపేవారున్నారు. సంవత్సరాల తరబడి ఇళ్ల స్థలాలు కావాలని ప్రభుత్వ అధికారుల చట్టూ, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరుగుతూ ఉన్నారు. శేర్‌లింగంపల్లి మున్సిపాలిటీనే కాకుండా హైదరాబాదు చుట్టుప్రక్కలా ఉన్న ప్రభుత్వ భూములన్నీ ఎవరికో ధారాదత్తం చేయకుండా ఉన్నవారికి ఇవ్వకుండా భూమి లేని వారికి కూలిపని చేసుకుని ఉంటున్న వారికి ఇచ్చేందుకుగాను ప్రభుత్వం ఆలోచిస్తుందా, లేదా?

శ్రీ జి. కిషన్‌రెడ్డి(హిమాయత్‌నగర్)ః చెరువుల ఆక్రమణ గ్రామాలలో జరగడం లేదు. హైదరాబాదు నడిబొడ్డున ఉన్న బతకమ్మ కుంటలో జరిగింది. అక్కడ అనేక వందల సంవత్సరాల క్రిందట తెలంగాణా ప్రజలు ఉంటున్నారు. వారిని ప్రొటెక్ట్ చేయవలసిన అవసరం ఉంది. 1975 నుండి మన ప్రభుత్వం పోరాటం చేసి సుప్రీం కోర్టు వరకూ వెళ్లి దానిని రక్షించుకోవడం జరిగింది. గత రెండు నెలలుగా షుమారు 7 ఎకరాలలో రు.20 కోట్ల విలువయిన భూమిని ఇటీవల కోర్టు స్టేటస్‌కో మెయిన్‌టైన్ చేయమంటే అక్రమంగా భూఆక్రమణదారులు ఎన్.ఈ.సి ఉన్నప్పటికీ ప్రభుత్వానికి సరెండర్ చేసిన భూమిని ...

**MR. SPEAKER:** Is it part of Serilingampally Mandal?

శ్రీ జి. కిషన్‌రెడ్డిః హైదరాబాద్‌కి సంబంధించింది. ఈచెరువుకి సంబంధించి రు.20 కోట్ల విలువయిన భూమికి ఫెన్సింగ్ వేయించుకొని ఆక్రమించుకున్నారు. నిన్నటిరోజున గౌరవ ముఖ్యమంత్రికి వివరాలు ఇచ్చాను. ఈ భూమిని రక్షించవలసిన అవసరం ఉంది. ఫెన్సింగ్ వేసి మొత్తం చెరువును సమానంగా మట్టితో కప్పారు. ఈనాడు హైదరాబాద్‌లో వాటర్‌షెడ్ క్రింద వాటర్ రీఛార్జింగ్ కోసం ప్రయత్నం చేస్తున్న పరిస్థితిలోఉన్నటువంటి చెరువును ఇలా ఆక్రమించుకోవడం అన్యాయం. ఏ రకంగా దీనిని రక్షిస్తారు, ఎన్ని రోజులలో దోషులను శిక్షిస్తారనేది క్లియర్‌గా సభ దృష్టికి తీసుకువస్తారా?

శ్రీ జె. రత్నాకరరావు(బుగ్గారం)ః ఇది గుంటలు, చెరువులకు సంబంధించిన విషయం. ప్రభుత్వం చిత్తశుద్ధితో ఈ కార్యక్రమం తీసుకొన్న మాట వాస్తవం. పరిస్థితి ఏమిటంటే, సాధారణంగా గుంటలు, చెరువులు ఎక్కడెక్కడ గ్రామాలలో, పట్టణాలలో ఉన్నాయో అనేది. చెరువులలో, గుంటలలో, బావులలో నీరు ఉంటుంది. ఆ ఉద్దేశ్యంతో ఇది లాభపడింది. అలా కాకుండా, ఈ రోజు శిఖం క్రింద ఉన్న భూమి వేరే అమ్ముకున్నారు. శిఖం అవసరం లేని పరిస్థితి ఉంది కాబట్టి ప్రభుత్వపరంగా ఆలోచిస్తేతప్ప వేరే మార్గం లేదు. ఈ ఆక్రమణలు కొనసాగుతాయి. హైదరాబాదు నగరంలో బీదవారిని అక్కడికి తీసుకువెళ్లి అక్కడ గుడిసెలు వేయించి కొద్ది రోజుల తరువాత ఖాళీ చేయించి ఆ స్థలాన్ని అమ్ముకుంటున్నారు, అటువంటి కార్యక్రమం జరుగుతోంది. వాస్తవంగా బీదవారు ఉండి, అటువంటి భూమిని ఎవరికీ అమ్మకుండా ఉంటే దానిని ప్రభుత్వం పరిశీలించాలి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్(మేడ్చల్)ః ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో ఈ శిఖం పట్టాలు ఉండడంతోచాలా మంది వాటిని పట్టాలుఅనే ఉద్దేశ్యంతో కొన్ని ట్రాన్‌జాక్షన్స్ జరుగుతున్నాయి. శేర్‌లింగంపల్లి సరౌండింగ్ ప్రాంతాల్లో అదే విధంగా పట్టణంలో చాలా చోట్ల కొన్ని ప్రాంతాలలో ఈ శిఖం పట్టాలు ఉండడంతో మాదీ పట్టాల్యాండ్, మేము అమ్ముకుంటామనీ, తెలియని వారు ఇది పట్టాకదా, రికార్డులలో చూపుతున్నారు కాబట్టి పట్టాగా కొంటున్నారు. దాని కోసం మేమొక చట్టాన్ని తయారుచేసాము. అది రెవెన్యూ మినిస్ట్రీలో ఉంది. మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా చూస్తే, అప్పట్లో ఇదే సభలో నేనే ప్రవేశపెట్టాను. అప్పుడు మొత్తం రాష్ట్రంలో కొంత మంది పేదవారు శిఖంలో ఉంటున్నారు, ఇబ్బంది పడతారన్నందుకు ప్రవేశ పెట్టడం జరిగింది. కనీసం పట్టణ ప్రాంతాలలో దీనిని లిమిట్ చేసి ప్రొటెక్షన్ ఆఫ్ ట్యాంక్ బెడ్ ల్యాండ్ యాక్ట్‌ని త్వరలో చేస్తే, దీనిని కొంతవరకూ పరిష్కారం చేయవచ్చునని తమ

ద్వారా మంత్రిగారికి తెలియచేస్తున్నాను. దానికి సంబంధించి వారి మినిస్ట్రీలో ఉంది. దయచేసి దానిని చూడమనండి. ఎంత త్వరగా చేస్తే అంత నష్టాన్నయినా ఆపవచ్చునని తెలియచేస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః హైదరాబాదు, విశాఖపట్నం ముఖ్యంగా అర్బన్ ప్రాంతాల్లో చుట్టూ ఉన్న చెరువుల క్రింద కబ్జా జరిగిన ప్రయత్నం ముమ్మరం అయిన సంధర్భాలు అందరమూ గమనించాము. గతంలో ఈ విషయాలు ఈ సభలోకూడా చర్చకు వచ్చాయి. రంగారెడ్డిగారు అడిగిన ప్రశ్న షేర్‌లింగంపల్లికి సంబంధించి నిర్మాణాలు ఉంటే తీసివేస్తారా, చేస్తున్నారాఅని అడిగారు. అటువంటి నిర్మాణాలు ఏమయినా ఉంటే తప్పకుండా నా నోటీస్‌కి తీసుకురమ్మనమనండి , వాటన్నింటిని తొలగించే ప్రయత్నం జరుగుతుంది. ఎక్కడ, ఎవరు అన్‌ఆథరైజ్డ్ కన్‌స్ట్రక్షన్ జరిపినా దానికి ప్రభుత్వం అనుమతించదు. ముఖ్యంగా ఆయకట్టు ఉన్న చెరువులు ఇతరత్రా ఆక్రమణకి ఉన్న భూములు తొలగించే ప్రయత్నం జరుగుతుంది. కొన్ని ట్యాంక్ బెడ్‌లోఇప్పటికీ బలహీనవర్గాలవారు కొన్ని సంవత్సరాల తరబడి ఆక్యుపై చేసి ఉంటున్నారు. అటువంటి విషయాలను పూర్తిగా పరిశీలించడం జరుగుతుంది. ఏ మేరకు సాధ్యమవుతుందో చూసి తొలగించేవి ఉంటే తొలగించి, బలహీనవర్గాలవారికి ఇచ్చే నిర్గయాలు తీసుకుంటే , ఆ నిర్ణయాలు తెలియచేస్తాము. పట్టణానికి సంబంధించి శిఖం పట్టాకి సంబంధించి చట్టం తెచ్చారు. అది పరిశీలించడం జరిగింది. రక్షించడానికి అవసరమయిన చర్యలన్నీ ప్రభుత్వం తీసుకుంటుంది. ఏ ప్రభుత్వ భూమినికానీ, ఏ ట్యాంక్ బెడ్‌ని కానీ ఏవరూ ఆక్రమించుకోకుండా ఉండేందుకు సమగ్రంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ పట్టణానికి చుట్టుప్రక్కల ఉన్న భూములను చూడడానికి రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ ఒక టాస్క్‌ఫోర్స్‌ని లీడ్ చేసుకొని ప్రొటెక్ట్ చేసే కార్యక్రమం జరుగుతోంది. ఇంకా సమర్ధవంతంగా నిర్వహించాలని వారికి ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డిః మంత్రిగారు చెప్పిన దానిలో రేపు జరగబోయేది చేస్తామన్నారు, ఫరవాలేదు, కానీ ఇందులో అంతా పెద్ద పెద్ద శక్తులు, వ్యక్తులు ఉన్నారు. పోలీసు అధికారులు ఉన్నారు. హైదరాబాద్ నగరానికి ఆనుకొని ఉన్న దానిని ఇంత ఈజీగా తీసివేయడం కరెక్ట్ కాదు. గతంలో జరిగింది ఇప్పుడు జరిగింది కాదు. దానిని పూర్తిగా దర్యాప్తు చేసి వారి మీద ఏమి చర్య గైకొంటారోచెప్పవలసిన అవసరం ఉంది. మూడు, నాలుగు సంవత్సరాల క్రితం జరిగిన ఈ ఆక్రమణలోని విషయాలు ఇవి. ఈ రోజు జరిగింది కాదు. రేపు జరగబోయేది బాగానే ఉంది. అసలు జరిగిన దాని గురించి బలహీన వర్గాల పేరుతో బడా వ్యక్తులు చేసారు, దాని మాటేమిటి?

శ్రీ ధర్మాన ప్రసాదరావుః స్పెసిఫిక్‌గా నాకు వ్రాసి ఇవ్వమనండి, తప్పకుండా తొలగించే ప్రయత్నం చట్టప్రకారంగా చేయించడం జరుగుతుంది.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డిః స్పెసిఫిక్‌గానే ఉంది.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః ఒక కన్‌స్ట్రక్షన్స్ జరిగిందనే విషయం నా దృష్టికి తీసుకువచ్చారు. ఏ సర్వే నెంబరు, ఎవరు, ఎక్కడ అనేది స్పెసిఫిక్‌గా వ్రాసి ఇవ్వమనండి. ప్రభుత్వం ఎవరినీ రక్షించే ప్రయత్నం చేయదు.

మిస్టర్ స్పీకర్ః మంత్రిగారికి మీరు ఏదయినా స్పెసిఫిక్‌గా ఉంటే వ్రాసి ఇవ్వండి, వారు చర్య తీసుకుంటారు. The Minister has been categorical. Please sit down. I am going to the next question.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డిః స్పెసిఫిక్‌గానే ఉంది. రంగారెడ్డి జిల్లాలో బలహీన వర్గాల వారికి ఆనందపడేవారము. బడా,బడా వ్యక్తులకు ఇచ్చారు. నాకు మాట్లాడడానికి అవకాశం ఇప్పించండి. ఇది చాలా ముఖ్యమయినది. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు

సంబంధించిన భూముల వ్యవహారం. పూర్తిగా మసిపూసి మారెడుకాయ చేశారు. రంగారెడ్డి జిల్లాలో ఉన్న భూములను పేదవారికి ఇచ్చే భూములను పెద్ద వారికి నిమిత్తమాత్ర ధరలకు ఇస్తే మేము అడగకుండా ఎలా ఉంటాము? అందుకే అడుగుతున్నాము.

( అంతరాయం )

వారికి తొందర ఎందుకు? బయటకు రానివ్వమనండి, చాలా ఉన్నాయి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: సభ్యుల ఆవేదన ఏమిటంటే, ప్రభుత్వ ఖరీదయిన భూముల్లో శక్తివంతులయిన అధికారులు ఆక్రమించారని వారు చెప్పారు. తప్పకుండా వారిచ్చిన సమాచారం మేరకు సమగ్రంగా పరిశీలించి తగు దర్యాప్తు జరిపించి చర్య తీసుకుంటాము. ఈ విషయంలో ఎవరిని కూడా అనుమతించే ప్రయత్నం లేదు.
ఉ.8.50

మిస్టర్ స్పీకర్ :- మంత్రి గారు యాక్షన్ తీసుకొంటానని క్లియర్‌గా చెప్పారు. I am going to the next question. I am withdrawing you mike. Please sit down.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి :- గత ప్రభుత్వంలో జరిగిన ఆక్రమణల విషయమై క్లియర్‌గా సమాధానం రావాలి. దీని విషయమై ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు. మంత్రి గారు సమాధానం చెప్పాలి.

శ్రీ ఎం.ఎ.గఫూర్ (కర్నూలు):- అధ్యక్షా, మంత్రి గారు బలహీన వర్గాల వారు ఆక్రమించుకొన్నారన్నారు. సభ్యులు చాలా స్పష్టంగా బలహీన వర్గాల వారు, పెత్తందార్లు ఆక్రమించుకొన్నారని చెప్పారు. సభ్యులు సమాచారాన్ని ఇస్తే, చర్యలు తీసుకొంటానని మంత్రి గారు చెపుతున్నారు. ప్రశ్న సభలో వచ్చింది కాబట్టి ఇది సభా ప్రాపర్టీ అవుతుంది. కొంత మంది పెత్తందార్లు, బడా బాబులు ప్రభుత్వ భూమిలను, చెరువులను ఆక్రమించుకొంటున్నారని చెపుతుంటే, సమాచారాన్ని పంపిస్తే యాక్షన్ తీసుకొంటామని మంత్రి గారు చెపితే ఎట్లా ? ప్రభుత్వం ఖచ్చితంగా వారిపై యాక్షన్ తీసుకొంటుందా? లేదా? చెప్పమనండి. ఎవరెవరు పెద్ద వారు ఉన్నారో వారి పేర్లను సభలో పెట్టండి.

శ్రీ డి. ప్రసాదరావు :- అధ్యక్షా, నేను చెప్పిన సమాధానాన్ని గౌరవ సభ్యులు సరిగా అర్థం చేసుకోలేదు. ప్రభుత్వం దగ్గర ఉన్న సమాచారం మేరకు చర్యలు తీసుకొంటామని చెపుతున్నాను. అదనంగా సభ్యుల దగ్గర సమాచారం ఉంటే నాకు ఇవ్వమని అంటున్నాను. ఇరు వర్గాల వారు కబ్జా చేశారు. ధనవంతులు, బలహీన వర్గాల వారు ఉన్నారు. బలహీన వర్గాల వారికి ఇవ్వాలా లేక వదిలి వేయాలా అన్న నిర్ణయం తీసుకొనే ముందు చట్ట పరంగా అన్ని అంశాలను పరిశీలించాల్సి ఉంటుంది. ఎవరైతే అన్ ఆథరైజ్డ్‌గా ఆక్యుపై చేసి, కట్టడాలు కట్టారో వాటిని తొలగించే కార్యక్రమం ఉంది. సంబంధిత విషయానికి సంబంధించి ఎంత పెద్దవారు ఉన్నా ప్రభుత్వం వారిని క్షమించి వదిలిపెట్టే ప్రశ్నే లేదని తెలియజేస్తున్నాను.

## ఒంగోలు, మహిళా శిశు సంక్షేమశాఖలో బోగస్ సర్టిఫికెట్లతో పదోన్నతులు

ప్రశ్న నెం.2 (3)

శ్రీమతి లలిత కుమారి(పలమనేరు)-గౌరవనీయులైన ముఖమంత్రి గారు దయచసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

ఎ.	మహిళ, శిశు సంక్షేమ శాఖ ఒంగోలు జోనులో పనిచేస్తున్న కొంత మంది ఉద్యోగులు నకిలీ ధృవపత్రాలు సమర్పించి టైపిస్టులు, జూనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతులు పొందిన విషయం వాస్తవమేనా ?

బి.	అయితే, సంబంధిత అధికారులపై తీసుకున్న చర్య ఏమిటి?

**ముఖ్యమంత్రి గారి తరపున టూరిజం మరియు చక్కెర శాఖ మంత్రి ( శ్రీమతి డా. జె. గీతారెడ్డి ):**

ఎ.	లేదండి.

బి.	ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీమతి లలిత కుమారి :- అధ్యక్షా, ఒంగోలు మహిళ, శిశు సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు బోగస్ సర్టిఫికెట్లతో టైపిస్టులు, జూనియర్ అసిస్టెంట్స్‌గా పదోన్నతి పొందిన విషయం వాస్తమా అని అడిగాము. మేము పూర్తి స్థాయి సమాచారంతో రావడం జరిగింది. మంత్రి గారు దీనిపై క్లియర్‌గా సమాధానం చెపితే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ :- మీ దగ్గర ఉన్న సమాచారాన్ని నాకు పంపించండి నేను మంత్రి గార్కి పాస్ చేస్తాను.

శ్రీమతి లలిత కుమారి :- మేము ప్రశ్నను వేసి ఇప్పటికి 23 రోజులు అయింది. మేము సమాచారంతో వచ్చాము. కాబట్టి, యింక్వయిరీ ఎప్పుడు వేస్తారో స్పెసిఫిక్‌గా మంత్రి గారు సమాధానం చెప్పాలి.

శ్రీమతి డా. జె.గీతారెడ్డి :- అధ్యక్షా, సభ్యులు వారి వద్ద ఉన్న సమాచారాన్ని నాకు అందిస్తే, సత్వరంగా చర్యలు తీసుకొంటానని తెలియజేస్తున్నాను.

శ్రీమతి పి. అరుణ (గజపతినగరం):- అధ్యక్షా, ఒంగోలు జోన్ లోని మహిళ, శిశు సంక్షేమ శాఖలో 1989వ సంవత్సరం నుండి అవకతవకలు జరుగుతున్న మాట వాస్తవమేనా? అప్పటి నుండి ఇప్పటి వరకు ఎన్ని కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇప్పటి వరకు వారిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. కొంత మంది ఆర్.జె.డి. ఆఫీస్‌లోని డెప్యూటీ డైరెక్టర్లను ఎంక్వైరీ ఆఫీసర్స్‌గా వేస్తున్న మాట వాస్తవం. అయితే వారిపైన తీసుకొన్న చర్యలు ఏమిటి? ఎప్పటి లోపు చర్యలు తీసుకొంటారు. సుమారు 23 మంది ఉన్నారు. వీరిపై ఎటువంటి చర్యలుతీసుకోలేదు. వీరు సర్వీస్ కమీషన్ ద్వారా కాకుండా ఇర్రెగ్యులర్‌గా వచ్చారు. వీరి విషయమై మంత్రి గారు స్పెసిఫిక్‌గా సమాధానం ఇవ్వాలి.

శ్రీమతి డా. జె.గీతారెడ్డి :- అధ్యక్షా, వారు స్పెసిఫిక్‌గా సమాచారం అందిస్తే యింక్వయిరీ చేయిస్తాను. ఇంక్వయిరీ చేయించి వారికి సమాధానం పంపిస్తాను.

మిస్టర్ స్పీకర్ :- మీ దగ్గర ఉన్న సమాచారాన్ని నాకు పంపించండి నేను మంత్రి గార్కి పాస్ చేస్తాను.

శ్రీమతి లలిత కుమారి :- అధ్యక్షా, 1990-91వ సంవత్సరంలో జరిగిన పరిస్థితులు ఇవి. దీని విషయమై సరైన సమాచారం మంత్రిగారు ఇవ్వాలి. ప్రశ్న మేము వేసి 23 రోజులకు పైగా అయినా, ఎందుకు ఇంత నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇది మేము ఇచ్చిన ప్రశ్నపై నిర్లక్ష్యమా? లేక నిర్వహణలో లోపమా తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :- ఇన్ఫర్మేషన్ పాస్ ఆన్ చేయండి. Government has assured to initiate action in the matter.

శ్రీ కె. కళా వెంకటరావు (పనుకూరు):- అధ్యక్షా, ప్రశ్నని మీరు అలా చేసిన తరువాత, అది గవర్నమెంట్‌కి పాస్ ఆన్ చేస్తే, ప్రభుత్వం సంబంధిత శాఖ నుండి సమాచారం తెప్పించుకొంటుంది. అక్కడ జరిగిన విషయాలు ఏమిటో చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్ :- అటువంటివి ఏమి జరగలేదని రిప్లయిలో మంత్రి గారు క్లియర్‌గా చెప్పారు.

శ్రీ కె. కళా వెంకటరావు :- అధ్యక్షా, రిప్లయి సరిగా లేదాని చెప్పడానికి నిదర్శనం ఇవి 1991-92లో జరిగిన విషయాలు. వీటి విషయమై క్లియర్ కట్‌గా సమాచారం కావాలి. విచారణాధికారి ద్వారా ప్రభుత్వం దానికి సంబంధించిన సమాచారం తెప్పించుకొన్న తరువాత కూడా ఏదో మొక్కుబడిగా సమాధానం చెప్పడం మంచిది కాదు. మా దగ్గర పూర్తి సమాచారం ఉంటే, దాన్ని పాస్ ఆన్ చేయమని చెప్పడం కూడా మంచిది కాదు. సరైన సమాధానాలు ప్రభుత్వం నుండి రావాలని కోరుతున్నాను.

(అంతరాయం )

MR.SPEAKER : Now, I am going to the next question.

మీరు ఇన్ఫర్మేషన్ పంపిస్తే, మంత్రి గారు యాక్షన్ తీసుకొంటారని చెప్పారు. మీరు వినవలేదు. మీరు ఇచ్చే సమాచారం ఏమిటో వారు పరిశీలించాల్సి ఉంటుంది కదా. పరిశీలించి వారు యాక్షన్ తీసుకొంటారు. దయచేసి కూర్చోండి. Minister has said very clearly. If you have got any additional information you please on to the Government so as to facilitate it to initiate action.

## బార్లు, రెస్టారెంట్లలో అశ్లీల నృత్యాలు

ప్రశ్న నెం. 3(103)

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి – గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

ఎ. హైదరాబాదు నగరంలోని వివిధ బార్లు, రెస్టారెంట్లలో పోలీసు అధికారులతో కుమ్మక్కై అర్ధరాత్రి వరకు ఆర్కెస్ట్రా పేరుతో అశ్లీల నృత్య కార్యక్రమాలను నిర్వహిస్తున్న విషయం వాస్తవమేనా ?

బి. పోలీసు అధికార్లు కంటి తుడుపు చర్యగా బార్లను సోదా చేస్తున్న విషయం కూడా వాస్తవమేనా ?

సి. అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**హోం శాఖ మంత్రి (శ్రీ కె.జానారెడ్డి):**

ఎ. లేదండి.

బి. లేదండి.

సి. ఏవేని ఉల్లంఘనలు దృష్టికి వచ్చినప్పుడు, భారత శిక్షాస్మృతితోపాటు నగర పోలీసుచట్టంలోని సంబంధిత సెక్షన్ల క్రింద బార్లు, రెస్టారెంట్ల యజమానులపై రెగ్యులరు కేసులను నమోదు చేయడం జరుగుతున్నది.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి :- అధ్యక్షా, ఇది హైదరాబాద్‌కి సంబంధించిన విషయం. మీరంతా కూడా హైదరాబాద్‌లోనే ఉంటారు. హోం మంత్రి గారు చెప్పిన సమాచారం కరెక్ట్. ఇప్పుడు లేదేమో.

మిస్టర్ స్పీకర్ :- మీ దగ్గర ఏమైనా సమాచారం ఉంటే అది నాకు పంపించండి. నేను మంత్రి గార్కి పాస్ ఆన్ చేస్తాను.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి :- అధ్యక్షా, నా దగ్గర ఉన్న సమాచారం మంత్రి గార్కి ఇస్తాను. హైదరాబాద్ నగరంలో చాలా బార్ అండ్ రెస్టారెంట్లలో రాత్రి 12, ఒంటి గంట వరకు రకరకాల రంగుల కలలు చూపిస్తూ, నడిపిస్తున్న పరిస్థితి ఉంది. దీనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అడిగితే, కోర్టు నుండి స్టే తెచ్చుకొన్నారని చెపుతున్నారు. దీనిపై సమగ్రమైన చట్టం తీసుకు రావాల్సిన అవసరం ఉంది. లేకపోతే 24 గంటలు వీటిని నడిపే పరిస్థితి వస్తుంది. మేము గత 5 సంవత్సరాల నుండి చూస్తున్నాము. ఎంత చెప్పినా వినిపించుకోవడం లేదు.

మిస్టర్ స్పీకర్ :- స్పెసిఫిక్‌గా ప్రశ్న వేయండి.

ఉ. 900

శ్రీ ఎమ్. రంగారెడ్డి ః అధ్యక్షా, మేము ఇందులో చాలా క్లియర్‌గా అడిగాము. ఈ నాడు సిటీలో బార్‌లు, రెస్టారెంట్స్ రోజు రోజుకూ విపరీతంగా పెరిగాయి. వాటికి లైసెన్స్‌లు యివ్వడం మూలంగా ప్రతి ఏరియాలో , రోడ్డు రోడ్డుకు పది రెస్టారెంట్స్ ఉంటున్నాయి. మరి వాటి విషయమై ఏమి చర్య తీసుకోబోతున్నారు? రోడ్డు రోడ్డు కూ ఈ బార్ అండ్ రెస్టారెంట్స్ నడిచే పరిస్థితులు ఇప్పుడున్నాయి కనుక వాటి విషయమై తెలుపవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి (ఖైరతాబాద్)ః అధ్యక్షా, బార్ షాప్స్, వైన్ షాప్స్ తో బాటు బెల్ట్ షాపులు కూడా ఈనాడు పెడుతున్నారు. గతంలో ఉన్న ప్రభుత్వం టూరిజం డెవెలప్‌మెంట్ పేరుతో ఈ షాప్స్‌ను అనుమతించడమే కాకుండా కేబరే డాన్స్‌లకు కూడా పర్మిషన్ ఇవ్వడం జరిగింది. ఆ విషయమై మహిళా సంఘాలన్నీ ధర్నా చేశాయి. ఆ విధంగా చేసినప్పటికీ ఆ జి.ఓను అలాగే వుంచి వాటిని క్యాన్సిల్ చేశామని వారు ఇప్పుడు చెబుతున్నారు. ఇటువంటి అవినీతి జి.ఓకు ఆ గవర్నమెంట్ అనుమతి ఇచ్చిందా లేదా? అసలు ఆ జిఓను క్యాన్సిల్ చేశారా లేదా? దుర్గం చెరువు వద్ద కూడా ఇలాంటి డ్యాన్స్‌లు జరుగుతున్నట్లుగా పేపర్స్‌లో వార్తలు వచ్చాయి. టూరిజం డెవలప్‌మెంట్ పేరుతో మహిళలతో అర్ధనగ్నంగా డ్యాన్స్‌లు చేయించడం జరుగుతోంది. వాటిపై కేసులు బుక్ చేశారా? ఇప్పుడు కూడా అదే విధంగానే జరుగుతోందా? దానిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు? బార్ షాప్‌లకు ఇంత సమయం వరకు ఉండాలని టైమింగ్స్ పెట్టారా? ఈ నాడు రాత్రి 3 గంటల వరకు ఆ షాప్స్ నడుస్తున్నాయి. ప్రభుత్వం ఈ విషయమై ఏమి చర్యలు తీసుకుంటున్నదీ తెలియజేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎమ్.ఏ. గఫూర్ః అధ్యక్షా, గౌరవ సభ్యులు జనార్ధన్ రెడ్డి గారు చెప్పినట్లు గత ప్రభుత్వం టూరిజాన్ని ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంతో ఆ విధంగా కేబరే డ్యాన్స్‌లు, అర్ధనగ్న ప్రదర్శనలను నడపడం జరిగింది. అవన్నీ పోలీసు ఇన్ఫార్మర్స్ సపోర్టుతో నడిచాయి.

(తెలుగు దేశం సభ్యుల అంతరాయం కల్పించారు. )

నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. వ్యభిచారానికి లైసెన్సులు ఇస్తున్నామన్నారు. వారు ఏమి మాట్లాడుతున్నారు? నేను అడుగుతున్నది ఎన్ని రెస్టారెంట్స్‌కు పర్మిషను ఇచ్చారు?

(అంతరాయం )

నేను స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. బార్ అండ్ రెస్టారెంట్స్ పేరిట ఎన్నిటికి లైసెన్స్‌లు ఇచ్చారు? ఎన్ని గంటల వరకు అవి నడప వచ్చని సమయాన్ని ఇచ్చారు? రాత్రి పూట ఒకటి రెండు గంటల వరకూ కూడా ఆ షాప్స్ నడుపబడుతున్నాయి.

( అంతరాయం )

టూరిజాన్ని డెవలెప్ చేయడంలోని ప్యాకేజ్‌లో భాగంగా గతంలో ఈ విధంగా నడపడం జరిగింది. మీరు కూడా అదే విధంగా అనుమతించ దలచుకున్నారా? లేకపోతే ఏమైనా చర్యలు తీసుకోబోతున్నారా? ఏమి చర్యలు తీసుకుంటారు?

శ్రీ ఇ. దయాకర్ రావు (వర్ధన్నపేట్)ః అధ్యక్షా, ఇగతంలో బార్‌లు రాత్రి 9, 10, 11 గంటల వరకు హైదరాబాద్ సిటీలో నడిచేవి. ఈ మధ్య కాలంలో రాత్రి 3 గంటల వరకు నడుస్తున్నాయని వారంటున్నారు. ( కాంగ్రెస్ సభ్యులు అంతరాయం కల్పించారు. )
మేము మాట్లాడటానికి మాకు టైము ఇవ్వరు. వద్దు అంటే మేము కూర్చుంటాము.

మిస్టర్ స్పీకర్ ః మీకు ఇప్పుడు బాగా అర్థం అవుతోంది కదా? It applies to everybody.

శ్రీ ఇ. ఇదయాకర్ రావు ః ఆ క్లబ్స్ అన్నీ కూడా హైదరాబాద్‌లో క్లోజ్ చేశారు. ఈ మధ్య కాలంలో మళ్లీ కొత్తకొత్త లైసెన్సులు కావాలని అప్లికేషన్స్ పెట్టుకున్నారా? ఈ క్లబ్స్ ఈ వన్ మంత్ నుంచీ నడుస్తున్నాయి. ఇవన్నీ కొత్తగా నడుస్తున్నాయి. ( కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం ) ఆ. ఆ. తెలుస్తుంది. బజారులో పడతారు.

MR. SPEAKER: Mr. Dayakar, please address the Chair. నేను వారిని కంట్రోల్ చేస్తాను. మీరు చైర్‌ను అడ్రెస్ చేసి మాట్లాడాలి.

శ్రీ ఇ. దయాకర్ రావు ః కొత్త క్లబ్స్‌కు అనుమతిస్తామని మీరు హామీ ఇచ్చారా? లైసెన్స్‌లు లేకుండా ఒక నెల రోజుల నుంచి ఈ క్లబ్స్ నడుస్తున్నాయి. వాటిని అరికడతారా? మీరు ఏమైనా కొత్తగా ఆ షాప్స్‌కు అనుమతి ఇస్తున్నారా?

మిస్టర్ స్పీకర్ ః మంత్రి గారూ మీరు సభ్యులు అడిగిన దానికి స్పెసిఫిక్‌గా సమాధానం ఇవ్వండి.

శ్రీ కె. జానా రెడ్డి ః అధ్యక్షా, సభ్యులు అడిగినంతవరకే పరిమితమై నేను చెబుతాను. ఇప్పటి వరకు చట్టాన్ని ఉల్లంఘించినటువంటి వారిపై 2003 సంవత్సరంలో 12 కేసులు, 2004 సంవత్సరంలో 37 కేసులు పెట్టడం జరిగింది. ఇప్పటి వరకు మేము ఎవరికీ ఈ షాప్స్ నిమిత్తం ఎటువంటి హామీలు ఇవ్వలేదు. ఎవరికి పర్మిషన్ ఇవ్వమని చెప్పలేదు. 2004 సంవత్సరం జనవరి నుంచి ఒకటి రెండింటికి మాత్రమే పర్మిషన్స్ ఇవ్వడం జరిగింది. తర్వాత పర్మిషన్ ఇవ్వలేదు. పోలీసు

కమీషనర్ పర్మిషన్ ఇచ్చిన మూడింటికి మాత్రమే పర్మిషన్ ఇవ్వడం జరిగింది. అయితే కొంతమంది టైం టు టైం హైకోర్ట్‌కు వెళ్లి 27 మంది ఇంటీరియం డైరెక్షన్‌తో లైసెన్స్ పొందారు. ఆ 27 ప్లస్ మూడింటికి లైసెన్స్ గ్రాంట్ చేశాము. మొత్తం 30 నడుస్తున్నాయి. అవి రాత్రి 12 గంటల వరకు సమయాన్ని పెట్టడం జరిగింది. దానిని పాటించని వారిపై తప్పనిసరిగా కేసులు పెట్టడం జరుగుతున్నది. మీరు చెప్పిన విషయాలను నేను మానిటరింగ్ చేస్తాను. మీ దృష్టిలోకి వచ్చిన వాటిని గురించి నాకు తెలియజేసినట్లైతే నేను వారి పై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ పి. జనార్దన రెడ్డి : అధ్యక్షా, నేను చాలా క్లియర్‌గా అడిగాను. ఆర్కెస్ట్రాలకు, కేబరే డ్యాన్స్‌లకు ఎన్నింటికి పర్మిషన్ ఇచ్చారు? తర్వాత కొన్ని కోర్ట్ ఆర్డర్స్ తీసుకు వచ్చి నడుస్తున్నాయన్నారు. ఆ కోర్ట్ ఆర్డర్ ఏ తేదీలో ఇచ్చారు? ఆ ఆర్డర్‌ను వెకేట్ చేయడానికి మీరు ఏమైనా ప్రయత్నం చేశారా? దానిపై కేసులు పెట్టారా? టూరిజం డెవలప్‌మెంట్ పేరిట దుర్గం చెరువు వద్ద అర్థ నగ్న నాట్యాలు చేయడం జరుగుతున్నాయి. దానిని ప్రభుత్వం కూడా సపోర్ట్ చేస్తున్నదా?

శ్రీ ఎమ్. రంగా రెడ్డి : అధ్యక్షా, అసలు విషయాన్ని ప్రక్కకు పెట్టి నెల రోజుల నుంచి వీటిని నడుపుతున్నామని తెలుగు దేశం పార్టీ వారు అంటున్నారు. ( ప్రతి పక్ష సభ్యుల నుద్దేశించి ) సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని పెట్టి పూర్తిగా ఆంధ్ర రాష్ట్రాన్ని మద్యపానంలో ముంచిన మీరు ఈ రోజు ఏదో కట్టు కథలు చెప్పడం సరికాదు. అది సరిపోదని టూరిజం పేరుతో వీటిని మీరు పెట్టారు. మరి వారే ఆ విధంగా టూరిజం పేరుతో......... ( తెలుగు దేశం పార్టీ నుంచి సభ్యులు అభ్యంతరం )( అంతరాయం ) అందువల్ల నెల రోజులలో జరిగిందో , పది సంవత్సరాలలో జరిగిందో మీరు ఒకసారి ఆలోచించి ఈ రోజు ..... ఏమిటండీ ఇది. మీ సంగతి తెలుసు అని వారు అంటున్నారు. చేసింది చాలక మళ్లీ ఈ రన్నింగ్ కామెంటరీ చేస్తున్నారు. ఈ కామెంటరీలు ఏమిటి?

( అంతరాయం )

ఉ.9.10

శ్రీ కె.జానారెడ్డి: అధ్యక్షా, ఈ ఆర్కెస్ట్రా పర్మిషన్సు కొరకు కోర్టు ద్వారా 27 వచ్చాయి, కమీషనర్ ఆఫ్ పోలీస్, హైద్రాబాదు, 3 పర్మిషన్సు ఇచ్చారు మొత్తం 30 అయ్యాయి. ఈ మొత్తం కూడా 2004 ఏప్రియల్‌కు ముందు ఇచ్చినవి. నూతన ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక్క పర్మిషన్ కూడా ఇవ్వలేదు, కోర్టు నుంచి కూడా రాలేదు. ఆ తరువాత ఇంటీరియం డైరక్షన్ మీద తీసుకున్నటువంటి వాటిని క్యాన్సిల్ చేయడానికి ప్రాసిక్యూటర్ ద్వారా కమీషనర్ అపీలు చేస్తున్నారు. సాధ్యమైనంత త్వరలో క్యాన్సిల్ చేస్తాము. ప్రస్తుతం ఉన్నటువంటి డైరక్షన్ ప్రకారం రాత్రి 12 గంటలు దాటి ఉండడానికి వీలు లేదు. ఎక్కడైనా ఉదంతం జరిగినా కఠినంగా శిక్షిస్తాము.

శ్రీ పి.జనార్దనరెడ్డి:అధ్యక్షా, గతంలో తెలుగుదేశం ప్రభుత్వం మధ్యనిషేధం పేరు చెప్పి అధికారంలోకి వచ్చింది. తెలుగుదేశం ప్రభుత్వంలో ఉన్నవాళ్లు అప్పుడు ఉన్న గవర్నర్ కృష్ణకాంత్‌గారు, ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావుగారు, చంద్రబాబునాయుడుగారు ఈ మధ్యం అమ్మి ప్రభుత్వాన్ని నడిపించేదాని కన్నా వ్యభిచారం చేసి నడిపిస్తే బాగుంటుందని చెప్పడం జరిగింది.

(అంతరాయం)

వాళ్లు ఆవిధంగా ప్రభుత్వాన్ని నడిపించారా? క్యాబెరా డ్యాన్‌సెస్‌కు ఎన్ని లైసన్సులు ఇచ్చారని చెప్పమంటున్నాను.

శ్రీ పి. కేశవ్(ఉరవకొండ): అధ్యక్షా, నేను స్పెసిఫిక్‌గా ఒక క్వొశ్చన్ అడుగుతున్నాను. హోం శాఖ మంత్రితోబాటు, ఎక్స్‌సైజ్, ముఖ్యమంత్రిగారు ఈ విషయం మీద స్పందిస్తే బాగుంటుందని అనుకుంటున్నాను. బార్లు ఉండడంవల్ల అశ్లీల నృత్యాలు వస్తున్నాయి, ఈ బార్లను మూసివేసే ప్రతిపాదన ఉన్నదా?

(అంతరాయం)

ఎన్నికైన సభ్యులు వారి మ్యానిఫెస్టోను చదివినట్టులేదు. దశల వారిగా మద్యపాన నిషేదం అన్నారు. ఎప్పటిలోగా బార్లను మూసివేస్తారు? అటువంటి ఆలోచన ప్రభుత్వానికి ఉందా? దుర్గం చెరువు సంఘటన జరిగి 20 రోజులు అయినది. దాని మీద ప్రభుత్వం ఏమి స్పష్టమైన చర్య తీసుకుంది?

శ్రీ కె.జానారెడ్డి:అధ్యక్షా, సభ్యులు వేసినటువంటి ప్రశ్నకు ఇక్కడ ఉన్నటువంటి ప్రశ్నకు సంబంధం లేదు. జనార్ధనరెడ్డిగారి ప్రశ్నకు మొత్తం ఆర్కెస్ట్రా పర్మిషన్స్ 30 ఉన్నాయి, రెస్టారెంట్సుకు పర్మిషన్సు 130 ఉన్నాయి.దయాకరరావు అడిగిన ప్రశ్నకు హైద్రాబాదు పోలీస్ చట్టంలో కొన్ని సెక్షన్సు ఉన్నాయి, చట్టాన్ని ఉల్లంఘిస్తే ఏ,ఏ సెక్షన్ క్రింద బుక్ చేయాలో దాని ప్రకారం శిక్షిస్తాము.

## పెదపల్లి నియోజకవర్గంలోని ఓదెల, కాల్వశ్రీరాంపూర్ మండలాలలో గల కాలువ చివరి భూములకు నీటిని విడుదల చేయుట

ప్రశ్న నెం .4 (86)

శ్రీ గీట్ల ముకుందరెడ్డి (పెద్దపల్లి)- గౌరవనీయులైన భారీ సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

ఎ) శ్రీరాంసాగర్ ప్రాజెక్టు యొక్క డి-86 కాలువను ప్రపంచ బ్యాంకు సహాయంతో ఆధునీకరించినప్పటికి దాని నుండి పెద్దపల్లి నియాజకవర్గం, ఓడెల, క ల్వా-శ్రీరాంపూర్ మండలాలలోని చిట్టచివరి భూములకు నీరు అందడం లేదనే విషయం వాస్తవమేనా?

బి) అయితే, అందుకు గల కారణాలేమిటి? చిట్టచివరి భూములకు నీటిని సమకూర్చడానికి ప్రభుత్వం ప్రతిపాదించిన చర్యలేమిటి?

**భారీ సాగునీటి శాఖ మంత్రి (శ్రీ పొన్నాల లక్ష్మయ్య):**

ఎ) చిట్టచివరి ఆయకట్టుకు లోగడ నీరు అందలేదనే విషయం వాస్తవమే. అయితే, పునరావాస పనులు పూర్తయిన తరువాత చిట్టచివరి ఆయకట్టుకు నీరు అందుతున్నది. ఖరీఫ్ కాలంలో డి-86 ద్వారా చిట్టచివరి ఆయకట్టు అంతటికి నీటిని సరఫరా చేయడమయింది అయితే, రబీ కాలంలో 3 తడుపులకు నీటిని ఇవ్వడమయింది.

బి) చిట్టచివరి ప్రాంతాలకు నీటిని సరఫరా చేయడానికిగాను నీటి క్రమబద్దీకరణ కాలంలో పోలీసు, రెవిన్యూ, వ్యవసాయ, సాగునీటి శాఖల సిబ్బంది, రైతు ప్రతినిధులతో కూడిన టాస్క్‌ఫోర్సు బృందాలను ఏర్పాటు చేయడమవుతుంది. దీనివల్ల నీటి క్రమబద్దీకరణ సక్రమంగా జరగడానికి, చిట్టచివరి ప్రాంతాలకు నీటిని సరఫరా చేయడానికి వీలవుతుంది.

శ్రీ జి.ముకుందరెడ్డి:అధ్యక్షా, కరీంమ్‌నగర్ జిల్లాలో శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలో డి-86 చాలా ప్రధానమైనది. దీని ద్వారా 3 నియోజకవర్గాలలో నీటి పారుదల సౌకర్యం లభిస్తుంది. పెద్దపల్లి నియోజకవర్గం కాలువ చివరి ప్రాంతంలో వున్నది. ప్రపంచ బ్యాంకు సహాయంతో కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి మరమత్తులు చేపట్టినప్పటికి కూడా 2 సంవత్సరంల క్రింద కార్యక్రమం పూర్తి అయినప్పటికి మొత్తం డ్రాప్‌లు కూలిపోతున్నాయి, మొత్తం లైనింగ్ చెదిరిపోయింది. డిజైనింగ్ లోపాలవల్ల, ఇతరత్రా టెక్నికల్ లోపాల వల్ల మంత్రిగారు చెప్పిన దానిలో కొంత వాస్తవం ఉన్నది. టాస్క్‌ఫోర్సు కానిస్ట్యూట్ చేశారు, ఇప్పటివరకు కూడా సక్రమంగా నీరు ఆ ప్రాంతంలో అందలేదు. రబీ, ఖరీఫ్ సీజన్ లోపల రైతాంగం అంతా కూడా ఆంధోళనకు దిగి ధర్నాలు, క్యాంప్ కార్యాలయం లోపల దాడి కూడా చేయడం జరిగింది. కాంట్రాక్టర్ల మీద ఏమి చర్య తీసుకుంటారు? ఈ కాలవ డి-86 ప్రాంతంలో రెండు వైపుల మానేరు నది, హుస్సేన్‌మియా నదీ ఉన్నాయి, చెరువులు కూడా ఉన్నాయి, అపారమైన జల సంపద ఉన్నది, సప్లమెంటేషన్ స్కీమ్స్, లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్స్ ప్రభుత్వం వైపు నుంచి తనకు తానుగా ప్రతిపాధిస్తారా? కాలువ చివరి ప్రాంతంలో ఉన్నటువంటి వేలామంది రైతులను ఆదుకోడానికి ప్రభుత్వం ముందుకు రావాలని నేను కోరుతున్నాను. దీనిపైన ప్రభుత్వం కరెక్టు అస్యూరెన్సు ఇచ్చి, చర్య తీసుకుంటారా అని నేను మీ ద్వారా ప్రశ్నిస్తున్నాను.

శ్రీ సానమూర్తి:అధ్యక్షా, శిధిలావస్తలో ఉన్న శ్రీరామసాగర్ ప్రాజెక్టు కాలవున పెద్దఎత్తున ప్రపంచ బ్యాంక్ నిధులతో ఆదునీకరణ చేయడం జరిగింది. ఎఐబిపి నిధులతో పొడిగింపు జరిగింది. ఈ పనులు మొత్తం అన్నిటికి ఎంత ఖర్చు అయినది? ఈ పనులు చేసిన తరువాత ఖరీఫ్, రబీ, ఎన్ని ఎకరాలు అదనంగా సాగులోకి వచ్చింది.

శ్రీ ఇ.దయాకరరావు: అధ్యక్షా, ఈ మధ్యలో కొన్ని వార్తలు పేపర్లో వచ్చాయి మంత్రిగారు క్లారిఫై చేయాలి. మానేరు డ్యామ్‌ను రిజర్వువాయర్ చేసి కరీంమ్‌నగర్ జిల్లాలో మొత్తానికి నీరు పారుదల చేయాలని ఎం . పి. చంద్రశేఖరరావుగారు ప్రతిపాదన చేసినట్లుగా తెలిసింది. ఈ విధంగా ఏమైన ప్రతిపాదన ఉన్నదా? దాని వల్ల వరంగల్ జిల్లాకు అన్యాయం జరుగుతుందని నేను అనుకుంటున్నాను. 200 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి గంగం ప్రాంతంలో సాగునీరు సరఫరా చేస్తామని భారీ నీటిపారుదల శాఖ మంత్రి స్టేట్‌మెంటు ఇచ్చారు.
ఉ.9.20

ఫేజ్-2 మరియు ఫేజ్-1లకు నీటి ఇబ్బంది వచ్చిందా? ఫేజ్-2 మరియు ఫేజ్-1లకు నీరు ఇప్పటికీ రావటంలేదు. దానిగురించి మంత్రిగారు తెలియచేయాలి. ఎ.ఐ.బి.పి. నిధులు మార్చితో క్లోజ్ అవుతున్నాయి. గతంలో చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కేంద్రప్రభుత్వంనుండి రూ.500 కోట్లు తీసుకువచ్చారు. అవి మార్చిలో లాప్స్ అవుతాయని తెలుస్తోంది. మీరు ఆ టైమ్‌ను ఎక్స్‌టెండ్ చేసి ఆ నిధులు లాప్స్ అవ్వకుండా వాడుకోవటానికి ప్రయత్నిస్తున్నారా?

శ్రీ జె. రత్నాకరరావు: అధ్యక్షా, ప్రపంచబ్యాంక్‌నుండి అప్పు తీసుకువచ్చి శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ కెనాల్స్ అన్నింటిని బాగుచేసినప్పటికీ నా ప్రాంతంలోని గోదావరి ఒడ్డున ఉన్న చివరి గ్రామాలకు ఇప్పటికి కూడా నీరు అందటంలేదు. ఆర్.వి. మేను అనే ఒక పెద్ద చెరువు ఉన్నది. దానిద్వారా 26,000 ఎకరాలకు నీరందించటానికి వీలుంది. నిజాం వేసిన గట్టు తప్ప ఇప్పటివరకు దానికి మరమ్మత్తులు చేయలేదు. వారం రోజులు కాలువ బంద్ అయినప్పటికీ క్రింద పొలాలన్నీ ఎండిపోతాయి. చివరి గ్రామాలకు నీరందించే కార్యక్రమం సరిగా జరగలేదు. కాలువ పనుల్లో నాణ్యత లేదు. ఎస్.ఆర్.ఎస్.పి. ప్రాజెక్ట్ కట్టటానికి రూ.600 కోట్లు ఖర్చు అయినది. ప్రపంచబ్యాంక్ ద్వారా రూ.1200 కోట్లు తీసుకువచ్చి కాలువల పూడికతీయటానికి ఖర్చుచేశారు. అయినప్పటికీ ఇప్పటికి కూడా చివరి గ్రామాలకు నీరందటంలేదు. ఇప్పటికి కూడా షట్టర్స్ పెట్టలేదు. ఇప్పటికీ అదే పరిస్థితి ఉంది.

గౌరవసభ్యులు దయాకరరావుగారు ఒక మాట చెప్పారు. చంద్రశేఖరరావుగారు కరీంనగర్‌లో మీటింగ్‌పెట్టి ఎల్.ఎమ్.డి. ద్వారా నీరిచ్చే కార్యక్రమం చేస్తున్నారనే మాట వారు చెప్పారు. చంద్రశేఖరరావుగారు లోయర్ డ్యామ్‌నుండి సిద్దిపేటకు త్రాగటానికి నీరు తీసుకెళుతున్నారు. అటువంటప్పుడు కరీంనగర్ వారమైన మేము తీసుకుంటే తప్పా అని దయాకరరావుగారిని అడుగుతున్నాను. దానిని మేము హక్కుగా భావిస్తున్నాము తప్ప మరొకటి కాదు. మేము త్రాగటానికే అడుగుతున్నాము తప్ప వేరొకదానికి కాదని మనవిచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. వెంకటరెడ్డి: ఎస్.ఆర్.ఎస్.పి.కి సంబంధించి ప్రపంచబ్యాంక్‌నుండి నిధులు తీసుకువచ్చి ఆధునీకరణ చేసే పేరుతో 2001 సంవత్సరంలో సుల్తానాబాద్ ఏరియాలో అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కైనందువల్ల లైనింగ్ కూలిపోయింది. దానిపై సమగ్ర పరిశీలన చేశారా? ఆవిధమైన ఆలోచన ఏదైనా చేస్తున్నారా? వీణవంక కొనవరకు నీరు పోయే పరిస్థితి లేదు. ఆధునీకరణ చేసిన తరువాత కూడా సరైన ఫలితాలు రావటంలేదు. ఎల్.ఎమ్.డి.పై 29వ తేదినాడు చర్చ జరిగింది. ఎల్.ఎమ్.డి. నుండి సిద్ధిపేటకు నీరు పోతుంది, అర్బన్‌కు నీరు పోతుంది. కరీంనగర్ జిల్లాలో నీరు లేవని అందరం ఆవేదన వ్యక్తంచేశాము. ఎల్.ఎమ్.డి. నుండి నీరు కావాలని కోరుతున్నాము. ఎల్.ఎమ్.డి. కరీంనగర్‌లో ఉంది, ప్రక్కనే ఉంది. మాకు నీరు లేవనే ఆవేదనతో చర్చిస్తున్నాము. వరంగల్ జిల్లాకు చెందినవారు దీనిపై అభ్యంతరం చెప్పటం సరైనది కాదని తెలియచేస్తున్నాను.

శ్రీ కె. రాములు(మెట్‌పల్లి): అధ్యక్షా, కాకతీయ కెనాల్ మెట్‌పల్లి నియోజకవర్గంనుండి పోతోంది. అన్ని టేల్యాండ్ గ్రామాలకు నీటి సరఫరా జరగటంలేదు. దీనికి సంబంధించి ఇంకో ప్రశ్న ఉంది. క్వశ్చన్ నంబర్.8 దీనికి కనెక్టెడ్‌గా ఉన్నది. టైమ్ అయిపోతుందని మాట్లాడటంలేదు. ఈ ప్రభుత్వం, మంత్రిగారూ దయతలచి మెట్‌పల్లి నియోజకవర్గంలో ఉన్న 100 గ్రామాలకు నీరు ఇప్పించాలని మనవిచేస్తున్నాను. గత 7, 8 సంవత్సరాలనుండి పారకం లేదు, పంటలు పండటంలేదు. మొత్తం చెరువులను, కుంటలను నింపి పంటలు పండించేట్లు చేయాలని మనవిచేస్తున్నాను.

శ్రీ ఇ. రాజేందర్(కమలాపూర్): ఎస్.ఆర్.ఎస్.పి. ద్వారా మెట్ట ప్రాంతాలకు నీరందించేట్లు చేసే స్కీమ్ మంచిదే. మా కమలాపూర్ నియోజకవర్గంలో కమలాపురం చెరువు అనేది చాలా పెద్ద చెరువు. ఈనాడు మెట్ట భూములన్నీ పచ్చగా కలకలలాడుతుంటే బందరు భూములన్నీ బీడుగా మారే పరిస్థితి ఉంది. చుట్టుప్రక్కల 20 గ్రామాలవారు దొంగల్లాగా వెళ్లి నీరు తెచ్చుకునే పరిస్థితి అప్పుడప్పుడూ సంభవిస్తోంది. ఈనాడు కమలాపురం చెరువుతోపాటు నియోజకవర్గంలో 7, 8 పెద్ద చెరువులు కాబట్టి వాటిని కూడా దృష్టిలో పెట్టుకుని పూర్తిచేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. లక్ష్మయ్య: అధ్యక్షా, ఈ ప్రశ్న కేవలం డిస్ట్రిబ్యూటరీ నంబర్.86కు సంబంధించినది. అయినప్పటికీ ముకుందరెడ్డిగారు, మారుతిగారు, దయాకరరావుగారు, రత్నాకరరావుగారు, వెంకటరెడ్డిగారు, రాములుగారు, రాజేందర్‌గారు దీనిపై సప్లిమెంటరీ ప్రశ్నలు అడిగారు. మానేరు, హుస్సేన్ వాగులలో సప్లిమెంటరీ స్కీమ్స్‌గురించి ముకుందరెడ్డిగారు అడిగారు. టేల్యాండ్ ఏరియాలలో పనులు జులై 31 లోపల పూర్తిచేయాలనే కృతనిశ్చయంతో ఉన్నాము. టేల్యాండ్‌కు రీజనరేటెడ్ వాటర్‌గురించి అడిగారు. మానేరు, హుస్సేన్ వాగులలో రీజ నరేటెడ్ వాటర్‌గురించి తప్పకుండా ప్రభుత్వం పరిశీలిస్తుంది. మారుతిగారు చెప్పినట్లు ఎ.పి.-3లో రూ.1260 కోట్లు శాంక్షన్ అయినది. దీంట్లో దాదాపు రూ.1120 కోట్లు ఖర్చు అయినది. రూ.6,25,000 కోట్లు ఐ.పి. క్రియేట్ చేయటం జరిగింది. అట్లాగే ఎ.ఐ.బి.పి. క్రింద రూ.662 కోట్లతో ఈ పథకం చేపట్టబడింది. దీంట్లో ఇప్పటివరకు 2,60,000 ఎకరాలకు ఇరిగేషన్ పొటెన్షియల్ క్రియేట్ చేయటం జరిగింది. అట్లాగే ఇప్పటివరకు రూ.470 కోట్లు ఖర్చు చేయటం జరిగింది. వచ్చే జులై 2005 సంవత్సరం నాటికి ఈ ఎ.ఐ.బి.పి. కార్యక్రమం ముగుస్తుంది. రత్నాకరరావుగారు అడిగిన రిపెయిర్స్‌గురించి కూడా ఈ ప్రభుత్వం పరిశీలన చేస్తుంది. వెంకటరెడ్డిగారు సుల్తానాబాద్‌లోని లైనింగ్ కూలిపోవటాన్ని ప్రస్తావించారు. దీనిపై అధికారులను అడిగి రిపోర్ట్ తెప్పించుకుంటాను. కె. రాములుగారు

దీనికి సంబంధం లేని, వెంటనే జవాబు ఇవ్వలేని ప్రశ్న అడిగారు. అయినప్పటికీ వారు చెప్పిన విషయాలను దృష్టిలో పెట్టుకుంటామని మనవిచేస్తున్నాను. డ్రింకింగ్ వాటర్‌గురించి అడిగారు. ఇవి కేవలం మంచినీటి సరఫరా కోసం శాఖాపరంగా తయారుచేసిన ప్రతిపాదనలు మాత్రమే. ఇవి ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. దానిగురించి సమగ్రంగా అధ్యయనం చేసిన తరువాత నిర్ణయం తీసుకుంటాము.

శ్రీ జి. ముకుందరెడ్డి: అధ్యక్షా, డి-86 టేల్యాండ్ ఏరియాస్‌గురించి మంత్రిగారు చెప్పారు. ఆయకట్టు స్టెబిలైజ్ చేయటానికి మానేరు, హుస్సేన్‌మియా వాగుల పరీవాహక ప్రాంతాల్లో లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటుచేస్తామని చెప్పారు, చాలా సంతోషం. దానితోపాటు ఆ ప్రాంతంలో చివరి భూములకు నీరందించే రెండు, మూడు చెరువులు ఉన్నాయి. వాటిని సప్లిమెంటరీ స్కీమ్స్ క్రింద తీసుకుని అప్‌గ్రేడ్ చేసి ఆయకట్టును స్థిరీకరిస్తే బాగుంటుంది. దయచేసి ఇది కూడా అంగీకరించి కాలువ చివరి ప్రాంతాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ.9.30

శ్రీ పి. లక్ష్మయ్య: అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ ముకుంద రెడ్డి గారు రెండు, మూడు పాత చెరువుల గురించి ప్రస్తావించారు. వాటికి సంబంధించి పూర్తి సమాచారాన్ని మా శాఖ ద్వారా మరియు గౌ.సభ్యుల నుండి తెప్పించు కొని ఆ సమాచారం మేరకు వాటిని తప్పకుండా పరిశీలించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

## గిరిజన విద్యార్థులకు ఉజ్వల విద్యార్థి పథకం

**ప్రశ్న నెం.5(127)**

సర్వశ్రీ ఆనం వివేకానంద రెడ్డి(నెల్లూరు), ఆదాల ప్రభాకర రెడ్డి(సర్వేపల్లి), పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి(కోవూరు), ఆనం రామనారాయణ రెడ్డి(రాపూరు), ఎమ్. వెంకటరమణ రావు (కూచినపూడి)- గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

ఎ. గిరిజన విద్యార్థుల కోసం ఉత్తమ విద్యార్థి పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెడుతున్న విషయం వాస్తవమేనా?

బి. అయితే, దీని వలన ఎంతమంది గిరిజన విద్యార్థులు లబ్ది పొందుతున్నారు?

**ముఖ్యమంత్రి గారి తరఫున సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి(శ్రీ డిఎస్ రెడ్యా నాయక్):**

ఎ. అవునండీ.

బి. 2003-04 సంవత్సరంలో ఈ పథకం కింద 5,799 మంది గిరిజన విద్యార్థులు లబ్ది పొందారు.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి: అధ్యక్షా, నమస్కారం సార్. ఈ బ్రైట్ బాయ్స్ స్కూల్ స్కీమ్ కింద 5799 మంది గిరిజన విద్యార్థులు లబ్ది పొందారని అన్నారు. ఈ సంఖ్యను ఇంకా ఎక్కువగా పెంచవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా కొన్ని ప్రయివేట్ స్కూల్స్ వారు ఇలాంటి బ్రైట్ బాయ్స్ కు సర్టిఫికెట్లు ఇస్తున్న సందర్భంలో ఆయా ఫోటోలను నాయకులు, అధికారులు యాడ్స్‌గా ఉపయోగించుకొని అధిక మొత్తంలో డొనేషన్స్ తీసుకోవడానికి వుపయోగించుకుంటున్నారు తప్పితే చల్లా యానాదులు, చెంచులు లాంటి నిజమైన గిరిజన విద్యార్థులకు ఇలాంటి స్కీమ్స్ ఇంకా చేరడం లేదు. అలాంటి తెగలకు సంబంధించిన వారు ఇంకా వేప చెట్టు, రాగి చెట్లను మహాలక్ష్మి, మహా విష్ణువు అవతారాలుగా భావిస్తూ కాలవ గట్ల వెంట జీవిస్తున్న వారుఎంతో మంది వున్నారు. కాబట్టి అలాంటి నిజంగా అర్హులైన గిరిజన విద్యార్థులందరికీ సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లలో చేరడానికి అవకాశాలు కల్పించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. గోవింద నాయక్(ఖానాపూర్)ః స్పీకర్ సర్, ఈ బ్రైట్ బాయ్స్ స్కీమ్ కింద రామంతపూర్ మరియు బేగంపేట పబ్లిక్ స్కూళ్లలో ఎస్సీ స్టూడెంట్స్‌విషయంలో యాజమాన్యంఎంత మొత్తం క్లెయిమ్ చేస్తే అంత మొత్తాన్ని చెల్లిస్తున్నారు. కాని ఎస్టీ స్టూడెంట్స్ విషయంలో వివక్షత చూపిస్తున్నారు. కాబట్టి ఎస్టీ స్టూడెంట్స్ విషయంలో కూడా ఏలాంటి వివక్షత లేకుండా ఎంత మొత్తాన్ని క్లెయిమ్ చేస్తే అంత మొత్తాన్ని చెల్లించాలని కోరుతున్నాను. అదేవిధంగా గతంలో ఫస్ట్ క్లాస్ నుండి హాస్టళ్లలో అడ్మిషన్ ఇచ్చే వారు. కాని ప్రస్తుతం ఐదవ తరగతి నుండి మాత్రమే ఇస్తున్నారు. ఈ విధంగా ఐదేళ్ల కాలానికి ఆ విద్యార్థులు ఇబ్బందులు పడవలసివస్తున్నది. కాబట్టి గతంలో లాగానే మళ్లీ ఒకటవ తరగతి నుండే వాళ్లకు హాస్టల్‌లో అడ్మిషన్ సౌకర్యం కల్పించాలని కోరుతున్నాను.

శ్రీ జి. దేముడు(చింతపల్లి)ః అధ్యక్షా, ఈ స్కీమ్‌ను బ్రైట్ స్కూళ్లలో చదివిన వారికే వర్తింపచేస్తున్నారా లేక ITDA పరిధిలోని ఆశ్రమ పాఠశాలల్లో చదివిన వారికి కూడా వర్తింపచేస్తారా?

శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం)ః అధ్యక్షా, ఈబెస్ట్ బాయ్స్ స్కీమ్ పరిధిలోకి TSP కింద గిరిజన ప్రాంతాలలోనుమరియు PTG కింద కొండ ప్రాంతాలలోనూ అదేవిధంగామైదాన ప్రాంతాలలోని ఎంతమందిగిరిజన విద్యార్థులకు లబ్ది జరిగిందో చెప్పవలసిందిగా మీ ద్వారా గౌ.మంత్రివర్యులను కోరుతున్నాను.ఇకపోతే హైదరాబాదు నగరంలోని బేగం పేట మరియు రామంతపూర్ పబ్లిక్ స్కూళ్లలో ఈ పథకం కింద అడ్మిషన్లను రెండేళ్ల నుండి మూసివేశారు. వాటిని తిరిగి ఎప్పుడు ప్రారంభిస్తారో చెప్పాలని కూడా కోరుతున్నాను. అదేవిధంగా బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో గిరిజన విద్యార్థులకుఇస్తున్న వుపకార వేతనం కేవలం రు.7500 మాత్రమే వుండగా మిగతా విద్యార్థులకు దాదాపు రు. 15 వేల వరకు ఇస్తున్నారు. కాబట్టి వీరికి కూడా ఆ మొత్తాన్ని పెంచవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎల్.రాజారావ్(పాడేరు)ః అధ్యక్షా, ఈ బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్ కింద ఎస్టీలకు సంబంధించిన అన్ని ఉప కులాలకు అవకాశం కల్పించవలసి వుండగా పాడేరు ITDA పరిధిలో అక్కడి ప్రాజెక్ట్ ఆఫీసర్ వాల్మీకి, భగత కులాల వారికి అవకాశం కల్పించడం లేదు. కాబట్టి Constitutional provision మేరకు వాళ్లకు కూడా అవకాశం కల్పించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఆర్.పి.భంజ్ దేవ్(సాలూర్)ః అధ్యక్షా, గిరిజనుల్లో వున్న నిరక్షరాస్యతను తొలగించి వారిని కూడా సంపూర్ణ అక్షరాస్యులుగా తీర్చిదిద్దడానికి ప్రవేశపెట్టిన ఇలాంటి పథకాల పట్ల వారిలో కూడా చైతన్యం కలిగి పరిపూర్ణమైన అవగాహన ఏర్పడడం వల్ల అందరూ చదువుకోవడానికి ముందుకొస్తున్న తరుణంలో ప్రభుత్వం కల్పిస్తున్న ఇలాంటి పథకాల వల్ల చాలమందికి అవకాశాలు దొరకడం లేదు. అందువల్ల వాళ్లు తమ పిల్లలను బయటి పాఠశాలలో చదివించడానికి డబ్బులు చాలక ఎన్నో ఇబ్బందులనెదుర్కొంటున్నారు. అందువల్ల ఇలాంటి పథకాలలో వాళ్లకు సీట్ల సంఖ్యను పెంచే విషయం ఆలోచించాలని మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ డి ఎస్ రెడ్యానాయక్(డోర్నకల్)ః అధ్యక్షా, ఈ బ్రైట్ బాయ్స్ స్కీమ్‌ను 1966లో ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగింది. అప్పుడు ఈ పథకం కేవలం హైదరాబాదులోనిరామంతపూర్ మరియు బేగంపేట పబ్లిక్ స్కూళ్లకు మాత్రమే ప్రత్యేకించడం జరిగింది. తరువాత 1985లో ఈ పథకాన్ని జిల్లాలలో వున్న బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో కూడా ఎంపిక ద్వారా సీట్లను కేటాయించడం జరుగుతున్నది. ఇప్పుడు రాష్ట్రంలో మొత్తం 5799 సీట్లున్నాయి. వీటిని గిరిజన జనాభా ప్రాతిపదికన కేటాయించడం జరుగుతున్నది.2002-03 సంవత్సరంలో రామంతపూర్ మరియు బేగంపేట పబ్లిక్ స్కూళ్లలో అడ్మిషన్లను నిలిపివేయడం జరిగింది. ఆ నిలిపి వేతను ఇంతవరకు పునరుద్ధరించలేదు. అదేవిధంగా ప్రతి సంవత్సరం పది శాతం సీట్లను పెంచాలన్న నియమాన్ని కూడా 2002-03 సంవత్సరంలో ఆపివేయడం జరిగింది. చాలమంది గౌరవ సభ్యులు మరియు అనేక

గిరిజన సంఘాలు కూడా వీటిని పునరుద్ధరించాలని అభ్యర్థనలు చేయడం జరిగింది. వీటిని దృష్టిలో పెట్టుకొని ఈ సంవత్సరం ఈ బెస్ట్ బాయ్స్ స్కీమ్ కింద పది శాతం సీట్లను పెంచాలనే ఆలోచనతో ప్రభుత్వం వుంది. ఇప్పటికే అడ్మిషన్స్ స్టార్ట్ అయ్యాయి కాబట్టి ఆయా స్కూళ్ల యాజమాన్యాలు అనుమతిస్తే ఈ సంవత్సరమే ప్రారంభించడానికి ప్రయత్నం చేస్తాము. లేకపోతే వచ్చే సంవత్సరం నుండి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అదేవిధంగా రామంతపూర్ మరియు బేగంపేట పబ్లిక్ స్కూళ్లలో డే స్కాలర్ మరియు హాస్టళ్లలో 23 మంది విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వడానికి ప్రయత్నాలు చేస్తున్నాము. ఇక అడ్మిషన్ల విషయంలో ఎటువంటి తేడాలుండవు. వాటికి సంబంధించిన ఎంపిక ITDA, DTWO ల ఆధ్వర్యంలో నిర్వహించే పరీక్షల ద్వారా విద్యార్థులను మెరిట్ ప్రాతిపదికన సెలెక్ట్ చేయడం జరుగుతుంది. ఇందులో సబ్ క్యాస్ట్ లాంటి తేడాలు వుండవు.

ఉ.9.40

## దేవరకొండ గిరిజన ప్రాంతాలకు ఐ.టి.డి.ఎ. ఏర్పాటు

**ప్రశ్న నెం . 6 (83)**

సర్వశ్రీ రవీంద్రకుమార్ రమావత్(దేవరకొండ), జి. దేముడు – గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

ఎ) దేవరకొండ ప్రాంతంలోని గిరిజనులు బాలికలను విక్రయించడం ద్వారా తమ జీవనోపాధిని పొందుతున్న విషయం వాస్తవ మేనా?

బి) అయితే, గిరిజనులను అభివృద్ధి పరచడానికి ఆ ప్రాంతంలో ఐటిడిఏ ప్రాజెక్టును ప్రారంభించడం జరుగుతుందా?

**ముఖ్యమంత్రి తరపున సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి (శ్రీ డి .ఎస్. రెడ్యానాయక్):**

ఎ) లేదండీ. అయితే 2001 సంవత్సరంలో 13 మంది గిరిజన బాలికలను విక్రయించిన కొన్ని సంఘటనలు ప్రభుత్వ దృష్టికి వచ్చాయి.

బి) లేదండీ. 1985 సంవత్సరం నుండి నల్గొండ జిల్లాలోని షెడ్యూల్డ్ తెగల అభివృద్ధి కోసం నవీకరించిన ప్రాంత అభివృద్ధి ఏజన్సీ(MADA) పని చేస్తున్నది.

శ్రీ రవీంద్ర కుమార్ రమావత్: అధ్యక్షా, దేవరకొండ నియోజకవర్గం దాదాపుగా మొత్తం ట్రైబల్ ఏరియా . ఈ ప్రాంతంలోని గిరిజనులు చాలా దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. సమాజంలో ఎక్కడా లేని విధంగా ఇక్కడ ఆడ శిశువులను అమ్ము

కునే దుస్థితి ఉంది. ప్రభుత్వ లెక్కల ప్రకారం 2001 సంత్సరంలో దాదాపు 13 మంది ఆడ పిల్లలను అమ్ముకోవడం జరిగిందని మంత్రిగారు తన సమాధానంలో తెలిపారు. వాస్తవంగా 13 మంది కాదు, చాలా మంది ఉన్నారు. ఇప్పటికీ ఆ పరిస్థితి కొనసాగు తోంది ఈ ప్రాంతంలో . నా నియోజకవర్గమైన ఈ దేవరకొండ ప్రాంతంలో ఎలాంటి సౌకర్యాలు లేక గిరిజనులు ఇబ్బంది పడుతున్నారు. స్కూల్స్ గాని, హాస్టల్స్ గాని లేక విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఈ నియోజక వర్గంలోని చందంపేట మండలంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు కట్టిన తర్వాత రిహాబిలిటేషన్ సెంటర్ పేరుతో అక్కడి గిరిజనులను గుట్టలు, అడవుల్లోకి నెట్టేసి సరైన సౌకర్యాలు కల్పించకపోవడం వల్ల వారు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఆడ శిశువులను అమ్ముకున్న ఈ 13 మంది కి సంబంధించి ఎటువంటి చర్యలు తీసుకున్నారు? వీటిని నివారించడానికి ప్రభుత్వపరంగా ఎటు వంటి చర్యలు తీసుకున్నారో తెలియజేయాలని కోరుతున్నాను. దేవరకొండ నియోజకవర్గ ప్రాంతంలో 1034 గ్రామాలుంటే అందులో కేవలం 127 గ్రామాలకు మాత్రమే ' మాడా ' ప్రాజెక్టును వర్తింపజేశారు. మిగతా ప్రాంతాలకు కూడా ఈ మాడా స్కీమును వర్తింపజేసి గిరిజనుల సమస్యలను పరిష్కారం చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ముఖ్యంగా ఇప్ప టికే విద్యా సంవత్సరం మొదలైంది. ఈ నియోజకవర్గంలో ఎస్.సి., ఎస్.టి., పిల్లలకు హాస్టల్స్‌లో సీట్లు లేక ఇబ్బంది పడుతు న్నారు, ఆ వసతి కల్పించాలని రోజూ మా ఇళ్ల చుట్టూ తిరుగుతున్నారు. ఇటువంటి పేద గిరిజన విద్యార్థులకు సంబంధించి హాస్ట ల్స్‌లో సీట్లు పెంచి వారికి వసతి కల్పించే అవకాశం ఉందా? దయచేసి మంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ః అధ్యక్షా, గౌరవసభ్యులు కేవలం తమ దేవరకొండ ప్రాంతం గురించి మాత్రమే చెప్పారు, రాష్ట్ర వ్యాప్తంగా కూడా పరిస్థితి అలాగే ఉంది, అయితే ఇప్పుడు వారు తమ నియోజకవర్గం గురించే ప్రస్తావించారు కాబట్టి దానికే కన్‌ఫైన్ అవుతున్నాను. దేవరకొండ నియోజకవర్గం, చందంపేట మండలంలో 27 మంది ఆడ శిశువులను అమ్మిన మాట వాస్తవమే. గుండ్లపల్లిలో – 10, పెద్దవూరా లో– 3, ఎలమనూరులో – 1, నారాయణపూర్‌లో –7, అనమోలు లో – 6 మొత్తం 27 మంది ఆడ శిశువులను 2001లో అమ్మినట్లుగా ప్రభుత్వ దృష్టికి వచ్చింది. ఆ తర్వాత ప్రభుత్వం గిరిజనులకు సంబంధించి ఒక ప్రత్యేక కార్యక్రమం తీసుకోవడం జరిగింది. గిరిజన బాలికల అమ్మకాలు జరుగుతున్న ప్రాంతాలలో గిరిజన మహిళల అభివృద్ధి కోసం వివిధ పథకాలను అమలు చేయడం జరిగింది. 2001– 2002 వ సంవత్సరంలో 150 గిరిజన కుటుంబాలకు రూ. 5.80 లక్షలు, 2002–2003 లో 184 గిరిజన కుటుంబాలకు రూ. 4.87 లక్షలు, అదే విధంగా 2003–2004 లో 254 గిరిజన కుటుంబాలకు రూ. 4.17 లక్షల మేరకు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ సంవత్సరం 2730 మంది గిరిజన మహి ళలకు ట్రెయినింగ్ ఇవ్వడం కోసం రూ. 10.46 లక్షలు కేటాయిస్తున్నాం . ఆడపిల్లలను అమ్మే దురాచారాన్ని రూపుమాపడానికి నల్గొండ జిల్లా కలెక్టర్ మాడా ప్రాజెక్టు క్రింద రూ. 26.42 కోట్ల తో ఒక యాక్షన్ ప్లాన్‌ను తయారుచేయడం జరిగింది. ఇదే గాకుండా మహిళాభివృద్ధి కోసం మహిళా, శిశు సంక్షేమ శాఖా వారు 437 అంగన్‌వాడీ కేంద్రాలను అక్కడ ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. అనియత విద్య, బాలికా సమృద్ధి యోజన, బాలికా శిశు సంరక్షణ పథకం, శాశ్వత గృహ నిర్మాణ పథకం వంటి కార్యక్రమాలను కూడా తీసుకుంటున్నాం .

గౌరవ సభ్యులు మాడా ప్రాజెక్టు గురించి ప్రస్తావించారు. నల్గొండ జిల్లాలోని 22 మండలాలలో 147 గ్రామాలలో 18 మాడా పథకాలు పని చేస్తున్నాయి. ఈ పథకం క్రింద ప్రతి సంవత్సరం రూ. 4కోట్ల వరకు నిధులు ఇస్తున్నాం . ఈ పథకాన్ని మరి కొన్ని గ్రామాలకు వర్తింపజేయాలని వారు కోరారు. దానికి ఒక పద్ధతి ఉంది. ఏదైనా ఒక ప్రాంతంలోని పది వేల జనాభాలో యాభై శాతం తగ్గకుండా గిరిజన జనాభా ఉంటే తప్ప వారికి మాడా స్కీము వర్తింపజేయడానికి అవకాశం లేదు, ఇవి గైడ్‌లైన్స్ . కావున ఈ ప్రాజెక్టు క్రింద కొత్త గ్రామాలు చేర్చడానికి అవకాశం లేదు.

శ్రీ సున్నం రాజయ్యః సార్, ఇది చాలా ముఖ్యమైన విషయం, దయచేసి ఈ క్వశ్చన్‌ను పోస్ట్‌పోన్ చేయండి. మంత్రి గారు అన్ని వివరాలు చెప్పలేదు.

MR.SPEAKER: There is no need for any postponement. మంత్రిగారు చాలా వివరంగా సమాధానం చెప్పారు. If you want to add anything more to it, I shall give you an opportunity. Now I am going to Question No.130. I have called Minister for Panchayat Raj.

(INTERRUPTIONS)

MR.SPEAKER: Question No. 7(130) is postponed on the request of the Members. It is already 9.30 a.m. From now onwards, only single supplementaries will be given. I am going to Question No.56.

(INTERRUPTIONS)

SRI NOMULA NARASIMHAIAH: One submission sir. When will the question be posted?

MR.SPEAKER: There are no submissions once the question is postponed. At a convenient time, it will be posted. Please take your seats. We have postponed the question. I will post it at a convenient time. You leave it to me. I am the Speaker and I will decide as to when to post it. Please take your seats. Chief Whip and Whip, please ask the Members to cooperate. I have postponed the question as per their request. If you have any request you can come to my chamber and speak. Now, let us take up Question No.56.

## మెట్‌పల్లి నియోజక వర్గంలోని ఆయకట్టు చివరి భూములకు ఎస్.ఆర్.ఎస్.పి. నీటి సరఫరా

ప్రశ్న నెం . 8(56)

శ్రీ కొమ్మిరెడ్డి రాములు (మెట్‌పల్లి)– గౌరవనీయులైన భారీ సాగునీటి శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

ఎ) కరీంనగర్ జిల్లా, మెట్‌పల్లి నియోజకవర్గంలోని చిట్టచివరి గ్రామాలకు సేద్యం కోసం ఎస్ఆర్ఎస్పి నీరు అందడం లేదనే విషయం వాస్తవమేనా?

బి) అయితే, చిట్టచివరి ఆయకట్టుకు నీటిని సరఫరా చేయడానికి ఉద్దేశించిన చర్యలేమిటి?

**భారీ సాగునీటి శాఖా మంత్రి(శ్రీ పొన్నాల లక్ష్మయ్య)ః**

ఎ) అవునండీ.

బి) కాకతీయ కాలువ డి.21 నుండి డి.29 వరకు గల పంపిణీ వ్యవస్థ మెట్‌పల్లి నియోజకవర్గం క్రిందకు వస్తుంది. ఈ పంపిణీ వ్యవస్థ క్రింద 27,866 ఎకరాల ఆయకట్టు ఉంది. ఆంధ్రప్రదేశ్–III ప్రపంచ బ్యాంకు నిధులతో ఈ పంపిణీ వ్యవస్థలు, వాటి చిన్న తరహా వ్యవస్థల ఆధునీకరణ, పునరావాసాన్ని చేపట్టడమైంది. ఈ పనులను అన్ని విధాలా జూలై, 2004 నాటికి పూర్తి చేయడమవుతుంది. ఈ పునరావాస పనులు పూర్తయిన తరువాత చిట్టచివర ప్రాంతాల సమస్య పరిష్కారమవుతుంది. ఈ చిట్టచివరి ప్రాంతాలన్నింటికీ ఖచ్చితంగా సాగునీరు లభిస్తుంది. నీటి క్రమబద్ధీకరణ కాలంలో సమర్థ నీటి క్రమబద్ధీకరణ కోసం పోలీసులు, రెవెన్యూ, రైతు ప్రతినిధులతో కూడిన టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయడమవుతుంది. చిట్టచివరి ప్రాంతాలకు సాగునీటిని సమకూర్చడానికి కృషి చేయడం జరుగుతున్నది.

ఉ.9.50

శ్రీ కె.రాములుః అధ్యక్షా, హామి ఇచ్చారు ధన్యవాదాలు . చిట్టచివరి గ్రామాల వరకు నీరు అందడం లేదని రైతులు కెనాల్ తెంపుకొని వెళ్లినప్పుడు మల్లాపూర్ మండలాధ్యక్షుడు వేంపేట నర్సారెడ్డి మీద, మిగతా గ్రామస్తుల మీద కేసు పెట్టడం జరిగింది. వారి మీద పెట్టిన కేసులను విత్‌డ్రా చేయాలని కోరుతున్నాను. రీ లోకలైజేషన్ చేసి ఇంకా కొన్ని ఎకరాలకు నీరు అందేలా ప్రయత్నం చేయాలని కోరుతున్నాము. ఇబ్రహీంపట్నం మండలంలో కొన్ని గ్రామాలు , మెడ్‌పల్లి మండలంలోని గ్రామాలకు , బరిదిపూర్ మొదలైన గ్రామాలకు రీ లోకలైజేషన్ చేయించి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీళ్లు ఇప్పించే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః మెడ్‌పల్లి అసెంబ్లీ నియోజక వర్గంలో 34 గ్రామాలకు డి –21, 29 ద్వారా 27866 ఎకరాలకు నీటి సరఫరా చేయడానికిగాను జూలై 2000 నాటికి మిగతా పనులు పూర్తి చేసి చివరి ప్రాంతాలకు నీళ్లు అందించే కార్యక్రమం చేస్తాము. రైతుల మీద పెట్టిన కేసులను ఎత్తి వేయడం గురించి పరిశీలిస్తాము.

## హైదరాబాదు జిల్లాలోని పాఠశాలల అభివృద్ధి

ప్రశ్న నెం .9(99)

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి – గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియ చేస్తారాః

ఎ. హైదరాబాదు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు మిక్కిలి దయనీయ స్థితిలో ఉన్న విషయం వాస్తవమేనా?

బి. 2003–04 సంవత్సరంలో ఈ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం మంజూరు చేసిన రు.5కోట్లు మొత్తాన్ని పై ప్రయోజనం కోసం ఖర్చు చేయాని విషయం వాస్తవమేనా?

సి. అయితే అందుకు గల కారణాలు ఏమిటి?

**పాఠశాల విద్యాశాఖామాత్యులు (శ్రీమతి ఎస్.రాజ్యలక్ష్మి):**

ఎ. అవునండి.

బి. అవునండి.

సి. మంచి నాణ్యత కలిగిన ఫర్నిచర్ సేకరించడానికి కార్య విధానం ఖరారు చేయబడుతూ ఉంది. దీనిని ఇటీవలే రూపొందించినందున రాబోవు మూడు నెలల్లో పాఠశాలలకు అవసరమైన ఫర్నిచర్‌ను సరఫరా చేయడమవుతుంది.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డిః అధ్యక్షా, హైదరాబాదు నగరం హైటెక్ నగరం . హైటెక్ నగరంలో పిల్లలు చెట్ల క్రింద కూర్చుని చదువుకునే పరిస్థితి ఈ రోజు కూడా ఉంది. గతంలో హైదరాబాదు సరౌండింగ్స్‌లో రంగారెడ్డి జిల్లాలో ఉన్న ప్రభుత్వ భూములను వేలం వేసి పాఠశాలలకు ఖర్చు చేస్తున్నామని మేము పత్రికలలో చూశాము. హైదరాబాదులో స్కూల్స్ పరిస్థితి దయనీయంగా ఉంది. స్కూల్సులో మరుగుదొడ్లు, కుర్చీలు, బల్లలు లేవు. రంగారెడ్డి జిల్లాలో ఇంకా చాలా జిల్లాలలో పరిస్థితి దయనీయంగా ఉంది. రు.5కోట్లు మంజూరు చేసినా ఫర్నిచర్ తీసుకోలేకపోయారు.

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి: హైదరాబాదు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు సదుపాయాలు కల్పించడానికి హైదరాబాదు మున్సిపల్ కార్పోరేషన్ వారు 2003వ సంవత్సరం ఫిబ్రవరి నెలలో రు.5 కోట్లు మంజూరు చేసిన మాట వాస్తవము. ఈ మొత్తంతో హైదరాబాదు జిల్లాలో 828 పాఠశాలలకు ఫర్నిచర్ కొనుగోలు చేయడానికి నిర్ణయించడం జరిగింది. గతంలో స్థానిక తయారీదార్ల నుండి కొనుగోలు చేసినటువంటి ఫర్నిచర్ నాశిరకంగా ఉన్నందున అటువంటి పొరపాటు పునరావృతంగా కాకుండా ఉండేందుకు గోద్రెజ్ కంపెనీ నుండి ఫర్నిచర్ కొనుగోలు చేయాలని అనుమతించాలని కోరుతూ తే.26 .5.03న జిల్లా కలెక్టరు నుండి ప్రభుత్వానికి ప్రతిపాదన పంపడం జరిగింది. ఒకే కంపెనీ నుండి కొనుగోలు చేయడం టెండర్లకు విరుద్ధమని ప్రభుత్వం 12.3.04న జిల్లా కలెక్టర్ ప్రతిపాదన వెనుకకు పంపడం జరిగింది. దీనికి సంవత్సర కాలం పట్టింది. ఫర్నిచర్ కొనుగోలుకు సంబంధించి 3.6.2004న సాంకేతిక కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీలో జిల్లాకలెక్టర్‌తోపాటు జాయింట్ కలెక్టర్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్, విద్యాశాఖలోని /సర్వీసెస్/జాయింట్ డైరెక్టర్, చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, జిల్లా విద్యాశాఖాధిపతి సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ టెండర్సు పిలిచి చర్యలు తీసుకుంటుంది. మూడు నెలల్లో హైదరాబాదు జిల్లాలోని 575 ప్రైమరీ పాఠశాలలకు, 96 అప్పర్ ప్రైమరీ పాఠశాలలకు, 158 హైస్కూల్సుకు ఫర్నిచర్ సరఫరా చేయడం జరుగుతుందని తెలియ చేస్తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి(హిమాయత్‌నగర్): స్కూల్ బిల్డింగ్సు లేవు. ఫర్నిచర్ ఎక్కడ పెడతారు? ఈ ప్రశ్న చాలా ముఖ్యమైనది. చెట్ల క్రింద స్కూల్సు నడుపుతున్నారు. ఈ ప్రశ్నను పోస్ట్‌పోన్ చేయండి.

మిస్టర్ స్పీకర్: ఉ. 9.30గంటల తరువాత సింగిల్ సప్లిమెంటరీస్. మీకు ఇంకా సమాచారం కావాలంటే మీరు వేరే రూపంలో రండి. You please come in some other form. I will give you opportunity. ప్రశ్న ప్రాధాన్యత అర్థం చేసుకున్నాను. మినిస్టర్‌గారు చాలా వివరంగా సమాధానం చెప్పారు. మీకు వచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకొని ఈ ప్రశ్నను వేరే రూపంలో అడగండి. I will admit it. I understand your anxiety. But there is not much that I can do now. Please take your seat. I cannot go on postponing questions at the request of each and every member. You are not entitled for that request. It is answered adequately.

(Continued interruptions from Sri G.Kishan Reddy)

If you want some more information on this question please come in some other form. You come and meet me in my chamber. I will explain the procedure to you.

## అనాథ శిశువుల చట్ట విరుద్ధ దత్తత

ప్రశ్న నెం .10(107)

శ్రీ శ్యామ్ సుందర్ శివాజి (సోంపేట) – గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియ చేస్తారా:

ఎ. రాష్ట్రంలో అధిక సంఖ్యలో అనాథ పిల్లలను అక్రమంగా దత్తత తీసుకుంటున్న విషయం వాస్తవమేనా?

బి అయితే అందుకు బాధ్యులైన వ్యక్తులపై తీసుకున్న చర్య ఏమిటి?

**ముఖ్యమంత్రి తరపున టూరిజమ్ శాఖామాత్యులు (శ్రీమతి జె. గీతారెడ్డి):**

ఎ. అవునండీ. 1999 సంవత్సరంలో రెండు ప్రయివేటు సంస్థల నుండి 228 మంది పిల్లలను కాపాడడమ్మైంది. 2001 సంవత్సరంలో ఏడు సంస్థల నుండి 186 మంది పిల్లలను కాపాడడమ్మైంది.

బి. సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేయడమ్మైంది. వారిని విచారించడమవుతున్నది.

ఉ.10.00

MR. SPEAKER : Sri Sivaji is not there. I will give opportunity to Sri Atchen Naidu. But this should not be a precedent.

శ్రీ కె. అచ్చెన్నాయుడు : అధ్యక్షా, పిల్లలను అక్రమంగా దత్తత తీసుకున్న కార్యక్రమం రాష్ట్రంలో సంచలనం సృష్టించినటువంటి సంగతి మనందరకూ తెలుసు. అయితే ఈ విషయాన్ని మీద్వారా స్పష్టంగా ప్రభుత్వాన్ని, మంత్రిగారిని నేను అడగదలచుకున్నాను. ఈ దత్తత కార్యక్రమంలో అక్రమంగా తీసుకున్నటువంటి వారిపైన ప్రభుత్వం ఇంతవరకు ఏమి చర్యలు తీసుకుంది? ఇంతవరకు అక్రమంగా దత్తత తీసుకున్నటువంటి పిల్లల సంఖ్య ప్రభుత్వం దగ్గర ఏదైనా వుందా? ఈ దత్తత కార్యక్రమం చేస్తున్నటువంటి ప్రైవేటు సంస్థలపై ప్రభుత్వ పర్యవేక్షణ కూడా లేని మాట వాస్తవమేనా? చివరగా ప్రభుత్వంనకు తెలిసే విధంగా దత్తత తీసుకునే కార్యక్రమం చేయడానికి, ప్రత్యేకంగా ఏదైనా ఒక చట్టాన్ని తీసుకువచ్చే ఆలోచన ప్రభుత్వం దగ్గర వుందా? అని చెప్పి మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

టూరిజం శాఖా మంత్రి (డా.జె. గీతారెడ్డి) : అధ్యక్షా, గౌరవసభ్యులు అడిగినటువంటి ప్రశ్నకు చర్యలు తీసుకోవడం జరిగింది. అంటే వారిని సిబిసిఐడి.,కి అప్పచెప్పడం జరిగింది. కేసులు ఇప్పుడు 9వ మెట్రోపాలిటన్ కోర్టులో వున్నాయి. Law will take its own course. అదే విధంగా పిల్లలు ఎంతమందని వారు అంకెలు అడిగారు. 1999లో రెండు సంస్థలలో ఒకటైన Good Samaritan Evangelic Social Welfare Association, Hyderabad నుండి 56 మంది పిల్లలను రక్షించడం జరిగింది. రెండవ అసోసియేషన్ ఆర్గనైజేషన్ పేరు Action for Social Development, Hyderabad నుండి 172 మంది పిల్లలను మేము రక్షించడం జరిగింది. అదే విధంగా రెండవసారి ఒక సంవత్సరంలో దాదాపు 186 మంది పిల్లలను మేము రక్షించడం జరిగింది. ఆ వివరాలన్నీ కూడా ఇక్కడ వున్నాయి. వీటిని ఆపడానికి ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా? అని గౌరవసభ్యులు అడిగారు. ఈ కేసులు నమోదై, సిబిసిఐడి.,కి అప్పచెప్పిన తరువాత మేము వారి లైసెన్స్‌లను రద్దు చేయడం జరిగింది. ఇప్పుడు మన రాష్ట్రంలో ఒకే ఒక్క సంస్థ Women and Child Welfare శిశువిహార్ ద్వారానే పిల్లలను తీసుకోవచ్చు. తరువాత ఆ పిల్లలను షిఫ్ట్ చేయడం జరిగింది. షిఫ్ట్ చేసిన పిల్లలను శిశువిహార్ అంటే హైదరాబాద్‌లో వున్న మెయిన్ బ్రాంచ్‌కి, చిత్తూరులో వున్న బ్రాంచ్‌కి మాత్రమే అర్హత వుంది. కారా గైడ్‌లైన్స్ ప్రకారం, సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ ప్రకారం ఎవరైనా ఉల్లంఘించినా వారిపైన చర్యలు తీసుకుంటాము. ఏ అడాప్షన్ ఏజెన్సీకి అడాప్షన్ అనేది లేకుండా ఈ ఒక్క సంస్థకే పూర్తి బాధ్యతలు అప్పగించడం జరిగింది. This is under the Women and Child Welfare Department.

## జీరో అవర్

MR. SPEAKER : Now I am going to Zero Hour.

SRI Y. RAMAKRISHNUDU : Sir, yesterday we gave a notice unde rule 63. Government promised that a statement would be given today. I expect that a statement would be given now. I request the Government to make a statement.

MR.SPEAKER: I will ask them to make arrangements for that.

SRI Y.RAMAKRISHNUDU: At least assurance should be given as to when it is going to be given.

MR. SPEAKER: I will see that it comes up shortly.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, మీరు ఎప్పుడు ఆదేశిస్తే అప్పుడు స్టేట్మెంట్ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది.

మిస్టర్ స్పీకర్ : తొందరలో చేస్తాను. Now Zero Hour. Before the Question Hour begins I would like to bring to the notice of the members that ..జీరో అవర్లో ప్రతి సభ్యుడికీ మూడు నిమిషాల సమయం వుంటుంది. ఆ సమయంలో మీరు చెప్పే విషయాలు చెప్పండి. మీరు చెప్పిన ఇష్యూని ప్రభుత్వం మూడు రోజులలో సంబంధిత సభ్యుడికి జవాబు తెలపడం జరుగుతుంది. వ్రాతపూర్వకంగా జవాబులు పంపుతారు. వీలైనంత త్వరగా పంపుతారు. I said within three days. స్పెసిఫిక్గా ఒక ప్రశ్నకు సమాచార సేకరణలో ఆలస్యమైతే, ఆ విషయం సంబంధిత సభ్యుడికి తెలియజేసి వారం రోజుల టైం తీసుకోవచ్చు.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి : అధ్యక్షా, సమయం ఎక్కువ పడుతుంది. ఎందుకంటే వారు ఏమి అడుగుతారో ఎవ్వరికీ తెలియదు. జిల్లాలనుండి, తాలూకాల నుండి, మండలాల నుండి సమాచారం రావలసి వుంటుంది. కాబట్టి, please extend time at least by a week.

MR. SPEAKER : It is very clear. It is within three days. But in cases where the information has to be obtained from the Districts and if that is time consuming, you can take one week.

శ్రీ కె. అచ్చన్నాయుడు : అధ్యక్షా, నిన్నటి రోజున విజయవాడ, శారదా కళాశాలలో ఎం.సి.ఏ., చదువుతున్న 24 సంవత్సరముల శ్రీలక్ష్మిని అతి దారుణంగా, సభ్యసమాజం తలదించుకునే విధంగా ఒక ఉన్మాదిచే హత్య కావించడం రాష్ట్రంలోనే సంచలనం కలిగించింది. ఈ రోజు ఈ రాష్ట్రంలో చదువుతున్నటువంటి విద్యార్థినీ, విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు తీవ్రమైన ఆందోళన చెందుతున్న పరిస్థితి ఏర్పడింది. అయితే అసెంబ్లీ జరుగుతున్న సమయంలో ఇంత సంచలనం రేపిన ఈ హత్యను ప్రభుత్వం స్టేట్మెంట్ రూపంలో స్పష్టంగా తెలియజేస్తుందని మేమందరమూ కూడా ఎదురుచూశాము. అటువంటి పరిస్థితి ప్రభుత్వం ఈ రోజు చేయలేదు. ఈ విషయం గురించి ప్రభుత్వాన్ని నేను స్పష్టంగా అడుగుతున్నాను. ఈ రాష్ట్రంలో వున్నటువంటి విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులకు, విద్యార్థినీ విద్యార్థులకు మనోధైర్యం కలిగించవలసిన బాధ్యత ఈ సభలో మనందరిపైనా వుంది. అంతకంటె ఎక్కువగా ప్రభుత్వం పైన వుంది. ఈ కార్యక్రమంపైనా, జరిగినటువంటి సంఘటన పైన ప్రభుత్వం ఏవిధమైనటువంటి చర్య తీసుకుంటుందో స్పష్టంగా ఈ సభలో తెలియజేయాలి. అధ్యక్షా, జీరో అవర్లో చెప్పిన విషయం గురించి మూడు రోజుల తరువాత తెలియజేస్తారని మీరు చెప్పారు. కొన్ని అత్యవసరమైన విషయాలు వున్నప్పుడు వెంటనే ప్రభుత్వం స్పందించవలసిందిగా కోరుతున్నాను. ఇది చాలా అత్యవసరమైన విషయం. మనందరమూ కూడా ఈ రాష్ట్రంలోని విద్యార్థినీ విద్యార్థులకు మనోధైర్యం ఇవ్వాలి. కాబట్టి ఈ రోజు స్పష్టంగా ప్రభుత్వం ఒక స్టేట్మెంట్ రూపంలో ఇవ్వాలి. ఇంతవరకు హత్య చేసినటువంటి మనోహర్పైన ప్రభుత్వం ఏవిధమైన చర్యలు తీసుకుంటుందో తెలియజేయాలని చెప్పి మీద్వారా ప్రభుత్వాన్ని, మంత్రిగారిని కోరుతున్నాను.

MR. SPEAKER : Every Minister will make a note of the issue raised. I already gave a direction to the Government to give information within three days. Minister for Legislative Affairs is making a note of it.

శ్రీ కె. రోశయ్య ః గౌరవసభ్యులు చెప్పిన ప్రస్తావన నోట్ చేసుకోవడం జరిగింది. వారికి తెలియపరుస్తాను.

శ్రీ ఎం. సత్యనారాయణ రెడ్డి (హన్మకొండ) ః అధ్యక్షా, ఇది తెలంగాణాలో రెండవ మహా నగరమైన వరంగల్ నీటి సమస్య.

త్రాగు నీటి కరువు రామా, గొంతెండి పోయెరా రామా
కాకతీయుల మహానగరం తల్లడిల్లెను ప్రతి దినం
ఏ దిక్కుతోచక జనం ....

మిస్టర్ స్పీకర్ ః రిప్రజెంటేషన్‌ను పాట రూపంలో ప్రజెంట్ చేస్తున్నారు. అది అలవాటుగా తీసుకోకూడదు.

శ్రీ ఎం. సత్యనారాయణ రెడ్డి ః అధ్యక్షా, వరంగల్ నగరానికి వున్న సమ్మర్‌ట్యాంకులు, ధర్మసాగర్ స్టోరేజి చెరువులలో ఒక్క చుక్క నీరు లేకుండా మొత్తం ఎండిపోయింది. రెండవది వడ్డేపల్లి చెరువులో కేవలం 12 రోజులకే అంటే నేటినుండి 12 రోజులకే సరిపోయే నీళ్లు వున్నాయి. భద్రకాళి చెరువులో కేవలం ఈ రోజు నుండి 18 రోజులకు సరిపోయే నీళ్లు వున్నాయి. 7 లక్షల జనానికి నీటికి కటకట వచ్చి, వున్న నీళ్లను 4 రోజులకు ఒకసారి వదులుతున్నారు. 15 మిలియన్ గ్యాలన్ల వదిలే చోట 9 మిలియన్ గ్యాలన్‌లే వదులుతున్నారు. చాలా తక్కువ పరిమాణంలో, అది కూడా 4,5 రోజులకు ఒకసారి ఇస్తున్నారు. వడ్డేపల్లి చెరువులో open wells త్రవ్వి అక్కడి నుండి కొద్దిగా నీళ్లు వదులుతున్నారు. భారీ ఇర్రిగేషన్ శాఖా మంత్రిగారి ఆధ్వర్యంలో వెంటనే కాకతీయ కెనాల్ ద్వారా నీళ్లు వదలకున్నట్లయితే మహా గగ్గోలు, విపత్కర పరిస్థితి వస్తుందని చెప్పాము.
ఉ. 10.10

అధ్యక్షా, ఈ విషయంలో మంత్రిగారు స్పందించాలని కోరుతున్నాను. కాకాతీయ ఎస్.ఆర్.ఎస్.పి ఇంజనీర్లు అక్కడి అధికారులు ఆగస్టులో నీళ్లు వదలలేదని అక్కడి ప్రజలు అంటున్నారు. కేవలం కాలువకు ఉండే చిన్న మరమ్మత్తులకు చాలా టైం తీసుకున్నారు. నగరంలో చాలా దారుణమైన పరిస్థితి ఉంది. దయచేసి జూలై 1వ తేదీకైనా లేక మొదటి వారం చివరి లోగానైనా తప్పకుండా సి.యం.డి నీళ్లు వదిలిపెట్టాలని కోరుతున్నాను. కాబట్టి, అక్కడ సాంకేతిక తాకట్లు పెట్టకుండా డెడ్ స్టోరేజ్ నీళ్లనైనా పంపింగ్ చేసి వరంగల్ లోని ప్రాంతాలకు నీళ్లు వచ్చేలా ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. కాకతీయ కాలువ మీద ఆధారపడే నా నియోజక వర్గంలో సుమారు 48 గ్రామాలు గుట్టలమ్మ చెరువు, ఆశనిపర్తి చెరువుల మీద ఆధారపడి ఉన్నాయి. వాటి ఫీడింగ్ కూడా కాకతీయ కాలువ చెయ్యవలసి ఉంది. ఇది దాదాపు 8 - 9 లక్షల మంది ప్రజల దాహార్తికి సంబంధించిన విషయం. తక్షణమే ప్రభుత్వం స్పందించి వారం పది రోజుల లోగా ఈ కాలువ నీళ్లను వదిలి పెట్టే కార్యక్రమం చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, ఇది రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి గిరిజన విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించినటువంటి అంశం. మన రాష్ట్రంలో ఉన్నటువంటి గిరిజన ప్రాంతాలలోని 8 ఐ.టి.డి.ఏలలో నడుపుతున్నటువంటి గిరిజన విద్యా వికాస కేంద్రాలను గత ప్రభుత్వం రేషనలైజేషన్ పేరుతో వందల గ్రామాలలో ఉన్నటువంటి పాఠశాలలను రద్దు చేశారు. దాని ఫలితంగా విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటి నుండి గిరిజన విద్యార్థులు అయోమయంలో ఉన్నారు. ఎందుకంటే, ఖమ్మం జిల్లాలో 50

గిరిజన విద్యా వికాస కేంద్రాలను రద్దు చేశారని అధికారులు చెబుతున్నారు. విజయనగరం జిల్లాలో 20 గిరిజన విద్యా వికాస కేంద్రాలను పాఠశాలలు రద్దు చేశారు. రాష్ట్రంలో ఉన్నటువంటి ఐ.టి.డి.ఏ పాఠశాలలో, మారుమూల ప్రాంతాలలో ఉన్నటువంటి గిరిజన విద్యార్థులు చదువుకునే అవకాశానికి దూరమయ్యే పరిస్థితి ఉంది. కేవలం పది మంది విద్యార్థులున్నారనే నెపంతో ఆ పాఠశాలను రద్దు చేయడం వల్ల పశువుల కాపరులకు, కూలీలకు లేక ఇంకేదో పనికి వెళ్లే వారు విద్యకు దూరమయ్యే పరిస్థితి ఉంటుంది. కాబట్టి గత ప్రభుత్వం లాగా కాకుండా, ఈ రాష్ట్రప్రభుత్వం వెంటనే రివోక్ చేసి, గ్రామీణ ప్రాంతాలలో, కొండ ప్రాంతాలలో, ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్న గిరిజన విద్యార్థులకు చదువు చెప్పించే విధధంగా రద్దు చేసిన పాఠశాలలను వెంటనే పునరుద్ధరణ చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, లేని ఎడల కొండలు, వాగులు, గుట్టలు దాటి పది పదిహేను కి.మి. దాటి పాఠశాలలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. కాబట్టి తక్షణమే ప్రభుత్వం స్పందించి ఏ ఊరిలో పాఠశాల ఉంటే ఆ ఊరిలో చదువుకునే విధంగా గిరిజన విద్యార్థులందరికీ అవకాశం కల్పించాలని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను.

శ్రీ షేక్ నాజర్ అలీ(విజయవాడ – పడమర): అధ్యక్షా, మన రాష్ట్రంలో దాదాపు 20 లక్షల మంది అమాలి కార్మికులు ఇ.ఎస్.ఐ, సి.డబ్ల్యు.సి, ఎస్.డబ్ల్యు.సి సివిల్ సైప్లైస్ కార్పొరేషన్ ప్రైవేట్ గోడౌన్‌లలో పనిచేస్తున్నారు. వీరందరూ కూడా రైస్ మిల్, కూరగాయలు, పూలు, పండ్ల మార్కెట్‌లకు ట్రాన్స్‌పోర్ట్‌లో అనేక గ్రామాల నుండి పట్టణాలకు తీసుకొచ్చే నిమిత్తం లక్షలాది మంది కార్మికులు పనిచేస్తున్నారు. దేశానికి స్వాతంత్ర్యం లభించి 56 సంవత్సరాలైనా అమాలి కార్మికులకు సరైన చట్టం రాలేదు. దేశంలో కనీసం 37 వేల కోట్ల మంది సమగ్రమైన చట్టం లేక ఇబ్బందులు పడుతున్నారు. అలాగే మన రాష్ట్రంలో రెండు కోట్ల మందికి సమగ్రమైన చట్టం లేక అనేక ఇబ్బందులు పడుతూ ప్రైవేట్ యాజమాన్యం చేతిలో నిలిగిపోతున్నారు. వారికి అమాలి సంక్షేమ చట్టం తేవాలని అనేక వేల మంది ఈ నగరానికి విచ్చేసి గౌరవనీయ ముఖ్యమంత్రి గారికి, కార్మిక శాఖ మంత్రి గారిని కలసి వినతిపత్రం ఇవ్వడానికి వస్తున్నారు. కాబట్టి అమాలి కార్మికుల ఎడల సంక్షేమ చట్టాన్ని ఈ రాష్ట్రంలో తీసుకురావాలని కోరుతున్నాను. మన దేశంలో తమిళనాడు, మహారాష్ట్ర రాష్ట్రాలలో అమాలీలకు చట్టాలు తీసుకొచ్చారు. మన రాష్ట్రంలో అయితే ఎలాంటి ప్రావిడెంట్ ఫండ్ కాని ఇ.ఎస్.ఐ కాని చట్టాలలో లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి ఆ కార్మికుల ఎడల ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని అమాలీలకు సమగ్ర చట్టాలను తీసుకురావాలని కోరుతున్నాను.

SRI G. VINOD: Sir, we will examine the request and we will give an answer in three days.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో భూసంస్కరణలు అమలులోకి వచ్చిన తరువాత ఇంకా పేద ప్రజలకు బంజరు భూమి కాని సాగు భూమి కాని పూర్తిగా పంపిణీ చేయలేదు. అసలు ఈ రాష్ట్రంలో బంజరు భూమి ఎంత ఉంది, ఎప్పటిలోగా ఈ బీడు భూమిని పంపిణీ చేస్తారు, మిగులు భూమి ఎంత ఉంది? ఉదాహరణకి ఒంగోలులోని కలక్టరేట్ కార్యాలయం ఎదుట దళితులు 1970 నుండి ప్రొవిజనల్ పట్టాలిచ్చి సాగులో ఉన్నటువంటి ఆ భూమికి డి.కె పట్టాలు ఇవ్వాలని అడుగుతున్నప్పటికీ ఇవ్వడం లేదు. 1970 నుండి వాళ్లను వేదిస్తున్నారు. ఒక పక్క సభ జరుగుతున్నప్పటికీ, ఒంగోలులోని ఈ దళితులు కలక్టరేట్ కార్యాలయం ఎదుట ఆత్మాహుతి చేసుకుంటున్నారు. పట్టాలు ఇవ్వాలని 1970 నుండి అడుగుతున్నప్పటికీ ఇప్పటివరకు ఇవ్వలేకపోయాము. అసలు భూసంస్కరణల మిగులు భూమి ఎంత, ఎప్పటి లోగా పేద ప్రజలకు పరిపణి చేస్తారు, అదే విధంగా సాగుబడకుండా ఇంకా బీడు పడిన భూమి ఎంత ఉంది? బంజరు భూమి ఎంత ఉంది, వీటన్నిటి మీద ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలని, దళితుల సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సరైన సమయంలో వారికి అందజేయడం జరుగుతుంది.

After two years, again he came back and stayed in Hyderabad city for forty days. He came to attend the funeral of his brother-in-law. Then also, he was not arrested. But now when he has come to attend for a marriage reception, he is arrested illegally and he has been detained. But no charges have been framed.

میں حکومت سے یہ پوچھنا چاہتاہوں کہ کیا مسلمانون کے ساتھ انصاف ہو گیا نہیں، مسلمانوں پر پولیس کا ظلم وزیادتی ختم ہو گی یا نہیں - پورے اعتماد اور توقعہ کے ساتھ سارے ریاست کے مسلمانوں نے کانگریس کے حق میں ووٹ دیا اس امید پر کے یہ حکومت ھمارے ساتھ انصاف کریگی - ایسا نہ ہو کہ ووٹ کا انعام ہمارے نوجوانوں کو جیل ہو -

For the last ten days, he has been detained.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తగు చర్యలు తీసుకుంటాము.

MR.SPEAKER: The Minister will come back to you with a reply. Since the matter is urgent, the Government will take necessary action.

ఉ. 10.20

MR. SPEAKER: Your views have been well taken. You know pretty well that you will not get answers in the zero hour. Your representation has been noted by the Government. The Government will come back to you.

جناب اکبرالدین اویسی - انیس محی الدین پولیس کی custody میں تقریبا دس روز سے ہے اس تعلق ہماری پارٹی متعلقہ منسٹر صاحب سے تحریری نمائیندگی کر چکے ہیں -

శ్రీ ఎం.ఎ. గఫూర్: ఇల్లీగల్ డిటెన్షన్ సంగతి చెప్పమనండి. చట్ట సభలో చెప్పకపోతే ఎక్కడ చెబుతారు?

MR.SPEAKER: The Government will come back to you. I have given them a direction. The matter has been raised in the zero hour.

Zero hours میں آپ جو بھی مسئلہ کو ایوان میں پیش کرتے ہیں اس کا جواب تحریری طور پر متعلقہ منسٹر صاحب آپکو تین دن کے اندر جواب بھیج دینگے

We could do nothing at this point.

శ్రీ నోముల నర్సింహయ్య: హోం మినిస్టర్‌కు రిప్రజెంటేషన్ ఇచ్చామని చెబుతున్నారు. గవర్నమెంట్ దృష్టిలో ఉంది.

MR.SPEAKER: You come in a different form. Then, probably I can admit it. This is zero hour. You know that you cannot get replies in the zero hour. Sensing the urgency, the Government has come forward.

جناب محمد مقتدر اخاں - کوئی جواب دینے والے منسٹر صاحب ایوان میں موجود نہیں ہے

MR. SPEAKER: No more on this. I have called Narsi Reddy.

శ్రీ ఎం.ఎ. గఫూర్ః ఇది జనరల్ ఇష్యూ. ఈ రోజు సాయంత్రం చెప్పమనండి. హైదరాబాద్ సిటీకి సంబంధించినది.

MR. SPEAKER: Please take your seats. I do not want to bring in a new precedent.

جناب اکبرالدین اویسی - منسٹر صاحب سے پہلے ہی نمائندگی کر چکے ہیں

శ్రీ ఎం. ఎ. గఫూర్ః హైదరాబాద్ సిటీకి సంబంధించినది. రేపయినా చెప్పమనండి.

MR.SPEAKER: Within three days, the Government will give reply. It might have happened in Hyderabad or anywhere else. Rules are applicable equally to every body. Now, please take your seats. Reply within three days is also not in the inner limit. Once the Government gets information, they may come back to you earlier also.

SRI AKBARUDDIN OWAISI: Somebody from the Government side can give the assurance.

(INTERRUPTIONS FROM THE MEMBERS BELONGING TO THE MIM PARTY)

MR.SPEAKER: I can understand your agony. I have given a direction and the Government will come back to you with a reply within three days. The issue has been well highlighted. No more on this issue. You know the Rules and Procedures. URDU
Every matter is important in this House. Please sit down.

DR. Y.S. RAJASEKHARA REDDY: I am aware of this particular case which has been referred by the Hon'ble Members. We are getting it thoroughly enquired. I am personally looking into it. In a very short time, may be in the next few days, I will come back to you with all the relevant details

శ్రీ సి. నర్సిరెడ్డిః అధ్యక్షా, ఇది తమరి జిల్లాకు సంబంధించినది. నిజామాబాద్ జిల్లాలో నిజాం షుగర్ ఫ్యాక్టరీ అతి పెద్ద షుగర్ ఫ్యాక్టరీ. దీనిని గత ప్రభుత్వం ప్రైవేట్ మేనేజిమెంట్‌కు అప్పగించింది. అప్పగించడానికి ముందు అనేక రాయితీలు ఇచ్చి, వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసిన తరువాత ప్రైవేట్ మేనేజిమెంట్‌కు ఇచ్చారు. అప్పగించిన తరువాత అక్కడ నుంచి మెషినరీని వారు వారి స్వంత ఫ్యాక్టరీలకు షిఫ్ట్ చెయ్యడం ప్రారంభించారు. రు. 3 కోట్ల విలువ చేసే టర్బైన్‌ను షిఫ్ట్ చేశారు. ఇప్పుడు రు. 10 కోట్ల విలువ గల కోల్డ్ బాయిలర్‌ను షిఫ్ట్ చెయ్యడానికి లేబర్‌ను ఎంగేజ్ చేసి, పగలగొడుతున్నారు. ఈ రకంగా ప్రాపర్టీస్ ప్రైవేట్‌కు పోవడం వల్ల, గవర్నమెంట్‌కు తీవ్ర నష్టం జరుగుతోంది. వెంటనే ఆ రకంగా తరలించకుండా ఆపుచెయ్యాలి. ఇదివరకు తరలించిన దానిని తిరిగి తెప్పించి, ప్రైవేట్ మేనేజిమెంట్‌ను అదుపులో పెట్టాలి. దీనిపై గవర్నమెంట్ చర్య తీసుకోవాలి.

DR. J. GEETHA REDDY: I have taken note sir. We will definitely come back on this.

శ్రీ వనమా వెంకటేశ్వర రావుః అధ్యక్షా, ఖమ్మం జిల్లా, కొత్తగూడెం – పాల్వంచ మండలంలో కిన్నెరసాని ప్రాజెక్టు నుంచి10 వేల ఎకరాలకు వ్యవసాయానికి నీరు ఇవ్వాలని ఆ ప్రాంత ప్రజలు అనేక సంవత్సరాలుగా ఆందోళన చేస్తున్నారు. గత తెలుగు దేశం ప్రభుత్వంలో ఈ విషయం అసెంబ్లీలో చర్చకు వచ్చింది. ఆ ప్రభుత్వం హామీ ఇచ్చారు. 23 మంది ఎం.ఎల్.ఎలను పాల్వంచకు తీసుకుపోయి, పాల్వంచ మండల రైతులకు వ్యవసాయానికి నీరు ఇవ్వాలని ఆందోళన చెయ్యడం జరిగింది. ఆ నాటి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రిగారికి, ఇరిగేషన్ మంత్రి గారికి విజ్ఞాపన పత్రాలు ఇవ్వడం జరిగినా, దాని గురించి చర్య తీసుకోలేదు.

అందు వల్ల ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల కోరికలు నెరవేరాలని, ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డిగారు కొత్తగూడెం పర్యటనకు వచ్చినప్పుడు, 10 వేల ఎకరాలకు నీరు ఇస్తామని చెప్పారు. గత ప్రభుత్వం హామీ ఇచ్చినా నెరవేర్చలేదు 23 మంది శాసన సభ్యులు ఆందోళన చేసినా ఎటువంటి చర్యా తీసుకోలేదు. అందుకే చెబుతున్నాను. ఇది చాలా ముఖ్యమయినది. గిరిజన ప్రాంతము. ఎప్పటి లోగా ఇరిగేషన్ కెనాల్స్ నిర్మాణం చేస్తారు? ఎప్పుడు పని ప్రారంభిస్తారు? ఎప్పటికి పూర్తి చేస్తారు? మీడియం ఇరిగేషన్ ప్రాజెక్ట్. వెంటనే తగిన చర్యలు తీసుకోవాలి. ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు. వారు వెంటనే సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాద రావుః సంబంధిత మంత్రిగారికి పంపుతాము.

MR.SPEAKER: All the Papers are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షములో ఉంచిన పత్రములు

A copy in each of the Audit Reports of Andhra Pradesh State Financial Corporation for the years 1999-2000; 2000-2001 and 2001-2002, as required under Rule 37(7) of State Financial Corporations Act, 2000.

Now, tea break for ten minutes.

( సభ ఉదయం గం. 10.27 నిమిషములకు టీ విరామం కోసం వాయిదా వెయ్యబడినది.)

## THE HOUSE REASSEMBLED AT 10.47 A.M
**(HON'BLE SPEAKER IN THE CHAIR)**

## ప్రభుత్వ బిల్లు

### 2004, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసులకు నియామకముల క్రమబద్ధీకరణ మరియు సిబ్బంది తీరును, వేతన స్వరూపమును హేతుబద్ధముచేయు (సవరణ) బిల్లు

(ఎల్.ఎ.బిల్లు నెం.4 )

**SRI K. ROSAIAH:** Speaker sir, I beg to move:

" That leave be granted to introduce the Andhra Pradesh Regulation of Appointments to Public Services and Rationalization of Staff Pattern and Pay Structure (Amendment) Bill, 2004. "

**MR. SPEAKER:** Motion moved. The question is :

" That leave be granted to introduce the Andhra Pradesh Regulation of Appointments to Public Services and Rationalization of Staff Pattern and Pay Structure (Amendment) Bill, 2004. "

**(PAUSE)**

The motion was carried and the Bill was introduced.

## చట్టబద్ధ తీర్మానము

**SRI P. RAMAIAH:** Speaker sir, I beg to move:

" That this House disapproves the Cyberabad (Metropolitan Area) Police (Ordinance, 03) (Andhra Pradesh Ordinance No.9/2003) promulgated by the Governor on 18th December, 2003. "

**MR. SPEAKER:** Resolution moved.

శ్రీ పి. రామయ్య(గిద్దలూరు):- సర్ అసలు ఈ ఆర్డినెన్స్ ఎక్స్‌పైరీ అయిపోయింది.

మిస్టర్ స్పీకర్:- మీరు మూవ్ చేయండి. తరువాత చెప్పండి.

ఉ.10.50

శ్రీ పి. రామయ్యః జూన్ 18తో డిస్‌ఎప్రూవ్ అయింది. రీప్లేస్ చెయ్యడమేమిటి?

మిస్టర్ స్పీకర్ః 6 వారాల టైం ఉంది. It has not yet expired.

శ్రీ పి. రామయ్యః తరువాతి సెషన్‌లో 6 వారాల లోగా తమరి పర్మిషన్‌తో పెట్టవచ్చని ఉంది. నేను చెప్పేది, ఇంపార్టెంట్ ఆర్డినెన్స్ రీప్లేస్ చేసేటప్పుడు, లాస్ట్ సెషన్‌లోనే పాస్ చేయించుకోవలసి ఉంటుంది. ప్రభుత్వం అలక్ష్యం చేసింది. ఈ రకంగా చెయ్యడం సరైనది కాదని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను.

MR. SPEAKER: Now, I request the Minister for Home to move the Motion for taking into consideration of the Cyberabad (Metropolitan Area) Police, Bill,2004.

SRI K. JANA REDDY (MINISTER FOR HOME): Sir, I beg to move:

"That the Cyberabad (Metropolitan Area) Police Bill,2004 be taken into consideration."

(PAUSE)

Motion moved

MR. SPEAKER: Any discussion on the Statutory resolution? Do you want to add anything more?

శ్రీ పి. రామయ్యః అధ్యక్షా, ఈ బిల్లును స్వాగతించాలి. హర్షనీయమే. కానీ దీనికి ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్ లేదు. అది లేకుండా ఎట్లా దీనిని ఆమోదించాలో అర్థం కావడం లేదు. దీనిని అమలు చెయ్యడానికి చాలా అప్పాయింట్‌మెంట్స్ ఇస్తున్నారు. దీనికి ఖర్చు అవుతుంది. ఎంత ఖర్చవుతుందో చెప్పలేదు. దీనిని ఎట్లా పాస్ చెయ్యాలి? సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్‌ను ఏర్పాటు చెయ్యడం కరక్టే. కానీ దాని చుట్టు ప్రక్కల ల్యాండ్ గ్రాబర్స్ ఉన్నారు. కండ బలం, ధన బలం గల వారున్నారు. వారిని కర్బ్ చెయ్యడానికి దీనిని ఉపయోగించాలనేది నా ఉద్దేశం. ఎలిజిబుల్ పూర్ ఉన్నారు. వారిని వెనక్కి నెట్టి వేసి, ల్యాండ్ గ్రాబర్స్, రియల్ ఎస్టేట్ వారు మెనేస్‌గా తయారయి ఉన్నారు. వారిని కర్బ్ చెయ్యడానికి, శాంతి భద్రతలు కాపాడే ఉద్దేశంతో ఈ బిల్లు పెట్టవలసిన అవసరం ఉంది. దానికి కొన్ని ఏర్పాట్లు చెయ్యాలి. నేర పరిశోధన విధానాలలో మార్పు రావలసిన అవసరం ఉంది. రూల్స్ ఉల్లంఘనలు ఆపవలసిన అవసరం ఉంది. దానికి ఈ కమీషనరేట్ ఉపయోగపడే విధంగా ఉండాలి. దీనిని కూడా ప్రభుత్వం జాగ్రత్తగా చూసి, ఈ బిల్లును పాసే చెయ్యాలని, అమలు చెయ్యడం విషయంలో జాగ్రత్తగా ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ ఎం.ఎ. గఫూర్ః అధ్యక్షా, బిల్లు విషయంలో అభ్యంతరం లేదు. సభా సాంప్రదాయాలు ఉంటాయి. ఆ రకంగా ఇంట్రడ్యూస్ చెయ్యాలి. ప్రభుత్వం మీద ఆర్థిక భారం పడుతుంది. దానికి సంబంధించిన వివరణ ఉండాలి కదా? ఏమీ లేకుండా పాస్ చెయ్యమంటే ఏం పద్ధతి? చెప్పమనండి.

శ్రీ పి. జనార్ధన రెడ్డిః అధ్యక్షా, సైబరాబాద్ మెట్రో ప్రాంతం క్రింద ఈ బిల్లును తీసుకు రావడం జరిగింది. గత ప్రభుత్వం 15 నవంబరు, 2002లో హోం శాఖ జి.వో. ఎంఎస్. నెం. 354 క్రింది ఏర్పాటు చేశారు. అల్వాల్, మల్కాజ్‌గిరి, సరూర్‌నగర్, బాలానగర్ డివిజన్స్, సబ్ డివిజన్స్‌గా ఏర్పాటు చేశారు. సైబరాబాద్ డెవలప్‌మెంట్ అథారిటీ చిన్న ముక్క చేసి పెట్టారు. ఇది రంగారెడ్డి జిల్లాలో ఒక భాగము. మునిసిపాలిటీలు రోజు రోజుకీ డెవలప్ అవుతున్నాయి. అదే విధంగా క్రైమ్ రేట్ కూడా బాగా పెరుగుతోంది. కనుక సైబరాబాద్ కమీషనరేట్‌ను ఏర్పాటు చేశారు. అక్కడ గల పోలీస్ స్టేషన్స్ స్ట్రెంగ్త్ పెంచారా అంటే అది లేదు.

శ్రీ ఎం.ఎ. గఫూర్ః డిస్కషన్‌కు తీసుకున్నారా?

MR. SPEAKER: I have clubbed both. They will clarify on both.

SRI Y. RAMAKRISHNUDU: I am on a point of order. We should not deviate the procedure of the House because whenever a technical plea has been raised by any Member, that has to be taken into account. We cannot club both.

MR. SPEAKER: Both can be clubbed Ramakrishnudu garu. In the matter of financial statement he asked to club. Both the statutory resolution and discussion on the Bill can be taken up together.

SRI Y. RAMAKRISHNUDU: Whether the financial statement is required or not he has to clarify first.

శ్రీ కె. జానా రెడ్డిః ఉన్న స్ట్రెంగ్త్‌తో, క్రొత్తగా ఆర్థికపరమైన భారం లేకుండా చేసుకోవాలనే ఉద్దేశం ఉంది కనుక దాని గురించి ఇక్కడ తీసుకురాలేదు. ఈ బిల్లు ఇంతకు ముందే తయారు కాబడిన విషయం గౌరవ సభ్యులు గమనించాలి.

శ్రీ పి. జనార్ధన రెడ్డిః 2002 వ సంవత్సరంలోనే ఏర్పాటు చెయ్యడం జరిగింది. అప్పుడు దానికి ఎటువంటి ప్రొవిజన్స్ పెట్టారనేది, ఎంత వరకూ ఆలోచించారనేది వారికే వదిలేస్తున్నాను. ఈ కమీషనరేట్‌ను పెట్టవలసిన అవసరం చాలా ఉంది. రంగారెడ్డి జిల్లా ఒక భాగము. నేను మనవి చేసేది, రంగారెడ్డి జిల్లాలో రోజు రోజుకూ జనాభా పెరుగుతోంది. హైదరాబాద్‌లో ఏ విధంగా ఇండస్ట్రీస్ ఉన్నాయో, అంత కంటే ఎక్కువగా ఇక్కడ ఉన్నాయి. రంగారెడ్డి జిల్లాలో నాలుగు యూనివర్సిటీలు ఉన్నాయి. సెంట్రల్ యూనివర్సిటీ, అంబేద్కర్ యూనివర్సిటీ, జవహర్‌లాల్ యూనివర్సిటీ వంటివి ఉన్నాయి. ఈ పది సంవత్సరాలలో హైదరాబాద్‌తో సమానంగా చుట్టుప్రక్కల జనాభా కూడా పెరిగింది. నేషనల్ హైవే మీద యాక్సిడెంట్స్ పెరుగుతున్నాయి. దానిని కంట్రోల్ చెయ్యడానికి ట్రాఫిక్ స్టాఫ్‌ను పెంచాలి. సైబరాబాద్ కమీషనరేట్‌ను గత ప్రభుత్వం తీసుకు వచ్చింది. స్టాఫ్‌ను పెంచాలి. ఎన్నో సార్లు చెప్పాము. కానిస్టేబుల్స్, ఎస్.ఐలు లేరు. దీని మీద చర్య తీసుకుని, స్టాఫ్‌ను పెంచుతారా? సైబరాబాద్ కమీషనరేట్ క్రింద 10 మునిసిపాలిటీలు వస్తాయి. పెద్ద మునిసిపాలిటీలయిన ఆల్వాల్, లింగంపల్లి, కుకట్‌పల్లి, కాప్రా, రాజేంద్ర నగంల్, ఉప్పల్, ఎల్.బి నగర్, కుత్బుల్లాపూర్ వంటివి ఉన్నాయి. ఇక్కడ జనాభా పెరుగుతోంది. జనాభా ఎక్కువగా రంగారెడ్డి జిల్లాకు పోతున్నారు. క్రైమ్ రేటు కూడా రోజు రోజుకూ పెరుగుతోంది. యూనివర్సిటీలే కాకుండా, రిసార్ట్స్, ఫార్మ్ హౌసెస్, టూరిజం సెంటర్స్‌ను గత ప్రభుత్వం చేపట్టింది. ప్రత్యేకంగా దుర్గం చెరువు వద్ద కొన్ని రిసార్ట్స్ పెట్టారు. నేను మనవి చేసేది, సైబరాబాద్ కమీషనరేట్ ఏరియాలో బార్స్, ఆర్కెస్ట్రాకు స్కూల్స్, దేవాలయాలు, మందిరాల వద్ద ఆ రోజులలో పర్మిషన్స్ ఇచ్చారు.
ఉ.11.00

ఆర్కెస్ట్రాలకు ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చినందువల్ల కాలేజీ, యూనివర్సిటీల విద్యార్థులు తమ సమయమంతా అక్కడే గడుపుతున్నారు. దాని మీద రిస్ట్రిక్షన్స్ పెడతారా? గతంలో ప్రభుత్వం బార్ షాపులకు, బెల్టు షాపులకు విచ్చలవిడిగా లైసెన్సులను ఇవ్వడం జరిగింది, వాటన్నింటిని రెవ్యూ చేసి క్యాన్సిల్ చేస్తారా? నా నియోజకవర్గంలో శేర్లింగంపల్లి, కుకట్‌పల్లి, ఆల్వాల్ మున్సిపాల్టీలు ఉన్నాయి. మీకు ఒక ఉదాహరణ చెపుతాను-- మియాపూర్ చాల పెద్ద ఇండస్ట్రీయల్ ఏరియా. అంతే కాకుండా అక్కడి భూములకు చాలా విలువ కూడా ఉంది. అందువల్ల అక్కడ రోజు భూతగాదాలు జరుగుతుంటాయి. అక్కడే కాదు, 10 శివారు మున్సిపాల్టీల్లోనూ ప్రతి రోజూ భూ తగాదాలు జరుగుతుంటునే ఉంటాయి. పేపర్లో వస్తుంటాయి. వీటి మీద ప్రభుత్వం ఏ విధంగా చర్య తీసుకుంటుంది? వీటన్నింటి మీద సరైన చర్య తీసుకోవాలంటే, సైబరాబాద్ పోలీసు కమీషనరేట్ పరిధిలో పోలీసు సిబ్బంది పెంచాలి. కానిస్టేబుల్స్, ఎస్.ఐ. సి.ఐ., డిఎస్పి, డిసిపిలను పెంచాలి. గత ప్రభుత్వం ఈ విషయంలో ఎటువంటి చర్య తీసుకోలేదు. మియాపూర్‌లో ఒక పోలీసు స్టేషన్ ఏర్పాటు చేశారు. కాని అక్కడ ఒక ఎస్.ఐ., ముగ్గురు హెడ్ కానిస్టేబుల్స్, 15 మంది కానిస్టేబుల్స్ మాత్రమే ఉన్నారు. వీరి వల్ల ఏమవుతుంది? కనీసం 50 మంది కానిస్టేబుల్స్‌ను అయినా ఆ పోలీసు స్టేషన్‌లో నియమించాలి. ఈ ఒక్క పోలీసు స్టేషనే కాదు, ఇటువంటివి చాలా పోలీసు స్టేషన్స్ ఉన్నాయి. పోలీసు సిబ్బంది సంఖ్య తక్కువగా ఉంటున్నది, క్రైమ్ రేటేమో రోజు రోజుకూ పెరుగుతున్నది. ఆ ఏరియాలో ఎక్కువగా పేద వారు, మధ్య తరగతి వారు, కార్మికులు నివశిస్తుంటారు. అంతేకాకుండా చాలా మంది ఫ్లాట్స్‌లో కూడా ఉంటున్నారు. మొన్ననే చందానగర్ దగ్గర రాత్రి సమయంలో వరుసగా నాలుగు దొంగతనాలు జరిగాయి. దొంగలు అక్కడి ప్రజల్ని భయభ్రాంతులకు గురి

చేస్తున్నారు. గతంలో కూడా ఇట్లాగే జరిగింది. కాబట్టి నేను మనవి చేసేదేమిటంటే, బిల్ క్లింటన్ వచ్చినా, బిల్ గేట్స్ వచ్చినా, ఫారిన్ నుండి ఎవరూ వచ్చినా చార్మినార్‌ను చూపించకుండా గత ప్రభుత్వం హైటెక్ సిటీని చూపించేది. అయితే హైటెక్ సిటీ చుట్టు ప్రక్కల ప్రాంతంలో బందోబస్తు ఏర్పాట్లు మాత్రం ఏమీ ఉండేవి కాదు.

గతంలో సెక్రటేరియట్ దగ్గర ధర్నాలు నిర్వహిస్తుండే వారు. కాబట్టి అక్కడ బందోబస్తు ఏర్పాటు కోసం సిటీ పోలీసులు రెడీగా ఉండేవారు. ఇప్పుడు ఇందిరా పార్క్ దగ్గర ధర్నాలు నిర్వహిస్తున్నారు. అక్కడ కూడా బందోబస్తు ఏర్పాట్లు రెడీగా ఉంటాయి. కాని హైటెక్ సిటీని చూపించేందుకు బిల్ క్లింటన్‌ను, బిల్‌గేట్స్‌ను తీసుకొని వచ్చినపుడు ఏ మాత్రం బందోబస్తు ఏర్పాట్లు ఉండేవి కాదు. మాదాపూర్‌లో పేరుకు మాత్రమే అక్కడ పోలీసు స్టేషన్ పెట్టారు. అక్కడ కావలసిన సిబ్బందిని నియమించలేదు. అక్కడ జనాభా ఎక్కువ అవుతున్నది. ఆ పోలీసు స్టేషన్ పరిధిలో క్రైమ్ రేట్ పెరిగిపోతున్నది. కాబట్టి నేను మనవి చేసేదేమిటంటే, ఈ క్రైమ్ రేటు పోవాలంటే సైబరాబాద్ పోలీసు కమీషనరేట్ పరిధిలో ఒక డిటెక్టివ్ డిపార్టుమెంట్ సెపరేట్‌గా ఉండాలి. ఇప్పుడు ఏ విధంగా అయితే హైదరాబాద్ పోలీసు కమీషనరేట్ పరిధిలో వివిధ విభాగాలున్నాయో, అటువంటి అన్నింటిని ప్రొవైడ్ చేయవలసిన అవసరం ఉంది.

కుకట్‌పల్లి పోలీసు స్టేషన్ ఉంది. అందులో సంవత్సరానికి కనీసం 1200 నుండి 1500 కేసులు నమోదు అవుతుంటాయి. ఇంత పెద్ద సంఖ్యలో కేసులు నమోదు అవుతున్నప్పుడు దానికి అనుగుణంగా సిబ్బందిని పెంచవలసిన అవసరం ఉంది. అంతేకాకుండా ఆసియాలోనే నంబర్ వన్ కాలనీ అయిన హౌజింగ్ బోర్డు కాలనీ ఉంది. ఆ కాలనీలో ఒక పోలీసు స్టేషన్ ఏర్పాటు చేయమని గత ప్రభుత్వంలోనే చెప్పడం జరిగింది. కాని దానిని ఇంతవరకు ఏర్పాటు చేయలేదు. సరైన పోలీసు సిబ్బంది ఉంటేనే మనం శాంతిభద్రతలను కాపాడుగల్గుతాము. ఇక్కడ పెద్ద పెద్ద ఇండస్ట్రీస్ ఉన్నాయి, పెద్ద పెద్ద రిసార్ట్సు ఉన్నాయి, యూనివర్సిటీ ఉంది, దాని ప్రక్కనే నేషనల్ హై వే కూడా ఉంది. కాబట్టి వీటికి అనుగుణంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసు సిబ్బందిని కూడా పెంచాలి. సిబ్బందిని పెంచకుండా ఊరికనే పేరు పెట్టేసి వదిలేస్తే, లాభం ఉండదు. ఇప్పుడు ఏర్పాటు చేయబోతున్న సైబరాబాద్ పోలీసు కమీషనరేట్ స్వరూపం ఏలా ఉందంటే, గతంలో ఉన్న రంగారెడ్డి జిల్లా ఎస్.పి. కార్యాలయ పరిధిని సగం చేసి, అదే స్ట్రెంథ్‌ను కొత్త కమీషనరేట్‌లో కంటిన్యూ చేయడం జరుగుతున్నది. కొత్తగా ఎటువంటి మార్పులు లేవు. అదే విధంగా ఎల్.బి.నగర్, గచ్చిబౌలి, సరూర్‌నగర్ వంటి కొన్ని ఏరియాల్లో అదనంగా పోలీసు స్టేషన్లను ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఈ బిల్లును ప్రవేశపెట్టడం బాగానే ఉంది కాని, దానికి తగినట్లుగా అంటే ప్రస్తుత హైదరాబాద్ పోలీసు కమీషనరేట్‌కు సరిసమానంగా స్ట్రెంథ్‌ను ఏర్పాటు చేయాలి. ప్రస్తుతం ఈ ప్రాంతాల్లో రెండే రెండు ట్రాఫిక్ పోలీసు స్టేషన్స్ ఉన్నాయి. ఒకటి కుకట్‌పల్లిలోనూ, రెండవది ఎల్.బి. నగర్‌లోనూ ఉంది. ఎక్కడైనా యాక్సిడెంట్ జరిగితే పోలీసులు రావడానికి చాల సమయం పడుతున్నది. దాంతో చాల ఇబ్బంది ఏర్పడుతున్నది. ఇందాకే రామయ్యగారు కూడా చెప్పారు రోజు రోజుకి క్రైమ్ రేట్ పెరిగిపోతున్నదని. దానిని కంట్రోల్ చేయడానికి చర్యలు తీసుకోవాలి. దుర్గం చెరువు వద్ద అర్థనగ్న డాన్స్‌లు చేసేందుకు గత ప్రభుత్వం పర్మిషన్ ఇవ్వడం జరిగింది. దాంతో ఆ చుట్టు ప్రక్కల ప్రాంతాల వారికి చాలా ఇబ్బందిగా ఉంది. ఈ డాన్స్‌లను నిరశిస్తూ అప్పుడు మహిళా సంఘాల వారు ధర్నా చేయడం జరిగింది. ఈ డాన్స్ నిర్వాహకులు ఏమంటున్నారంటే, మాకు గవర్నమెంట్ పర్మిషన్ ఇచ్చింది అని, కోర్టు నుండి పర్మిషన్ తీసుకొని వచ్చామని చెపుతున్నారు. ఒకవేళ నిజంగా కోర్టుల నుండి పర్మిషన్ తెచ్చుకుంటే, వాటిని ఎందుకు ప్రభుత్వం చేయించలేదు? బెల్ట్ షాపులకు, బార్ షాపులకు ఇచ్చిన లైసెన్సులను ఎందుకు క్యాన్సిల్ చేయలేదు అని నేను అడుగుతున్నాను. గత ప్రభుత్వం ఇటువంటి వాటిని ఎంకరేజ్ చేసింది. దీని మీద గట్టి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఒక నెలలోనే అన్ని చేయాలంటే కష్టం . అయితే వీటి గురించి త్వరగా ఆలోచించి, చర్య తీసుకోవాలని మీ దృష్టికి తీసుకొని వస్తున్నా. గతంలో దేవాలయాల దగ్గర, స్కూల్స్ దగ్గర, మజీద్‌ల దగ్గర బార్‌షాపులను పెట్టుకోవడానికి, ఆర్కెస్ట్రాలు నిర్వహించుకోవడానికి

ఇచ్చిన పర్మిషన్ల గురించి వెంటనే రెవ్యూ చేసి, వాటిని క్యాన్సిల్ చేయించి, ప్రజల్లో విశ్వాసం కల్గించవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ, ఈ బిల్లును సమర్థిస్తున్నాను.

శ్రీ పి. రామయ్య : అధ్యక్షా, ఇప్పుడు కమీషనర్‌ను నియమించాలి, డిసిపి, ఎసిపి, ఎస్.ఐ., కానిస్టేబుల్స్‌ను అందర్నీ నియమించాలి. ఒక్క పైస కూడా అదనంగా ఖర్చు లేదని మంత్రిగారు చెపుతున్నారు. అదెట్లా అవుతుందండీ? అసలు ఇప్పుడు ఉన్న పోలీసు సిబ్బందే తక్కువ. అదనపు నియామకాలు చేయించకుండా, కమీషనరేట్‌ను ఏర్పాటు చేస్తాము, శాంతిభద్రతలను కాపాడుతామని మంత్రిగారు చెప్పడం కరెక్టుగా లేదు. ఖచ్చితంగా దీనికి ఎంతో కొంత ఖర్చు అవుతుంది. ఎంతమందిని నియమిస్తారో చెప్పవలసిన అవసరం ఉంది. మీరు మరో మాట కూడ చెప్పవలసిన అవసరం ఉంది. ఖర్చు లేకపోయినా, ఆ విషయాన్ని తెలుపుతూ ఈ బిల్లుతోబాటు ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్ ఉండాలి కదండీ ! ఆ స్టేట్‌మెంట్ లేకుండా పోయినట్లయితే, మేము ఈ బిల్లును అప్రూవ్ చేయము. దీని గురించి మంత్రిగారు ఏమి చెపుతారో చెప్పనీయండి.

శ్రీ జి. సాయన్న (సికింద్రాబాద్ – కంటోన్‌మెంట్): అధ్యక్షా, ఇప్పుడు సైబరాబాద్ పోలీసు కమీషనరేట్ పరిధిలోకి వచ్చే మల్కాజగిరి, ఆల్వాల్, కాప్రా ప్రాంతాలు నా నియోజకవర్గంలో ఉన్నాయి. గతంలో ఇవన్నీ హైదరాబాద్ పోలీసు కమీషనరేట్ పరిధిలో ఉండేవి. అయితే ఆ ప్రాంతాల్లో సమర్థవంతగా శాంతిభద్రతలను కాపాడలేమని చెప్పి, రంగారెడ్డి జిల్లా ఎస్.పి. పరిధిలోకి తీసుకొని రావడం జరిగింది. అయితే మల్కాజగిరి, యాప్రాల్ వంటి దూర ప్రాంతాలకు పోవాలంటే అప్పట్లో పోలీసులకు సరైన వెహికల్స్ ఉండేవి కాదు. దానిని దృష్టిలో పెట్టుకుని గత ప్రభుత్వం క్వాలీస్, టాటా సుమోలను ఏర్పాటు చేయడం జరిగింది.

ఉ. 11.10

చాలా సౌకర్యాలు కల్పించడం జరిగింది. గత ప్రభుత్వం డాన్సుల్ని ప్రోత్సహించిందనడం సత్య దూరం. అలాంటివి ఏవైనా ఉంటే వెంటనే వాటిని రద్దు చేయాలని మనవి చేస్తున్నాను. దూర ప్రాంతాలకు వెళ్లడానికి సరిపడా పోలీసు యంత్రాంగం లేనందున పోలీసు బలగాన్ని తగినంతగా పెంచాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా, ఈ బిల్లు గురించి నేనేమీ అడగదలచుకోలేదు. ఎందుకంటే పెద్దలు, వారు కాదు దీనిని తీసుకు వచ్చింది. 6 నెలలు ఎక్స్‌పెయిర్ అయింది.

ఒక చిన్న మాట. ఎయిమ్స్ అండ్ ఆబ్జెక్టివ్స్‌లో ఇన్‌కార్పొరేట్ చేయబడ్డ మాట. '' నేరములను నిరోధించడానికి, శాంతి భద్రతలను పరిరక్షించడానికి మరియు పెరుగుతున్న పట్టణ ప్రాంత సమస్యలను పరిశీలించడానికై పరిపాలనా సౌలభ్యం మరియు భౌగోళిక పరిస్థితులు ...

మిస్టర్ స్పీకర్ : అది ఎక్కడుందో చెప్పండి.

శ్రీ నోముల నరసింహయ్య : ఎయిమ్స్ అండ్ ఆబ్జెక్టివ్స్‌లో సార్. అసలు ఈ ఆర్డినెన్సు సంస్కృతే ప్రజాస్వామ్యాన్ని బైపాస్ చేస్తున్న దుష్ట సంస్కృతి. సరే. డ్రైవరు మారినప్పటికీ ఇది వారిది కాదు. ఆర్డినెన్సు ఎందుకు పెడుతున్నారో తమకు తెలుసు. To curb the delay. డిలే ని కర్బ్ చేయడానికి పెడుతున్నారు. మిమ్మల్ని గైడ్ చేస్తున్న వాళ్లను అడగండి. 6 మాసాల నుంచి

సైబరాబాద్ ప్రాంతానికి క్రైం రేటు ఎంత తగ్గించారు? క్రైం రేటు తగ్గించ లేకపోవడం వల్ల ఆర్డినెన్సు పెట్టి అపహాస్యం కాలేదా? రెవ్యూ చేయండి. లేకపోతే ఆర్డినెన్సుకి విలువ ఏమిటి? ఎవరు పడితే వారు ఆర్డినెన్సు చేస్తామంటే ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడమే.

ఇకపోతే నేను దీనికి సంబంధించి అడిగేది, మీరు ఇప్పుడైనా చెప్పండి. మంత్రిగారు ఇంతకు ముందే చెప్పాల్సింది చెప్పలేదు. ఈ పద్ధతులలో సైబరాబాదు ప్రాంతానికి సంబంధించి పెరుగుతున్న నేరాలను, ఎవరో మాఫియాలు, మరొకరు మరొకరు, మాజీలు కలిసి సర్వనాశనం చేస్తున్నారు. ఏ పద్ధతులలో కర్బ్ చేయబోతున్నారు? ఈ యంత్రాంగం ఉందని చెప్పండి. యంత్రాంగం లేకుండా తాళం వేసి, గొళ్లెం పెట్టకపోతే, ఇంటికేం భద్రత? పోలీసు బ్రెయిన్ అప్లయి చేయకుండా ఉండాలి. ప్రజాస్వామ్య పద్ధతులలో ఉన్నాం మనం. అదనంగా క్రైమ్‌ను కర్బ్ చేయాలి. ఈ బిల్లును స్వాగతిస్తున్నాము. అయితే అది పటిష్టంగా ఉండాలి. పటిష్టంగా లేకుండా వట్టిగా బిల్లును ఇంట్రడ్యూస్ చేస్తే ఎలా? గతంలో వాళ్ల అవసరం కోసం వాళ్లు పెట్టుకున్నారు. నేను ఖచ్చితంగా చెబుతున్నాను. కొంతమందిని కొన్ని రకాలుగా శాటిస్‌ఫై చేయడానికి చేశారన్నది నూటికి నూరు శాతం నిజం. ఇప్పుడు మీరే రకంగా చేయబోతున్నారు? ఏ విధంగా కర్బ్ చేయబోతున్నారు? What is your sistem? What is your mechanism? అది చెప్పకుండా మంత్రి గారు సమాధానం చెప్పడం మంచిది కాదు.

శ్రీ సి. వెంకటరెడ్డి : అధ్యక్షా, ఈ బిల్లుకు గత ప్రభుత్వం ఆర్డినెన్సును తీసుకు వచ్చారన్నది స్పష్టమైన విషయమే. ఏది ఏమయినప్పటికీ ఇప్పుడున్న ప్రభుత్వం దీనిని పూర్తిగా అధ్యయనం చేసి, అసలు సైబరాబాదు అన్న నామకరణం చేయాల్సిన అవసర మేమిటో చూడాలి. దానిని కూడా ఆలోచించాలి. ఇంటర్‌సిటీ అన్నారు. నిజం చెప్పాలంటే హైదరాబాదు చుట్టు పక్కల మునిసిపాలిటీస్ ఉన్నాయి. వాటికి సంబంధించి సైబరాబాద్ అని నామకరణం చేశారు. ఆ ఆర్డినెన్సును ఈ ప్రభుత్వం అప్‌డేట్ చేయడం తప్పనిసరి కాబట్టి చేస్తున్నారు. ఏది ఏమయినప్పటికీ, ఉన్న పరిస్థితులలో మంత్రి గారు చెప్పేది, ప్రత్యేకంగా ఉద్యోగ నియామకాలు అవసరం లేదని. కేవలం ఉన్న వాళ్లతో పని చేయిస్తామని అంటున్నారు. ఎప్పుడైతే వికేంద్రీకరణ చేస్తామో అప్పుడు తప్పనిసరిగా ఉద్యోగాలు సృష్టించడం, దానికి కావలసిన ఆఫీసులు, సిబ్బంది అవసరం అవుతాయి. కాని మంత్రి గారు ఉన్న వాటితో సర్దుబాటు చేస్తామంటే, హైదరాబాదు మునిసిపాలిటీలలో జనాభా పెరుగుతోంది. పెరుగుతున్న ప్రజల మాన ప్రాణాలను రక్షించడానికి , మిత్రులు చెప్పినట్లు, ల్యాండ్ గ్రాబింగ్ క్రైమ్సు పెరుగుతున్న తరుణంలో పకడ్బందీగా ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలి. ఒక మిలియను, అనగా పదివేల జనాభా దాటితే తప్పనిసరిగా కమిషనరేట్ చేయాలని గత ప్రభుత్వం అభిప్రాయం. దీనిని ఆలోచించండి. ఈ ప్రభుత్వం కూడా ప్రతిపాదిస్తోంది. ఈ వేళ కలకత్తా, మదరాసు వంటి చోట్ల విషయాలు తెలియవు. అక్కడ ఏ విధంగా అమలు చేస్తున్నారు? పూర్తి అధ్యయనం చేసి పూర్తి స్వరూపం ఇచ్చి, దీనిని అమలు చేయడానికి ప్రయత్నిస్తే బాగుంటుందని సూచిస్తూ, ఈ బిల్లును స్వాగతిస్తున్నాము.

SRI AKBARUDDIN OWAISI(Chadrayanagutta): Mr. Speaker, Sir, we welcome this Bill. Just before me also some of the Hon'ble Members have raised certain points in connection with the financial statement of this Bill. In regard to this Bill, I would like to raise two important points. Rajendranagar area which comes under my party's Charminar constituency comes under the purview of Cyberabad Commissionerate. In this area, many a land grabbers and anti-social elements are grabbing the most valuable Government vacant land thus creating law and order problem and troubles to the people living in the local area. My question to the Government in this regard is that as to what kind of mechanism is going to be worked out to remove these land grabbers as well as anti-social elements. The Minister concerned has stated that there will not be any financial burden on the part of the Government on account of creation of Cyberbad Commissionerate. With the same tone, he has also stated that a new working force is going to be created. How is it possible without financial burden? Further, in this Cyberabad Commissionerate, Hi-tech, many other biggest educational institutions and new colonies have come-up. Some temples and churches have also come-up in that area. At the same time, some bars, lounges and restaurants wherein obscene dances are going-on day-in-and-day-out till late hours

which are not being stopped by the authorities concerned, have also been established. Many of the students and under-aged children are going to these bars and restaurants. Therefore, I request the Government to initiate strict and stringent action against the illegal establishment of these bars and restaurants where obscene dances are going-on.

جناب اکبرالدین اویسی -شہر حیدر آباد کے علاوہ سائبر آباد زون بنایا گیا - پرانے شہر میں پولیس کمشنر کا آفیس تھا اس آفیس کو دوسری طرف منتقل کر دیا گیا - پرانہ شہر میں کوئی بھی پولیس کے اعلی عہدیدار کا آفیس نہیں ہے - law and order کو کنٹرول کرنے کیلئے improvement لانے کی ضرورت ہے unsocial elements کو کنٹرول کرنے کی بھی ضرورت ہے - اس بل کی میں تائید کرتا ہوں

---

I, on behalf of my party, welcome this Bill and support it whole-heartedly.

శ్రీ జి. ముద్దు కృష్ణమ నాయుడు (పుత్తూరు) : అధ్యక్షా, సైబరాబాదు పోలీసు కమిషనరేట్ పెట్టారు. చాలా సంతోషం. తిరుపతిలో కూడా ఒక ప్రపోజల్ ఉంది. తిరుపతి యొక్క ఇంపార్టెన్సు కూడా మీకు తెలుసు. అక్కడకు తమిళనాడు, కర్ణాటక వంటి రాష్ట్రాల నుంచి భక్తులు ప్రతిరోజూ దాదాపు 50వేల నుంచి ఒక లక్ష వరకూ వస్తూవుంటారు. రకరకాల మనుషులు వస్తున్నారు. దేవస్థానం ప్రాపర్టీ కూడా కోట్లాది రూపాయ లుంది. ఎస్‌పి చిత్తూరు నుంచి రావాలంటే దాదాపు 70 కిలోమీటర్సు ప్రయాణం చేయాలి. వాళ్లకు ప్రొటోకాల్ సరిపోతోంది. భారదేశాధ్యక్షుడి నుంచి, ప్రధాన మంత్రి నుంచి గవర్నర్ల వరకూ వస్తూ వుంటారు. వాళ్లకున్న పోలీసులు తక్కువ. ఉన్న వారు వచ్చిన విఐపి ల బందోబస్తు చేయడానికే సరిపోతున్నారు. అక్కడున్న క్రైం రేటును కంట్రోలు చేయడానికి, దేవుడి యొక్క ప్రాపర్టీని రక్షించడానికి తగినంత మంది లేరు. జనాభా కూడా బాగా పెరిగిపోయింది. చుట్టుపక్కల మంగాపురం, అలివేలు మంగాపురం, రేణిగుంట గుడులు బాగా పెరిగాయి. అక్కడ కమిషనరేట్ చేయాలని ఒక ప్రపోజల్ ఉంది. దీనిని కన్సిడర్ చేస్తున్నారా? లేదా కమిషనరేట్ చేయడానికి టెక్నికల్‌గా వీలు కాకపోతే అక్కడ ఒక ఎస్‌పిని పెట్టి కంట్రోల్ చేస్తారా? కమిషనరేట్ చేస్తే మంచిదని మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఉ 11 . 20

శ్రీ టి దేవేందర్ గౌడ్ : స్పీకర్ సర్, ఈ సైబరాబాద్ యాక్ట్ మేమే డ్రాఫ్ట్ చేశాము . ఆ డ్రాఫ్టింగ్ జరుగుతున్నపుడు ఓవరాల్ డెవలప్‌మెంట్‌ను దృష్టిలో పెట్టుకుని అప్పట్లో ఒక్క ఎస్‌పి మాత్రమే ఉన్న పరిస్థితిలో ఇంత పెద్ద జిల్లాలో 20 లక్షల మంది జనాభా సైబరాబాద్ పోలీసు కమీషనరేట్ పరిధిలో , హైదరాబాద్ సిటి ఆల్‌మోస్ట్ సగం ఈ కమీషనరేట్ పరిధిలోని వస్తున్నందున క్రైం రేటు పెరుగుతుంది, సిటీ ఎక్స్‌పాన్షన్ అవుతుందనే ఉద్దేశ్యంతో ఈ బిల్ చేశాము . అయిత దీనికి ఎటువంటి ఫెసిలిటీస్ లేకుండా ఏదో చట్టం తెచ్చి క్రియేట్ చేశారనే అభిప్రాయం మంత్రిగారు చెబుతుండవచ్చు . సభ్యులు ఈ అంశాన్ని లేవదీశారు కాబట్టి చెబుతున్నాను . డ్రాఫ్టింగ్ చేసేప్పుడు ఒక ప్రణాళికా బద్ధంగా కావలసిన మినిమం సదుపాయాలు చేసుకుంటూ అక్కడ ఉన్న ఇద్దరు ఐపిఎస్ ఆఫీసర్స్‌ను, ట్రాఫిక్ డిసిపి ఒకరు క్రైం డిసిపి ఒకరు, ఎసిపిలను పెంచాము . అవసరం ఉందనే మాట వాస్తవం . కావలసిన ఎడ్మినిస్ట్రేటివ్ బిల్డింగుకు సెపరేట్‌గా ల్యాండ్ ఎలాట్ చేయడంలో గౌరవ మంత్రిగారు చొరవ తీసుకోవాలి . అక్కడ మంచి పరిపాలనా భవనానికి ప్లాన్ చేశాము . కొంత డబ్బు కూడా రిలీజ్ చేశాము . కావలసిన ఎక్స్‌ప్యాన్షన్ మ్యాన్ పవర్‌కు సంబంధించిన వాటిని కూడా తీసుకోవడం జరిగింది . గౌరవ మంత్రిగారు దానిని అదే విధంగా కంటిన్యూచేసి ఈ ప్రాంత శాంతిభద్రతలను పెంచడానికి స్ట్రెంగ్తెన్ చేయాలని రిక్వెస్ట్ చేస్తున్నాను . ముద్దు కృష్ణమనాయుడుగారు ఒక వ్యాలీడ్ అంశం లేవదీశారు . తిరుపతి కమీషనరేట్ కాకున్నా సెపరేట్ ఎస్‌పితో ఒక అర్బన్ పోలీసు జిల్లాగా క్రియేట్ చేయడానికి ప్రపోజల్ డిపార్ట్‌మెంట్‌లో ఉంది . అక్కడ పోలీసుకు నిజంగా చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఉంది

. అది కూడా అప్రూవ్ చేసుకుంటే బైఫర్‌కేషన్ అక్కడ చేసుకోవడం జరిగితే , ఆ విధంగా ఒక రెండు మూడు చేయవలసిన అవసరం ఉంది . ఈ లోపల ఎలక్షన్లు రావడంతో చేయలేకపోయాము . వాటిని తప్పకుండా ఎక్స్‌పెడిట్ చేయాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను . హైదరాబాద్‌కు మ్యాన్ పవర్‌కు సంబంధించిన ప్రణాళిక కూడా ఉంది . దానిని అమలుచేస్తే అనుకున్న విధంగా ఎఫెక్టివ్‌గా ఉంటుందని మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ జి కిషన్ రెడ్డి : అధ్యక్షా, హైదరాబాద్ పరిసర ప్రాంతాలయిన రంగారెడ్డి జిల్లాలో వస్తున్న సైబరాబాద్ కమీషనరేట్ ను స్వాగతిస్తున్నాము . మౌలికమైన విషయాలు మంత్రిగారు చెప్పారు . గతంలో నిధులు కేటాయించామని కూడా చెప్పారు . ఈ సైబరాబాద్ కమీషనరేట్ ఎఫెక్టివ్‌గా పనిచేయాలంటే నిధులు ఎక్కువ అవసరం . ఆర్థిక మంత్రి శ్రీ రోశయ్యగారు వీటికి నిధులు ఎక్కువగా కేటాయించవలసిన అవసరం ఉంది . ఇక్కడకు ప్రతిరోజూ వేలాదిమంది రాష్ట్రవ్యాప్తంగా సైబరాబాద్‌కు వలస వస్తున్నారు . అనేక అపార్ట్‌మెంట్లు, వ్యాపార సముదాయాలు, క్లబ్స్, కాలనీ లు, రిసార్ట్‌లు చాలా ఎక్కువగా అభివృద్ధి చెందుతున్న మాట వాస్తవం . అక్కడ మాఫియా గానీ, ల్యాండ్ సెటిల్‌మెంట్ చేసేవారు గానీ రౌడీ లు గానీ పెద్ద ఎత్తున ట్రాఫిక్ సమస్యలు ల్యాండ్ గ్రాబర్స్ సమస్య ఈ కమీషనరేట్ పరిధిలో వునాయి . వీటిని సమర్థవంతంగా ఎదుర్కోడానికి పూర్తిగా ఆధునిక వ్యవస్థతో కూడుకున్న పోలీసువ్యవస్థ రావలసి ఉంది . కావలసిన నిధులు కూడా బిల్లులో పొందుపరచలేదు . దీనికి నిధులు ఎక్కు వగా కేటాయించవలసి ఉంది . అక్కడి అనేక కాలనీలలో హత్యలు జరుగుతున్నాయి . వీటిని అరికట్టడానికి సిబ్బందిని పెంచాలి, పోలీసుస్టేషన్ల స్థాయి పెంచాలి . ఆధునిక కమ్యూనికేషన్ వ్యవస్థను ఏర్పాటు చేయాలనీ, కేవలం పేరు మార్చినంత మాత్రాన ప్రయోజనం ఉండదు . ఆ దిశలో ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను .

డా డి శ్రీనివాసరావు (చెన్నూరు): అధ్యక్షా, సైబరాబాద్ కమీషనరేట్ బిల్లు మా పార్టీ పక్షాన స్వాగతిస్తున్నాము . కానీ తమద్వారా రెండు మూడు చిన్న సవరణలు, సూచనలు చేస్తాము . అవసరమైన ఆర్థి క వనరులు సమకూర్చుకుంటూ, ల్యాండ్ గ్రాబర్స్, ఇంకా అనేక అసాంఘికశక్తులు చాలా వున్నాయి . ఎందుకంటే ఈ ప్రాంతంలో హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రాంతం కూడా ఉందా ? ఉంటే దానివలన ల్యాండ్ రేట్లు బాగా పెరిగే అవకాశం, తద్వారా ల్యాండ్ గ్రాబర్స్ సమస్యల వచ్చే అవకాశం ఉంది . గతంలో వున్న సిబ్బందితో నిర్వహిస్తాము అంటే సరిపోదు . అది కేవలం నామ మాత్రంగా పెట్టుకున్నట్లు అవుతుంది . అలాగే ప్లాన్ చూస్తే గత ప్రభుత్వం కాలంలో దీనికోసం ఇచ్చిన భూమి , ప్లాను కేవలం ల్యాండ్ గ్రాబర్స్‌కు, రియల్ ఎస్టేట్ వారికి అనుకులంగా చిత్రీకరించినట్లు ఉంది . దీనిపై అనేక అసాంఘికశక్తులు తలెత్తే అవకాశం ఉన్న ందున అవసరమైన సిబ్బందిని సమకూర్చుకోవాలని కోరుకుంటూ, అక్కడ ఉన్న పోలీసు అధికారులకు, ల్యాండ్ గ్రాబర్స్‌కు గతంలో సంబంధాలు ఉన్నందున దానిని డిపార్ట్‌మెంట్ సంస్కరించవలసి ఉందని భావిస్తున్నాను . గత ప్రభుత్వకాలంలో ఒక సంవత్సరం క్రింద 5, 6 జోన్లలో పోలీసు అధికారుల ప్రమోషన్లలో అవకతవకలు జరిగాయని మాపార్టీకి అనేక విన్నపాలు వస్తున్నాయి . కాబట్టి ఈ సభద్వారా కోరేది, ఆ ప్రమోషన్లను పరిశీలించి న్యాయం చేయాలనీ, తెలంగాణాలో హైదరాబాద్ తరువాత వరంగల్ పెద్ద పట్టణం . గత ప్రభుత్వం వరంగల్‌కు ప్రత్యేక పోలీసు కమీషనరేట్‌ను ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది . మీ ద్వారా ఈ ప్రభుత్వాన్ని వరంగల్ పట్టణానికి కమీషనరేట్ ఇవ్వాలని కోరుకుంటూ ఈ బిల్‌ను స్వాగతిస్తున్నాను .

శ్రీ కె జానా రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు ముద్దు కృష్ణమ నాయుడు, టి ఆర్ ఎస్ సభ్యులు వ్యక్త పరచిన తిరుపతి, వరంగల్ పట్టణాలు విషయాలు ఈ బిల్లుకు సంబంధించినవి కావు . ఈ బిల్లు అవసరమా లేదా, ఏమన్నా సవరణలు కావాలన్నా, దీనిని పటిష్టపరచడం వరకే పరిమితం . అయినప్పటికి ఆ కార్పొరేషన్ల విషయం ప్రభుత్వం పరిశీలిస్తుంది అని తెలియజేస్తున్నాను . ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్ విషయం అడిగారు . టెక్నికల్‌గా అది అవసరం . ఇందులో ఆర్థికపరమైన భారం లేదని ఒక మాట రాయాలి . అది మేము స్వీకరిస్తున్నాము . ఇందులో ఆర్థికపరమైన భారం ఏమీలేదు . దానిని ఆ

విధంగా స్వీకరించాలని కోరుతున్నాను . బిల్లును అందరూ స్వాగతించారు . ఆ తరువాత నర్సింహయ్యగారు డ్రైవర్ విషయం చెప్పారు . డ్రైవర్ మారినపుడు స్పీడ్ తగ్గే మాట వాస్తవం . ఏదన్నా ఒక బండి ఇంకొక డ్రైవర్ ఎక్కితే దాని నట్లు ఎక్కడ వున్నాయో, దాని పరిస్థితి తెలుసుకుని కొంతదూరం పోయి తిరిగి సరిచూసుకోవలసిన అవసరం ఉంది . వెంటనే డ్రైవర్ ఎక్కగానే అంతా సవ్యంగా ఉందని కాదు . సరిచేయడానికి సమయం పడుతుంది . సమయం ఇవ్వాలని సభ్యులను కోరుతున్నాను . ఇక క్రిటిసైజర్ గత హోంమంత్రిగారు నా సమాధానంలో కొంతభాగం తెలియజేశారు . అందుకే చెబుతున్నాను . అధ్యక్షా, తమరు లౌడ్ అన్న విషయాన్ని సభ్యులంతా స్వీకరిస్తుంది ఏమిటంటే, హోంమినిస్టరు అంటే ఒక లాఠీ తీసుకుని ఉండాలని భావిస్తున్నారు .

ఉ.11.30

ముఖ్యంగా జనార్ధన రెడ్డిగారు, మిగిలిన సభ్యులందరూ కూడా సైబరాబాద్ కమీషనరేట్‌కు తగిన సౌకర్యాలు, ట్రాఫిక్ పోలీసు స్టేషన్లు, స్ట్రెంగ్త్, ఇతర విషయాలన్నిటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. అది వాస్తవం. రంగారెడ్డి జిల్లాలో వున్న దాని పరిధిని రెండు భాగాలుగా చేసి సిబ్బందిని నియమించి వున్నారు. కాబట్టి సిబ్బంది స్ట్రెంగ్త్ చాలా అవసరం. కాబట్టి సైబరాబాదు ఏరియాలో వున్న కేసులను ఆధారంగా చేసుకుని, కమీషనరేట్ స్థాయికి అవసరమైన స్ట్రెంగ్త్‌ను, అక్కడ నమోదయ్యే కేసుల సంఖ్యను దృష్టిలో వుంచుకుని కార్యాలయం, ఇతర అధునాతన సౌకర్యాలను ఏర్పాటు చేసుకొనే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుంది. అందుకు అవసరమైన నిధులను కూడా సమకూర్చడం జరుగుతుంది.

సైబరాబాదు ఏరియాలో జరుగుతున్న, జరిగిన ల్యాండ్ గ్రాబింగ్, ఇతర విషయాలలో తప్పనిసరిగా కఠినంగా వ్యవహరించి ప్రజలకు శాంతిభద్రతలను అందించడం జరుగుతుంది. సైబరాబాదు కమీషనరేట్ ఏర్పాటు చేసినప్పటి నుంచీ అక్కడ దొంగతనాలు, దొమ్మీలు చాలా వరకూ తగ్గిపోయాయి. వాటిని ఇంకా కంట్రోల్ చేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అంతే కాక, ల్యాండ్ గ్రాబర్స్‌ను ఏ సిస్టమ్ ద్వారా కంట్రోల్ చేయాలనే విషయానికి వస్తే, సైబరాబాదు కమీషనరేట్ ఏర్పాటు చేసిన ఉద్దేశ్యం, అది ఇతర ప్రాంతాలకు వర్తింపజేసే యాక్ట్ కంటే బలీయంగా వుండాలని. సిటీ పోలీస్ యాక్ట్ చాలా బలీయంగా వుంది. ఆ సిటీ పోలీస్ యాక్ట్‌ను ఇన్‌కార్పొరేట్ చేసాము. సిటీ పోలీస్ యాక్ట్ ఏమేమి పనులు చేస్తుందో, సైబరాబాదు కమీషనరేట్ మొత్తంగా ఆ పనులను చేస్తుంది.

అందుకు అవసరమైన పనులు ఏమైనా కావాలంటే టైమ్ టు టైమ్ మీ ముందుకు వచ్చి, చట్టం అమలును మరింత పటిష్టంగా చేసి, ఆ ప్రాంతంలో శాంతిభద్రతలను కాపాడడానికి అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటామని తెలియజేస్తున్నాను. బార్స్ అండ్ రెస్టారెంట్స్‌కు పర్మిషన్స్ ఇచ్చారా అని అడిగారు. ఉదయమే ఆ ప్రశ్న వచ్చింది. అటువంటి బార్స్ అండ్ రెస్టారెంట్స్‌కు సైబరాబాదు కమీషనరేట్ ఎటువంటి మంజూరూ ఇవ్వలేదు. 1, 2 సందర్భాలలో స్పెషల్ ప్రోగ్రామ్స్ జరిగినపుడు ఆ రోజు వరకు పర్మిషన్ తీసుకుని టూరిజమ్ ద్వారా ఆర్కెస్ట్రా ఆర్గనైజ్ చేస్తున్నారని తెలియవచ్చింది.

అందులో కూడా ఏమైనా అవకతవకలు జరిగినా, చట్ట ఉల్లంఘనలు జరిగినా, అటువంటి సంఘటనలపై ప్రజల నుంచి ఏమైనా రియాక్షన్ వచ్చినా, దానిని పరిశీలించి తగిన విధంగా వ్యవహరించి మీరు కోరిన విధంగా సైబరాబాదు కమీషనరేట్ ద్వారా ప్రజలకు శాంతిభద్రతలను కలుగ జేయడానికి అనుక్షణం ప్రభుత్వం ప్రయత్నిస్తుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: Now, the question is that the Statutory Resolution is before the House. I put it for voting. Before the completion of formalities pertaining to the Bill, I will direct the Government to

circulate the copies of the Statement to the Members so that they can go through it. ( As per the direction of the Hon'ble Speaker, the copies of the Statement then were circulated in the House..)

MR.SPEAKER: Now, the question is:

" That this House disapproves the Cyberabad (Metropolitan Area) Police (Ordinance, 03) (Andhra Pradesh Ordinance No.9/2003) promulgated by the Governor on 18th December, 2003. "

(PAUSE)

The motion was negatived and the Resolution was lost.

Sri K.Jana Reddy, Minister for Home: Speaker Sir, with your permission, I beg to move:

"That the Cyberabad (Metropolitan Area) Police Bill, 2004 be taken into consideration."

MR.SPEAKER: Motion moved. Now the question is:

"That the Cyberabad (Metropolitan Area) Police Bill, 2004 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was Considered.

MR.SPEAKER: I shall now put the clauses to vote.

"There are no amendments to Clauses 2 to 13, Clause 1 Enacting Formula and Long Title and they are before the House".

Now, the question is:
"That Clauses 2 to 13, Clause 1 Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

"The motion was adopted and clauses 2 to 13, Clause 1 Enacting Formula and Long Title were added to the Bill".

MR.SPEAKER: Now, I request the Minister for Home to move the motion for passing the Bill.

Sri K.Jana Reddy, Minister for Home: Speaker Sir, with your permission, I beg to move:

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, సోదర శాసన సభ్యులు జనార్ధనరెడ్డి గారు క్యాటగారికల్‌గా చెప్పారు, మేమూ చెప్పాము. సైబరాబాదు ప్రాంతానికి సంబంధించి, క్లబ్‌లలో విశృంఖలంగా ప్రవర్తించడం, ఇతరత్రా సెక్సువల్ అఘాయిత్యాలు చాలా ఘోరంగా పెరిగిపోతున్నాయని చెప్పాము. వాటిని కర్బ్ చేయడానికి మంత్రిగారి సమాధానంలో ఒక సెల్ ఏర్పాటు చేస్తామని కాని, ర్యాపిడ్ ఫోర్స్ ఏర్పాటు చేస్తామని కాని అసలు చెప్పలేదు.

మిస్టర్ స్పీకర్ : హైదరాబాదు కమీషనరేట్ రూల్స్ ఏవైతే వున్నాయో, అవన్నీ ఈ బిల్‌లో ఇన్‌కార్పొరేట్ కాని చోట్ల అప్లయ్ అవుతాయని మంత్రిగారు చెప్పారు. వాటిని ఫర్దర్‌గా స్ట్రెంగ్తెన్ చేయడానికి అన్ని చర్యలూ తీసుకుంటామని చెప్పారు. Nothing more than that.

శ్రీ నోముల నర్సింహయ్య : సర్ మీరు చెప్పిన దానితో నేను ఏకీభవిస్తున్నాను. ఇప్పుడు రెండవ కృష్ణుడు వచ్చారు, మొదటి కృష్ణుడు కొంత సమాధానం చెప్పారు. మనం సైబరాబాద్ ఏరియాకు వెళితే అసలు మనం మన దేశంలోనే వున్నామా లేక వేరే ఏదైనా దేశంలో వున్నామా అనే అనుమానం కలుగుతుంది. అందువల్ల అక్కడ జరుగుతున్న సంఘటనలను కంట్రోల్ చేస్తామని చెప్పండి.

శ్రీ కె.జానారెడ్డి : అక్కడ జరిగే సంఘటనలను అన్ని విధాలుగా కంట్రోల్ చేసి శాంతిభద్రతలను కాపాడాలనేదే ఈ బిల్ యొక్క ఉద్దేశ్యం. ఇంకా పటిష్టంగా వుండాలనేది సభ్యుల యొక్క అభిప్రాయం. దానికి అనుగుణంగానే, ఇంకా పటిష్టంగా తయారు చేయడానికి, దానితోపాటు కావలసిన సౌకర్యాలు – వాహనాలు, సిబ్బంది, ఇంకా అధునాతనమైన ఎక్విప్‌మెంట్ సమకూర్చి, ఆ ప్రాంతంలో అల్లర్లు వంటివి జరగకుండా చూసి, శాంతిభద్రతలను కాపాడడానికి అన్ని చర్యలూ తీసుకోవడం జరుగుతుందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ రోజు వచ్చింది ఈ బిల్ మాత్రమే. గౌరవ సభ్యులు ఇంకా హోమ్ డిమాండ్స్ మీద కూడా మాట్లాడవచ్చును.

శ్రీ పి.జనార్ధన రెడ్డి : సర్, హైదరాబాదు కమీషనరేట్ ఏ విధంగా పనిచేస్తున్నదో, సైబరాబాదు కమీషనరేట్ కూడా అదే విధంగా పనిచేస్తుందని మంత్రిగారు చెప్పారు. ఉదయమే మేము చెప్పడం జరిగింది. హైదరాబాదులో కూడా క్యాబరే డ్యాన్స్‌లు జరుగుతున్నాయి. అదే విధంగా సైబరాబాదులో కూడా జరుగుతున్నాయి. హోమ్ మినిస్టర్ గారు నక్సలైట్ సమస్యతో చాలా బిజీగా వున్నారు. అయితే ఈ సమస్యను కూడా చూడాలని కోరుతున్నాను. ఇందాక ఒవైసీగారు కూడా చెప్పారు. సర్, అక్కడ 4 యూనివర్సిటీలు వున్నాయి. అగ్రికల్చర్ యూనివర్సిటీ, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, జె.ఎన్.టి.యు., సెంట్రల్ యూనివర్సిటీ వున్నాయి, ఇంకా ఇంజనీరింగ్ కాలేజీలు అవీ బాగా ఎక్కువ సంఖ్యలో వున్నాయి. అక్కడ వుండే టీనేజ్ యువతీ యువకులు, విద్యార్థులు రిజార్ట్స్‌కు, బార్ అండ్ రెస్టారెంట్స్‌కు వెళ్లి, వెస్టర్న్ కల్చర్‌కు అలవాటు పడి పెడదోవలు పడుతున్నారు. దానిని ఏ విధంగా కంట్రోల్ చేస్తారు ?

సైబరాబాదు రంగారెడ్డి జిల్లాలో ఒక భాగం. అక్కడ వుండే ఐ.పి.ఎస్. ఆఫీసర్స్ సంఖ్యను పెంచుతామని చెప్పారు. ఐ.పి.ఎస్.లు పెరిగినంత మాత్రాన అది కంట్రోల్ కాదు. ఎస్.ఐ.లు, సి.ఐ.లు, కానిస్టేబుల్స్ సంఖ్యను పెంచి, పోలీసు స్టేషన్ల సంఖ్యను పెంచాలి. ఎన్ని రోజులలో పెంచుతారో చెప్పాలి.
ఉ.11.40

ప్రజల బాధలు మాకు తెలుసు. మంత్రిగారు దీని మీద శ్రద్ధ తీసుకొని చెప్పవలసిందిగా కోరుతున్నాను. గత ప్రభుత్వం అర్ధనగ్నంగా డాన్సులు చేయడాన్ని అనుమతించింది. తరువాత పరిశీలిస్తామన్నారు. ఎలా? అటువంటి వాటికి అనుమతి ఇవ్వవద్దనండి. అటువంటి వాటి మీద గట్టి చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాము.

శ్రీ కె. జానారెడ్డి: సభ్యులు చెప్పినవి పరిగణనలోకి తీసుకున్నాము. అవసరమయినమేరకు స్ట్రెంగ్త్ పెంచవలసిన అవసరం ఉంది. అశ్లీల నృత్యాలకు అనుమతిని ఇవ్వలేదు. ఇవ్వరు, ఇకముందు ఇవ్వము. ఇంతకుముందు నా దృష్టికి వచ్చింది ఆర్కెస్ట్రాకి సంబంధించింది. వారికి అనుమతి ఇచ్చి ఆ గంటకి టూరిజం ద్వారా ఆర్గనైజ్ చేశారు. అ విషయం మీద కూడా అంటే ఏదయినా అటువంటి ఆర్గనైజేషన్స్ అవసరమా, లేదా అనేది పరిశీలన చేస్తాము.

MR.SPEAKER: Now, I request the Minister for Home to move the motion for passing the Bill.

Sri K.Jana Reddy, Minister for Home: Speaker Sir, with your permission, I beg to move:

"That the Cyberabad (Metropolitan Area) Police Bill, 2004 be passed."

MR. SPEAKER: Motion moved. Now the question is:

"That the Cyberabad (Metropolitan Area) Police Bill, 2004 be passed."

(PAUSE)

The motion was adopted and the Bill was Passed.

Statement by Minister for Agriculture.

## వ్యవసాయ శాఖామంత్రి స్టేట్‌మెంట్

శ్రీ ఎన్. రఘువీరారెడ్డిః గౌరవ ముఖ్యమంత్రిగారు డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పాటయిన తరువాత, రైతులు ఎదుర్కొంటున్న తక్షణ సమస్యలపై మా ప్రభుత్వం ఆందోళన వ్యక్తపరచి, ప్రాధాన్యతపై ఈ సమస్యలను పరిష్కారిస్తామని, తద్వారా రైతుల సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడివున్నామని తెలియచేయడం జరిగింది రైతుల సంక్షేమానికి ముడిపడినట్టి అనేక ప్రోత్సాహక చర్యలను ప్రభుత్వం ఇదివరకే చేపట్టింది. వాటిలో కొన్నింటిని ఈ క్రింద ఇవ్వడమయింది.

వ్యవసాయ పంపుసెట్లన్నింటికి ఉచిత విద్యుత్‌ను సరఫరా చేయడం
వ్యవసాయ పంపుసెట్లన్నింటి బకాయిల (రూ.1192 కోట్ల)ను రద్దు చేయడం
వర్షాభావ ప్రాంతాలలో మేఘామధనానికి ఒక ప్రత్యేక ప్రాజెక్ట్‌ను అమలు పరచడం
రైతుల ఆత్మహత్యలపై ఒక ప్రత్యేక ప్యాకేజ్‌ని ఏర్పాటు చేయడం
పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టిలను పూర్తి చేయడం మా ప్రభుత్వ లక్ష్యం.

రాష్ట్రంలో 106.03 లక్షల భూకమతాలు ఉన్నాయి. వీటిలో 85.51 లక్షలు భూకమతాలు చిన్న, సన్నకారు (81 శాతం) రైతులకు చెందినవి. వీరు మొత్తం సాగవుతున్న విస్తీర్ణంలో 42 శాతం కమతాలు మాత్రమే కలిగి ఉన్నారు. మధ్యతరహా, పాక్షిక మధ్యతరహా మరియు పెద్ద రైతులు మెత్తం భూకమతాలలో 19 శాతం ఉన్నారు. వారు మొత్తం సాగు విస్తీర్ణంలో 58 శాతం కమతాలను సాగుచేస్తున్నారు.

రాష్ట్ర మొత్తం భౌగోళిక విస్తీర్గం 274.40 లక్షల హెక్టార్లు. దీనిలో మొత్తం పంట సాగు విస్తీర్ణం 130.18 లక్షల హెక్టార్లుకాగా నికర పంట సాగు విస్తీర్ణము 104.12 లక్షల హెక్టార్లతో 1.25 పంట సాంద్రత ఉంది. మొత్తం సాగు నీటి విస్తీర్ణం 56.80 లక్షల హెక్టార్లు కాగా నికర సాగునీటి విస్తీర్ణం 42.33 లక్షల హెక్టార్లులో 1.33 సాగునీటి సాంద్రత ఉంది.

ఈ సంవత్సరం ఋతుపవనాలు సాధారణ స్థాయిలి ఉంటాయని ఆశించడమయింది. వివిధ వనరుల క్రింద చేకూరే నీటిని దృష్టిలో పెట్టుకొని వరి పంటను 35.00 లక్షల హెక్టార్లు, ముతక ధాన్యాలు 19.46 లక్షల హెక్టార్లు, పప్పు ధాన్యాలు 23.75 లక్షల హెక్టార్లు, నూనె గింజలు 30.69 లక్షల హెక్టార్లు, ప్రత్తి 8.50 లక్షల హెక్టార్లు, మొత్తం ఈ సంవత్సరం 124.28 లక్షల

హెక్టార్లలోపంటలు వేయాలని ప్రణాళిక రూపొందించడం జరిగింది. 2004 ఖరీఫ్ కాలంలో వరి పంటను 22 లక్షల హెక్టార్లు, పప్పు ధాన్యాలు 12.05 లక్షల హెక్టార్లు, చమురు గింజలు 23.90 లక్షల హెక్టార్లలో మొత్తం 82.71 లక్షల హెక్టార్లలో పంటలు వేయాలని ప్రతిపాదించడమయింది.

ఉత్పాదకతః

ఉత్పత్తి పెరుగుదల ప్రధానంగా ప్రతి హెక్టారు ఒక్కింటికి ఉత్పాదకత పెరగడం ద్వారా సాధ్యపడుతుంది. అందుచేత, గత 5 సంవత్సరాలలోఉత్తమ పంటకాలం కంటే 5 శాతం మేర పంటల ఉత్పాదకతను పెంచాలని ఉద్దేశించడమయింది. తదనుసారంగా గత సంవత్సరం ఉన్నట్టి ఆహార ధాన్యాల అంచనా ఉత్పత్తి 143.00 లక్షల టన్నులకుగాను, ఈ సంవత్సరం 172.68 లక్షల టన్నుల ఉత్పత్తిని సాధించాలని లక్ష్యంగా పెట్టుకోవడ మయింది. నూనె గింజల విషయమ్మై 2003-04 సంవత్సరంలో ఉన్నట్టి అంచనా ఉత్పత్తి 18.98 లక్షలకుగాను, 2004-05 సంవత్సరంలో 31.61 లక్షల టన్నులను ఉత్పత్తి చేయలాని లక్ష్యంగా పెట్టుకోవడమయింది. ప్రత్తి విషయంలో 2003-04 సంవత్సరంలోఉన్నట్టి అంచనా ఉత్పత్తి 19.36 లక్షల బేళ్లకుగాను, 2004-05 సంవత్సరంలో 20.15 లక్షల బేళ్లను (ఒక్కోటి 170 కేజీలు ) ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది.

పంట మార్పిడిః

చాలా మంది రైతులు ముఖ్యగ్రా చిన్న, సన్నకారు రైతులు తమ పంటల సరళిలో తృణధాన్యాలను పండించేందుకు ఆశక్తి చూపుతారు. అయితే, వారి ఆదాయాన్ని పెంచుకోవడంలో ఇది దోహదపడకపోగా, ఒకే పంటను వేయడాన్ని ప్రోత్సహిస్తూ, సహజవనరులను అధికంగా వాడుకోవడంవల్ల పంట మార్పిడిపై ప్రతికూల ప్రభావం చూపుతున్నది వ్యవసాయ వాతావరణ పరిస్థితులు, సాగు భూములు మరియు నీటి వనరుల వినియోగం, మార్కెటు డిమాండును దృష్టిలో ఉంచుకొని గిట్టుబాటు ధరలతో ఎక్కువ ప్రతిఫలాన్నిచ్చే పంటల మార్పుపై ఇప్పుడు శ్రద్ధ చూపడమవుతున్నది.

2003-04 సంవత్సరంలో నాగార్జునసాగర్ మరియు కె.సి కాలువ క్రింద నీరు ఆలస్యంగా అందడం వల్ల దాదాపు 424 లక్షల హెక్టార్ల ప్రాంతంలో ప్రత్యామ్నాయ పంటలు వేయడమయింది. రెండవ పంటగా వరి పంటను వేయడానికి తగినంత నీరు లేకపోవడంవల్ల రెండు నుండి మూడు తడులకు సాగునీటిని ఇవ్వడం ద్వారా రెండవ పంటను కూడా పండించడం జరిగింది. అదే విధంగా, ఈసంవత్సరం కూడా రైతులు వరి పంట వేసుకోవడానికి ముందు తగినంత నీరు లభ్యం కావడం ఆలస్యమైతే, ఈ ఆయకట్టు ప్రాంతాలలో పెసలు, మినుములు వంటి స్వల్పకాలిక వర్షాధార పంటలను వేసుకోడానికి ముందుకు వస్తున్నారు. వరి పంట వేసుకోవడానికి తగినంత నీరు ముందుగానే అందిన పక్షంలో వారు దానిని పచ్చి ఎరువు పంటగా మార్చుకోవచ్చును.

కృష్ణా డెల్టాలోని పరిస్థితిని జాగ్రత్తగా గమనించడమవుతున్నది నీరు అందటానికి జాప్యం జరిగేటట్లయితే ఎం.టి.యు.1010, జె.జి.ఎల్.384 వంటి స్వల్పకాలిక వరి వంగడాలను సిఫారసు చేయడమయింది. ఈరకాల పంట విత్తనాలు అవసరమైన పరిమాణాలలో లభ్యంగా ఉన్నాయి.

ఉ.11.50

పంటల ఉత్పత్తికి సాంకేతిక సలహాలు :

ఒక్కొక్క పంటలో పంట ఉత్పత్తిని పెంపొందించడానికి, దానికయ్యే వ్యయం తగ్గడానికిగాను పంటల నిపుణులు సిఫారసు చేసిన, సాంకేతిక సలహాలను వ్యవసాయ అధికారులు మరియు వ్యవసాయ విస్తరణాధికారుల ద్వారా రైతులచే

పాటింపజేయడానికిని జిల్లా సంయుక్త సంచాలకులకు తెలియపరచడమయింది. నీటి అములును సమీక్షించి, వివిధ స్థాయిలలో ఈ అంశాలను సమర్ధవంతంగా చేపట్టడానికి అవసరమైన చర్యలు తీసుకోవడం జరిగింది. కమీషనరేటు స్థాయిలో సాంకేతిక అంశాలపై సూచనిచ్చుటకు ముగ్గురు శాస్త్రవేత్తల బృందాన్ని నియమించడమైనది.

కేంద్ర ప్రతిపాదిత పథకాలు :

మేలైన సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలియజేయడం, సమగ్ర పోషకాల యాజమాన్యము, సమగ్ర చీడపీడల నివారణ, సమర్ధ నీటి వినియోగం, నాణ్యత గల విత్తనాల ఉత్పత్తి మరియు సరఫరా, రైతుల సామర్ధ్యాన్ని అభివృద్ధి పరచడంవంటి అంశాలను చేపట్టేందుకు ఈ క్రింది కేంద్ర ప్రతిపాదిత పథకాలను రాష్ట్రంలో అమలుపరచడం జరుగుతుంది.

1. నూనెగింజలు, పప్పుధాన్యాలు, ఆయిల్‌ఫామ్, మొక్క జొన్న పంటల సమగ్ర పథకం .
2. సాంద్రపత్తి అభివృద్ధి కార్యక్రమం (ఐసిడిపి)
3. మేక్రో మేనేజ్‌మెంట్ కార్యచరణ పథకము

విత్తనాల సరఫరా :

అధిక దిగుబడులు సాధించడానికి విత్తనం ప్రధానమయింది. కొంత మేరకు ఎరువులు, సాగునీరు, క్రిమిసంహారకాలు మొదలైన వ్యవసాయ పరికరాల సమర్ధత విత్తనాలపై ఆధారపడివుంది.

కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన విత్తన మార్పిడి రేటు ప్రకారం, 2004 ఖరీఫ్‌లో 5.13 లక్షల క్వింటాళ్ల పరిమాణంలో వివిధరకాల విత్తనాల అవసరమవుతాయి. ఈ ఖరీఫ్ కాలంలో 6.53 లక్షల క్వింటాళ్ల వరి, 5.64 లక్షల క్వింటాళ్ల వేరుశెనగ, 53,750 క్వింటాళ్ల సోయాబీన్, 1.71 లక్షల క్వింటాళ్ల ఇతర రకాల విత్తనాలు మొత్తం 14.42 లక్షల క్వింటాళ్ల వివిధ రకాల విత్తనాలను సరఫరా చేయాలని కార్యక్రమాన్ని రూపొందించడమయింది. గత ఖరీఫ్ కాలంలో సరఫరా చేసిన 10.70 లక్షల క్వింటాళ్లతో పోల్చితే ఇది ఒక రికార్డు.

సబ్సిడీగా మిగిలిన మొత్తాన్ని సమకూర్చడం ద్వారా గడచిన సంవత్సరంకంటే తక్కువ ధరకు టి.ఎం.వి. 2 కే.జీ ఒక్కింటికి రూ.16.00లు, పొలాచి కేజీ ఒక్కింటికి రూ.16.50లు, జె.ఎల్. 24 కేజీ ఒక్కింటికి రూ.17.00లు నికర విక్రయధరపై వేరుశెనగ విత్తనాలను సరఫరా చేయడం జరుగుతున్నది. గడచిన సంవత్సరం వలెనే కె.జి. ఒక్కింటికి రూ. 16.50 ల నికర విక్రయ ధరకు సోయాబీన్ విత్తనాలను సరఫరా చేయడం జరుగుతున్నది. 2003,2002,2001 ఖరీఫ్ కాలాలలో వరుసగా 3.88 లక్షల క్వింటళ్లు, 2.43 లక్షల క్వింటాళ్లు, 1.35 లక్షల క్వింటాళ్లు వేరుశెనగ విత్తనాలను సరఫరా చేయగా 2004 ఖరీఫ్‌లో 5.64 లక్షల క్వింటాళ్ల వేరుశెనగ విత్తనాలను సరఫరా చేయడమవుతున్నది.

అదే విధంగా, 2003,2002,2001 ఖరీఫ్ కాలాలలో వరుసగా 33,275 క్వింటాళ్లు, 14047 క్వింటాళ్లు, 9909 క్వింటాళ్లు సోయాబీన్ విత్తనాలను సరఫరా చేయగా, 2004 ఖరీఫ్‌లో 53750 క్వింటాళ్ల సోయాబీన్ విత్తనాలను సరఫరా చేయడమవుతున్నది.

రాష్ట్రంలో రైతులకు సబ్సిడీపై 29400 క్వింటాళ్ల మొక్కజొన్న విత్తనాలను సరఫరా చేయాలని సంకల్పించడమైంది.

ఎరువులు :

పంటల ఉత్పత్తి సామర్థ్యాన్ని వెలికితీయడంలోనూ, మరియు అత్యధిక ఉత్పత్తిని సాధించడంలోనూ పోషకాల యాజమాన్యం కీలకపాత్ర వహిస్తుంది. ప్రస్తుత సంవత్సరంలో 14.00 లక్షోల మెట్రిక్ టన్నుల నైట్రోజన్ ఎరువులు, 6.79 లక్షల మెట్రిక్ టన్నుల ఫాస్పేటిక్ ఎరువులు 2.58 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను సరఫరా చేయాలని ప్రణాళిక రూపొందించడం జరిగింది. రైతులకు సకాలంలో తగినంత పరిమాణంలో నాణ్యమైన ఎరువులను అందించేలా చూడడానికి తయారీదారుల సరఫరాను నిశితంగా పర్యవేక్షించడం జరుగుతున్నది.

క్రిమిసంహారకాలు :

విచక్షణరహితమైన వినియోగం వల్ల రసాయనిక క్రిమిసంహారకాల ప్రతికూల ప్రభావాలు పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తున్నది. మన వ్యవసాయ ఉత్పత్తులలలో క్రిమిసంహారకాల అవశేషాలు పెరుగుతున్నట్లు కనుగొనడం జరిగింది. ఇది మానవుల ఆరోగ్యానికి హానికరమైనది. అందుచేత, సాధ్యమైనంత స్థాయిలో రసాయనిక క్రిమిసంహారకాల వినియోగాన్ని తగ్గించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతున్నది.

సమగ్ర చీడల నివారణ పద్ధతిని ప్రోత్సహించడం ద్వారా 2004-2005 సంవత్సరంలో క్రిమి సంహారకాల అవసరం సుమారు 2045 టన్నులలోపు (సాంకేతిక గ్రేడు) ఉండగలదని అంచనా వేయడమయింది. వివిధ గ్రేడుల రసాయనాలు తగిన పరిమాణాలలొ మార్కెటులో లభ్యంగా వున్నాయి.

విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారకాల నాణ్యతా నియంత్రణ :

రాష్ట్రంలోని రైతులకు తగిన పరిమాణాలతో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, మరియు క్రిమిసంహారకాలను అదించాలని ప్రభుత్వం ధృడ నిశ్చయంతో ఉంది. 2004-05 సంవత్సరంలో వీటి నాణ్యతను పరిరక్షించేందుకు 10,000 విత్తన నమూనాలను, 7500 ఎరువుల నమూనాలను, 6,500 క్రిమి సంహారకాల నమూనాలను సేకరించాలని ప్రణాళికను రూపొందించడమయింది. నకిలీ విత్తనాలను, ఎరువులను, క్రిమి సంహారకాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయడానికి జిల్లాస్థాయిలో, రాష్ట్ర స్థాయిలోనూ, తనిఖీ బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది.

1529 విత్తనా నమూనాలను సేకరించడమయింది. అవి విశ్లేషణలో వున్నాయి. జిల్లా స్క్వాడ్‌లు, ప్రత్యేక స్క్వాడ్‌లు జరిపిన తనిఖీలలో రూ.536 లక్షల విలువగల 27,399 క్వింటాళ్ల పరిమాణంలో ప్రత్తి, వరి, జొన్న, మొక్క జొన్న, మిరప, పొద్దుతిరుగుడు విత్తనాలను స్వాదీనపరచుకోవడం/జప్తు చేయడం జరిగింది. ఇప్పటి వరకు 382 ఎరువుల నమూనాలను సేకరించడం జరిగింది. అవి విశ్లేషణలో వున్నాయి. క్రిమిసంహారకాల విషయంలో, స్వాడ్‌లు 6 నమూనాలను సేకరించి, విశ్లేషణ కోసం పంపడం జరిగింది. ఈ దాడులు కొనసాగించి, అగ్రోకెమికల్స్ వాడకం మొదలయ్యే జులై, ఆగ ష్టు నెలల్లో ముమ్మరం చేయడమవుతుంది. రైతుల వాస్తవ ప్రయోజనాలను సంరక్షించడానికి ప్రస్తుతమున్న విత్తనాల చట్టం తగినంతగా లేదని కనుగొనడమైంది.
మ. 12.00

ఇటీవలి న్యూఢిల్లీ పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి గారు, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి గారిని కలిసి, నేరం చేసిన వారికి కఠిన శిక్షను విధించేందుకు నాసిరకం విత్తనాల వల్ల నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించడానికి, ప్రస్తుత చట్టంలోని లోటుపాట్లను జాగ్రత్తగా పరిశీలించి సవరించిన విత్తన చట్టాన్ని తీసుకుని రావలసిన ఆవశ్యకతను వివరించారు.

ఈ ఏడాది వేరుశెనగ పంట ఉత్పాదకతను పెంచడం కోసం మరియు చౌడు నేలల పునరుద్ధరణ కోసం 50 వేల టన్నుల జిప్సంను సరఫరా చేయుటకు కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది చిన్న, సన్నకారు రైతులను దృష్టిలో ఉంచుకొని, జిప్సంను బస్తాలలో సరఫరా చేయడానికి ప్రోత్సహించడమైనది.

భూమిలోని సేంద్రియ పదార్థాన్ని మెరుగుపరచి తద్వారా భూముల ఉత్పాదక స్థాయిని పెంచడానికి ఈ సంవత్సరం 50 వేల క్వింటాళ్ల పచ్చి రొట్ట పైర్ల విత్తనాలను 50 శాతం సబ్సిడీ పంపిణీ చేయడానికి ప్రణాళిక రూపొందించడమయింది.

భూసార పరీక్షః సమగ్ర పోషకాల యాజమాన్యాన్ని ప్రోత్సహించడానికి భూసార పరీక్ష ఆధార సిఫారసులు కీలకమైనవి. దీనికోసం, భూమి యొక్క భౌతిక, రసాయన లక్షణాల విశ్లేషణ కోసం సాగు విస్తీర్ణంలో 25 శాతం వరకు వర్తించే విధంగా 5.00 లక్షల మట్టి నమూనాలను సేకరించి సాయిల్ హెల్త్ కార్డుల ద్వారా ఫలితాలను రైతులకు తెలియపరచడానికి 2004-05 సంవత్సరాలలో కార్యాచరణ ప్రణాళికను రూపొందించడమయింది.

<u>పరపతి ః</u>

డా.వై.ఎస్. రాజ శేఖర రెడ్డి గారు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన రోజు నుండి, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సహాయాన్ని అందించడంలో అన్ని విధాలా కృషి చేస్తున్నది. ముఖ్యమంత్రి గారు రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో హాజరయిన రైతులకు సకాలంలో తగినంత తక్కువ ఖర్చు కాగల పరపతిని సమకూర్చడానికి తగు చర్యలు తీసుకోవలసిందిగా రాష్ట్రంలోని ఆర్థిక సంస్థలన్నింటిని కోరారు. ముఖ్యమంత్రి గారు, నాతోను, ఇతర మంత్రి వర్గ సహచరులతో పాటు దరిమిలా కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి గారిని కలిసి, రైతుల ఇక్కట్లను నివారించడానికి పరపతి సంస్కరణలలో తక్షణ చర్యలు తీసుకోవడానికి ఆయనను ఒప్పించడం జరిగింది. దరిమిలా ముఖ్యమంత్రి గారు కేంద్ర ఆర్థిక మంత్రి గారిని కలిసి, ఆత్మహత్యలు చేసుకున్న రైతుల కోసం, ఇబ్బందుల్లో ఉన్న రైతుల కోసం కూడ ప్రత్యేక ప్యాకేజీ అవసరాన్ని పునరుద్ఘాటించారు. నాబార్డు చెయిర్ పర్సన్‌తో సమావేశమైన సందర్భంగా, ఆంధ్ర ప్రదేశ్ లోని సహకార సంస్థలు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల కోసం ప్రత్యేక ప్యాకేజీ అవసరాన్ని గురించి ముఖ్యమంత్రి గారు నొక్కి చెప్పారు. అంతేగాక, రాష్ట్రంలో రైతులకు పరపతి లభ్యతను మెరుగు పరచి , రుణ గ్రహీత రైతుల అవకాశాలను విస్తరింపజేసే విషయాన్ని కూడా ప్రస్తావించారు.

గౌరవ ముఖ్య మంత్రి గారు 18-6-2004 తేదీన ముంబాయిలో రిజర్వు బ్యాంకు గవర్నరు గారిని కలిసి ఈ క్రింది అంశాలలో చర్య తీసుకోవలసిందిగా కోరారు.

1. సన్నకారు, పేద రైతుల పరపతి అవసరాలన్నింటిని ప్రైవేటు వడ్డీ వ్యాపారులు కాకుండా ఆర్థిక సంస్థలు తీర్చగలిగేలా చూడడానికి, పంట రుణాలను వర్తింప జేసి సదరు రైతుల సంఖ్యను గణనీయంగా పెంచడం.

2. రైతులపై ఆర్థిక భారాన్ని తగ్గించడానికై వ్యవసాయ రుణాలపై వడ్డీ రేటును తగ్గించడం .

3. అనావృష్టి పీడిత ప్రాంతాలలో పాత వ్యవసాయ రుణాలన్నింటిపై మారటోరియం ప్రకటించడం .

4. భూమి స్వాధీనతను నిరూపించడానికి దస్తావేజులు లేని రైతులకు పరపతిని సమకూర్చడం .

5. రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్దకు పోకుండా ఉండేందుకు సకాలంలోను, తగినంత మేర ఆ రైతులకు పరపతిని సమకూర్చడం .

ముఖ్య మంత్రి గారి కృషి ఫలితంగా, కేంద్ర ప్రభుత్వం, రైతుల కోసం ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించింది. ఆ ప్యాకేజి ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి.

1. మునుపటి సంవత్సరంతో పోలిస్తే పరపతి సదుపాయంలో 30 శాతం పెరుగుదలను సమకూర్చడ జరుగుతుంది.

2. వ్యవసాయ పరపతి లక్ష్యం మాదిరిగా కిసాన్ క్రెడిట్ సంస్థాగత పరపతి వర్తింపును పెంచడానికి అన్ని విధాలా కృషి చేయడమవుతుంది. వాణిజ్య బ్యాంకులు ప్రస్తుత సంవత్సరంలో ప్రతి రూరల్, సెమీ రూరల్ బ్రాంచిలో కనీసం వందమంది కొత్త రైతులకు పరపతి కల్పించడానికి చర్య తీసుకుంటాము.

3. ప్లాంటేషన్, తోటల పెంపకం, మత్స్య పరిశ్రమ, ఆర్గానిక్ ఫార్మింగ్, ఆగ్రో ప్రాసెసింగ్, పశుగణం, మైక్రో ఇరిగేషన్, వాటర్ షెడ్ మేనేజిమెంటు రంగాలు, ఇతర వ్యవసాయ కార్యకలాపాలలో సగటున కనీసం రెండు నుండి మూడు కొత్త పెట్టుబడి ప్రాజెక్టులను, వాణిజ్య బ్యాంకులకు చెందిన ప్రతి రూరల్, సెమీ అర్బన్ బ్రాంచీలు చేపడతాయి. ప్రతి జిల్లాలో సగటున వాణిజ్య బ్యాంకులన్నీ ప్రస్తుత సంవత్సరంలో 10 ఆగ్రో క్లినిక్‌లకు ఆర్థిక సహాయం అందిస్తాయి.

4. నాబార్డు, ప్రస్తుత సంవత్సరంలో కౌలు రైతుల మరియు మౌఖిక కౌలు దారుల స్వయం సహాయక బృందాలను ఏర్పాటు చేసి ఆర్థిక సహాయం అందించడానికి తోడ్పడుతుంది.

5. ఇబ్బందులలో ఉన్న రైతుల కోసం, బకాయిపడిన రైతులు రిజర్వు బ్యాంకు / నాబార్డు పేర్కొనే కొత్త మార్గదర్శక సూత్రాల ననుసరించి వాణిజ్య బ్యాంకులు, రీజనల్ రూరల్ బ్యాంకులు, కో- ఆపరేటివ్‌లు, రుణాలను పునర్ వ్యవస్థీకరిస్తాయి.

సంబంధిత రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వైపరీత్యాలకు గురి అయినట్లు ప్రకటించిన జిల్లాలలో తరచు వచ్చే అనావృష్టి, వరదలు లేదా ఇతర వైపరీత్యాల మూలంగా ఉత్పత్తి తగ్గి, ఆదాయ నష్టం వచ్చిన రైతులకు రుణ సహాయం అందించి, వారి రుణాలను రీషెడ్యూల్/ రీస్ట్రక్చర్ చేయడమవుతుంది. అట్టి రుణగ్రస్తుల ఖాతాలలో బకాయి ఉన్న వడ్డీని 2004 సంవత్సరం మార్చి 31 వ తేదీన ఉన్న అసలు మొత్తంతో కలిపి వేయడమవుతుంది. ఆ విధంగా వచ్చిన మొత్తాన్ని రెండు సంవత్సరాల ప్రారంభ మారటోరియంతో సహా ప్రస్తుత వడ్డీ రేటుతో 5 సంవత్సరాలలో తిరిగి చెల్లించాలి.

బకాయి పడ్డ రైతులు, వారి లోగడ రుణాలను ప్రమాణాలకు అనుగుణంగా లేనివి గాను, అనుమానాస్పద మైనవిగాను వర్గీకరించినందును, కొత్తగా పరపతి సౌకర్యానికి అనర్హులయ్యారు. కోపరేటివ్, ఆర్.ఆర్.బి.ల కోసం నాబార్డు తన స్వంత రుణగ్రస్తుల కోసం ఆయా వాణిజ్య బ్యాంకులు బకాయిపడి ఉన్న రుణాల రీషెడ్యూలు కోసం మార్గదర్శక సూత్రాలను జారీ చేస్తాయి. అందువల్ల అట్టి రైతులు కొత్తగా పరపతిని పొందడానికి అర్హులవుతారు.

సముచిత అదనపు గ్రూప్ సెక్యూరిటీకి గాను రుణగ్రస్తత నుండి రైతులకు వెసులుబాటు కల్పించడానికి సంస్థాగతేతర వ్యాపారులు ఉదాహరణకు వడ్డీ వ్యాపారుల నుండి, అత్యధిక రుణభారం వల్ల అధిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు రుణాలు ఇవ్వడానికి బ్యాంకులకు అనుమతి ఇవ్వడమవుతుంది. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా అట్టి సహాయాన్ని సమకూర్చవలసిందిగా ఆర్.ఆర్.బి.లను, సహకార పరపతి సంస్థలను ప్రోత్సహించడం జరిగింది.

బకాయిదారులుగా ప్రకటించబడిన, రుణాలు ఇచ్చే సంస్థల నుండి కొత్తగా రుణాలు పొందడానికి అనర్హులైన సన్నకారు, పేద రైతుల కోసం వన్ టైం సెటిల్‌మెంట్‌ను మంజూరు చేయడానికి బ్యాంకులు, సహకార సంస్థలకు అధికారం ఇచ్చేందుకు నాబార్డు రిజర్వు బ్యాంకు మార్గదర్శక సూత్రాలను జారీ చేస్తుంది.

పరపతిని ఏ రైతుల కోసం లక్ష్యంగా పెట్టుకున్నారో ఆ రైతులకు అది అందేలా చూడడానికి, వ్యవసాయానికి పరపతి సదుపాయాన్ని పెంచడానికి పెండింగులో ఉన్న నీటి ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అందించడానికి ముఖ్య మంత్రి గారు ఏర్పాటు చేసిన స్పెషల్ టాస్క్ ఫోర్స్ స్పష్టమైన లక్ష్య విశ్లేషణతో పదిహేను రోజులకు ఒకసారి పరపతి పంపిణీని పర్యవేక్షించడానికి అంగీకరించింది.

సన్నకారు , పేద రైతుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో రైతులకు సకాలంలోను, సహాయాన్ని అందించేందుకు వర్ధమాన సంస్థాగతీకరణ పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిరంతర శ్రద్ధ వహిస్తుంది. వ్యవసాయ ఉత్పత్తిని, ఉత్పాదకతను పెంచేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని, ఆధునిక పద్ధతులను వారు అవలంభించడానికి వీలు కల్పిస్తుంది. నమ్మకమైన , సమతుల్యమైన వ్యవసాయ, గ్రామీణ పురోభివృద్ధిని ప్రోత్సహించేందుకు పరపతి ఒక ముఖ్యమైన సాధనం . కాబట్టి అర్హులైన, రుణాలు తీసుకొని అనేక మంది రైతులకు పరపతిని సమకూర్చడానికి పంట రుణాల కింద 2003-04 సంవత్సరంలో రూ. 7902.85 కోట్ల మొత్తాన్ని పంపిణీ చేయగా 2004-05 సంవత్సరానికి రూ. 11.205 కోట్ల మొత్తాన్ని కేటాయించడమైనది. పెరుగుదల 42 శాతంగా ఉంది. మధ్య, దీర్ఘకాలిక రుణాల క్రింద 2003-04 సంవత్సరంలో రూ. 733.51 కోట్లు పంపిణీ చేయగా 2004-05 సంవత్సరానికి రూ. 1814 కోట్ల మొత్తాన్ని కేటాయించడమైనది. పెరుగుదల 147 శాతంగా ఉంది.

మ.12.10

పంట భీమా: ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు దెబ్బతిన్న సందర్భంలో రైతులకు ఆర్థిక సహాయాన్ని కల్పించి, తదుపరి పంటకాలానికి , వారి పరపతి అర్హతను పునఃరుద్ధరించాలనే దృష్టితో రాష్ట్రంలో జాతీయ వ్యవసాయ భీమా పథకాన్ని అమలుచేయడం జరుగుచున్నది. 2003-04సంవత్సరంలో పంట భీమా చెల్లింపుల పరిష్కారంకోసం రాష్ట్ర ప్రభుత్వం తమ సమ్మతిని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి పంపింది. చెల్లింపుల పరిష్కారాలు నెలాఖరునాటికి అవుతాయని ఆశించడమయింది. ప్రస్తుతం అమలులో ఉన్న జాతీయ భీమా పథకము రైతుల అవసరాలను సమర్థవంతంగా తీర్చలేకపోతున్నది. ముఖ్యమంత్రిగారు కేంద్ర వ్యయసాయమంత్రిగారితో కలిసిన సందర్భంలో ఈ పథకాన్ని మెరుగుపరచేందుకు ఈ క్రింది సంస్కరణలను, సూచించడం జరిగింది.

1.చిన్న సన్నకారు రైతులకు 50 శాతం ప్రీమియం సబ్సిడీని పునఃరుద్ధరించడం .

2. కేంద్రప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య 80:20 వాటా ప్రాతిపదికపై వాస్తవ ప్రీమియం రేట్లను భరించడం, వాస్తవిక ప్రిమియంరేట్లను చిరుధాన్యాలు, వేరుశెనగ, నూనెగింజలు, పప్పుధాన్యాలకు 2 శాతంగా వాణిజ్య, ఇతర ఉద్యానవన పంటలకు 3 శాతానికి నిర్ధారించడం .

3. అన్నీ పంటలకు మధ్యస్తంగా 80 శాతం ఇన్‌డెమినిటి స్థాయిని పాటించడం .

4.సగటు దిగుబడి అంచనాకు గత పది సంవత్సరాలలోనుంచి దిగుబడి గల 2 నుంచి 5 సంవత్సరాల దిగుబడి ఆధారంగా పరిమితి దిగుబడిని నిర్ణయించడం .

5.భీమా చెల్లింపులను పంట కోతల తరువాత వీలయినంత తక్కువ కాలంలో చెల్లించడం .

6.చెల్లింపులను కేంద్రప్రభుత్వము మరియు రాష్ట్ర ప్రభుత్వం 80:20 నిష్పత్తిలో భరించుట.

7. గ్రామాన్ని భీమా యూనిటుగా పరిగణించుట.

అనుబంధ భీమా:

రైతులపై భారాన్ని తగ్గించడానికి నీరుపడని బోరుబావులకు భీమా కల్పించే విషయంపై ప్రభుత్వం భీమా కంపెనీలతో చర్చలు ప్రారంభించింది.

అంతేకాకుండా కర్నాటక రాష్ట్రంలో లాగా, రైతులకు సమగ్ర వైద్య ఉమ్మడి భీమా పథకాన్ని చేపట్టే దిశలో ప్రభుత్వం దృష్టిని సారిస్తున్నది.

సూక్ష్మ సాగునీటి వ్యవస్థ:

వర్షాధార ప్రాంతాలలో నివసించేవారికి నీరు జీవనాధారం . సాగు విస్తీర్ణంలో 60-65 శాతం భాగం వర్షాధార ప్రాంతాలలో నీటి కొరత వల్ల సమస్యలు ఎదురవుతున్నాయి. నీటిని సక్రమంగా నిల్వచేసుకోనందువల్ల, సాగునీటి కొరకు నీటిని అవసరానికి మించి వాడడం వల్ల రాష్ట్రంలో భూగర్భ జల వనరులు బాగా తగ్గాయి. కావున భూగర్భ జలాలను పెంచడానికి నీటి సంరక్షణ పరిజ్ఞానాలను, సాధనాలను, సమర్ధవంతంగా ఉపయోగించడమవుతుంది. అందుబాటులో వున్న నీటిని వీలయినంత సమర్ధవంతంగా ఉపయోగించుకోవడానికి వర్షాభావ ప్రాంతాలలో 90 శాతం సబ్సిడీపై సూక్ష్మసాగునీటి పరికరాలను సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

వర్షాభావ ప్రాంతంపై దృష్టిని కేంద్రికరించడం:

వర్షాభావ ప్రాంతాలలో ఆదాయాన్ని పెంచేందుకోసం మొదటి దశలో అనంతపురం, కర్నూలు, కడప, చిత్తూరు, రంగారెడ్డి, నల్గొండ, మహబుబ్‌నగర్ జిల్లాలలో 2.00 లక్షల ఎకరాలలో(80,000 హెక్టార్ల) బయోఫ్యూయెల్ మొక్కలను నాటడాన్ని చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకం వివరాలను త్వరలో రూపొందించడం జరుగుతున్నది. దీనికి ప్రత్యేకంగా ఒక శాఖను ఏర్పాటు చేయడం జరిగింది. అటువంటి నిరంతర వర్షాభావ ప్రాంతాల, వాతావరణసానుకూల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తుంది.

మానవ వనరుల అభివృద్ధి:

సముచిత సాంకేతిక పరిజ్ఞానాన్ని అందజేసే విధంగా శాఖా సిబ్బంది సామర్ధ్యాన్ని పెంచడం ఈ లక్ష్యాలలో ఒకటి . వ్యవసాయ అధికార్ల సామర్ధ్యాన్ని పెంచేందుకు, ఇటీవలే నియమితులైన వ్యవసాయ అధికార్లకు మేనేజ్‌లో ఒక వారం, సమేతిలో 45 రోజులపాటు ఫౌండేషన్ శిక్షణను ఇవ్వడం జరిగింది. అదేవిధంగా, సమగ్ర సస్యరక్షణలో భాగంగా రైతుల క్షేత్ర పాఠశాలలను నిర్వహించడంలోను మరియు రైతుమిత్ర గ్రూపు నిర్వాహకులకు శిక్షణ ఇచ్చే, శాఖీయ అధికారులకు మేనేజ్, సమేతిలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. 2004-05 సంవత్సరంలో వనరుల నిర్వహణ, కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు పరిజ్ఞాన కార్యక్రమాలను తెలియజేసేందుకుగాను 165 కోర్సుల ద్వారా హైదరాబాదులోని వివిధ కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల సంస్థలలో వివిధ స్థాయిలకు చెందిన 1532 మంది శాఖీయ అధికారులకు శిక్షణ ఇవ్వాలని ప్రణాళిక రూపొందించడమయింది.

వాతావరణ స్థితిగతులను సమీక్షించేందుకు, పంట మార్పిడిలో తగిన చర్యలను సూచించేందుకు, క్షేత్ర సమస్యలను తెలుసుకొనేందుకు వ్యవసాయ అధికార్లు మరియు వ్యవసాయ విస్తరణ అధికార్లతో చర్చా సమావేశాలను నిర్వహించడం జరుగుతున్నది.

మాస్టర్ ట్రయినర్ల అభివృద్ధికోసం రాష్ట్ర స్థాయిలో వర్కుషాపులను నిర్వహించడం జరుగుతున్నది. ఆ తరువాత వ్యవసాయ అధికార్లందరితో వారి ప్రాంత ఆగ్రో క్లైమాటిక్ జోన్‌లు, పంటలను తగువిధంగా అభివృద్దిపరచేందుకు పరిజ్ఞానాన్ని, నైపుణ్యాన్ని మెరుగుపరచడానికి జిల్లా స్థాయి వర్కుషాపులను నిర్వహించడం జరుగుతుంది.

రైతు సమస్యలను కాలానుగుణంగా తీర్చడానికి ఉద్యాన శాఖ, పశుసంవర్ధన, సాగునీరు, విద్యు చ్ఛక్తి, మార్కెటింగువంటి సంబంధిత శాఖలతో సన్నిహిత సమన్వయాన్ని పాటించడం జరుగుతుంది.

ఆ విధంగా ప్రభుత్వం రైతుల సంక్షేమానికి, అత్యంత ప్రాముఖ్యతను, ప్రాధాన్యతను ఇస్తుందని మరియు సాధ్యమయినంత తక్కువకాలంలోనే వారికిచ్చిన వాగ్దానాలను నెరవేర్చేందుకు సముచిత చర్యలను తీసుకుంటుందని నేను పునరుద్ఘాటిస్తున్నాను.

ఆఖరుగా, ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం, అవసరమయిన అన్ని క్రియాశీలక చర్యలను తీసుకుంటుందని, వారి అవసరాలకు ఎల్లప్పుడు స్పందిస్తుందని, నేను గౌరవ సభ్యులకు హామీ ఇస్తున్నాను. ప్రభుత్వం తీసుకునే చర్యలు రైతుల పురోభివృ ద్ధికి, తద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ప్రగతికి మరియు భద్రతకు తోడ్పడగలదని ఆశిస్తున్నాను.

థ్యాంక్యూ,

మిస్టర్ స్పీకర్: నిన్న మూడు ఎడ్జెర్నమెంటు మోషన్సు వచ్చాయి, వాటిని ఇంటిగ్రేట్ చేసి మంత్రిగారిని రిప్లయి ఇవ్వమని చెప్పాను. He has given very detailed reply అయితే చాలా మంది సభ్యులు ఇంకా క్లారిఫికేషన్సు అడుగుతున్నారు. కాబట్టి ఆల్‌రెడీ now, it is 12-20 PM. I will allow Members to seek clarifications upto 1-15 PM and after that I will ask the Minister to answer those clarifications within 15 minutes. So, the House is going to be adjourned by 1-30 PM.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, నిన్న మేము మా పార్టీ తరుపున ఎడ్జెర్నమెంటు మోషన్ ఇచ్చాము.

మిస్టర్ స్పీకర్: దీని పైన ఓన్లీ క్లారిఫికేషన్స్, ఎందుకంటే రేపటి నుంచి బడ్జెటు ఉన్నది. Within one hour I have to accommodate everybody.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, రాష్ట్రంలో రైతాంగం అంతా ఎదురు చూస్తునటువంటి మోస్టు ఇంపార్టెంటు సబ్జెక్టు. రాష్ట్రంలో ప్రభుత్వం కొత్తగా వచ్చింది. కొత్త ప్రభుత్వం మాకు ఏమి చేస్తుంది, ఏమి చేయదల్చుకున్న విషయాన్ని తెలుసుకోవాలని రాష్ట్రం అంతా మన వైపు చూస్తున్నది. ఈ సబ్జక్టును ఏదో ఒక అర్ధగంట సేపు మాట్లాడి, మేము ఏదో మాట్లాడేసి........................

MR. SPEAKER : You are a senior Member. You know that this is a statement. In this House we have some limitations and we should follow them. Kindly complete your clarifications within 5 minutes.

SRI T. DEVENDER GOUD : Sir, if you are so particular about timing then we are also so particular about debating this issue, in detail, in this House. That is why, yesterday we insisted for Adjournment Motion hoping that this issue may be discussed throughout the day. How can it be possible to discuss about this issue within 5 minutes. The Minister read a 12 pages statement in this House. I have never seen such a lengthy statement being read in this House. It never happened in this House.

మ. 12.20

శ్రీ టి. దేవేందర్ గౌడ్: కం. : అధ్యక్షా, ఈ రోజు ముఖ్యంగా వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్నటువంటి సమస్యలు అందరికీ తెలిసినవే. రాష్ట్రంలో 65 శాతం ప్రజానీకం వ్యవసాయం మీదనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. వ్యవసాయం అతి ముఖ్యమైన రంగం. ఈ కీలక రంగంలో చాలా పరిణామాలు ఇప్పుడు వస్తున్నాయి. దీని యొక్క ప్రభావం అంతా కూడా ఆర్థిక వ్యవస్థ పైనే కాక ప్రతిరోజూ వారి యొక్క జీవనం పైన పడుతుంది. వీటన్నింటికి నేను ఇక్కడ ఎవరినో బ్లేమ్ చెయ్యాలనో లేకపోతే ఇంకెవరో దీనికి కారకులనో చెప్పడానికి సిద్ధంగా లేను. ఈ విషయం పై టోటల్‌గా మనం ఒకసారి ఆలోచించాలి. అగ్రికల్చర్ సెక్టార్‌లో వస్తున్నటువంటి మార్పులు అదే విధంగా దాంట్లో తీసుకురావలసిన మార్పుల గురించి మనం ఒకసారి మాట్లాడుకోవాలి. మొదట్లో అగ్రికల్చర్ సెక్టార్ అనేక ఒడిదుడుకుల్లో ఉంది. ఉత్పత్తులను పెంచాలనే ఏకైక ధ్యేయంతో మొదటి నుండి మన ప్లానెర్స్ బాగా దృష్టి పెట్టారు. ఎందుకంటే మనకున్నటువంటి కోట్లాది జనానికి తిండి గింజలు తీసుకురావాలి. అది కూడా అఫర్డబుల్ ప్రైస్‌తో తక్కువ ధరకు తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ప్లానింగ్ ఉంది. ఫలితంగా ఇతర రంగాలకు వ్యవసాయానికి చాలా వ్యత్యాసం ఏర్పడుతుంది. ఇతర రంగాలలో చూసినట్లయితే ప్రొడక్షన్ కాస్ట్‌ను బట్టి ప్రొడ్యూసరే డిసైడ్ చేస్తారు. కాని ఈ పరిస్థితి అగ్రికల్చర్ సెక్టార్‌లో కనిపించలేదు. ఇక్కడ ప్రొడ్యూసర్ చేతిలో తన కాస్ట్ ఏమి లేదు. కనుక కాస్ట్ బేస్డ్‌గా ప్రైస్ రావడం లేదు. ఆ విధంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. గ్రీన్ రివల్యూషన్ తరువాత మనకు వచ్చినటువంటి పరిణామాలు దేశంలో చాలా మార్పులకు దోహదం చేసింది. నేడు మనకు కావలసినటువంటి ఆహారోత్పత్తి అనుకూలంగా, సరిపోయేలా వస్తున్నా ఉత్పత్తి వస్తున్నటువంటి వ్యక్తికి వారి జీవన ప్రమాణాలు పెరగడం లేదు. కనుక వాటి కోసం మనం ఏమి చెయ్యాలో ఆలోచించుకోవాలి. అందరూ కూడా రాజకీయాలకు అతీతంగా ఆలోచించి ఈ సమస్యకు పరిష్కార మార్గం ఏమిటో కనుక్కోవాలి. ఈ సమస్యలు ఇతర డెమోక్రటిక్ దేశాలలో ఎక్కడ వచ్చినా కొన్ని అంశాలు అందరికి సంబంధించిన అంశాలుగా పరిగణించి దానికి పరిష్కార మార్గాలు చేపడతారు. అబవ్ రాజకీయానికి అందరం ఎదిగి ప్రతి విషయం కూడా రాజకీయంగా ఎదుర్కోవడం అలవాటుగా మారింది. గత ఎన్నికలు ప్రధానమైన రాజకీయ అంశంగా మనకు ఈనాడు ఉన్నటువంటి అధికారాన్ని బట్టి దీనిని తీసుకొని మన ముందుకు వచ్చింది.

అధ్యక్షా, దీనిని తెచ్చే ముందు, ఈనాడు ఉన్నటువంటి వ్యవసాయ రంగంలో వస్తున్నటువంటి పరిణామాలు అదే విధంగా దేశంలో వస్తున్నటువంటి పరిణామాలు ఒకసారి మనం విశ్లేషణ చేసుకొని ఇంతటితో ఈ సమస్య ఆగిపోతుంది అని, ఓవర్‌నైట్‌లో దీనిని మార్చేస్తామని వారి ఊహలు ఉండవచ్చు. కాని మేము ఆ విధంగా లేము. దీనికోసం పకడ్బందీగా లాంగ్‌టర్మ్ ప్రోగ్రామ్ ఉంటే తప్ప ఈ సమస్యకు పరిష్కారం దొరకదని మనవి చేస్తున్నాను. గత ప్రభుత్వం ఈ విషయంపై చర్యలు తీసుకోవడం జరిగింది. ఒకటి లాంగ్‌టర్మ్ మరొకటి షార్ట్‌టర్మ్ ప్రోగ్రామ్ క్రింద దీనిని విడదీసుకున్నాం. దీనిలో వాళ్లు చేసిన ప్రచారాలు, విధానాల వల్ల రైతాంగానికి మేము ఏమి చెయ్యలేదని, వ్యవసాయ రంగాన్ని ఏమాత్రం కూడా పట్టించుకోలేదని, ఏదైనా చేస్తే రైతు రాజ్యాన్ని మేమే తీసుకొచ్చామని వాళ్లు మాట్లాడుతున్నారు. కాని తీసుకున్న చర్యలు ఏమిటి? గతప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి, వ్యవసాయ ఫలితాలు ఏ విధంగా ఉన్నాయి? ఏ విధంగా చేస్తే ఉపయోగపడుతుందని ఆలోచన చేసే విధానాలతో ముందుకు పోవడం లేదని తెలియజేస్తున్నాను. ఇది సరిపోదన్నట్లుగా దానిని కాంప్లికేట్ చేసే నిర్ణయాలను తీసుకొంటున్నారు. ఇంకా సమస్యలు యాడ్ అవుతున్నాయి తప్ప సమస్యలను పరిష్కరించే దిశలో లేరని గంటాపథంగా చెబుతున్నాను. I can give few examples also. ఇంతకు ముందు మీరు చెప్పారు. ఈనాడు రుణ సదుపాయాల గురించి తెలియజేశారు. అగ్రికల్చర్ సెక్టార్‌లో మేజర్‌గా చూసినట్లయితే నూటికి 92 శాతం రైతాంగం అంతా కూడా తమ పెట్టుబడికి ఏదో విధంగా అప్పు రూపంలో తెచ్చుకుంటాన్నాడు. ఒక 8 శాతం మాత్రం వారి స్వంత పెట్టుబడితో వ్యవసాయం సాగిస్తున్నారు. 92 శాతం మంది వడ్డీ పైనే ఆధారపడి ఏదో ఒక ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్ కోసం ప్రయత్నం చేస్తుంటారు. కనుక వాటికి తక్కువ వడ్డీతో వారికి అందుబాటులో టైమ్‌లీ క్రెడిట్ ఏ విధంగా అందించాలో ఆలోచన చేయాలి. ఈ దిశలో మీరు ఏ ప్రయత్నం చేశారని అడగదలచుకున్నాను. ఈ ఎన్నికలలో మూడు శాతం వడ్డీకి ఇస్తామని వాగ్దానాలు చేశారు. టైంలో క్రెడిట్ ఇప్పిస్తారని అనుకొంటున్నాను. మా టైంలో మేము చేశాము. 160 కోట్ల రూపాయల వడ్డీ మాఫీ చేశాము. కావలసిన రుణ పరపతిని పెంచే ప్రయత్నం చేసి 7900 కోట్ల రూపాయలను గత సంవత్సరంలో రుణ పరపతిని తెచ్చాము. దానికోసం కావలసిన డ్రైవ్ చేశాము. సంవత్సర కాలం లోపల పదకొండు వేల కోట్ల రూపాయల వరకు మేము రుణప్రణాళికను సిద్ధం చేశాము. పదకొండు వేల కోట్ల రూపాయలు ఇవ్వగలరా? గత అనుభవంలో ఎప్పుడు కూడా బ్యాంకర్స్ కాని, ఎస్.ఎల్.బి.సిలో తీసుకున్న నిర్ణయాలు కాని 70-80 శాతానికి ఎక్కువ కూడా ఏనాడు ఇవ్వలేకపోయారు. ప్రస్తుత సంవత్సరం అనుకున్న ప్రకారంగా రుణాలను రైతాంగానికి ఇవ్వలేకపోతున్నారు. అయితే, ఈ సంవత్సర కాలంలో .....

(అంతరాయం)

అధ్యక్షా, ఈ సంవత్సర కాలంలో మీరు రుణాల గురించి ఏమి ఆలోచించారు? నిన్న ఒక బిల్లు తీసుకొచ్చారు. బిల్లు తీసుకొచ్చి రుణాలన్నిటిని ఆరు నెలల దాక మాఫీ చేస్తామన్నారు. వెరీ డిఫెక్టివ్ బిల్ తీసుకొచ్చారు. దాని యొక్క ఉద్దేశ్యం ఏమిటి? ఆ బిల్లు చివరికి ఏ విధంగా దారితీస్తుందో తెలియదు? అది చాలా కాంప్లికేట్ అవుతుందని. ఈనాడు రైతుల దగ్గరకు వెళ్లినప్పుడు, ఫెర్టిలైజర్స్ దగ్గరకు వెళ్లినప్పుడు రకరకాల పెస్టిసైడ్స్ కానివ్వండి అదే విధంగా ప్రైవేట్ వ్యాపారస్తుల దగ్గర చేతి బదులు క్రింద నూటికి అరవై అయిదు శాతం తీసుకుంటున్నారు. ఈ విధంగా అన్‌ఆర్గనైజ్డ్ సెక్టార్ నుండి వస్తుంది. నిన్న మీరు తీసుకున్న చర్యతో ఆల్టర్నేట్ మీరు ఏమి ప్రపోజ్ చేస్తారు. ఈనాడు 20 నుండి 25 వేల కోట్ల రూపాయలకు పరపతి అవసరం. ఆ 25 కోట్లలో బ్యాంకులతో చెప్పినా, బ్యాంకు ద్వారా వ్యవస్థ ద్వారా ఇన్‌స్టిట్యూషనల్ క్రెడిట్ ఎంత తీసుకున్నా 7-8 కోట్ల కంటే ఎక్కువ ఇప్పించజాలరు కనుక ఆల్టర్నేట్ అరేంజ్‌మెంట్ చాలా అవసరం. ఫెర్టిలైజర్ షాపులో నాలుగు బస్తాల ఫెర్టిలైజర్స్ దొరకకుండా అదే విధంగా ఏ బ్యాంకుకు వెళ్లినా చేతి బదులు దొరకకుండా ఉండే పరిస్థితులు రేపు రాబోతున్నాయి. What is the alternate arrangement for that? అని మిమ్మల్ని అడగదలచుకున్నాను. ఈనాటికి కూడా స్పష్టత లేదని నేను తెలియజేసుకుంటున్నాను. ముఖ్యమంత్రి గారు బ్యాంకర్స్ ఎస్.ఎల్.పి.సి మీటింగ్‌కి వెళ్లినప్పుడు రీషెడ్యూల్ చెయ్యండి, ఇంటరెస్ట్ రేట్లను తగ్గించండి, మేమంతా ప్రాజెక్టులకు మాట ఇచ్చాము కనుక ప్రాజెక్టులకు ఫైనాన్స్ చెయ్యండి అన్నప్పుడు బ్యాంకర్స్ శాతం

కూడా కావలసిన రుణ పరపతిని కలుగజేస్తామన్నారా? రీ షెడ్యూల్ చేస్తామన్నారా? వాళ్లు బయటకు వచ్చి సాధ్యం కాదన్నారు తప్పు మీరు అడిగిన దానికి ఏమి అంగీకరించలేదని మనవి చేస్తున్నాను.

మ.12.30

అధ్యక్షా, ఈ ప్రభుత్వానికి వ్యవసాయమే మొదటి ప్రాధాన్యత. ఒక గంట కాదు, ఒక రోజు కాదు, 20 రోజులు కాదు. లేకపోతే ఈ అసెంబ్లీ సమావేశాలు ముగించే వరకు కూడా వ్యవసాయం మీద చర్చించడానికి మాకు అభ్యంతరం లేదు. వారు(శ్రీ టి.దేవేందర్ గౌడ్‌నుద్దేశించి)గతంలో మంత్రిగా ఇక్కడ నుంచి మాకు చాలా సార్లు పాఠాలు కూడా చెప్పారు.ఒక స్టేట్‌మెంట్ మీద ఉపన్యాసాలు ఇస్తూ గత ప్రభుత్వ వైభవాలు చెబుతున్నారు. ** ★★అని ఇప్పుడు గుర్తుకు వచ్చిందా? క్లారిఫికేషన్స్ అడగండి. ఒకటి కాదు, రెండు కాదు వంద క్లారిఫికేషన్స్ అడగండి. చెబుతాము. కాని సభా సాంప్రదాయాలకు భిన్నంగా గతంలో ఒక సీనియర్ మంత్రిగా, ప్రస్తుతం ప్రతిపక్ష పార్టీ ఉపనాయకులుగా వుండి ఈ విధంగా మాట్లాడడం సరియైనది కాదు. తమరు ఒకటిన్నరకు హౌస్‌ను అడ్జర్న్ చేస్తారనుకుంటాను. ఇప్పుడు క్లారిఫికేషన్స్ మాత్రం అడగండి. మళ్లీ రేపు బడ్జెట్ తరువాత అగ్రికల్చర్ డిమాండ్స్ వచ్చినప్పుడు మాట్లాడవచ్చు.

శ్రీ సిహెచ్ రాజేశ్వర రావుః అధ్యక్షా గౌరవ మంత్రి గారు అబ్జెక్షన్ చేస్తున్నట్లుమేము చేస్తున్న విమర్శలు అసంబద్ధమైనవిగా వుంటే ఆవిధంగా అబ్జెక్షన్ చేయడానికి ఆలోచించవచ్చు. కాని మా నాయకులు ఉపన్యాసాలిచ్చిఅధిక సమయం తీసుకుంటున్నారన్న పాయింట్ లేవదీయడం విడ్డూరంగా వుంది. వారు చెప్పినట్లుగా 22 రోజుల పాటు చర్చించడానికి సిద్ధంగా వున్నాము. సమయం పాటించేది, పాటింపచేసేది మీ బాధ్యత. సమస్యలను వినూత్నమైన విధానాలు, వినూత్నమైన పద్ధతుల ద్వారా అర గంట, గంటలో కూడా పరిష్కారం చేయవచ్చు.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డిః అధ్యక్షా, పెద్దలు రాజేశ్వర రావు గారు వారు చెప్పిన విధానాలు అమలు పరిస్తే అరగంటలోనే సమస్యలు పరిష్కారమౌతాయట. మీరు తొమ్మిది సంవత్సరాలు అమలు పరిచిన విధానాలకు గుణపాఠం చెప్పినప్పటికీ ★★ మా విధానాలు మాకున్నాయి. ఈ ముఖ్యమంత్రి గారు వ్యవసాయానికి సంబంధించి ఒక కేబినెట్ సబ్ కమిటీనే ఏర్పాటు చేశారు.అందరి సూచనలు, సలహాలూ తీసుకుంటాము. మీరిచ్చే సూచనలు కూడా తీసుకుంటాము. మా అబ్జెక్షనల్లా ఒకటే. స్టేట్‌మెంట్ మీద ఉపన్యాసాలుండవు. ఎప్పుడూ లేవు. స్టేట్‌మెంట్ మీద కేవలం క్లారిఫికేషన్స్ మాత్రమే వుంటాయి. స్పీకర్ గారు ఏవిధంగా నిర్ణయం తీసుకుంటే దానికి మేము బద్దులమై వుంటాము. కాబట్టి మీరు క్లారిఫికేషన్స్‌కే కన్‌ఫైన్ కావడం మంచిది. అదే ఆరోగ్యకరం.

(ప్రతిపక్ష సభ్యులవైపు నుంచి అభ్యంతరాలు మరియు అవాంతరాలువచ్చాయి.
చాలామందిప్రతిపక్ష సభ్యులు తమ స్థానాల నుంచి లేచి నిలబడి అభ్యంతరం వ్యక్తం చేస్తూ మాట్లాడ సాగారు.)

** Expunged as ordered by the Chair.

ఛైర్మన్‌: అందరూ లేచి నిలబడిమాట్లాడితే ఎలా? ఎవరు మాట్లాడాలోమీరే నిర్ణయించుకోండి. వారికే మాట్లాడడానికి అవకాశం ఇస్తాను.

శ్రీమతి పడాల అరుణ: అధ్యక్షా, గౌరవ వ్యవసాయ శాఖామాత్యులు మాట్లాడుతూ ★★ అనే పదాన్ని ఈ సభలో ఉపయోగించడం ఎంతవరకు సమంజసమని అడుగుతున్నాను. వారు ఈ పదాన్ని ఉపయోగించి మహిళలను కించపరిచారు. శాసన సభలో ఈ విధంగా మాట్లాడడం చూస్తేసభ్య సమాజం తలవంచుకుంటుంది. ఈ విధంగా మాట్లాడడం మంత్రి గారికి మర్యాదా? మేము వారు చెప్పిన దానికి ఓకే అనాలా? మంత్రి గారు ఈ విధంగా సభలో మహిళలను కించపరిచే విధంగా మాట్లాడినందుకు క్షమాపణ చెప్పవలసిన అవసరముందని మీ ద్వారా కోరుతున్నాను.మహిళలపై ఇంత నీచంగా మంత్రి గారు మాట్లాడితే ఎలా అధ్యక్షా?

(అంతరాయం)

అధ్యక్షా, ఈ రోజు రైతాంగ సమస్యల గురించి మా నాయకులు దేవేందర్ గౌడ్ గారు మాట్లాడుతున్నప్పుడు మంత్రి గారు మధ్యలో లేచిమాట్లాడుతూ ★★ అనే మాట ఉపయోగించి ఆంధ్ర రాష్ట్రంలోని మహిళలను ఆయన కించపరిచారుఈ విధంగా సభ్య సమాజం తలవంచుకునేలా ఆయన ఈ సభలో మాట్లాడడం విచారకరం, దురదృష్టకరం. అందుకు గాను ఆయన ఈ సభా ముఖంగా మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి: అధ్యక్షా, పాయింటాఫ్ ఆర్డర్ under Rule 298.అధ్యక్షా, మామూలుగా ఈ సభ నిర్వహణలో కొన్ని విధానాలు, పద్ధతులు, సాంప్రదాయాలు, రూల్స్ మన ముందుండి వాటి ద్వారా మనం సభను నడుపుతున్నాము. గతంలో మేము ప్రతిపక్షంలో వున్నప్పుడు ఇటువంటి సమస్యలు వచ్చినప్పుడు ఈనాడు అక్కడున్న పెద్దలు చాల మంది ఈ రూల్స్, సాంప్రదాయాల గురించి చాలా క్షుణ్ణంగా చెప్పేవారు. సవివరంగా వివరించే వారు. కాని ఈ రోజు ఈ విధంగా మాట్లాడడం చాలా విచారంగా వుంది. నా పాయింటాఫ్ ఆర్డర్ ప్రకారం రూల్ 298లో ఏముందంటే It says that " A statement, may be made by a Minister on a matter of public importance with the consent of the Speaker but no question shall be asked at the time the statement is made. " కాని ఈ రోజు వ్యవసాయ శాఖ మంత్రి గారు ఇచ్చిన స్టేట్మెంటు మీద క్లారిఫికేషన్స్ అడగకుండా ఉపన్యాసాలు ఇవ్వడం మంచిది కాదు.

శ్రీమతి పడాల అరుణ: అధ్యక్షా,............

ఛైర్మన్: కూర్చోమ్మా. ఆయన పాయింటాఫ్ ఆర్డర్ మీద మాట్లాడుతున్నారు. కాబట్టి మిమ్మల్ని అనుమతించడం లేదు. కూర్చోండి.

(INTERRUPTIONS FROM SMT. P. ARUNA)

CHAIRMAN: Nothing will go on record, if you speak like that.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి: అధ్యక్షా నిన్న మీరు ఇచ్చిన డైరెక్షన్ మేరకు ప్రభుత్వం నుండి వ్యవసాయ శాఖామాత్యులు ఈ రోజు ఈ రాష్ట్రంలో వున్న వ్యవసాయ పరిస్థితుల గురించి, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి, దానికి ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి సవివరంగా ప్రభుత్వం నుండి ఒక స్టేట్మెంట్ ఇవ్వడం జరిగింది. అయితే ఈ ప్రకటన ఇచ్చిన తరువాత

క్లారిఫికేషన్స్ గురించి రూల్స్‌లో లేకపోయినప్పటికీ మీరు చాలా ఉదారంగా క్లారిఫికేషన్స్ అడగడానికి అవకాశమిస్తే ఆ క్లారిఫికేషన్స్‌ను ఈ రోజు ఉపన్యాసాలుగా మార్చి సభా సమాయాన్ని వృథా అయ్యే పరిస్థితి వస్తే మీరు మా రెస్క్యూకు రావలసిన అవసరమున్నది. ఆవిధంగా వారు ఉపన్యాసాలు ఇవ్వడానికి అవకాశం కల్పిస్తే మాకు కూడా అలా చేయవలసిన అవసరముంది. రూల్ 298 ప్రకారం స్టేట్‌మెంట్ మీద ఉపన్యాసాలు ఇవ్వడానికి వీలు లేదు కాబట్టి ఈ విషయంలో తమరు ఒక రూలింగ్ ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను.
మ.12.40

కాబట్టి తప్పకుండా మీరు రూలింగ్ ఇవ్వండి. దీని మీద ఫర్దర్ డిస్కషన్ కొనసాగించకుండా ఎజెండాలోని మిగతా బిజినెస్‌కు వెళ్లవలసిందిగా తమరిని కోరుతున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడుః అధ్యక్షా, రూల్ గురించి గౌరవ సభ్యులు కోట్ చేశారు. రూల్‌లో చాలా స్పెసిఫిక్‌గా వుంది, అందులో ఏవిధమైన అనుమానం లేదు. ఇదే రూల్ ఉన్నపుడు కూడా గత శాసనసభ సమావేశాలలో అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న ఇప్పటి ముఖ్యమంత్రిగారు – ప్రభుత్వం ఒక స్టేట్‌మెంటు ఇచ్చిన తర్వాత ఎన్ని గంటలు లెక్చర్ దంచేవారో చెప్పండి అధ్యక్షా? రికార్డులు తీయించండి అధ్యక్షా . నిన్న గాక మొన్న జరిగిన సమావేశాలలో గవర్నర్ అడ్రస్ తర్వాత సభలో ముఖ్యమంత్రిగారు ఒక స్టేట్‌మెంటు పెట్టిన పిదప ప్రతిపక్షంలో ఉన్న మేము, అధికార పక్షంలో వున్న వాళ్లు ఇదే శాసనసభలో సదరు ఇష్యూ మీద చర్చ చేసిన సందర్భాలున్నాయో లేదో ఒకసారి రికార్డులు తీయండి. అందుచేత గతంలో ఉన్న సాంప్రదాయాలను మార్చి కొత్త సాంప్రదాయాలను పెట్టుకుని స్టేట్‌మెంటు ఇచ్చిన తర్వాత డిస్కషన్ చేసిన సందర్భాలు ఇప్పుడే కాదు గతంలో నాలుగైదు రోజుల పాటు జరిగిన సమావేశాలలో కూడా వుంది. నిన్న మేము రూల్ 63 క్రింద ఎడ్జోర్న్‌మెంట్ మోషన్ మూవ్ చేసినపుడు కూడా ఈ సబ్జెక్ట్ మీద డిబేట్ కావాలని అడిగాము . అప్పుడు రోశయ్యగారు స్పందిస్తూ, స్టేట్‌మెంటు ఇస్తాం, తప్పకుండా దాని మీద మాట్లాడమని చెప్పారు. అదే విధంగా స్పీకర్‌గారి మాట విని మేము కూర్చున్నాం . We wanted debate on this issue. అగ్రికల్చర్ మినిష్టర్‌గారు మాట్లాడుతూ మేము ఇరవై రోజులు డిస్కస్ చేసినా ఫర్వాలేదని అంటున్నారు, ఇరవై రోజులెందుకండీ, ఈరోజే పూర్తిగా ఈ సబ్జెక్ట్ మీద డిస్కస్ చేయవచ్చు . We are ready to discuss. Are you ready to discuss and complete this issue today itself? కేవలం క్లారిఫికేషన్స్‌కే పరిమితం కావాలని చెబుతున్నారు మీరు. అంటే, మీరిచ్చిన స్టేట్‌మెంటులో సారాంశం లేదు, ఉన్న లోపాలను ఎక్కడ బయటపెడతారో ననే భయంతో కేవలం క్లారిఫికేషన్స్‌కే అవకాశం ఇచ్చి అపోజిషన్ నోరు నొక్కాలనే ప్రయత్నం చేస్తున్నారే తప్ప మరొకటి కాదని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఎవరైనా మంత్రులు గాని, సభ్యులు గాని బాధ్యతగా మాట్లాడినపుడు పదాలను జాగ్రత్తగా ఉపయోగించవలసిన అవసరం ఉంది. ఎదుటి వాళ్లను ఇబ్బంది పెట్టే పదజాలాన్ని ఉపయోగించే సాంప్రదాయం మనకు లేదు. అగ్రికల్చర్ మినిష్టర్ రఘువీరారెడ్డిగారు ఉపయోగించిన రెండు పదాలు అన్‌పార్లమెంటరీగా ఉన్నాయి కాబట్టి ఆయన వాటిని విత్‌డ్రా చేసుకోవడం మంచిది.

శ్రీ నోముల నరసింహయ్యః అధ్యక్షా, ఇప్పుడు మన ముందు జరుగుతున్నటువంటి చర్చకు సంబంధించి నిన్న ఎడ్జోర్న్‌మెంటు ఇచ్చిన తర్వాత ఈ స్థాయికి వచ్చాం . మేము ఇరువురికి మధ్యన వున్న వాళ్లం కాబట్టి ఉభయ పక్షాలను కోరేదేమంటే దయచేసి సబ్జెక్ట్ డిస్కస్ చేద్దాం . మంత్రిగారు ఒక స్టేటుమెంట్ ఇచ్చారు . విత్తనాల కొరత చాలా వుంది. విత్తనాలు ఎక్కడి నుంచి తెస్తారో ఆలోచించాలి. అదే విధంగా అప్పులకు సంబంధించి ఆందోళన వుంది, వీటి మీద మాట్లాడవలసింది పోయి వేరే విషయాలు మాట్లాడుతున్నారు. 30 రోజుల పాలన గురించి, 9 సంవత్సరాల పాలన గురించి తెలుసు, ఎన్ని అనర్థాలు వచ్చాయో కూడా మీకు తెలుసు . వీటిని రెక్టిఫై చేసుకోవడానికి ప్రయత్నం చేయాలే తప్ప వేరే విధంగా మాట్లాడడం

మంచిది కాదు. మిమ్ములను, వాళ్లను అనడం కాదు, రైతులకు సంబంధించిన ఈ సమస్య చాలా తీవ్రమైనది. దయచేసి ఇష్యూను సైడ్ ట్రాక్ చేయకుండా స్ట్రెయిట్‌గా దీని మీద సూచనలు, సలహాలు ఇస్తే మంచిది. విమర్శ, ప్రతి విమర్శలు ఈ స్థాయిలో చేసుకోవడం న్యాయం కాదు. రాష్ట్రంలో ఉన్న రైతుల పరిస్థితుల గురించి ఆలోచించేది పోయి బురద జల్లుకునే కార్యక్రమం చేయడం మంచిది కాదు. అధ్యక్షా, ఒకామె పెరుగు ఎండబెట్టుకుని కూర్చున్నదట . ఎందుకమ్మా పెరుగు ఎండబెట్టుకుని కూర్చున్నావని ఎవరైనా అడిగితే, అడిగిన వాళ్లందర్నీ ఆమె బూతులు తిట్టిందట . కాబట్టి ఆవిధంగా పెరుగు ఎండ బెట్టుకునే కార్యక్రమం సరైనది కాదని తమరి ద్వారా మనవి చేస్తున్నాను. ఇది చాలా తీవ్రమైన విషయం, స్టేట్‌మెంటు ఇచ్చిన తర్వాత గంటల తరబడి చర్చించవలసిన అవసరం లేదు . నిన్న బిల్లు మీద చర్చించాం, దాని తర్వాత ప్రభుత్వం వారు ఈ స్టేట్‌మెంటు ఇచ్చారు, అయితే దాంట్లో కొంత క్లారిటి రావలసి వుంది. క్లారిటీ వచ్చేంతవరకు అనుమతిస్తే సరిపోతుంది. రూల్ 298 ఉంటే ఉండవచ్చు. ఆవిషయం పెద్దలు రామకృష్ణుడిగార్కి, సభలో ఉన్న సీనియర్ సభ్యులకు, పెద్దలందరికీ తెలుసు . దానికి తిలోదకాలు ఇచ్చింది, గంటల తరబడి ఉపన్యాసాలు ఇచ్చిందెవరో అన్నీ రికార్డుల్లో ఉన్నాయి. కాబట్టి దయచేసి అటు వంటి వాటివైపు పోకుండా ప్రతిపక్షం నుంచి సూచనలు, సలహాలు ఇచ్చి ప్రభుత్వ విషయాలు రాబట్టే వైపు నుంచి ప్రొసీడ్ కావలసిందిగా మీద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు: స్పీకర్ సార్, మీ అనుమతితో సవినయంగా సీనియర్, జూనియర్ సభ్యులకు, సభకు మనవి చేస్తున్నాను. సబ్జెక్ట్‌పై చర్చ ప్రారంభమైంది. ఆ చర్చలో ఎలాంటి అన్‌పార్లమెంటరీ గాని, అతిశయోక్తి గాని లేకుండా గౌరవ సభ్యులు మాట్లాడుతున్నారు, కాకపోతే సుదీర్ఘంగా మాట్లాడుతున్నారని గౌరవ వ్యవసాయ శాఖా మంత్రి అన్నారు, అది ఆయన వ్యక్తిగత అభిప్రాయం కావచ్చు . దాన్ని చెప్పడానికి ఒక నిముషం లేచి చెబితే సరిపోతుంది, కాని కొద్దిగా వివరంగానే మాట్లా డుతూ ★★** అనే మాట ఉపయోగించారు. రెండవది – ★★ అని కూడా అన్నారు. అసలు ఎవ్వరూ రెచ్చిపోలేదు, చర్చ కూడా వేడిగా జరగలేదు, ప్రశాంతంగా జరుగుతున్న సందర్భంలో , వారు ప్రశాంతంగానే అన్‌పార్లమెంటరీ భాష ఉపయో గించడం బాధాకరమైంది కాదా అధ్యక్షా? మనకు ఎథిక్స్ కమిటి వుంది, సభా మర్యాదల సంఘం వుంది, మనమంతా నేర్చు కుంటున్నాం . అవసరమొచ్చినపుడు వేడిలో ఏదైనా అన్నారంటే వాళ్లు దాన్ని వాపసు తీసుకున్నారు . కాని సందర్భం లేకుండా, అవసరం లేకుండా, ప్రశాంత వాతావరణంలో వారు రెండుసార్లు అన్‌పార్లమెంటరీ భాషను ఉపయోగించారు. దాన్ని వారికి వారే ఉపసంహరించుకోవాలి లేదా మీరైనా రికార్డుల నుంచి ఎక్స్‌పంజ్ చేయాలి.

శ్రీ గాదె వెంకట రెడ్డి(బాపట్ల): అధ్యక్షా, గత శాసనసభలో ఉన్న సాంప్రదాయాలకు, రూల్స్‌కు విరుద్ధంగా కొన్ని సాంప్రదాయాలను ఏర్పాటు చేయడం జరిగింది. రూల్– 298 ప్రకారం స్టేటుమెంట్ ప్లేస్ చేసిన తర్వాత డిస్కషన్ వుండదు. ఇదివరలో ఇదే శాసనసభలో ఈ విషయాన్ని రెయిజ్ చేశాను. రామకృష్ణుడు గారు స్పీకర్‌గా ఉన్నపుడు – without obtaining the permission of Chair – నోటీసులేమీ లేకుండానే హౌస్‌లో స్టేటుమెంట్లు పెట్టేవారు. దీంతో క్లారిఫికేషన్స్ సమయం ఇచ్చేవారు. క్లారిఫికేషన్స్ పేరుతో ఉపన్యాసాలు చేయడం తగదనే భావన ఉంది. రూల్ ప్రకారమే పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తారు రామనారాయణ రెడ్డిగారు. ఈ రూల్ వర్తిస్తుందా లేదా అనే విషయం పై మీరు రూలింగ్ ఇవ్వాలని కోరు తున్నాను. స్టేట్‌మెంటు ఇచ్చిన తర్వాత ఉపన్యాసాలు చేయడం మంచిది కాదన్నది నా అభిప్రాయం . భవిష్యత్తులో ఆయా అంశాలకు సంబంధించి హౌస్‌లో స్టేటుమెంట్లు ఇచ్చినపుడు ఇదే విధంగా డిస్కస్ చేసుకుంటూ పోతే విలువైన సభా సమయం వృధా అవుతుంది. కాబట్టి క్లారిఫికేషన్స్ కూడా టైమ్ ఫిక్స్ చేయండి. చాలా మంది క్లారిఫికేషన్స్ అడుగుతున్నారు కాబట్టి టైమ్ ఫిక్స్ చేయమని కోరుతున్నాను. స్పీకర్ సార్, మీకున్న discretionary powers నుపయోగించి క్లారిఫికేషన్స్‌కు కూడా టైమ్ పెట్టండి. అనుభవం ఉన్న దేవేంద్రగౌడ్‌గారు కూడా ఉపన్యాసాలు చేస్తూ పోతే అది మంచి సాంప్రదాయం కాదు. దీని మీద రూలింగ్ ఇవ్వాలని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను.

---

** Expunged as ordered by the Chair.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

ఆనాడు కూడా నేను హౌస్‌లో వున్నాను, 1994 – 99 లో కూడా స్టేటుమెంట్ ఇచ్చిన తర్వాత దాని మీద డిస్కషన్ లేదు. I have observed that there was no question of discussion on the statement made by the Minister. As per rule also this is very clear. I request the Hon'ble Chair to give a ruling on this. It is the first of its kind and hereafter so many statements will come. You must give a ruling as to whether the statement made by the Minister should be allowed for discussion or not. That is the point, which we would like to raise.

ఛైర్మన్ ః ఉపన్యాసాలు కాదు, క్లారిఫికేషన్స్ మాత్రమే అడగమని చెబుతున్నాను. దేవేందర్ గౌడ్ గారు క్లారిఫికేషన్స్ అడగండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః స్పీకర్ సార్, నిన్న కూడా మేము చెప్పాం . ఇది చాలా కీలకమైన విషయం, గ్రామాలలో ఎక్కడా కూడా క్రెడిట్ దొరకడం లేదు, రుణం దొరకడం లేదు , రైతులు ఇబ్బందులు పడుతున్నారు. బ్యాంకర్స్ దగ్గరికి వెళితే, ఆ బ్యాంకర్స్ కూడా మీటింగ్సు పెట్టుకుని రోజూ ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రకటనలు ................

(అంతరాయం)

మ.12.50

ఛైర్మన్ః మీ సభ్యులు మాట్లాడుతున్నారు. మీరు కూర్చోండి. నేను వారిని పర్మిట్ చేశాను.

శ్రీ ఎన్.జనార్ధన్ రెడ్డిః అన్‌పార్లమెంటరీ వాడితే ఎలా?

ఛైర్మన్ః సభ్యులు దయచేసి ఛెయిర్‌ను అడ్రెస్ చేయాలని కోరుతున్నాను.

(తెలుగుదేశం సభ్యుల నుండి అంతరాయం)

వారు మాట్లాడుతున్నారు. వారు మాట్లాడే సమయంలో మీరు మాట్లాడడం ఏమిటి?

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః హోల్ హౌస్ అంతా ఉన్నారు. మా వాళ్ల ఆందోళన రాజేశ్వరరావుగారు చెప్పారు. ముఖ్యమంత్రిగారు ఇక్కడ ఉన్నారు. అనుభవజ్ఞులైన మెంబర్స్ ఉన్నారు. నిజంగా మంత్రిగారు మాట్లాడిన దానికి సందర్భం ఉందా? ఆయన మాట్లాడిన రెండు విషయాలు కరెక్ట్ అని అనుకుంటే...........

ఛైర్మన్ః ఆ వర్డ్స్‌ను ఎక్స్‌పంజ్ చేస్తున్నాము.

Sri T.Devendar Goud: We don't want to further press on that issue.

శ్రీ కె.రోశయ్య: తమ రూలింగ్‌ను మేము గౌరవిస్తున్నాము. దానికి సంబంధించిన వివరాలలోకి వెళ్లడం లేదు. సభ జరుగుతున్నప్పుడు గౌరవనీయులు జనార్థన్ రెడ్డిగారు ఆనవాయితీ ప్రకారంగా **ఏయ్** అని అనడం సబబా? దానిని మీరు పర్మిట్ చేస్తున్నారా? ఏమి పద్ధతి ఇది? ఎంతకాలం సాగాలి ఇలా? ఆంధ్ర దేశ ప్రజానీకం అంతా మన వైపు చూస్తున్నారు. మీరు ఒకరినొకరు పరస్పరం విమర్శించుకోవడమేనా? మనకేమైనా రిలీఫ్ ఇస్తారా? అని ప్రజానీకం ఎదురుచూస్తున్నారు. మంత్రిగారు సవివరమైన ప్రకటన చేస్తారని నిన్న చెప్పాము. తమకు తెలియంది కాదు. అందరికి తెలుసు. నిన్న మూడు అడ్జర్న్‌మెంట్ మోషన్స్ వచ్చాయి. అవి డిజెలౌ చేసిన తరువాత సహజంగా దాని మీద చర్చ ఉండదు. కొంత జరిగిన తరువాత ప్రభుత్వం వైపు నుండి స్పష్టమైన హామీ ఇచ్చారు. పూర్తి వివరాలతో ఈ 29 రోజులలో జరిగిన ప్రాధాన్యాలన్నీ వివరిస్తామని చెప్పాము. ఇది ఎగ్జాస్టివ్‌గా బహుశా ఎవరికైనా చాలా వివరణాత్మకంగా ఉంది ఇంత అక్కర్లేదనుకుంటే వారితో నేను ఏమి తగాదా పెట్టుకోదలచుకోలేదు. వారి ఇష్టం .

(ఈ సమయంలో ప్రతిపక్ష సభ్యుల నుండి **ఏమి లేదు** అని పేపర్లు చూపిస్తున్నారు..)

అందులో కూడా వెనుక కూర్చున్న ప్రతిపక్ష సభ్యులు మిత్రులు ఏమి లేదని కాగితాలు చూపిస్తున్నారు. ఇక్కడ కూర్చున్నప్పుడు వారు రెండున్నర గంటలు ఉపన్యాసం చేసినప్పుడు ఎంత బరువు, ఎంత సరుకు ఉందో? మీరు కూడా ఒకసారి గుర్తుకు తెచ్చుకోండి. అందువల్ల నా విజ్ఞాపన సభను హుందాగా జరుపుకుందామని మరొకసారి అప్పీల్ చేస్తున్నాను.

శ్రీ ఇ.దయాకర్‌రావు: సభను హుందాగా నడుపుదామంటూ పెద్ద తరహాగా చెబుతూ రెచ్చగొట్టండి.

శ్రీ కె.రోశయ్య: ప్రతి మాటకు తప్పు పట్టాలని ప్రయత్నం చేస్తే ప్రతి మాటకు తప్పు పట్టవచ్చు. మిత్రులు గతంలో యనమల రామకృష్ణుడు గారు రాజశేఖర్ రెడ్డిగారి ప్రసంగం గురించి **దంచడం** అని అన్నారు. ఉపన్యాసం చేయడం దంచడమా? న్యాయమేనా? చంద్రబాబు నాయుడు రెండున్నర గంటలు మాట్లాడారు అని అన్నాను. దంచడం, రుబ్బడం అని అనలేదు. ఒక ప్రసంగాన్ని దంచడం అని అనడం ఏమిటి? ఒక ప్రజా సమస్యపై మాట్లాడితే దంచడమా? ఇది పద్ధతి కాదు.

ఛైర్మన్: అయ్యా సభా సాంప్రదాయాలను కాపాడడం మనందరి బాధ్యత. సభా సాంప్రదాయాలను గౌరవించకపోతే మనకెవరికి గౌరవం ఉండదు. అందరూ సభా సాంప్రదాయాలు పాటించండి. ఒకరినొకరు నిందించుకోవడానికి సభ జరగడం లేదు. గతం గతః . దాని గురించి వదలి వేయండి. ఇప్పటి నుండైనా సభను మంచిగా జరుపుకుందాము. ఆయన చెప్పిన దానిలో తప్పు ఏమి లేదు.

శ్రీ ఎన్. జనార్థన్ రెడ్డి:అధ్యక్షా, హి టుక్ మై నేమ్.

ఛైర్మన్: ఏమన్నాడు చెప్పండి?

శ్రీ ఎన్.జనార్థన్ రెడ్డి: నేను మార్నింగ్ వచ్చి ఇక్కడ కూర్చున్నాను. నేను ఏయ్ అన లేదు, ఆయ్ అనలేదు. రికార్డులో ఉంటే తీయమనండి. లేస్తారెందుకయ్యా?

(కాంగ్రెసు సభ్యులు లేచి నిలబడ్డారు.)

ఇంత పెద్ద వయస్సు ఉంది. వారికి అనుభవం ఉంది. చూడండి అధ్యక్షా, నేను మాట్లాడుతుంటే మీదిమీదికి లేస్తారు. నేను ఏయ్, అయ్ అని అనలేదు. కేవలం వ్యంగ్యంగా మాట్లాడి సభా సమయాన్ని వృధా చేయడం తప్పించి రోశయ్యగారు సభలో ఏమి చేయడం లేదు. గతంలో తాళ్లు పట్టుకొని వచ్చి ఉరి వేసుకొంటామని చెప్పారు. మరల ఇప్పుడు కూడా ఏమేమి నటనలు చేస్తారో అర్థం కావడం లేదు. మొన్న నేను మాట్లాడుకుంటూ వస్తుంటే నా నడకను గురించి వ్యంగ్యంగా ఆయన నటించి చూపిస్తే తప్పు కాదంటే ఎలా? ఆయన వ్యంగ్యంగా మాట్లాడేటప్పుడు ఆయన బట్టతల గురించి కాని, ఆయన గత చరిత్ర గురించికాని మాట్లాడమనండి . మాకు అభ్యంతరం లేదు. ఈ రోజు రైతాంగానికి సంబందించిన విత్తనాల గురించి సీరియస్‌గా మాట్లాడుతుంటే సభా సమయాన్ని వేస్ట్ చేస్తూ రెండు మాటలు అన్‌పార్లమెంటరీ మాట్లాడి గంట సేపు సమయాన్ని మంత్రిగారు వేస్ట్ చేశారు. ఈ రోజు దాదాపు గంట సమయం వేస్ట్ చేస్తున్నారు. అనవసరంగా నా పేరు తీసుకు వచ్చి సభా సమయాన్ని వృ ధా చేయడం మంచిది కాదని రోశయ్యగారికి మనవి చేస్తున్నాను. నాజోలికి రావద్దని చెప్పండి. మీరు కూడా చెప్పండి అధ్యక్షా.

శ్రీ కె.రోశయ్యః వారు అననటువంటి మాటను నేను అన్నానని వారు ఆరోపణ చేస్తున్నారు. తమరు సభను వాయిదా వేసి టేప్ పెట్టండి. వారు ఆ మాట అనకపోతే నేను శాసనసభలో మరల కాలు కూడా పెట్టకుండా వెళ్లిపోతాను. ఎన్నిసార్లు ఉరి వేసుకుంటాము? వెనుకటి రోజులలో ఉరి వేసుకున్నా, ఆత్మహత్య చేసుకున్నా డబ్బు ఇవ్వలేదు. ఇప్పుడు ఎవరైనా ముందుకు వస్తే లక్షన్నర రూపాయలు ఇస్తాను.

శ్రీ ఎన్.జనార్థన్ రెడ్డిః ఆ డబ్బు ఏదో ఆయనకు కూడా వర్తిస్తుంది. మాకు అభ్యంతరం లేదు.

శ్రీ కె.రోశయ్యః ఇంతమంది అక్కరలేదు. ప్రక్కనే ఉన్న రామకృష్ణుడుగారిని కాని చంద్రబాబు నాయుడుగారిని కాని అడగండి.

ఛైర్మన్ః ఇలా మాట్లాడి వృధా చేయడం బాగలేదు. ఇలాంటి విషయాలు మాట్లాడి సమయాన్ని వ్యర్థం చేయడం బాగలేదు. విషయానికి వద్దాము. అందరూ కూర్చోండి.

(అంతరాయం)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః అయామ్ ఆన్ పాయింట్ ఆఫ్ ఆర్డర్. ఇప్పటి వరకు ప్రతిపక్ష నాయకులు కాని పెద్దలు నీతులు చెప్పారు. గౌరవనీయులు యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగారి గురించి ** ★★అని అన్నారు. అది అన్‌పార్లమెంటరీ వర్డ్ కాదా? రికార్డులలో కాని వ్యవసాయ శాఖా మంత్రిగారు మాట్లాడిన సామెతలు గ్రామీణ ప్రాంతంలో ఉన్న సామెతల గురించి మాట్లాడారు. దంచడం అనే అఅన్ పార్లమెంటరీ వర్డ్‌ని కూడా రికార్డుల నుండి తొలగించాలని కోరుతున్నాను.

మ. 1.00

అధ్యక్షా, ★★ అనే విషయానికి వస్తే, రామకృష్ణుడు గారు మాట్లాడుతూ గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ గంటల తరబడి దంచారు ఈ హౌస్‌లో అనేటటువంటి మాట అన్నారు. దానిని కూడా రికార్డుల నుండి expunge చేయాలని మీద్వారా నేను కోరుతున్నాను.

---

** Expunged as ordered by the Chair.

శ్రీ వై. రామకృష్ణుడు : లెజిస్లేటివ్ అఫైర్స్ మినిష్టరుగారు, కోఆపరేటివ్ మినిష్టరు గారు దయచేసి నేను ఏదైతే మాట్లాడానో దానిని గమనించమని మన వి చేస్తున్నాను. లైబ్రరీలో అన్‌పార్లమెంటరీ బుక్ వుంటుంది. దానిని తెప్పించి చూడండి నేను అన్న మాట, అలాగే రఘువీరారెడ్డిగారు అన్న మాటలను. ఏది పార్లియమెంటరీనో, ఏది అన్‌పార్లియమెంటరీనో మీరే వెరిఫై చేయండి. వెరిఫై చేసి మీరు ఏ నిర్ణయం తీసుకున్నా I will abide by it.

ఛైర్మన్ : రికార్డ్స్ చూస్తాము లెండి. తరువాత చూస్తాము.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : స్పీకర్ సర్, ఛైర్ ఒకసారి రూలింగ్ ఇచ్చిన తరువాత .....

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : ఈ హౌస్‌లో ముఖ్యమంత్రిగారిని రామకృష్ణుడు గారు దంచారనే మాట వారు అనలేదా? ఇందాక రఘువీరారెడ్డి గారు ఒకసారి అంటే మీరు 10సార్లు అన్నారు. అది కాదు సమస్య.

ఛైర్మన్ : ఏమన్నారో అడుగుదాం, ఏమన్నారండి.

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, నేను ఈ రోజున ముఖ్యమంత్రిగారు ఈమాట అన్నారని నేను అనలేదు. ఆ రోజు ప్రతిపక్షంలో వుండి ఈరోజు ముఖ్యమంత్రి అయిన వారు ఏమన్నారో అన్నాను. అందుచేత ఆమాట అన్‌పార్లమెంటరీనా, పార్లమెంటరీనా అని నిర్ణయిం తీసుకోవలసినది మీరు. అందుచేత నేను అనేది ఏమిటంటే ఆ మాట అన్‌పార్లమెంటరీ కాదనేది మా వాదన. అయితే అన్‌పార్లమెంటరీ అని ఆయన, కాదని మేము ఇద్దరం వాదిస్తున్నాం కాబట్టి దానిమీద నిర్ణయం తీసుకోవలసింది తమరు. మీకు బుక్ అందుబాటులో వుంది. మీరు ఈ మాట అన్‌పార్లమెంటరీ అని నిర్ణయం తీసుకుంటే definitely I will abide by the decision of the Speaker. అగ్రికల్చర్ మినిష్టరు గారు అన్న రెండు మాటలూ నేను ఉచ్ఛరించలేదు. ఆ రెండు పదాలూ అన్‌పార్లమెంటరీ అని, రికార్డ్స్ నుండి తొలగించాలని రూలింగ్ ఇచ్చారు. స్పీకర్ గారు రూలింగ్ ఇచ్చిన తరువాత ప్రశ్నించేటటువంటి అధికారం ఈ శాసనసభలో వున్న మెంబర్లకు గాని, మినిష్టర్లకు గానీ ఎవరికీ లేదు. రూలింగ్‌ను కూడా క్వశ్చన్ చేసే విధానం కోఆపరేటివ్ మినిష్టరుగారు తొలగించుకోవలసిన అవసరముంది. మీరు దాని పైన కూడా యాక్షన్ తీసుకోవాలి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, మీరు రికార్డ్స్ చూడండని నేను చెప్పాను తప్ప I am not questioning your Ruling. మీరు వాళ్ల రిక్వెస్ట్ మీద ఏవిధంగా ఎక్స్‌పంజ్ చేశారో అదే విధంగా మేము కూడా ఎక్స్‌పంజ్ చేయమని అడుగుతున్నామని చెప్పాను అంతే, దానికి రామకృష్ణుడు గారు మేము అనని మాటలను తీసుకొని వచ్చి, మేము స్పీకర్ రూలింగ్‌ను క్వశ్చన్ చేశామంటున్నారు. అది వాళ్లకు అలవాటు.

ఛైర్మన్ : ముఖ్యమంత్రిగారిని ఎవరైనా అంటే తప్పకుండా ఎక్స్‌పంజ్ చేస్తాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : రికార్డ్స్ చూడండి. దానిని ఎక్స్‌పంజ్ చేయమని అడుగుతున్నాను. దంచుతున్నారనే మాట మమ్ములను అన్నారు. దానిని రికార్డ్స్ నుండి తొలగించమని అడుగుతున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, ఇంత ప్రధానమైన సమస్య మీద చర్చ జరుగుతున్నప్పుడు ఈ రోజు రాష్ట్రంలో వున్న రైతులందరూ ఈ సభలో ఏ రకంగా ఫ్రూట్‌ఫుల్‌గా చర్చ జరుగుతుందోనని ఎదురుచూస్తున్నారు. తెలంగాణా ప్రాంతంలోని

రైతులకు ఏవిధంగా మేలు జరుగుతుంది అనేటటువంటి ఆలోచనలు చేస్తున్నారు. కాబట్టి భాష పేరు మీదనో, పదాల పేరు మీదనో ఈ సభా సమయాన్ని వృథా చేయవద్దని నేను అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. రైతులకు మేలు జరిగే విధంగా చర్చ జరగాలని నేను కోరుతున్నాను.

ఛైర్మన్ : ఇప్పుడు రామకృష్ణుడు గారు ముఖ్యమంత్రిగారిని ఏమైనా అని వుంటే, ఒకవేళ తప్పుగా వుంటే రికార్డ్స్ చూసి తప్పకుండా expunge చేస్తాము. ఇప్పుడు దేవేందర్ గౌడ్ గారు మాట్లాడండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : స్పీకర్ సర్, మేము నిన్న చెప్పాము. ఈరోజు కూడా సమయం ఎక్కువ తీసుకోడానికి మేము ప్రయత్నం చేస్తున్నామని అనడం పొరపాటు. సబ్జెక్ట్‌కు వున్న ప్రాముఖ్యాన్ని మాత్రం మేము చెబుతున్నాము. వాళ్లు 12 పేజీల స్టేట్‌మెంట్ ఇచ్చారు. 12 పేజీల స్టేట్‌మెంట్ ఇచ్చి, 5 నిమిషాలలో క్లారిఫికేషన్ అడిగి కూర్చోమంటే ఎలా సాధ్యం. ఇది ముఖ్యమైనటువంటి ఇష్యూ. రాజకీయంగా ప్రాధాన్యం వున్న అంశాన్ని 5 నిమిషాలలో మాట్లాడమనడం మాకు చాలా ఇబ్బందిగా వుంది. సాధ్యమైనంత త్వరగా మేము కంప్లీట్ చేస్తామని గౌరవసభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, గ్రామాలలో వున్నటువంటి పరిస్థితులు మీరు ఒకసారి చూసినట్లయితే పెట్టుబడి అనేది దొరకకుండా వుంది. బ్యాంకర్ల దగ్గర దొరికేది వీళ్లు ఇచ్చిన స్టేట్‌మెంట్ మూలంగా రుణాలు ఇవ్వడానికి ఏ బ్యాంకరూ ముందుకు రావడం లేదు. వున్నటువంటి రుణ ప్రణాళిక కూడా పూర్తిగా వీళ్లు అమలుచేస్తారా అనేది అనుమానంగా వుంది. అదే విధంగా నిన్నటి బిల్లుతో, వారు చెబుతున్న మాటలతో ఎవరైనా వడ్డీ వ్యాపారస్తులు వున్నా సరే, దాని ప్రభావం వున్న వారు ఒక సిస్టం ఆలోచించాలి. నిన్న బిల్లులో మాకు సరైన అవకాశం ఇవ్వలేదు. మా రాజేశ్వరరావుగారు కూడా ఆ బిల్లు డెఫినిషన్ చెప్పలేకపోయారు. ఈ చట్టం తీసుకువచ్చిన తరువాత అప్పు తీసుకున్న వారు ఎవరు, ఇచ్చిన వారు ఎవరు అనేది కూడా డిఫైన్ చేయలేదు. ఒకవేళ యాక్ట్‌ను ఎవరైనా అమలు చేయలేకపోతే ఏమి శిక్షించబోతున్నారో కూడా చెప్పాలి. యాక్ట్‌ను ఎందుకు తీసుకువచ్చారు, దాని పర్పస్ ఏమిటో వాళ్లకు అయితే అర్థమయింది కాని మాకు మాత్రం అర్థం కాలేదు. బిల్లు పరిస్థితి ఆ విధంగా వుంది, దాని పరిణామం మాత్రం గ్రామాలలో వెంటనే కనబడుతోంది. రేపటినుండి ఏ ఫర్టిలైజర్ షాపులో కూడా రైతులకు డబ్బు ఇచ్చే వారు కూడా ఇవ్వని పరిస్థితి ఏర్పడింది. దానితో ఈ క్రైసిస్ వస్తుంది. కనుక మీరు ఒకటి తరువాత ఒకటి యాడ్ చేస్తున్నారు. బ్యాంకర్లు ఇవ్వకపోతే ఉచిత ప్రభుత్వం వచ్చింది, ఏమి ఉచిత నిర్ణయాలు తీసుకుంటుందో మాకు తెలియదని మెల్లగా అంటున్నారు. రైతులకు డబ్బులు ఇవ్వని పరిస్థితులు కనబడుతున్నాయి. కాబట్టి క్రెడిట్ పైన ఒక ప్రత్యేకమైన పాలసీ చేయమని అడుగుతున్నాము. ఈనాడు వున్న పరిస్థితులలో రైతు మిత్ర సంఘాలు ఏర్పాటుచేసినా, వాటిలో మనకు వున్న టెనెంట్స్‌ను కూడా పెట్టించాము. వారందరికీ టైం లోపల క్రెడిట్ వచ్చేలా ఏర్పాటు చేయాలి. దాని కోసం మీరు ఆలోచన చేయాలి. ఈ స్టేట్‌మెంట్‌లో ఏముంది? మేము వీళ్లకు దరఖాస్తులు పెట్టమని, బ్యాంకులకు దరఖాస్తులు పెట్టమని నాబార్డును అడిగాము. ఫైనాన్స్ మినిష్టరు గారిని అడిగాము. ఈ ప్రభుత్వం తరపున మీరు ఏమి చొరవ తీసుకున్నారు? ఏమి ఆల్టర్‌నేటివ్ చేశారు? గాలిలో దీపం పెట్ట దేముడికి దండం పెట్టినట్లు మీరు చర్యలు చేపడుతున్నారు తప్ప, ఇంతవరకు మీరు చేబడుతున్న చర్యల మూలంగా సిస్టమ్ మరింత కాంప్లికేటెడ్ అయినదని మీకు తెలియజేస్తున్నాను. కనుక ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత స్వయంగా మీరు తీసుకున్న చర్యలు ఏమిటో స్పష్టంగా చెప్పాలి. మా ఆర్గ్యుమెంట్ వినాలి. మేము 50 శాతం సబ్సిడీపై విత్తనాలు ఇచ్చాము. ఈ రోజున వేరుశనగ విత్తనాలు, సోయాబీన్స్‌కు మాత్రమే సబ్సిడీ ఇచ్చి మిగతా వాటికి ఇవ్వమని మీరు అంటున్నారు. విత్తనాలకు మేము ఇచ్చాము, మేము తీసుకున్న చర్యలు కూడా మీరు ఎందుకు తీసుకోలేదు? ఏదో గొప్పగా చేస్తామని చెప్పి,ఈ రోజున ఎందుకు చేయలేదని మేము అడుగుతున్నాము. ఈనాడు మాటలు తప్ప, ఏమీ చేయాలో తెలియని అయోమయ పరిస్థితి ఏర్పడింది. ఒక వ్యక్తి తనకు ఏదో మంచి జరిగితే దేవుడికి సంతర్పణ చేస్తామని మొక్కుకున్నాడు. మంచి జరిగినందున సంతర్పణ చేయాలని, ఏమి చేస్తే బాగుంటుందనే ఆలోచన చేస్తాడు. సంతర్పణ చేయాలంటే డబ్బు కావాలి, మిఠాయిలు కావాలి. ఏమి చేయాలా అని ఆలోచిస్తూ వుంటే వాళ్లకు

ఎవరో పెద్దలు రోశయ్యగారి లాంటి మిత్రులు వుండి, దీనికి అంత టెన్షన్ పడడం ఎందుకు, మేము లేమా, దీనికి ఏదో ఒక మార్గం చెబుతామని చెప్పారు.

ను.1.10

సరే నేను ఏదో ఒక మార్గం చూపిస్తాను, రాగి చెంబుతో నీళ్లు తీసుకొనిరా అని చెప్పి, అతన్ని తీసుకోని ఆ ఊరిలోని మిఠాయి షాపు వద్దకు పోయినాడట. ఆ మిఠాయి షాపులోని మొత్తం లడ్డూలు, జిలేబి సంతర్పణ చేయించి , నమస్కారం పెట్టించేటప్పుడు, ఆ షాప్ ఓనర్ '' నా షాప్‌లో వున్న స్వీట్స్‌తో మీరు ఎలా సంతర్పణ చేస్తారు '' అని అడిగాడు. దానికి ఆ సంతర్పణ చేయించిన వ్యక్తి '' మీరు తయారు చేసినవి నలుగురు కొనుక్కునేవే కదా. దేవాలయాలలో కూడా ప్రసాదం అమ్ముతున్నారు. మీరు ఎలాగూ అమ్ముతారు. మేము సంతర్పణ మాత్రం చేసుకున్నాము'' అన్నారట. మీరు చెప్పేది అదే విధంగా వుంది. మీరు స్వయంగా ఏమి చేస్తారనేది చెప్పండి. పాత బాకీలు ఎత్తివేస్తున్నారా? బ్యాంక్‌ల వారితో లెండింగ్ రేట్ గురించి చర్చించారా? బ్యాంకుల వారి లెండింగ్ రేట్ 6 శాతం . అడ్మినిస్ట్రేటివ్ కాస్ట్ 2.7 శాతం . ఇంతకంటే తగ్గించే పరిస్థితి లేదని చెబుతున్నారు. గవర్నమెంట్ కాబట్టి మీరు తగ్గించాలి. గవర్నమెంట్‌గా మీరు సబ్సిడీ ప్రొవైడ్ చేయాలి. మూడు శాతం యింటరెస్ట్ రేటుకు యిస్తామని ఎన్నికల సందర్భంగా వాగ్దానం చేశారు. దాని గురించి యిప్పుడు మీరు మెన్షన్ చేయలేకపోతున్నారు. రు. 660 కోట్లు అవుతాయనేది మా అంచనా. అందుకోసం తగు ఏర్పాట్లు చేయవలసిందిగా మిమ్ములను కోరుతున్నాను.

ఛైర్మన్: మధ్యాహ్నం 1.30 గంటలకు క్లోజ్ చేయవలసి వున్నది. క్లారిఫికేషన్స్ కోసం ఇంత ఎక్కువ టైమ్ తీసుకుంటే ఎలా? దయచేసి కోఆపరేట్ చేయండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, త్వరగానే క్లోజ్ చేస్తాను. మంత్రిగారి సమాధానం తరువాత తిరిగి మాకు అవకాశం యివ్వాలనేది నా రిక్వెస్ట్ . సమయం యివ్వకుండా అబ్‌రప్ట్‌గా మధ్యాహ్నం 1.30 కి క్లోజ్ చేయడం బాగుండదు. వారిని క్లియర్‌కట్‌గా క్లారిఫికేషన్స్‌కు జవాబులు యివ్వమనండి. కావాలంటే రేపు మరలా డిస్కషన్ పెట్టండి. సమాధానం ఏమీ చెప్పకుండా 1.30 గంటలకు క్లోజ్ చేస్తామనడం సబబు కాదు. స్టేట్‌మెంట్‌లో కొంత కొత్తదనం వస్తుందని భావించాము. కొన్ని కొత్త విషయాలు చెబుతారనుకుంటే ఒక్కటి కూడా కొత్త విషయం లేదు. రేపు డిస్కషన్ కంటిన్యూ చేస్తే మాకు అభ్యంతరం లేదు. మేము ఛైర్‌తో కోఆపరేట్ చేయడానికి సిద్ధంగా వున్నాము. సీడ్ యాక్ట్ తెస్తామని అన్నారు. సీడ్ యాక్ట్‌కు సంబంధించి క్లారిటీ వుందో లేదో తెలియదు. సెంట్రల్ యాక్ట్ తెస్తామని అంటున్నారు. దాని గురించి క్లారిఫై చేయాలి. 50 శాతం సబ్సిడీపైన విత్తనాలు యివ్వాలనేది మా డిమాండ్. ఆరకంగా మేము యిచ్చాము. మేము రైతాంగం కోసం ఎన్నో కార్యక్రమాలు చేశాము. అయినా యింకా చేయవలసినవి చాలా వున్నాయి. వాటి గురించి చెప్పడానికి తమరు సమయం యివ్వడం లేదు. మేము చేపట్టిన కార్యక్రమాలను కూడా మీరు కొనసాగించకుండా డినై చేస్తున్నారు. తప్పకుండా చేపట్టి కొనసాగించాలనేది మా డిమాండ్. దయచేసి అన్ని రకాల విత్తనాలను 50 శాతం సబ్సిడీకి యివ్వాలని కోరుతున్నాము. మేము నాలుగు శాతం వడ్డీ అని అంటే, మూడు శాతం వడ్డీ అని మీరు అన్నారు. మూడు శాతం వడ్డీ రేటుకు రైతులకు యిమీడియేట్‌గా రుణాలు యివ్వాలి. గతసంవత్సరం మేము గతంలో తీసుకున్న రుణాలపైన వడ్డీని మాఫీ చేశాము. అదే రకంగా ఈ సంవత్సరం కూడా వడ్డీ మాఫీ చేసేందుకు గాను చర్యలను చేపట్టవలసిందిగా కోరుతున్నాను. మీ తొందరపాటు చర్యల కారణంగా యిప్పటికే రైతాంగం విపరీతంగా ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. గతంలో జరిగిన ఆత్మహత్యలతో కంపేర్ చేసినట్లయితే ఆత్మహత్యల రేటు పెరిగింది. ప్రతి రోజు 15 మంది యిప్పటికీ చనిపోతున్నారు. మేము పేర్లతో సహా యిచ్చాము. ఆత్మహత్యలకు కారణాలు మీకు తెలియడం లేదు. వాటిని ఎలా ఆపాలో మీకు తెలియడం లేదు. కొత్త నిర్ణయం కారణంగా మీకు కొత్త సమస్యలు వస్తున్నాయి. ఆనాడు జరిగిన ఆత్మహత్యలకు సంబంధించి సోనియాగాంధీని, యితర నేతలను తీసుకువచ్చారు. ఒకటికి పదిసార్లు ఢిల్లీకి వెళ్లారు.

ఇప్పుడు కూడా సోనియాతో, మన్మోహన్ సింగ్‌తో మాట్లాడి వారిని చెప్పమని చెప్పండి. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రత్యేక పరిస్థితుల కారణంగా ఖచ్చితంగా ప్రత్యేకమైన ప్యాకేజ్‌ని యివ్వవలసిందిగా వారిని అడగండి. వారు తప్పకుండా యిచ్చే విధంగా వారిపై ప్రెజర్ తీసుకురాండి. ఆవిధంగా కార్యక్రమాలు చేపట్టవలసిందిగా కోరుతున్నాను. క్రెడిట్‌కు సంబంధించి ప్రతి రైతు మిత్ర సంఘానికి లక్ష రూపాయల చొప్పున యివ్వండి. ఆ విధంగా క్రెడిట్ ఎవైలబిలిటీ తీసుకురావాలని మిమ్ములను డిమాండ్ చేస్తున్నాను.

చైర్మన్: దయచేసి నా రిక్వెస్ట్ వినాలి. మీరు కోఆపరేట్ చేయకపోతే కష్టం . మధ్యాహ్నం 1.30కి ముగించాలి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, ఐదు నిమిషాల్లో ముగిస్తాను. అధ్యక్షా, మారిటోరియం యింటర్వెల్‌కు సంబంధించి, ప్రైసెస్‌కు సంబంధించి ఏమి చర్యలు తీసుకోబోతున్నారు? మా ప్రభుత్వంలో ప్రతి ఒక్క కమోడిటీ ప్రైస్‌కు సంబంధించి స్టెబిలైజేషన్ కొరకు ప్రయత్నాలు చేశాము. మీరు ఏవిధమైన చర్యలు తీసుకోబోతున్నారో స్పష్టంగా మెన్షన్ చేయాలి. ఇది చాలా యింపార్టెంట్ సబ్జెక్ట్. రైతాంగం ఈనాడు అనేక రకాల యిబ్బందులు పడుతున్న తరుణంలో సమగ్రమైన సమాధానం యివ్వవలసిందిగా కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు కూడా సభలోనే వున్నారు. వ్యవసాయ శాఖ మంత్రిగారు కూడా వున్నారు. ఎన్నికల్లో చెప్పాము ఏదో చేసెయ్యాలనే తొందరపాటుతో క్లారిటీ లేకుండా చేస్తున్నారు. అందువల్ల నిదానంగా కూర్చొని, స్పష్టమైన ఆలోచన చేసి సరియైన విధంగా సమస్యకు పరిష్కార మార్గాలు కనుక్కోవలసిందిగా కోరుతున్నాను. అందుకోసం అందరి సూచనలు తీసుకొని అమలు చేయాలని కోరుతూ నేను డిమాండ్ చేసిన వాటికి సరియగు విధంగా మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

## ప్రకటన

MR. PANEL SPEAKER: I am to announce to the House that the amendments to the "Andhra Pradesh Regulation of appointment of public servants and rationalisation of staff pattern and pay structure Bill 2004" will be received upto 5.00 p.m. to-day, the 22nd June, 2004.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మంత్రిగారు యిచ్చినటువంటి స్టేట్‌మెంట్‌కు సంబంధించి దాదాపు అన్ని విషయాలు చర్చించినట్లుగా , విషయాలన్నింటి మీద ధ్యాస వున్నట్లుగా వుంది. అంతవరకు మేము అభినందిస్తున్నాము. కానీ వీటిలో వున్నటువంటి ప్రధానమైన అంశాలను ఏవిధంగా మనం పరిష్కారం చేయగలుగుతామనేది గమనించవలసిన అవసరం వున్నది. ప్రధానమైన సమస్యకు సంబంధించి మంత్రివర్యులకు తమ ద్వారా మనవి చేస్తున్నాను. పేజ్ నంబర్ వన్ కు సంబంధించి ' వ్యవసాయ పంప్‌సెట్స్ అన్నింటికి ఉచిత విద్యుత్ సరఫరా' అన్నారు. ఇది చాలా హర్షించదగిన విషయం . కానీ ప్రాక్టికల్‌గా చూసినప్పుడు రోజూ వందలవారీగా దరఖాస్తులు వస్తున్నాయి. అంతేకాకుండా వోవర్‌లోడ్ కారణంగా ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయి. వాటిని రిప్లేస్ చేయడంలో విద్యుత్ శాఖ అధికారులు విఫలమౌతున్నారు. వీటిని ఏవిధంగా స్ట్రీమ్‌లైన్ చేస్తారు? రైతులకు ఉచిత విద్యుత్తు యిస్తామనడం వల్ల వారికి ఆశ కలిగి వ్యవసాయం చేయాలనే ఆలోచన వచ్చింది. కానీ ఈ రకంగా నష్టపోవడం జరుగుతోంది. దీన్ని మీరు వున్నంత కాలం ఏవిధంగా కొనసాగించడం కోసం నిర్దుష్టమైన ప్రణాళిక రూపొందించవలసిన అవసరం వుందని తమ ద్వారా మనవిచేస్తున్నాను. ఈ స్టేట్‌మెంట్‌కు సంబంధించి ఇంకా కొన్ని విషయాలు చెప్పారు. విత్తనాలకు సంబంధించి వీరు ఎలా యిస్తారు? ఎపి సీడ్స్ కార్పొరేషన్ పరిస్థితి ఏమిటి? విత్తనాలు ఎవరి దగ్గర నుండి తెస్తున్నారనేది వివరాలు కావాలి. మరీ ప్రధానమైన విషయం పురుగుమందులు. ప్రత్యేకంగా యిప్పుడున్న పరిస్థితుల్లో పురుగుమందుల కారణంగా అనేక రకాల యిబ్బందులు వస్తున్నాయి. 50 లక్షల టన్నుల విత్తనాలు అవసరమనేది నాకున్న సమాచారం . వారు అది చెప్పడం లేదు. విత్తనాలకు సంబంధించి 1997 కంటే పూర్వం వున్న పరిస్థితిని మంత్రిగారు గమనించడం అవసరం . 1997కు పూర్వం విత్తనాలను ఎవరు తయారు చేసినాసరే సర్టిఫై చేసి, ధృవీకరించేవారు ఎపి సీడ్స్

కార్పొరేషన్ వారు. తరువాతనే విత్తనాలను రిలీజ్ చేసేవారు. 1997 తరువాత బహుళ జాతి కంపెనీలను పెద్దలు పెట్టిన తరువాత రైతులను నాశనం చేస్తున్న పరిస్థితి వుంది. ఇది విత్తనాలకు సంబంధించిన ప్రధాన విషయం . ఐటిసి వారు యిప్పుడు మనకు యిస్తున్న బోల్‌గార్డ్, ఎగ్రికల్చరల్ బయో సీడ్స్ వీటన్నింటికి సంబంధించి ఎవరికి వారే విత్తనాలు నాణ్యమైనవిగా డిక్లేర్ చేస్తారు. మంత్రిగారు ఈ విషయం గమనించాలి. దీనికి వేరెవరూ సర్టిఫికేషన్ చేయరు. ఇదంతా దొంగకు తాళాలు యిచ్చినట్లుగా వుంది. ఇందువల్ల నకిలీ విత్తనాలు బయటకు వస్తున్నాయి. దీన్ని గమనించవలసిందిగా కోరుతున్నాను. ఇంతకుముందున్న పరిస్థితుల్లో జరిగినట్లుగా ఈ యొక్క సీడ్స్ రిలీజ్‌అయినప్పుడు ఎపి సీడ్స్ కార్పొరేషన్ సర్టిఫికేట్ యిస్తే బాగుంటుంది. ముఖ్యమంత్రిగారు సభలోనే వున్నారు. మీరు ఔనన్నా , కాదన్నా బహుళ జాతి కంపెనీలను అరికట్టలేరు. కనీసం మెమోరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్‌కు సంబంధించి చిన్న కంపెనీలు మాత్రమే సంతకాలు చేశాయి. పెద్ద కంపెనీల వారు సంతకం చేయడానికి సిద్ధంగా లేరు. ఏరకంగా రైతులకు సంబంధించిన విషయాలను పరిశీలిస్తారనేది గమనించవలసిందిగా కోరుతున్నాను.

మ.1.20

బోల్‌గార్డ్ విత్తనాలు బయటకు రావద్దని అన్నారు. అధ్యక్షా, వ్యవసాయ మంత్రిగారికి దీనికి సంబంధించి పూర్తి అవగాహన అవసరం . బోల్‌గార్డ్ విత్తనాలు వద్దని శాసనసభ ద్వారా రిజొల్యూషన్ పాస్ చేశాము. ఇదే పరిస్థితుల్లో పార్లమెంట్ కూడా రిజొల్యూషన్ పాస్ చేసిన తరువాత , ఆంధ్ర దేశంలో మరలా బోల్‌గార్డ్ విత్తనాలు వచ్చి చేరాయి. ఏరకంగా చేరాయనేది ఎవరికీ అర్థంకావడంలేదు. జెనెటికల్ ఇంజనీరింగ్ అథారిటీ కమిషన్ వచ్చి , దాని ద్వారా వచ్చారు. బోల్‌గార్డ్ విత్తనాల కారణంగా పర్యావరణం పాడై నీరు చెడిపోతున్నాయి. బోల్‌గార్డ్ పత్తి యితర పత్తితో కలవడం వల్ల అనేక జబ్బులు వస్తున్నాయి. మనుషులకు, పశువులకు, పర్యావరణానికి కూడా నష్టం కలుగుతోంది. ఇందులో పెద్దలు జొరబడ్డారు. ఎకరానికి విత్తనాలకు రు.1650 ఖర్చవుతోంది. నార్మల్‌గా రు. 350 నుండి రు. 400 వరకు ఖర్చవుతుంది. పత్తి విత్తనాలు ఆర్‌ఎపి –2 ఒక ప్యాకెట్ రు. 1650 కాగా ఇతర విత్తనాలు రు. 350 అవుతున్నాయి. గతంలో ఒక శాతం విత్తనఖర్చు వుండగా అది యిప్పుడు రు. 10 శాతం అయింది. దీన్ని అరికట్టవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. ఇంతకుముందు మీరు వాగ్దానాలు చేసిన వైపు పయనిస్తున్నట్లుగా కనబడుతోంది. ఈ విషయంలో క్లారిటీ కావాలి. నకిలీ విత్తనాలకు సంబంధించి రు. 2 కోట్ల మేరకు నకిలీ విత్తనాలు చలామణి అవుతున్నాయి. వరంగల్ జిల్లాలో తిరుపతి రెడ్డి అనే వ్యక్తి ఏ విధమైన ధృవీకరణ లేకుండా విత్తనాలను అమ్మారు. వారు ఎవరో, ఎక్కడివారో మాకు తెలియదు. కోట్లాది రూపాయల విత్తనాలను అమ్మారు.

చెర్మన్: క్లారిఫికేషన్స్ మాత్రమే అడగండి, స్పీచ్‌లు వద్దు .

శ్రీ నోముల నర్సింహయ్య: దీన్ని అరికట్టవలసిన అవసరం వుంది. రైతులు నాశనమయ్యే మరొక పరిస్థితి వుంది. ఆగ్రో క్లైయిమ్ జోన్స్‌కు సంబంధించి ఏడు జోన్స్ వున్నాయి. వాటికి సంబంధించి పూర్తి వివరాలు తెప్పించుకోండి. ఏ పంట ఏ ప్రాంతంలో పండుతుంది? ఏప్రాంతానికిక ఏ విత్తనాలు యివ్వాలి? ఈ విషయాలు మీ ఎంప్లాయీస్‌ను అడగండి. సరళీకృత విధానాల వల్ల, మొత్తం చిన్న చిన్న ప్యాకెట్స్ చేసి విత్తనాలు పంచడం వల్ల రైతు వాటిని వాడుతున్నాడు. రైతుకు ప్రిస్క్రయిబ్ చేసి, రికమండ్ చేయవలసిన బాధ్యత మనమీద వుందని ఈ సందర్భంగా గమనించవలసిందిగా కోరుతున్నాను. ఇప్పుడున్న పరిస్థితుల్లో విత్తనాలకు సంబంధించి కర్నూల్‌లో కాటన్, వరంగల్‌లో ప్యాడీ, కరీంనగర్‌లో మెయిజ్, మహబూబ్‌నగర్‌లో కాటన్ విత్తనాలను బహుళ జాతి సంస్థలు ప్రొడ్యూస్ చేసినవి వేసిన తరువాత , అవి సగం కొన్నారు, సగం కొనలేదు. రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చింది. గతంలో ఎగ్రికల్చరల్ యూనివర్సిటీస్‌కు ప్రమేయం వుండడం వల్ల ఈ సీడ్స్ ప్రొడక్షన్‌కు సంబంధించి కొంత ఉపయోగకరంగా వుండేది . ఇప్పుడు ఆరకమైన ప్రమేయం లేకుండా పోయింది. మరొక అంశం దేవేందర్ గౌడ్ గారు కూడా ప్రస్తావించారు. సీడ్స్ కంట్రోల్ రాష్ట్రప్రభుత్వానికి వుండవలసిన అవసరం వుంది. ఈమధ్య కాలంలో జరిగిన మార్పు కారణంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు దీన్ని ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. ఏరాష్ట్రంలో ఏ పంటలు పండుతాయో అందుకు

అనుగుణంగా ఆయా రాష్ట్రాలకు విత్తనాలు కావలసి వుంటుంది. ఏ విత్తనాలు కావాలనేది ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించవలసి వుంటుంది. కేంద్రం నియంత్రించడం సమంజసం కాదు. సీడ్స్ యాక్ట్ అనేది ఖచ్చితంగా ఏ రాష్ట్రానికి సంబంధించి ఆ రాష్ట్రంలోనే వుండాలి. మన రాష్ట్రానికి మనం రికమండ్ చేయాలి. శాసనసభ ద్వారా ఈమేరకు రిజొల్యూషన్ పాస్ చేసి , మన ప్రయత్నం మనం చేయవలసిన అవసరం వుందని తమ ద్వారా కోరుతున్నాను.

చైర్మన్: ప్లీజ్, త్వరగా ముగించండి.

శ్రీ నోముల నర్సింహయ్య: మంత్రిగారు స్టేట్మెంట్‌లో ఉత్తమమైన వ్యవసాయం చేయిస్తానని అంటున్నారు. వారు అందుకు అనుగుణంగా చెప్పగలవారు, ఆలోచనా శక్తి కలవారు. వారు ఒక విషయం గమనించాలి. అర్హులైన ఏఇలు కాకుండా , అనర్హులు, క్వాలిఫికేషన్స్ లేని వారు కూడా యిందులో చేరారు. మీరు ఎలా చేస్తారండీ? గొంగట్లో అన్నం తింటూ వెంట్రుకలు వస్తున్నాయని అనుకోగలరా? అర్హులైన వారిని పెట్టడానికి ఏమి ప్రయత్నం చేస్తారో చెప్పండి. అప్పుడే లాభం చేకూరుతుంది. చివరగా ఒక విషయం చెప్పదలచుకున్నాను. నిన్న బిల్లు మీద చాలా తర్జనభర్జనలు చేశాము. కేంద్రానికి సంబంధించి కోఆపరేటివ్, కమర్షియల్ బ్యాంకుల విషయంలో ఆర్థిక శాఖ మంత్రిగారు యిప్పటికే మారిటోరియం ప్రకటించారు. అందులో వున్న బాధాకరమైన విషయం ఏమంటే రెండు సంవత్సరాల వరకు వడ్డీ, అసలు కలిపి రిషెడ్యూల్ చేస్తున్నారు. అందులో వడ్డీ మినహాయిస్తే బాగుంటుంది.

( గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు)

వడ్డీ మినహాయించవలసిందిగా అడగడంలో తప్పు లేదు. కేంద్రంలోని కాంగ్రెస్ గవర్నమెంట్ కు ఆ రకంగా చేయవలసిందిగా చెప్పవలసిన అవసరం వుందని తమ ద్వారా మనవిచేస్తున్నాను. ఇప్పుడున్న మంత్రిగారు యిచ్చిన స్టేట్మెంట్‌లో ఒకటి , రెండు అంశాలు మాత్రం వున్నాయి. ఇందులో గమనించవలసిన అంశం ఏమంటే ఈయొక్క కార్పొరేట్ వ్యవసాయ విధానం అమలులోకి రావడానికి ప్రధాన కారణం బహుళ జాతి సంస్థలు. బహుళ జాతి సంస్థలు వచ్చిన తరువాత కొన్నింటికి మాత్రమే కేంద్రీకృతమై మొత్తానికి మొత్తమే వ్యవసాయం దివాలా తీసింది.

మిస్టర్ స్పీకర్: ప్లీజ్ కన్‌క్లూడ్.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ముగిస్తున్నాను. వ్యవసాయం దివాలా తీసిన తరువాత, పేద వారు పోతే పెద్ద వారికి అప్పచెప్పాలని గతంలో పెద్దలు ప్రయత్నం చేశారు. అటువైపు పోకుండా ఏమి ప్రయత్నం చేస్తారో స్పష్టమైన వైఖరిని అవలంబించండి. బహుళ జాతి సంస్థలకు సంబంధించిన కార్పొరేట్ వ్యవసాయానికి సంబంధించి పరోక్షంగా దోహదం చేస్తున్నఒత్తిడులను గమనించనట్లయితే పప్పులో కాలువేసే ప్రమాదం వుంది. కౌలుదార్లకు ఋణాలు యిస్తామని చెప్పారు. వారికి గుర్తింపు కార్డు ఏవిధంగా యిస్తారు? రైతు సంఘాలను మీరు రెవైజ్ చేస్తారా? ఎన్నికలు రాబోతున్నందున ఆదరాబాదరాగా ఏర్పాటైన రైతు సంఘాల విషయం మీ అందరికీ తెలుసు. వాటిలోని లోతుపాతులు కూడా మీ అందరికీ తెలుసు. లక్షలాది మంది వున్న కౌలుదారులను ఎట్లా ఎకామొడేట్ చేస్తారు? ఏ రకంగా గుర్తింపు కార్డులు యిస్తారు? ఈ విషయం చెప్పాలి. వన్ టైమ్ సెటిల్మెంట్ అని అంటున్నారు.

మిస్టర్ స్పీకర్: ప్లీజ్ కన్‌క్లూడ్.

శ్రీ నోముల నర్సింహయ్య: అప్పుడు అధికారంలో వుండి, యిప్పుడు యిక్కడున్న పెద్దలు దీన్ని నిర్లక్ష్యం చేసిన మాట వాస్తవం . మీరు ఎప్పటిలోగా చేస్తారు? వారిని అని లాభం లేదు. చచ్చిపోయిన బర్రె, పగిలిపోయిన పాల కుండ విషయం యిప్పుడు వద్దు . నిర్దుష్టమైన కార్యక్రమం ఎన్నుకొని చేయవలసిందిగా చెబుతున్నాను. నిన్న కూడా చెప్పాము. కమిషనరేట్ ఏర్పాటు చేస్తారా, లేదా? తప్పకుండా కమిషనరేట్ ఏర్పాటు చేయండి. మారిటోరియం ప్రకటించారు. ఆరు నెలల సమయం ఏవిధంగా సరిపోతుందనేది విశ్లేషించవలసింది ఎవరు? ముఖ్యమంత్రి అధ్యక్షతనో, వ్యవసాయ మంత్రి అధ్యక్షతనో ఒక కమిటీ వేస్తారు. మీకేమో సవాలక్ష పనులుంటాయి. అందువల్ల కమిషనరేట్ ఏర్పాటు చేయండి. అప్పుడే రైతుల స్థితిగతులను గురించి ఆలోచించే అవకాశం వుంటుందని, దీన్ని ప్రధాన సమస్యగా పరిగణించండని కోరుతున్నాను. అప్పులు 42 శాతం వరకు డోనర్ నుండి వస్తున్నాయని స్టేట్‌మెంట్‌లో అంటున్నారు. గతంలో 18 శాతం, 12 శాతం, 13 శాతం కూడా మించలేదు. కావాలంటే ఎ.యస్. రావు గారి రిపోర్టు తెప్పించుకొని చూడండి. వ్యవసాయ రుణాలు ఎలా యిచ్చారు? 42 శాతం ఎప్పుడూ లేదు. నిర్దుష్టంగా ఎలా అమలుచేస్తారో చెప్పండి.

మిష్టర్ స్పీకర్: బడ్జెట్ సందర్భంగా మాట్లాడండి.

శ్రీ నోముల నర్సింహయ్య : అనంతపురం జిల్లా అన్ని రకాలుగా యిబ్బందులకు గురి అవుతోంది. ఎంత యిన్సూరెన్స్ వచ్చిందో మంత్రిగారికి తెలుసు. ఇన్సూరెన్స్‌కు సంబంధించి గ్రామాల వారీగా ఎలా అమలు జరుగుతోంది? క్రాప్ లోన్ మాత్రం వసూలు చేస్తున్నారు. ప్రీమియం యివ్వడంలేదు. నేను లేవనెత్తినటువంటి ఈయొక్క స్పష్టమైన అంశాలకు సంబంధించి , మీరు ఏ విధంగా అధిగమిస్తారు? ఊరికే రైతు కడుపు నిండదు.
మ 1.30

ఇకపోతే ప్రైవేట్ ఇండివిడ్యుయల్‌కి అప్పులు దొరకడం లేదు. ఎందుచేతనంటే దీనికి సంబంధించిన బ్యాంకర్స్‌ను ఎట్లా డైవర్ట్ చేస్తారు? వారికి ఊరిలో అప్పు దొరకడం లేదు. బ్యాంకర్స్ ఇవ్వడం లేదు. మీరు ఏమి చేయబోతున్నారు? చిన్న రైతులకు పెద్ద రైతులు ఇచ్చేవారు. వారికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి సరిచేయించుకుని కమర్షియల్ బ్యాంక్స్ నుంచి ఏమైనా తెచ్చి ఇస్తారా? కో ఆపరేటివ్ బ్యాంక్స్‌ను మనం అనకూడదు కాని అవి నిజంగా అరబ్ బ్యాంకులే. కన్నా లక్ష్మీ నారాయణ గారు నా వైపు చూస్తున్నారు. కో ఆ పరేటివ్ బ్యాంకులు వడ్డీల మీద వడ్డీలు వేసి పెనాల్టీలు వేసి అరబ్బుల బాకీలకన్నా అధ్వాన్నమైపోయాయి. నేను రు.70 వేలు తీసుకుంటే రు.1.80 వేలు అయింది. రు.80 వేలు కట్టినా తీరే పరిస్థితి లేదు. వాటిని మీరు స్ట్రీమ్‌లైన్‌లోకి తీసుకు రండి. రైతులను వాటి నుంచి రక్షించి వారికి లాభాలు వచ్చేలా చేయాలి. మీరు ఇచ్చిన స్టేట్‌మెంట్ మీద ఇంకా క్లారిటీ ఇచ్చి దాని మీద స్టాండ్ అయ్యి రైతుకు తగిన విధంగా లాభం చేయాలని చెప్పి కోరుతున్నాను. మీరు ఎన్నికలలో ప్రకటించిన వాగ్దానాలను అమలు చేయాలి. ఇప్పటికే మీరు ప్రకటించినప్యాకేజీ అమలులోకి తెచ్చి రైతును ఆదుకోవాలని మనవి చేస్తున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్:– చాలా మంది మాట్లాడే వారు ఉన్నారు. Only clarification. స్టేట్‌మెంట్ పైన సాధారణంగా ఇటువంటి ఇష్యూస్ టేకప్ చేయడానికి ఉండదు. I have called Chinna Reddy.

SRI Y.RAMAKRISHNUDU: I have a point of Submission.

MR.SPEAKER: I know as to what is your submission. Sugar levels are coming down. But still you have to bear up.

శ్రీ వై. రామకృష్ణుడు:- పాయింట్ ఆఫ్ సబ్మిషన్. మీరే చెప్పారు, షుగర్ లెవల్స్ తగ్గిపోతున్నాయని. మధ్యాహ్నం 1.30 గంటలయింది. మీరు తీసుకున్న డెసిషన్ ప్రకారం 1.30 కి క్లోజ్ చేయాలి.

MR. SPEAKER :- I am helpless.

శ్రీ వై. రామకృష్ణుడు:- 1.30 గంటలకు క్లోజ్ చేస్తారా? లేకపోతే ఎంతవరకు పొడిగిస్తారు? చాలామంది మాట్లాడేవారు ఉన్నారు. దీనిని రేపటికి కూడా కంటిన్యూ చేస్తే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్:- స్టేట్మెంట్ మీద మీకు తెలుసు. I will just finish it.

డా. జి. చిన్నారెడ్డి(వనపర్తి):- అధ్యక్షా, రేపటి రోజున గౌరవ ఆర్థిక శాఖామాత్యులు మన రాష్ట్రానికి సంబంధించిన వార్షిక బడ్జెట్ను ప్రవేశపెట్టబోతున్నారు. ఆర్థిక శాఖామాత్యులు ఇచ్చిన స్టేట్మెంట్ విషయం చూస్తే ఒక వ్యవసాయ బడ్జెటును ప్రవేశపెట్టినట్లుగా ఉందని మనవి చేస్తున్నాను. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వానికి 5 వారాల వయసే ఉన్నా రాష్ట్రంలో ఉన్నటువంటి రైతాంగం ఇబ్బందులను గుర్తించి వ్యవసాయానికి, రైతులకు మేలు కలిగేటువంటి అనేక కార్యక్రమాలను చేయడం జరిగింది. ఈనాడు ఇచ్చిన స్టేట్మెంట్లో ఏ కార్యక్రమాలు జరిగాయో --

శ్రీ బి. సి . గోవిందప్ప(కల్యాణదుర్గ్):- వారిని క్లారిఫికేషన్ అడగమనండి.

మిస్టర్ స్పీకర్:- వారికి తెలుసు. వారు వారి అభిప్రాయాలను తెలియజేస్తున్నారు. Govindappa Garu, you know. You cannot dictate terms. Please sit down. I have allowed him. Do not interrupt.

డా. జి. చిన్నారెడ్డి:- ఆ కార్యక్రమాలు అన్నీ కూడా ఈ స్టేట్మెంట్ ద్వారా సభకు తెలియజేయడం జరిగింది. మొట్టమొదటిగా మాట్లాడినటువంటి ప్రతిపక్ష సభ్యులు దేవేందర్గౌడ్ గారు వారు మాట్లాడుతూ ఈనాడు ప్రభుత్వం చాలా తొందరపడుతోంది, చాలా తొందరగా చర్యలు తీసుకుంటోంది అని ఒక పక్క చెబుతున్నారు. మళ్లీ కొంచెంసేపు పక్కనే ఉన్న వారి లీడర్ను చూస్తూ ఈ ప్రభుత్వం వ్యవసాయానికి ఏమీ చేయడం లేదు అనే మాట చెబుతున్నారు. వారే కన్ఫ్యూజన్లో ఉన్నారు. చేస్తుందా, చేయడం లేదా అని నిర్ధారణ చేసుకోలేని పరిస్థితిలో ఉన్నారు అనే మాట సవినయంగా మనవి చేస్తున్నాను. తొమ్మిది సంవత్సరాలలో మీరు చేసినటువంటి నిర్వాకమే ఈ రోజు మిమ్ములను ఆ పక్క నుంచి ఈ పక్కకు తీసుకువచ్చింది. ఇప్పటికైనా మీరు గమనించండి. రైతాంగం గురించి, వ్యవసాయం గురించి ఈనాడు ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వమే పూర్తిగా కట్టుబడి ఉంది. 70 శాతం జనాభా ఆధారపడిన వ్యవసాయ రంగం బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది. రాష్ట్రంలో నివసించేవారు పూర్తిగా నూటికి నూరు శాతం వ్యవసాయంపైన ఆధారపడుతున్నారు. వారికి సంబంధించిన చర్యలు చేపడితేనే ప్రభుత్వానికి పేరు వస్తుందనే ఉద్దేశ్యంతోనే ఈనాడు రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నది అనే మాట సవినయంగా మనవి చేస్తున్నాను.

దాని తరువాత ఈనాడు పర్ యూనిట్ ఈల్డ్ తగ్గుతోంది అనే మాట వ్యవసాయ శాఖా మాత్యులు వారి స్టేట్మెంట్లో చెప్పడం జరిగింది. వాస్తవంగా గత 9 సంవత్సరాల పరిణామాలు చూస్తే పర్ యూనిట్ ఈల్డ్ తప్పకుండా తగ్గింది. తగ్గుతోంది. ఒక పక్క భారత రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ గారు రెండవ హరిత విప్లవం రావాలని, ఈ దేశంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రీసోర్సెస్ పెరగాలని అన్నారు. పర్ యూనిట్ ఈల్డ్ పెంచకపోతే పెరిగే జనాభాకు పూర్తిగా ఆహారం అందించలేమనే

మాట చెప్పడం జరిగింది. ఆ ప్రకారంగా తక్షణమే పర్ యూనిట్ ఈల్డ్ పెరిగే మాదరిగా ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. అది పూర్తిగా సఫలీకృతం కావాలని నేను కోరుతున్నాను.

ముఖ్యంగా ఈనాడు వ్యవసాయానికి కావలసినవి విత్తనాలు. ఆ విత్తనాలు ఈనాడు సరిపోయే సంఖ్యలో లేవు. ఇంకా రైతాంగానికి అందడం లేదు. విత్తనాలు సరఫరా చేసే సీడ్స్ కార్పొరేషన్‌ను మీరు గతంలో తీసి వేస్తాము ఎత్తి వేస్తాము అని మీరు పదే పదే చెప్పడం జరిగింది. మేము ధర్నాలు చేసి రాస్తా రోకోలు చేసి దానిని ఆపుకోవడం జరిగింది. అలాంటి సీడ్ కార్పొరేషన్ యూనిట్స్‌ను ఇంకా పెంచాలని మేము చెబితే రైతాంగానికి విత్తనాలు దొరకక బాధపడుతుంటే మీరు గతంలో క్లోజ్ చేస్తాము అన్నారు. ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. వాటిని ఇంకా పెంచవలసిన అవసరం ఉంది. నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించవలసిన అవసరం ఉంది. సబ్సిడీ విషయంలో కూడా ఈ సంవత్సరం చాలా పెద్ద ఎత్తున మీరు ఇచ్చిన స్టేట్‌మెంట్ ప్రకారం చాలా పెద్ద క్వాంటిటీలో సీడ్స్ సప్లయ్ చేస్తున్నారు.

వర్షాభావ పరిస్థితులలో ఉన్న ప్రాంతాలలో ముఖ్యంగా ఈనాడు ఉన్నటువంటి తెలంగాణా జిల్లాల్లో మహబూబ్‌గర్, రంగారెడ్డి, నల్గొండ, మెదక్ ఇంకా కొన్ని రాయలసీమ జిల్లాల్లో కాని ఆముదం, జొన్నలు చాలా ప్రధానమైన పంటలు. ఇలాంటి పంట విత్తనాలపైన ఈ సంవత్సరం సబ్సిడీ ఇవ్వలేకపోయాము. ఇప్పటికైనా అవకాశం ఉంటే రైతు విత్తుకున్నా సరే ఆ రైతులు విత్తుకున్నటువంటి ఏదైతే వైశాల్యం ఉంటుందో, ఆ విస్తీర్ణం ప్రకారంగా ఇప్పటికైనా రైతుకు సబ్సిడీ ఇవ్వడానికి ప్రయత్నం చేయాలి . ఎందుకంటే గత 3, 4 సంవత్సరాలుగా విపరీతమైన కరవు ఉంది. ఏ రైతు కూడా విత్తనం దాచుకునే పరిస్థితి లేదు. ప్రతి రైతు విత్తనం కొన్నాడు తప్ప స్వంత విత్తనాలు లేవు కాబట్టి అలాంటి రైతుకు సబ్సిడీ ఇవ్వడానికి ప్రయత్నం చేయాలి. ముఖ్యంగా ఆముదం పైన, జొన్నల పైన, మొక్క జొన్నల పైన సబ్సిడీ ఇవ్వవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

నేను కోరేది ఎరువులు కాని, పురుగుమందులు కాని ప్రభుత్వ శాఖల తరఫున రైతుకు సప్లయ్ చేస్తే బాగుంటుంది. ఎందుకంటే ఇవ్వాళ అగ్రికల్చర్ ఆఫీసర్స్ దగ్గరకు ఒక రైతు పోయి నా చేలో ఈ పురుగు పడింది, చేనుకు ఈ రోగం వచ్చింది అంటే సరైన ప్రిస్క్రిప్షన్ ఇచ్చే అవకాశం అ వ్యవసాయ అధికారికే ఉంటుంది. అదే డిపార్టుమెంటు తరఫున పురుగుమందు సప్లయ్ చేస్తే నకిలీ ఉండి నాణ్యమైన పురుగు మందులు రైతులకు సప్లయ్ చేయలేరు. అందుకని ప్రభుత్వం ఆ విధంగా ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంది అన్న మాట మనవి చేస్తున్నాను.

పరపతి విషయంలో దేవేందర్ గౌడ్ గారు ఈ రాష్ట్రం మొత్తానికి రు.25 వేల కోట్లు అవసరం అవుతుంది అన్న మాట వారి అంచనాల ప్రకారం చెప్పారు. నాకు అందిన సమాచారం ప్రకారం రు.25 వేల కోట్లు కాదు. రు.36 వేల కోట్లు అవసరం అవుతుంది ఈ రాష్ట్రంలో ఉన్న రైతులకు అప్పులు ఇవ్వదలచుకుంటే అన్న మాట మనవి చేస్తున్నాను. గత సంవత్సరం మీ టార్గెట్ రు.9 వేల కోట్లు ఉంది. కాని రు.6 వేల కోట్లు కూడా రైతాంగానికి ముట్ట లేదు. అటువంటిది ఈ సంవత్సరం ఈ ప్రభుత్వం రాగానే రు.12 వేల కోట్లు నేషనలైజ్డ్ బ్యాంక్స్ నుంచి ఇప్పించాలని, రు.3 వేల కోట్లు కో ఆపరేటివ్ బ్యాంక్స్ నుంచి తీసుకురావాలని ఆ రు. 15 వేల కోట్లను రైతులకు రుణ సదుపాయం కల్పించడానికి ప్రయత్నం చేస్తున్నారు. అది కూడా సరిపోదు. ఇంకా రు.20 వేల కోట్లకు పైబడి ఈనాడు రైతు ప్రైవేటు అప్పుల పైన ఆధారపడుతున్నారు. అలాంటి ప్రైవేటు అప్పుల పైన ఆధారపడకుండా చేయాలి. ఎందుకంటే రైతు ఎక్కడైతే ప్రైవేటు అప్పులు తెచ్చుకుంటాడో అక్కడ విపరీతమైన వత్తిడులకు లోనవుతున్నాడు. పంటలు లేకపోవడం, వర్షాభావ పరిస్థితులు, ఇంకా అనేక కారణాల వల్ల ---
మ.1.40

(అంతరాయం)

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, ఎక్కడి నుండి ఫిగర్స్ కోట్ చేస్తున్నారో చెప్పమనండి?

MR. SPEAKER: Chinna Reddy garu, you please continue.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: ముందు వారిని చెప్పమనండి. He is totally misquoting the figures.

MR. SPEAKER: Minister will reply to that.

DR.G.CHINNA REDDY: I am not misquoting. You go through the Statement. In the Statement, the Hon'ble Minister for Agriculture has mentioned that last year, you have given only Rs.7,000 crores and odd worth loans to farmers. You go through the Statement.

SRI T. DEVENDAR GOUD: Let me go through it.

MR. SPEAKER: Please sit down, Devender Goud Garu. Chinna Reddy Garu, please continue.

(అంతరాయం)

MR. SPEAKER: Please continue.

డా. జి. చిన్నారెడ్డి: అధ్యక్షా, అందుకని నేను కోరేదేమిటంటే ..........

శ్రీ టి. దేవేందర్ గౌడ్: 7900 కోట్లు లాస్ట్ ఇయర్ ఇచ్చినటువంటి ఫిగర్స్ ఉన్నాయి.

DR. G. CHINNA REDDY: What was your target? You tell me.

MR. SPEAKER: Please continue.

DR. G. CHINNA REDDY: Your target was more than Rs.9,000 crores.

(తెలుగు దేశం పార్టీకి చెందిన శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి చే అంతరాయం)

డా జి. చిన్నారెడ్డి: ఊరుకోవయ్యా! నీకు ఏమి తెలుసు?

(అంతరాయం)

MR. SPEAKER: Chinna Reddy Garu, don't get disturbed.

శ్రీ జి. చిన్నారెడ్డి: అధ్యక్షా, అందకని ప్రైవేట్ వడ్డీలు తగ్గించడానికి ప్రయత్నం చేయవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. రైతు ఆత్మహత్యలకు కారణాలు చూస్తే, ముఖ్యంగా వరంగల్, మెదక్ అదే మాదిరిగా కరీంనగర్ ప్రాంతాలలో చూస్తే ప్రైవేట్ వడ్డీ వ్యాపారస్తులు పెట్టేటువంటి బాధలు తట్టుకోలేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అది వాస్తవం. అందుకని ఈ ప్రైవేట్ వడ్డీల జోలికి పోకుండా రైతును ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందని మనవి చేస్తున్నాను. తరువాత రైతుకు కావలసినటువంటి విత్తనాలు కాని ఎరువులు కాని పురుగు మందులు కాని అధునాతన పరికరాలను కాని ప్రభుత్వం తరుపున ఇవ్వడానికి మార్కెట్‌యార్డ్‌ను ఒక నోడల్ ఏజెన్సీగా చేసుకొని ఆ మార్కెట్ యార్డ్‌లో ఒక అగ్రో సర్వీస్ సెంటర్‌ను ప్రతి మండలానికి

పెట్టుకోగలిగితే రైతులకు మేలు కలుగుతుంది. నకిలీ విత్తనాల బాధనుండి మనం తప్పించిన వాళ్లమవుతాము. రైతుకు సకాలంలో బ్యాంకు నుండి డబ్బు ఇచ్చినా కూడా ఆ డబ్బు సద్వినియోగం కాకపోవచ్చు. కాబట్టి మనం విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు వస్తు రూపంలో రైతులకు ఇవ్వగలిగితే ఉపయోగం ఉంటుంది. తరువాత విషయానికి వస్తే ఈనాడు వ్యవసాయ అధికారులకు ట్రైనింగ్ ఇస్తాము అనే మాట చెప్పడం జరిగింది. కేవలం ట్రైనింగ్ ఒక్కటే సరిపోదు. వ్యవసాయ రంగంలో చాలా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. నాలుగు వేల పోస్టులు మంజూరు అయితే రెండు వేల పోస్టులు ఖాళీగా ఉన్న సంధర్భాలు ఉన్నాయి. అందుకని అలాంటి పోస్టులను వెంటనే భర్తీ చేయవలసిన అవసరం ఉంది. విశ్వవిద్యాలయాలలో ఏదైతే అధునాతన రీసర్చ్ జరుగుతుందో అలాంటి రీసర్చ్ ల్యాబ్ నుండి ల్యాండ్‌కి రాకుండా పోతుంది. కొన్ని దేశాలలోని యూనివర్శిటీలలో ప్రొఫసర్స్ కాని సైంటిస్టులు కాని వాళ్లకు కొంత కాలం డిపార్ట్‌మెంట్‌లో రైతులతో కలసి పనిచేసే అవకాశం ఇస్తారు. మన స్టేట్‌లో ప్రయోగాత్మకంగా యూనివర్సిటీ నుండి సైంటిస్టులు కాని ప్రొఫెసర్స్ కాని డిపార్ట్‌మెంట్ ఛేంజ్ చేసి డిపార్ట్‌మెంట్ లో ఉన్నటువంటి ఉన్నతాధికారులతో కొంత మందిని యూనివర్సిటీకి రీసర్చ్ కోసం పంపిస్తే ఫీల్డ్‌లో ఉన్నటువంటి ప్రొబ్లమ్స్ మనం ల్యాబ్‌కి తీసుకురావలసిన అవకాశం ఉంటుంది. . దాని తరువాత ఇన్సూరెన్స్ విషయంలో ఈరోజు ప్రీమియం ఏదైతే కోటి ఆరు లక్షల భూకమతాలు ఉంటే అందులో కోటి కమతాలు చిన్న సన్నకారు రైతులు ఉన్నారు. కేవలం ఆరు లక్షలు మాత్రమే పెద్ద రైతులు ఉండే విషయాన్ని చూస్తున్నాము. ఈ చిన్న సన్నకారు రైతులను ఆదుకోడానికి వర్షాభావ పరిస్థితులలో వ్యవసాయ ప్రతికూల పరిస్థితులలో పంట నష్టపోయినా కూడా ఇన్సూరెన్స్ ద్వారా వీళ్లకు రా వలసిన లాభం రావడానికి రైతులకు ప్రీమియం కట్టే దశలో లేరు కాబట్టి కేంద్రరాష్ట్రప్రభుత్వాలు ఈ ప్రీమియంను భరించగలిగితే రైతులకు సహాయం కలుగుతుంది. దాని తరువాత ఈ వర్షాభావ పరిస్థితులలో ఈరోజు బయో డీజిల్ పైన ముఖ్యమంత్రి గారు చాలా పర్యాయాలు దాని పైన ఎక్కువ శ్రద్ధ చూపారు. ఈ వర్షాభావ పరిస్థితులలో ఉన్నటువంటి రాయలసీమ జిల్లాలలో అదే మాదిరిగా తెలంగాణాలో కొన్ని జిల్లాలను ఎంపికచేయడం జరిగింది. ఈ జిల్లాలలో మెదక్‌ను కూడా చేరిస్తే బాగుంటుంది. మెదక్‌లో వర్షాభావం చాలా తక్కువగా ఉంది. ప్రస్తుత సంవత్సరంలో రైతుల ఆత్మహత్యలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఈ బయో డీజిల్ ప్లాంటేషన్‌కు మెదక్‌ని కూడా చేరిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. కేవలం అయిదు వారాలలో రైతుకు గట్టి ధైర్యం ఈ ప్రభుత్వం ద్వారా వచ్చింది, నాకు అండ ఈ ప్రభుత్వం ఉందనేలా రైతు రాజ్యాన్ని స్థాపించింది. కోరిన ప్రభుత్వం ఏర్పడింది అనే ధైర్యం ఉంది కాబట్టి భవిష్యత్తులో పెండింగ్ ప్రాజెక్టుల విషయంలో కాని ఉచిత విద్యుత్ విషయంలో కాని వీటన్నింటిని అమలు చేస్తే బాగుంటుంది. వ్యవసాయం అభివృద్ధి చెందితే వ్యవసాయాధారిత రంగాలు అభివృద్ధి చెందుతాయి. రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుంది. ఆంధ్రప్రదేశ్ ఒక హరిత ప్రదేశ్‌గా మారుతుందని తమరి ద్వారా తెలియజేస్తూ ముగిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: చాలా మంది సభ్యులు మాట్లాడారు. కాబట్టి I request the Minister to reply. ఆ తరువాత ఒకటి రెండు క్లారిఫికేషన్స్ Members who have not availed the opportunity. రిపిటిషన్ కాకుండా చెప్పిన విషయాలు చెప్పకుండా మీరు అడిగినదానికి మినిస్టర్ స్పెసిఫిక్‌గా క్లారిఫికేషన్ ఇస్తారు. మినిస్టర్‌ది అయ్యాక ఒకటిరెండు క్లారిఫికేషన్స్ ఏమైనా అవసరం అనుకుంటే , I will definitely come to you.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు దేవేందర్ గౌడ్ గారు, నోముల నర్సింహయ్య గారు, చిన్నా రెడ్డి గారు అనేక సూచనలు చేశారు. రైతుకు ఏ విధమైనటువంటి చర్యలు తీసుకుంటే బాగుంటుందో అనే విషయాలు చెప్పారు. మూడు శాతం వడ్డీతో రైతులకు రుణాలు ఇవ్వాలన్నారు. ఖచ్చితంగా అప్రొప్రియేట్ టైంలో ఇవ్వడం జరుగుతుంది. We will not go back. రైతు మిత్ర సంఘాలకి పరపతి పెంచాలి, స్ట్రెంగ్తెన్ చేయాలన్నారు. Already we have initiated such activity. ముఖ్యమంత్రి గారు కూడా ఎస్.ఎల్.బి.సి మీటింగ్‌లో రైతు మిత్ర సంఘాలని ఇంకా బలోపేతం చెయ్యాలని, ఛీఫ్ సెక్రటరీ గారు ఆ మీటింగ్‌లో పాల్గొన్నప్పుడు వాళ్లను అడగడం జరిగింది. ఆ విధంగా చేస్తాం. అదే విధంగా ఆత్మహత్యలు, దాని ప్యాకేజ్ గురించి

ఏదో మాట్లాడాలని వారు అనుకున్నారు, మన విధానాలను బట్టి ఖచ్చితంగా వాళ్లకు ఇవ్వాలని, ఏదో పూర్తి చేస్తారని అనుకున్నాం కాని he could not complete. రెండవది .......

(అంతరాయం)

మా ప్రభుత్వం వచ్చిన తరువాత చిల్లీస్‌కు మద్దతు ధర లేకుండా పోతే మార్క్‌ఫెడ్ ఇంటెర్వెన్షన్‌తో దీనిని కూడా గ్రోయర్స్‌కు అరవై రెండు కోట్ల రూపాయలతో మేము ఆ చిల్లీస్ ప్రొడ్యూస్ చేసినటువంటి రైతుల యొక్క ..........

(అంతరాయం)

అధ్యక్షా, లో ఓల్టేజ్ గురించి చెప్పారు. ఈరోజు లో ఓల్టేజ్ సమస్య లేకుండా డిపార్ట్‌మెంట్ సిస్టమ్‌ను తరువాత ట్రాన్స్‌ఫార్మర్స్, సబ్‌స్టేషన్స్‌ని స్ట్రెంగ్తెన్ చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. సీడ్ యాక్ట్ గురించి వాస్తవమే. నకిలీ విత్తనాలపై సభ్యులు ఆందోళన చేస్తున్నారు, దాని గురించి ప్రత్యేక చర్యలు తీసుకుంటాము. అందుకోసం మేము కేంద్ర వ్యవసాయ శాఖా మాత్యులతో మాట్లాడాము, వారు కూడా చాలా పోజిటివ్‌గా స్పందించారు. దీనిని మళ్లీ పరిశ్యు చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. అదే విధంగా గతంలో అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌లో ఇంటర్మీడియేట్ చదువుకున్న వారు, బి.ఏ చదువుకున్న వారు వ్యవసాయం అంటే తెలియని వారిని నియమించడం జరిగింది. వాటి మీద ప్రభుత్వం సరైన చర్యలు తీసుకుంటుంది. క్రాపింగ్‌కు రైతుకు ఇప్పుడున్నటువంటి విధానం చాలా వ్యతిరేకంగా ఉంది. దానిని కూడా పరిశీలించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

**మ.1.50**

తరువాత సీడ్ ఫార్మ్స్ అనే వాటిని పూర్తిగా క్లోజ్ చేశారు. వాటిని స్లోగా రివైవ్ చేయడానికి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుంది. సీడ్స్ కార్పోరేషన్‌ను స్ట్రెంథన్ చేయవలసిన బాధ్యత ఉంది. ఖచ్చితంగా దానిని స్ట్రెంథన్ చేసి రాబోయే సంవత్సరాల్లో దాని ద్వారా విత్తనాల సరఫరాను ఇంకా ఎక్కువ చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఆముదం విత్తనం గురించి చెప్పారు. మనకు ఇక్కడ ఆముదం, సోయాబీన్ విత్తనం దొరకదు. ఇతర రాష్ట్రాల నుండి మనం తీసుకొని వస్తాం. పెస్టిసైడ్స్, ఫెర్టిలైజర్స్ సరఫరాను ప్రభుత్వమే ఎందుకు చేపట్టకూడదని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఉండేది. దురదృష్టవశాత్తు ఎ.పి. ఆగ్రోస్ పూర్తిగా అస్థవ్యస్థం అయిపోయింది. కాబట్టి దానిని రివైవ్ చేసేందుకు, ఒక ఐఏఎస్ ఆఫీసర్‌ను ఎం .డి. గా వేసి, దానిని స్ట్రెంథన్ చేయాలనే ఆలోచనతో గౌరవ ముఖ్యమంత్రిగారు ఉన్నట్లుగా స్పష్టంగా తెలుస్తున్నది. చాల పోస్టులు ఖాళీగా ఉన్నాయి, వాటిని ఫిల్ అప్ చేయమన్నారు. ఖాళీ పోస్టులను భర్తీ చేయాలన్నదే ప్రభుత్వ విధానం కూడా. Priority will be given to Agriculture Department అనే దాంట్లో సంశయం లేదు. Land to Lab అన్నది నిజమే. గత కొన్ని సంవత్సరాలుగా బాగా బ్రేక్ వచ్చింది. యూనివర్సిటీలో కూడా గత సంవత్సరన్నర నుండి వి.సి. లేడు. అక్కడ బోర్డ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ కూడా లేదు. వెంటనే దానిని ఏర్పాటు చేయాలని గౌరవ సభ్యులు చిన్నారెడ్డిగారు సూచించారు. యూనివర్సిటీలో ఉన్న వారిని డిపార్టుమెంట్‌కు, డిపార్టుమెంట్‌లో ఉన్నవాళ్లను యూనివర్సిటీకి పంపి మొత్తం ఈ విస్తరణ కార్య క్రమాలు ఏవయితే ఉన్నాయో, అందులో దానిని వాడుకుంటామని మనవి చేస్తున్నాను. బయోడీజల్‌కు సంబంధించి మెదక్ జిల్లాను కూడా ఇన్‌క్లూడ్ చేయమన్నారు. మొన్ననే దానికి సంబంధించిన రిప్రజెంటేషన్‌ను ముఖ్యమంత్రిగారికి కూడా ఇవ్వడం జరిగింది. దానిని కన్సిడర్ చేస్తామని మొన్ననే రైతులకు కూడా చెప్పడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ : క్లారిఫికేషన్స్ అడగండి. వెంకటరెడ్డిగారు స్పెసిఫిక్‌గా అడగండి.

శ్రీ చాడా వెంకటరెడ్డి : మంత్రిగారు పెద్ద స్టేట్‌మెంట్ ఇస్తే, దాని మీద మాట్లాడటానికి మాకు అవకాశం ఇవ్వకుండా, ఇలా చిన్న చూపు చూడటం చాలా బాధాకరంగా ఉంది. మేము కొత్త వాళ్లమని చూస్తున్నారు, మాకు ఎక్స్‌పీరియన్స్ లేదనే భావం కరెక్టు కాదు. ....

మిస్టర్ స్పీకర్ : టైమ్ అడ్జస్ట్ చేసే ప్రయత్నంలో ఉన్నాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి : ఇందాక నుంచి టైమ్ ఎలా వృథా అయిందో తెలిసిందే. ఆ సైడ్ నుండి, ఈ సైడ్ నుండి సభా సంప్రదాయాలను ఏ విధంగా పక్కకు మళ్లించారో తెలిసిందే. దయచేసి మాకు సరైన గుర్తింపు ఇస్తే బాగుంటుందని కోరుతున్నాను.

అధ్యక్షా, ప్రధానంగా వ్యవసాయానికి సంబంధించి మాకు అనేక అనుభవాలున్నాయి. దానికి సంబంధించి చెప్పడానికి వీల్లేని పరిస్థితి ఉంది. మంత్రిగారు చాల స్పష్టంగా వివరంగా ఇందులో పొందుపరిచారు. వ్యవసాయ పంపుసెట్లు, ఉచిత విద్యుత్ గురించి ప్రభుత్వం తీసుకున్న చర్యల పట్ల ప్రభుత్వాన్ని ఇంతకు ముందే అభినందించాము. నేను చెప్పేదేమిటంటే, విద్యుత్‌కు సంబంధించి వారు ఏమి చెపుతున్నారు–– లోఓల్టేజ్ లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పుడు ఏ కొంచెం వర్షాలు పడ్డా బావుల్లోకి నీరు చేరే అవకాశం ఉంది. అయితే ఒక్కొక్క ట్రాన్స్‌ఫార్మర్ కెపాసిటీ 100 హెచ్.పి. ఉంటే, దాని మీద 200 హెచ్.పి. వరకు అనాథరైజ్డ్ కనెక్షన్స్ ఉన్నాయి. ఇప్పుడు ఉచిత విద్యుత్ అన్నప్పుడు ఒక రకంగా క్రమబద్ధీకరణ చేయడానికి చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. దానిని ఆషామాషీగా చేసే పరిస్థితి లేదు. విద్యుత్ బకాయిలు రద్దు చేశారు, చాలా సంతోషం . అయితే దానిని సరైన పద్ధతిలో చేయకపోతే మళ్లీ మనం అదే రైతుల నుండి వ్యతిరేకత ఎదుర్కోవలసి వస్తుందని నేను అభిప్రాయపడుతున్నాను.

ముఖ్యంగా ఈ స్టేట్‌మెంట్‌లోని విషయాలకు సంబంధించి చూస్తే, విత్తనాలకు సంబంధించి కరవు ప్రాంతాల్లో కనీసం సబ్సిడీ పైన విత్తనాలు ఇచ్చే ఆలోచన లేకపోతే బాధాకరం . మొన్న ముఖ్యమంత్రిగారిని మేము కలిసినపుడు చెప్పడం జరిగింది. ప్రధానంగా తెలంగాణా మెట్ట ప్రాంతాల్లో ఎక్కువుగా మొక్కజొన్న, ఆముదం వేసుకుంటారు. ఇలాంటి మెట్ట పంటలకు అయినా 50 శాతం సబ్సిడీతో విత్తనాలు సరఫరా చేస్తే, రైతులకు ఉపశమనం కల్గుతుంది. ఎందుకంటే ఇప్పుడేమో రైతులకు ప్రయివేట్ అప్పులు పుట్టే పరిస్థితి లేదు. ఏమైనా బ్యాంకులపైనే ఆధారపడే పరిస్థితి ఉంది. బయట నుండి తెచ్చుకునే పరిస్థితి లేదు.

అదే విధంగా వ్యవసాయ శాఖను ప్రక్షాళన చేయవలసిన అవసరం ఉంది. మంత్రిగారు చెప్పారు మొత్తం వేకన్సీలను భర్తీ చేస్తామన్నారు. వాటిని వెంటనే భర్తీ చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని నేను అభిప్రాయపడుతున్నాను. ఇప్పుడు వ్యవసాయ శాఖ ఎవరి అధీనంలో ఉంది, ఎక్కడ పనిచేస్తున్నదో అర్థం కాని పరిస్థితి ఉంది. వ్యవసాయ శాఖను పూర్తిగా స్థానిక సంస్థల పరిధిలోనికి తీసుకొని వచ్చి, తద్వారా జవాబుదారీతనాన్ని పెంచడానికి చర్యలు తీసుకుంటే బాగుంటుందనేది నా అభిప్రాయం . వ్యవసాయ శాఖను ప్రక్షాళన చేయడానికి, రైతులకు సలహాలు ఇవ్వడానికి, సాంకేతికపరమైన సూచనలు ఇచ్చే దానికి , ఏ ఊరును ఎప్పుడు ఎక్కడ సందర్శించాలని తెలిపే టైమ్ టేబుల్ ఏర్పాటు చేసి, ఆ రకంగా రైతులను ఆదుకోనే విధంగా వ్యవసాయ శాఖను తీర్చిదిద్ద వలసిన అవసరం ఉందని అభిప్రాయ పడుతున్నాను.

అలాగే పంటల బీమా పథకం విషయానికి వస్తే, గ్రామాల వారీగా అన్నారు. మీకు తెలుసు ఒక గ్రామంలో ఒక దిక్కు వర్షం పడితే, మరొక దిక్కు వర్షం పడదు. అందువల్ల సర్వే నంబరు వారిగా పంటల బీమా పథకం అమలు చేయడం సమంజసంగా ఉంటుంది. దానిపైన మీరు సరైనటువంటి సమాచారం ఇస్తే బాగుంటుంది.

అప్పులకు సంబంధించి నిన్ననే మారటోరియం విధిస్తూ బిల్లు పాస్ చేయడం జరిగింది. ఇప్పుడు ప్రధానంగా రైతులు బ్యాంకులపైనే ఆధారపడే పరిస్థితి ఉంది. నూటికి డెభై శాతం మంది రైతులు ఏదో రకంగా ప్రయివేట్‌గా బంధువుల దగ్గరనో, లేదా తమ పలుకుబడి ఉపయోగించి తెచ్చుకోవడమో ఇప్పటి వరకు చేసేవారు. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదు. కాబట్టి మీ ద్వారా కోరేదేమిటంటే, తప్పనిసరిగా ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదిక మీద బ్యాంకుల నుండి ఋణాలు మంజూరు అయ్యేటట్లు చూడాలి. మొన్ననే మేము కరీంనగర్‌లో బ్యాంకర్లతో సమావేశమయ్యాం . అందులో వారి ఆలోచన ఎట్లా ఉందంటే, ఏదో ఇస్తామని చెప్పారు తప్ప, ఆచరణలో ఇచ్చే పరిస్థితి కనబడటం లేదు. కాబట్టి దానికి సంబంధించి ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకోవాలి. ఏదయితే రైతులకు మేలు చేయాలని, రైతుల సంక్షేమం కోసం పాటుపడాలనే ఆకాంక్ష ఉందంటూ స్టేట్‌మెంట్ ఇచ్చారో దానిని మేము పూర్తిగా బలపరుస్తున్నాము. కాకపోతే, దీనిని ఆచరణలో తీసుకొని రావడానికి చర్యలు తీసుకోవాలి. ఆచరణ లేని సిద్ధాంతం గుడ్డిది. అందువల్ల నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను తప్పనిసరిగా ఇలాంటి సమస్యలపైన స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

సీడ్స్‌కు సంబంధించి ఎ.పి. సీడ్స్ కార్పోరేషన్, ఆగ్రో ఇండస్ట్రీస్ ప్రభుత్వ రంగంలో ఉండి పనిచేస్తుండేవి. అయితే ఇప్పుడు అనేక ప్రయివేట్ సీడ్ ఫార్మ్స్ వచ్చాయి. ఒకసారి మార్కెట్‌లోకి తీసుకొని వచ్చిన ధాన్యాన్నే కొని, తిరిగి దానిని ప్రాసెసింగ్ యూనిట్‌కు తీసుకొని వచ్చి, శుద్ధిచేసి, లేబుల్ వేసి, సర్టిఫైడ్ సీడ్ అని చెప్పి అమ్ముతున్నారు. ఇటువంటి నకిలీ విత్తనాల సరఫరాను నియంత్రించకపోతే మనం రైతులకు మేలు చేయలేము. కాబట్టి మేలిరకం విత్తనాలు సరఫరా చేసేందుకు ప్రభుత్వం పూనుకోవాలి. ప్రయివేట్ సీడ్ ఫార్మ్స్ మీద వ్యవసాయ శాఖాధికారులు అజమాయిషీ చేసేటట్లు చేసి, ప్రాసెసింగ్ యూనిట్స్ దగ్గర ఎవరు పనిచేస్తున్నారు, గ్రోయింగ్ ఎక్కడ చేస్తున్నారు, అసలు దీనికి సంబంధించి ఫౌండేషన్ సీడ్ ఎలాంటిది అని పరీక్షించే విధంగా చర్యలు తీసుకోకుండా, రైతులకు మేలు చేస్తామని చెప్పడం కరెక్టు కాదు. మేలి రకం విత్తనాలు సరఫరా చేయడానికి ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంది. అదే విధంగా నూనెగింజలు, పప్పు ధాన్యాలు, ఆయిల్ పామ్ పంటలకు సమగ్రమైన పంటల పథకాన్ని తీసుకొని వస్తామని చెప్పారు. చాలా సంతోషం . కేంద్ర ప్రతిపాదిత పథకాలను అమలు చేయడానికి ప్రయత్నం చేయాలని నేను మీ ద్వారా కోరుతున్నాను.

అలాగే క్రిమిసంహారక మందులకు సంబంధించి వారు చెప్పారు. మేము కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో చూశాం, అవాంట్ అనే క్రిమిసంహారక మందుకు గిరాకీ పెరిగిపోయి, వరంగల్‌లో లాఠీఛార్జ్ జరిగి, రైతులు దెబ్బలు తిన్న సంఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. ఇటువంటి మందులను బహుళ జాతి కంపెనీలు తయారుచేసి, లాభాలు ఆర్జించడానికి అనేక పద్ధతులను,ప్రయత్నాలను సాగిస్తున్నాయి. వాటిలో కల్తీ బాగా ఉన్న పరిస్థితి ఉంది. ధరలేమో విపరీతంగా ఉన్నాయి. కాబట్టి అటువంటి కంపెనీలను శాసించడానికి, నియంత్రించడానికి క్రిమిసంహారక మందులకు సంబంధించి ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. 29,400 క్వింటాళ్ల మొక్కజొన్న విత్తనాలను సరఫరా చేయడానికి సంకల్పించామన్నారు. అసలు ఈ 29,400 క్వింటాళ్ల మొక్కజొన్న విత్తనాలు ఎక్కడ ఉన్నాయి? ఎవరి ద్వారా సరఫరా జరుగుతున్నది? ఇలాంటి విషయాలపై క్లారిటీ ఉంటే, మేము కూడా ప్రజలకు చెప్పడానికి వీలవుతుంది. అంచేత ఈ కరవు ప్రాంతాలకు, మెట్ట ప్రాంతాలకు ప్రాధాన్యం ఇవ్వాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఇ.రాజేందర్ : అధ్యక్షా, స్టేట్‌మెంట్‌లో ఎరువుల సబ్సిడీకి సంబంధించి నత్రజనికి మాత్రమే ఇవ్వడం జరిగింది. భాస్వరం, పొటాషియంకు ఇవ్వడం లేదు. వాటికి ఇవ్వకపోవడం వల్ల, ఇంబ్యాలన్స్ బాగా పెరిగి, పంటల దిగుబడి బాగా తగ్గిపోయే పరిస్థితి ఉంది. కాబట్టి ఈ విషయాన్ని కూడా ప్రభుత్వం మెన్షన్ చేయాలి. రెండవది, ఇంతకు ముందు మీరు చెప్పినట్లుగా రాళ్ల వాన పడినపుడు, ఒక గ్రామంలో ఒక భాగంలో రాళ్ల వాన పడుతుంది, ఇంకో దిక్కు పడకపోవచ్చు. కాబట్టి అలా కాకుండా సర్వే నంబర్ల వారీగా ఇన్స్యూరెన్స్ పథకాన్ని అమలు చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

రెండవది, పౌల్ట్రీ రంగం కూడా వ్యవసాయంలో ఒక భాగమే. కాని దాని గురించి ప్రభుత్వం మెన్షన్ చేయలేదు. ఈనాడు వ్యవసాయ రంగం ఏ విధంగా అయితే వెనకాముందు ఆడుతున్నదో, అదే విధంగా పౌల్ట్రీ రంగం ఈనాడు దుర్భర పరిస్థితిలో ఉంది. కాబట్టి ఇప్పుడు వ్యవసాయ రంగానికి ఏ విధంగా అయితే ప్రాధాన్యత ఇచ్చి చర్యలు తీసుకుంటున్నారో, అదే విధంగా పౌల్ట్రీ రంగం ఎదుర్కొంటున్న సమస్యల గురించి కూడా మెన్షన్ చేసి, తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. (కం )
మ.2.00

ఇక స్టాఫ్ విషయానికి వస్తే, అగ్రికల్చర్ డిపార్టుమెంటు చాలా గొప్పది. దాని మీద ప్రజల జీవన విధానం ఆధారపడి ఉంది. కాంట్రాక్టు బేసిస్ మీద ఎపాయింటుమెంట్సు చేస్తామని అన్నారు. ఆ విధంగా కాక పెరమనెంటు బేసిస్ మీద ఎపాయింట్ చేయాలని కోరుతున్నాను. ఎన్ని చెప్పినప్పటికీ ఆచరణ అనేది చాలా ముఖ్యం . వీటిని ఆచరించడానికి యంత్రాంగాన్ని సమాయత్తం చేయాలి.

శ్రీమతి కె. సుజాతమ్మ (డోన్): అధ్యక్షా, ప్రభుత్వం ఏర్పాటు కాగానే ఉచిత విద్యుత్తును ప్రకటించడం హర్షించ తగ్గం విషయం . అధ్యక్షా, మీ ద్వారా కొన్ని సూచనలు ఇవ్వదలచుకున్నాను. మా కర్నూలు జిల్లాలో టమాటా అధికంగా పండుతుంది. అయితే ఈ పంటకు గిట్టుబాటు ధర లేదు. అందువల్ల ఈ పంటను రోడ్ల మీద పడవేస్తున్నారు. దీనికి ఇన్సూరెన్సు కూడా లేదు. చిన్నకారు నుంచి పెద్దకారు రైతుల వరకు అందరకూ కావలసిన పంట ఇది. కాబట్టి దీనికి జ్యూస్ ఫ్యాక్టరీ ఒకటి ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఇచ్చే విద్యుత్తును నిరంతరాయంగా లోఓల్టేజ్ లేకుండా ఇవ్వాలి. ఎలాంటి నదులూ కాలువలూ కూడా లేని మా డోన్ నియోజకవర్గంపై వ్యవసాయ విధానంలో ప్రత్యేకమైన శ్రద్ధ వహించి తగిన ప్రాముఖ్యత ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ డి నరేంద్ర కుమార్(పొన్నూరు) : అధ్యక్షా, వ్యవసాయ శాఖా మంత్రి గారిని అడుగుతున్నాను. వ్యవసాయ సీజన్ మొదలవుతోంది. వ్యవసాయం మొదలు కావాలంటే రైతుకు కావలసింది సాగు నీరు. ఇటువంటి సాగు నీరు మీద ప్రభుత్వం ఏమి ఆలోచిస్తోంది? గౌ. మంత్రి గారి సమాధానంలో కృష్ణా వెస్టర్న్ డెల్టా, నాగార్జున సాగర్ రైట్ కెనాల్ .....

(Interruptions from Congress members)

MR.SPEAKER: Mr. Narendra Kumar, please don't get distracted. If you don't want to utilise the opportunity, it is O.K. But I gave you the chance to speak.

శ్రీ డి. నరేంద్ర కుమార్ : స్పీకర్ సార్, వ్యవసాయం మీద సమగ్రంగా గౌ.మంత్రి గారు చెప్పారు. వారిచ్చిన స్టేట్‌మెంట్‌లో కృష్ణా వెస్టర్న్ డెల్టా , కృష్ణా డెల్టా, నాగార్జున సాగర్ సిస్టం పరిస్థితులను మేము గమనిస్తున్నామని అన్నారు. దాని మీద అడుగుతున్నాను. ఎందుకంటే ఏ ప్రభుత్వమైనా మారవచ్చు. ఎవరైనా రావచ్చు. వ్యవసాయ సీజను మొదలు అయినపుడు ముఖ్యంగా సాగునీరు వంటి వాటికి సంబంధించిన సమస్యల మీద ప్రభుత్వాలు దృష్టి పెట్టాలి. ప్రభుత్వ పరంగా ఏ ఏ ప్రాజెక్టులు ఉన్నాయో వాటిని, ముఖ్యంగా గత సంవత్సరం అనుభవాలను దృష్టిలో పెట్టుకుని, కృష్ణా డెల్టాలో, నాగార్జున సాగరు ఆయకట్టులో

నీళ్లు ఎప్పుడిచ్చేలా ఆలోచన చేస్తున్నారు? రైతాంగం కన్‌ఫ్యూజన్‌లో ఉన్నారు. నీళ్లిస్తారన్న అపోహలో ఉన్నారు. కాబట్టి నీళ్లెప్పుడిస్తారో తెలియజేయాలి.

రైతుల ఆత్మహత్యల మీద మంత్రి గారు స్టేట్‌మెంటు ఇచ్చారు. రోశయ్య గారు ఒక మాట చెప్పారు. ఈ ప్రభుత్వం ఉరి వేసుకున్న వారికి లక్షన్నర రూపాయలిస్తున్నామని అన్నారు. నేను అడుగుతున్నాను, 481 మంది ఈ రాష్ట్రంలో ఆత్మహత్యలు చేసుకుంటే, ఈవేళ కారణాలు విశ్లేషిస్తున్నాము. ఈవేళ పత్రికలో ఒక స్టేట్‌మెంటు చూశాను. రైతుల ఆత్మహత్యలు తగ్గుతున్నాయన్నారు. కేవలం 112 మంది రైతులు మాత్రమే ఆత్మహత్యలు చేసుకున్నారని చెప్పినట్లు పత్రికలో చూశాను. నేను అడుగుతున్నాను, ఎవరు చనిపోయినా వారు రైతు కుటుంబంలో వారు అవునా కాదా అని చూడాలి. ఈరోజు పత్రికలలో ఆర్టికల్సు వచ్చాయి. చనిపోవడానికి కారణాలు చూస్తే, రైతుల వ్యక్తిగత కారణాలున్నప్పటికీ దిగుబడి లేక, అప్పుల భారం పెరిగిపోయి, వ్యవసాయపరంగానే చనిపోతున్నారు. కాబట్టి, ఇది కేవలం వ్యవసాయానికి సంబంధించిన ఋణ భారం కారణంగా ఆత్మహత్య చేసుకున్నాడా లేదా అని విశ్లేషణ చేయడం సరైనది కాదు. చనిపోయిన వారు రైతు కుటుంబాలకు సంబంధించిన వారైతే, నేను కూడా కొని రిపోర్టులు చూశాను, పొలం అప్పులు తీర్చడానికి తగాదాలు వస్తే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే ...

MR. SPEAKER: Please come to the next clarification. That is already mentioned .

శ్రీ డి. నరేంద్ర కుమార్ : కుటుంబ తగాదాల వల్ల ఆత్మహత్యలు చేసుకున్నారని రిపోర్టులు వస్తున్నాయి. నేను కోరేది, రైతు కుటుంబాల వారు, రైతు కుటుంబాలకు సంబంధించిన వ్యక్తులైతే మీరు ప్రకటించిన ప్యాకేజీని ఇవ్వాలని డిమాండు చేస్తున్నాను.

అలాగే చేనేత కార్మికులు. వీరి గురించి ఎన్నిసార్లు చెప్పినప్పటికీ ఆ అంశం రాలేదు. ఇంకా, విత్తనాల సబ్సిడీ. నేను విజ్ఞప్తి చేసేది, ఈ వేళ ప్రభుత్వం వేరుసెనగ, సోయా చిక్కుడుకు సబ్సిడీ ప్రకటించారు. మంత్రి గారి స్టేట్‌మెంటులో పంట మార్పిడి విధానాన్ని ప్రోత్సహిస్తున్నామని అన్నారు. మిగతా విత్తనాలు – మొక్కజొన్న, సెనగ, జొన్నలు, ఆముదాలు – వీటికి సబ్సిడీ గురించి నిన్న అడ్జర్నుమెంటు మోషను ఇచ్చాము. మిగతా విత్తనాలకు సబ్సిడీ ఇస్తామని మంత్రి గారు ప్రకటన చేయకపోవడం శోచనీయం. ఈవేళ రైతుల వద్ద విత్తనాలు లేవు. రాజశేఖర రెడ్డి గారు ఇంతకు ముందు చెప్పారు – మనసుంటే మార్గాలుంటాయని. దీనిని కూడా మనసులో అనుకోండి. రైతాంగానికి 50 శాతం సబ్సిడీ మీద విత్తనాలు ఇవ్వాలని డిమాండు చేస్తున్నాను.

శ్రీ జి. కిషన్‌రెడ్డి : ఈ రోజు విద్యుత్ లోవోల్టేజి ఉంటోంది. వ్యవసాయ రంగానికి ఎన్ని గంటలు నిరంతరాయంగా విద్యుత్ ఇస్తారో చెప్పాలని కోరుతున్నాను. ఈ రోజు ఉచిత విద్యుత్తు కారణంగా విద్యుత్ మీద నియంత్రణ తగ్గి, ఉపయోగం పెరిగి, లోవోల్టేజీ వచ్చే అవకాశం ఉంది. దాని కారణంగా ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతాయి. అదే కాకుండా రైతులకు సంబంధించిన వ్యవసాయ పంపుసెట్సు విపరీతంగా కాలిపోయే అవకాశం ఉంది. కాబట్టి రైతులు పంపుసెట్లు కారణంగా నష్టపోతే ఆ నష్టాన్ని ప్రభుత్వం భరిస్తుందా? అదే విధంగా కిసాన్ క్రెడిట్ కార్డులు చాలా మందికి లేవు. కిసాన్ క్రెడిట్ కార్డులు ఎప్పటిలోగా రైతులకు అందిస్తారు? ఈ రోజు రాష్ట్రంలో విద్యుత్ కారణంగా సుమారు రూ.500 కోట్లు భరిస్తున్నామని చెబుతున్నారు. వ్యవసాయ పంపుసెట్సుకి సంబంధించి, రూ.1192 కోట్లు ఇస్తున్నామన్నారు. విత్తనాల సబ్సిడీ మీద ఎన్ని కోట్ల టార్గెట్ పెట్టుకున్నారు? రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. పంటల దిగుబడి తగ్గుతూ వుంది. విత్తనాల కోసం ఎన్ని కోట్ల రూపాయల టార్గెట్ పెట్టుకుని సబ్సిడీ ఇస్తున్నారో చెప్పాలని కోరుతున్నాను. ప్రైవేటు విత్తనాల కంపెనీల మీద నియంత్రణ కోసం ఏ రకమైన చర్యలు

తీసుకుంటున్నారు?  మా విత్తనాలు మంచివని చెబుతూ వీటి మీద విపరీతమైన తప్పుడు ప్రచారం చేస్తున్నారు.  వీటిని కంట్రోల్ చేసి, ప్రైవేటు కంపెనీల విత్తనాలు నాణ్యత ఉన్నవా లేనివా అనేది చెప్పాల్సిన అవసరం ఉంది.
ము . 2 .10

విత్తనాల డిమాండ్ ఈ రోజు విపరీతంగా ఉంది .  సీడ్ కార్పొరేషన్ దగ్గర గానీ, ఇతరత్రా గానీ  దానికి అనుగుణంగా గోడౌన్లలో స్టాక్ లేదు .   దీనిని మీట్ కావడానికి  ప్రభుత్వం  ఏ రకంగా ప్రొక్యూర్మెంట్ చేయబోతున్నది అనేది  మీద్వారా కోరుతున్నాను .

శ్రీ జె రత్నాకర రావు :  అధ్యక్షా, గౌరవసభ్యులు అటువైపు నుండి మాట్లాడుతూ,  చనిపోయిన వారందరికీ ఇవ్వాలనే ఆలోచన ఏదయితే చేశారో,  ముఖ్యమంత్రిగారికి మనసుంటే మార్గం  ఉంటుందని అన్నారు .  మరి  ఆనాడు మార్గం  ఏదీ లేదా ? రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే,  వారికి పారితోషికం  ఇవ్వాలని  అడిగితే,  రైతులు డబ్బుకోసం  ఆత్మహత్యలు  చేసుకుంటారు అని  మాట్లాడిన వారు ఇప్పుడు   విధంగా మాట్లాడుతున్నారు  అంటే  ఇంతకంటే అధ్వాన్నమైన  పరిస్థితి ఉందా ?  కరంటు లో వోల్టేజి గురించి మాట్లాడుతున్నారు .  కరంటు మోటార్లు కాలిపోతే డబ్బులు ఇవ్వాలని  మాట్లాడుతునారు ఆనాడు  ఏడు కాదు గదా   ఐదు గంటలు  ఇవ్వలేదు .   వీరు మనసుంటే మార్గం ఉంటుందని మాట్లాడడం విచారకరం .

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి :  అధ్యక్షా, గౌరవసభ్యులు  వెంకట రెడ్డిగారు, రాజేందర్‌గారు, సుజాతమ్మగారు, నరేందర్, కిషన్ రెడ్డిగారు, రత్నాకర రావుగారు  రైతాంగం గురించి మరికొన్ని విషయాలు రెయిజ్ చేయడం జరిగింది .  వీటికి గాను గత ప్రభుత్వం వాటర్ ఫ్రీ యాక్ట్ తెచ్చింది .   కానీ  అది అమలు జరగడంలేదు .  రైతులను  ఒప్పించి  ఏదోవిధంగా  వాటర్ ఫ్రీ  ఇంప్లిమెంట్ చేయడానికి అందరూ ప్రయత్నం  చేయాలి . మెయిజ్ సబ్సిడీ అడిగారు .   తప్పకుండా  సబ్సిడీ ఇస్తాము .   మెయిజ్‌ను  సీడ్ కార్పొరేషన్ ద్వారా  ప్రాసెస్ చేయడం జరుగుతుంది .   ప్రైవేటు కంపెనీల నుండి  నాణ్యమైన విత్తనాలు ప్రొక్యూర్ చేసి  ఇవ్వడం జరుగుతుంది .   మంచి సీడ్స్ ఇవ్వాలని ఉన్నా చాలా ఇబ్బందులు వున్నాయి .    అయినా  మాకు వీలైనంతవరకు ప్రయత్నం చేస్తున్నాము .   క్రిమి సంహారక మందులు , పౌల్ట్రీ ఇబ్బందుల గురించి చెప్పారు .   ఇది చాలా  పాథటికల్.  మదనపల్లె, కర్నూలు మిగిలిన ప్రాంతాలకు ఎన్‌టిడిపి కోరుతూ   జైరాం రమేష్ గారితో కో ఆర్డినేట్ చేస్తున్నారు .   మైసూరు  నుండి కూడా సలహా తీసుకున్నాము .  ఈ టమాటా  నిల్వ చేసుకునే టెక్నాలజీ  ఇంకా రాలేదు కాబట్టి  వాళ్ల సలహా తీసుకుంటున్నాము .  కృష్ణా డెల్టా గురించి చెప్పారు .   వర్షాలు పడ్డప్పుడు ఇది  ఫ్లోను బట్టి వస్తుంది . ఎడ్వాన్స్‌గా ముఖ్యమంత్రిగారు  కర్ణాటక ముఖ్యమంత్రిగారితో మాట్లాడి వీలున్నంతవరకు  మా రైతులకు ఇబ్బంది కలుగని  రీతిలో  ప్రయత్నం చేస్తున్నారు .  ఆత్మహత్యల గురించి చెప్పారు . ప్రభుత్వానికి  చాలా స్పష్టమైన  విధానం దీనిపై ఉంది .      దాపరికం లేదు .  నిన్నటివరకు, ఆర్‌డివో, డిఎస్‌పి, అగ్రికల్చర్  ఎ డి . కూడా ఆత్మహత్య జరిగింది అని తెలిసిన వెంటనే  అగ్రికల్చర్  ఓరియెంటెడా కాదా అని నిర్ధారణ  చేయడం  జరుగుతుంది . దాచిపెట్టవలసిన అవసరం లేదు .   ఇక  ఇక్కడి నుండి ముఖ్యమంత్రిగారు  ఆదేశాలు ఇవ్వడం జరిగింది .   ప్రతిరోజూ  ఎన్ని ఆత్మహత్యలు  జరిగాయనేది పేర్లతో , ప్రెస్‌కు చెప్పాలని నిర్ణయించడం జరిగింది .  నిన్నటి వరకు 118 గా నిర్ధారించడం జరిగింది .   మా విధానాలలో ఎటువంటి మార్పు ఉండదు .    వారందరికీ పరిహారం ఇవ్వడం జరుగుతుంది  అని మనవి చేస్తున్నాను . అన్ని విత్తనాలకు సబ్సిడీ  ఇవాలని గౌరవసభ్యులు  అడిగారు . ఇది   చాలా ముఖ్యమైన విషయం .   ఇప్పుడు అని సీడ్స్‌కూడా సేల్స్ పాయింట్‌కు పోవడం జరిగింది .   మళ్లీ వెనక్కుతీసుకుని రాలేము .  గత ప్రభుత్వమే  కొద్దిగా ముందుచూపుతో  చూడాల్సింది . గెలుస్తామా,  ఓడుతామా అని మీనమేషాలు  ఎంచుకుని , ఏది ఎట్లానన్నా పోనీ  అనే విధానం వలన  ఈ రోజు సీడ్‌పై  ఒక నిర్ణయం తీసుకోలేకుండా  వున్నాము .   పవర్ కూడా  అడిగారు .  7 గంటలు  నుండి  9 గంటలు ఇస్తారా అన్నారు .  గౌరవ ముఖ్యమంత్రిగారు  ఇవన్నీ రేపు ప్రకటిస్తారు .   మెట్టప్రాంతాలలో గ్రౌండ్ వాటర్ మీద, పంపుసెట్లమీద  ఆధారపడిన వారికి  9 గంటలు  నాణ్యమైన  కరంటు ఇవ్వడానికి  ప్రభుత్వం కృతనిశ్చయంతో  ఉందని మనవిచేస్తు,  ఏది ఏమైనా  సమగ్రమైన వ్యవసాయ

విధానాన్ని , మా ప్రాధాన్యాన్ని, ఖచ్చితంగా అమలు పరచాలి, ఫలితాలు తీసుకుని రావాలి, రైతిలకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలి, రైతు రాజ్యం రావాలనే సంకల్పం ఉంది . ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో అగ్రికల్చర్ మిషన్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు మానీటర్ చేయడం , మా విధానాలు, మా పద్ధతులు , రైతు శ్రేయస్సు మా ధ్యేయంగా ఉంటూ ఇక్కడివైపు నుండి పనిచేస్తామని దానికి మీరంతా సహకరించాలని కోరుతున్నాను .

మిస్టర్ స్పీకర్ : సమస్య ప్రాధాన్యాన్ని బట్టి ఇప్పటికి 1.. 30 అయింది . ఈ హౌస్‌ను 2 . 15 వరకు కొనసాగించుతాను . The issue related to the statement has been closed. Now, the Leader of the Opposition want to protest. Let him register the protest.

శ్రీ ఎన్ చంద్రాబాబు నాయుడు : అధ్యక్షా, మేము చాలా అడిగాము . హౌస్‌లో చాలామంది రూలింగ్ బెంచెస్‌తో సహా కొన్ని అడిగారు . వాటికి సొల్యూషన్ చెప్పలేదు . 12 పేజీల స్టేట్‌మెంట్ ఇచ్చారు . ఉచిత కరంటు, వ్యవసాయ పంపుసెట్లకు బకాయి రద్దు తప్ప కొత్తగా ఇందులో ఏమీ లేదు . తెలుగుదేశం ప్రభుత్వం ఏదైతే చేశామో అదే రిపీట్ చేశారు . అందులో నుండి కొన్ని తీసివేశారు తప్ప మీరు చేసింది ఏమీ లేదు . అవసరం అయితే ఎన్ని గంటలయినా చర్చ చేయడానికి మేము సిద్ధంగా వున్నాము . ఇందులో ఏమీ లేదు . వర్షాభావ ప్రాంతాలలో మేధోమథనం అనే ప్రత్యేక పథకం పోయిన సంవత్సరం ప్రారంభించాము . రైతుల ఆత్మహత్యల గురించి చెప్పారు . 486 జరిగితే లెక్కలు తప్పు చెబుతున్నారు . మీరు చెప్పేది ఒకటి చేసేది ఒకటి కనిపిస్తున్నది . ప్రొడక్టివిటీ విషయంలో 5 శాతం పెంచుతామని అన్నారు . పోయినసారి చూస్తే మీరు వూరూరా పోయి నాగార్జున సాగర్‌లో నీళ్లున్నా ఈ ప్రభుత్వం వదలడంలేదని చెప్పారు . ఈ రోజు మీరు ఏమి చేస్తున్నారు ? కృష్ణా డెల్టాకు నీరు వదలలేము అని చెబుతున్నారు . ఇవన్నీ అర్థం చేసుకోవాలి . ఈ రోజు నీళ్లు లేకపోతే వర్షాలు రాలేదు . ఆ రోజు నీళ్లు ఇవ్వకపోతే రిజర్వాయర్లలో నీళ్లు ఉండి ఇవ్వడంలేదని మీరు చెప్పే ప్రయత్నం చేశారు . ఈ విషయం ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది . మొత్తం ఇక్కడ మీరు చెప్పింది చూస్తే .......

( ఇంటరప్షన్ )

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్ కూర్చోండి దయచేసి . ప్లజ్ కూర్చోండి .

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : మేము సబ్సిడీ సీడ్ ఏదయితే ఇచ్చామో, మీరు ఇవ్వడంలేదు . ఈ రోజు పెస్టిసైడ్స్ ఈ స్టేట్‌మెంట్ చూస్తే, గవర్నమెంట్ ఆఫ్ ఇండియాను అడిగాము, నాబార్డును అడిగాము, ఆర్ .బి.ఐని అడిగాము అని చెప్పారు తప్ప మీరేమి చేస్తున్నారు అందులో స్పష్టంగా చెప్పలేకపోయారు . ఈ రోజు టార్గెట్ మీరు చూస్తే .........

( ఇంటరప్షన్ )

మిస్టర్ స్పీకర్ : చంద్రబాబు నాయుడుగారూ, మీ ప్రొటెస్ట్ చెప్పండి . ప్లీజ్ కూర్చోండి, వరదరాజులు రెడ్డిగారూ, దయచేసి కూర్చోండి . ఆయన ప్రొటెస్ట్ చెబుతున్నారు .

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : ప్రొటెస్ట్ చేసే అవకాశం లేదా ? చెప్పక్కరలేదా ? నేను మాట్లాడనప్పుడు బయటవాళ్లు చెబుతున్నారు . నేను మాట్లాడినప్పుడంతా బయట మీవి కూడా వస్తున్నాయి . నన్ను కంట్రోల్ చేయాలని చూస్తున్నారు . ఇది

మీకు మంచిది కాదు . ప్రొటెస్ట్ చేసే పరిస్థితి లేకపోతే చెప్పండి . నేను గమ్మున కూర్చుంటాను . ప్రతిరోజూ వచ్చి కూర్చుని వెళుతుంటాను .

**మ.2.20**

( ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం )

ఈహౌజ్ కొంతమందికే మొనాపలీ కాదు, అది గుర్తు పెట్టుకోవాలి. రూలింగ్ పార్టీ చెప్పిందే వినడానికి మేము ఇక్కడ లేము. మా వ్యూస్ కూడా ఇక్కడ చెప్పవలసిన అవసరం వుంది. ప్రజా సమస్యలకు స్పందించవలసిన అవసరం వుంది. అంతే కాని, మీరే మాట్లాడుతూ మమ్మల్ని కూర్చోమంటే చాలా కష్టం.

MR. SPEAKER : Let me clarify the thing. ఈ సమస్య ప్రాధాన్యత బట్టి నిన్న ఎడ్జర్నమెంట్ మోషన్స్ వచ్చాయి. As directed by me the Government has come forward to give a statement. Even though clarifications are not allowed on a Statement, keeping in view the mood of the House, I have relaxed the same by allowing the Members to seek clarifications from the Minister. ఇప్పుడు సమయం 2.30 అవుతోంది. మినిస్టర్ గారు రిప్లయ్ ఇచ్చారు. ఇటు వైపు నుంచి, అటు వైపు నుంచి అడగవలసినవి ఇఅడిగారు. గవర్నమెంట్ వైపు నుంచి ఎంతవరకూ క్లారిఫై చేయాలో అంతవరకూ క్లారిఫై చేసారు. చెప్పిన తరువాత మీరు ప్రొటెస్ట్ చేస్తామని అన్నారు. ప్రొటెస్ట్ చేసేటపుడు పూర్తిగా డిటెయిల్స్‌లోకి పోకుండా స్పెసిఫిక్‌గా 1, 2 ఐటెమ్స్ చెప్పి ప్రొటెస్ట్ చేయడమనేది, that is the procedure.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, మీ ద్వారా మళ్లీ అగ్రికల్చర్ మినిస్టర్ గారిని, ముఖ్యమంత్రి గారినీ కోరుతున్నాను. నిన్న డెట్ రిలీఫ్ యాక్ట్‌ను తీసుకొచ్చారు. 6 నెలలు మారటోరియం ఇచ్చారు. ఇదే గవర్నమెంట్ 16-6-2004 నాడు ... co-operation and recovery of overdues from willful defaulters ... అని ఒక జి.ఒ. ఇస్యూ చేసారు. అందులో చూస్తే .. borrowers with substandard income from agricultural and non-agricultural sources.. అని వ్రాసి, 5, 6 క్యాటగిరీస్ పెట్టి ఒక జి.ఒ. ఇస్యూ చేసారు. ఆ జి.ఒ.లో ...after careful consideration, the government....

( ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం )

ఈ జి.ఒ.ను విత్‌డ్రా చేయమని డిమాండ్ చేస్తున్నాను. మరి నేను చెప్పకపోతే ఏ జి.ఒ. విత్‌డ్రా చేస్తారు? ఇదే హౌజ్‌లో అందరు అపోజిషన్ లీడర్స్‌మి వున్నాము. నిన్ననే బిల్ పెట్టారు. ఎవరైతే మనీ లెండర్స్ వున్నారో, వారికందరికీ 6 నెలలు మారిటోరియమ్ విధించారు. ఇదే ప్రభుత్వం 16-6-2004నాడు, అంటే 4 రోజుల క్రితం ఒక జి.ఒ.ను ఇస్యూ చేసి, కోపరేటివ్ బ్యాంకుల నుంచి తీసుకున్న డబ్బులు కట్టని వారిపై లీగల్ యాక్షన్ తీసుకోమని చెప్పారంటే దానికి అర్థమేమి చెబుతారని అడుగుతున్నాను. అందుకని, మొసలి కన్నీరు కారిస్తే ప్రజలు నమ్మరు, వాస్తవాలు ఏమైతే వున్నాయో అవి ప్రజలలోకి వెళ్లాలి.

ముఖ్యమంత్రి గారికి తెలిసి చేసారో, తెలియకుండా చేసారో నాకు తెలియదు కాని, ఈ జి.ఒ. ద్వారా కోపరేటివ్ లోన్స్ ఫోర్సిబుల్ కలెక్షన్స్‌ను మీరు స్టాప్ చేస్తారా అని ముఖ్యమంత్రిగారిని నేను అడుగుతున్నాను. మీరు రైతులకు మేలు చేస్తామని అంటున్నారు. కాని జి.ఒ. ఇచ్చి రైతులను హెరాస్ చేయడం కరెక్ట్ కాదు. ఇటువంటి లీగల్ యాక్షన్ పెట్టి ........

MR. SPEAKER : I am sorry. మీరు క్లారిఫికేషన్స్ అన్నారు. క్లారిఫై చేసిన తరువాత ప్రొటెస్ట్ అన్నారు. ప్రొటెస్ట్ పేరుతో ఆల్‌రెడీ డిస్కస్ చేసిన సబ్జక్ట్‌ను గురించి మాట్లాడితే ఎట్లా ? The Government has already replied with a statement. మీరు ఫర్దర్‌గా రీ-ఇటరేట్ చేస్తే ఎట్లా ?

( ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం )

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : నేను స్పీచ్ ఇవ్వడం లేదు.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, ప్రభుత్వం వైపు నుంచి మేము ఏ కార్యక్రమాలు చేపట్టామో, ఏ రకంగా ఆదుకుంటామో చాలా వివరంగా చెప్పాము.

( శ్రీ ఇ.దయాకర రావుచే తీవ్ర అంతరాయం )

MR. SPEAKER : The Legislative Affairs Minister wants to say something. Let him allow to do so.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, చాలా వివరాలతో కూడిన రిపోర్ట్ ఇవ్వడం జరిగింది. 12 పేజీల స్టేట్‌మెంట్ ఇచ్చారని కొంతమందికి ఆగ్రహం కూడా వచ్చింది. క్లారిఫికేషన్లు అడిగితే, లేకపోతే సలహాలు ఇస్తే మాకు సాధ్యమైనవి అమలు చేస్తామని చెప్పాము.

( శ్రీ ఇ.దయాకర రావుచే తీవ్ర అంతరాయం )

MR. SPEAKER : Dayakara Rao garu, kindly resume your seat.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, పద్ధతి మార్చుకోకపోతే కష్టం. కోపరేటివ్ లోన్స్ గురించి చెబుతూ ఫోర్స్‌బుల్ కలెక్షన్స్ చేస్తున్నారని అన్నారు. ఇందాక జరిగిన ప్రసంగం మొత్తం ఒకసారి గుర్తుకు తెచ్చుకోండి.

( తిరిగి అంతరాయం )

ఏదైనా ఒక మంచి మాట చెబుదామంటే కూడా వినే ఓపిక లేదు. రాజేశ్వర రావు గారూ, దయచేసి వారు ఏమి చేస్తున్నారో చూడండి. 'ఇట్లా, అట్లా' అంటున్నారు. మంచో, చెడ్డో ప్రజలు ఒక తీర్పు ఇచ్చారు, నూతన ప్రభుత్వం ఏర్పడింది. దానిని గురించి ఆలోచించి, ఈ సభను సక్రమంగా జరుపుకుని, దయచేసి ఈ ప్రభుత్వానికి సలహాలు ఇచ్చే, లేకపోతే సలహాలు ఇవ్వకుండా ఊరుకుని 4 రోజులు ఆగాక ఒక తప్పు చేస్తే విమర్శించే సంపూర్ణమైన హక్కు మీకు వుంటుంది. ఇంకా మొదటి అడుగు కూడా గడపలో పెట్టకుండానే ....

( తిరిగి అంతరాయం )

కొంతమందికి ఏదో రుగ్మతలు వున్నట్లుగా వుంది. ఆ రుగ్మతలకు మందు వుండాలి. ఈ రుగ్మతలు పోవడానికి మీరు మందు వేయకపోతే సభ సజావుగా జరగదు. రన్నింగ్ కామెంటరీ పోవాలి. ప్రతి మాటకూ రన్నింగ్ కామెంటరీ అలవాటైపోయింది.

శ్రీ ఇ.దయాకర రావు : ఒక ప్రతిపక్ష నాయకుడు మాట్లాడితే మీరు ఎట్లా బిహేవ్ చేసారు ?

శ్రీ కె.రోశయ్య : నేను ఉపన్యాసం చేయడానికి లేవలేదు. దేవేందర్ గౌడ్ గారు చాలా వివరాలు చెప్పారు. మేము ఓర్పుగా విన్నాము. ప్రతిపక్ష నాయకులు కూడా గత ప్రభుత్వం చేసిన కార్యక్రమాలనే చేస్తున్నారు తప్ప మీరు ఏమీ చేయలేదని అన్నారు. మంచి కార్యక్రమాలు మీరు చేసినవి మేము చేస్తే తప్పేముంది ? మీరు చేసిన మంచి కార్యక్రమాలను మమ్మల్ని చేయవద్దంటారా ? అది కాదు కదా. మేము చేయగలిగినవి చేసాము. మీ సలహాలు ఏమైనా వుంటే విని, తప్పనిసరిగా వాటి గురించి కూడా ఆలోచిస్తాము.

కేంద్ర ప్రభుత్వాన్ని అడిగాము, నాబార్డ్‌ను అడిగాము అంటే అడక్కుండా తాళాలు మన దగ్గర వున్నాయా ? నాబార్డ్ దగ్గరకు వెళ్లాము, వారికి నచ్చచెప్పడానికి ప్రయత్నం చేసాము. కేంద్రంలో వుండే ఫైనాన్స్ మినిస్టర్‌గారి దగ్గరకు వెళ్లాము. అధ్యక్షా, ఇంత కృషి చేయబట్టే ఈ ప్రభుత్వం కొద్ది రోజులలోనే ముంబయ్‌లోని నాబార్డ్ వారికి కాని, ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి గారికి కాని, ప్రధాన మంత్రి గారికి గాని చెప్పిన కారణంగా కోపరేటివ్ సెక్టార్‌లో వుండే బ్యాంకులకు, నేషనలైజ్డ్ బ్యాంకులకు కూడా, ఆంధ్ర ప్రదేశ్‌లో వుండే ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని వసూళ్ల కోసం వత్తిడి చేయవద్దని సలహాలు చెప్పిన పరిస్థితి వచ్చింది. ఇది అడగకపోతే వస్తుందా ? అందుచేత దయచేసి అర్థం చేసుకోండి. ఇప్పటికే చాలా సమయం తీసుకున్నాము. ఈ విషయాన్ని ఇంతటితో ముగించమని కోరుతున్నాను.

MR. SPEAKER : Chandrababu Naidu gau, still you want to say something. ప్రొటెస్ట్ అనేటటువంటిది చాలా బ్రీఫ్‌గా వుంటుంది, మీకు బాగా తెలుసు.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : రోశయ్య గారు ఇప్పుడే 15 నిమిషాలు మాట్లాడారు. ఆయన సహజ ధోరణిలో ఉపన్యాసం ఇచ్చారు. నేను ఎందుకు ప్రొటెస్ట్ చేస్తున్నానో చెప్పకపోతే ఎట్లా ? నేను పట్టుదలగా కొన్ని డిమాండ్లను రీ-ఇటరేట్ చేస్తున్నాను. నిన్ననే ఈ హౌజ్‌లో మనీ లెండర్స్ యొక్క మారిటోరియమ్ 6 నెలల పాటు పోస్ట్‌పోన్ చేస్తూ ఒక బిల్ పాస్ చేసాము. మీరు చాలా ఉదారంగా ముందుకు వచ్చారు, అందరం ఒప్పుకున్నాము. కోపరేటివ్ బ్యాంకులు, కమర్షియల్ బ్యాంకులను కూడా ఇందులో ఇన్‌క్లూడ్ చేయమని అన్నాము, కాని అది ఇన్‌క్లూడ్ చేయలేదు.

అందుకు కాంట్రారీగా 16-6-2004 నాడు మీరు ఒక జి.ఒ. ఇష్యూ చేసారు. అందులో డిఫాల్టర్స్ మీద లీగల్ యాక్షన్ తీసుకోమని అన్నారు. ఈ విధంగా మీరు చేసినపుడు దాని పర్యవసానం ఏ విధంగా వుంటుందో మీరు ఆలోచించుకోవలసిన అవసరం వుంది. విల్‌ఫుల్ డిఫాల్టర్స్ అని పేరు పెట్టి ... borrowers with sub-standard income from agricultural and non-agricultural sources.... అనే నెపం పెట్టారు. ఫీల్డ్‌లో బలవంతపు వసూళ్లు జరుగుతున్నాయి. మీరు చెప్పేదానికీ, చేసేదానికీ పొంతన కుదరడంలేదు. అందుచేత ఈ జి.ఒ.ను క్యాన్సిల్ చేయమని కోరుతున్నాను. మీకు ఒక కాపీ పంపిస్తున్నాను. అదే మాదిరిగా రైతులు చాలా కష్టాలలో వున్నారు. విత్తనాలు లేవు. పోయినసారి మేము 50 శాతం సబ్సిడీతో విత్తనాలను ఇచ్చాము. ఈ రోజు మళ్లీ మిమ్మల్ని కోరుతున్నాను. రైతులకు 50 శాతం సబ్సిడీతో విత్తనాలను ఇవ్వండి.
మ.2.30

రైతులు ఖర్చు పెట్టే పరిస్థితిలో లేరు. విత్తనాలు లేకుంటే ప్రమాదం వస్తుంది. ఈ రోజు రాష్ట్రంలో విత్తనాల కొరతపైన కడప, ఇతర జిల్లాల్లో రైతుల ఆందోళన జరుగుతోంది. వెంటనే డిసీషన్ తీసుకొని 50 శాతం సబ్సిడీతో విత్తనాలు సరఫరా చేస్తారా? ఇది నేను చెప్పడం కాదు. వారు వారి ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టారు బ్యాంకులు, సహకార సంఘాల ద్వారా తీసుకొన్న రుణాలపై 6 శాతం వడ్డీ మాఫీ చేస్తామని, మూడు శాతం వడ్డీ ఇస్తామని వారి నాయకులు, ముఖ్యమంత్రి చెప్పారు. అందుకుగాను తమ ద్వారా డిమాండ్ చేసేదేమంటే, 3 శాతం వడ్డీ రేటుకు డబ్బులు ఇస్తారా?

ఆత్మహత్యలు జరుగుతున్నాయని ముఖ్యమంత్రిగారన్నారు. ఈ రోజు నుండి ఒక్కఆత్మహత్య కూడా జరగడానికి వీలులేదని ముఖ్యమంత్రి శాసనం చేశారు. ఆ రోజు నుండే ఆత్మహత్యలు పెరిగాయి. ఈ రోజు విత్తనాలు, రుణాలు లేకుండా ఇంకే ప్రమాదం వస్తుందో. ఆల్టర్నేటివ్ రుణాల క్రింద రైతుకు ఒక్కో లక్ష రూపాయలు ఇవ్వమనండి. వారు ఎన్నో సార్లు చెప్పారు. స్పెషల్ ప్యాకేజ్ క్రింద కేంద్రానికి వెళ్లారు. ఈ రోజు రాష్ట్రంలో రైతాంగం అవసరం అన్నారు. కేంద్రంలో ఉండే వారి ప్రభుత్వాన్ని ఒప్పించి స్పెషల్ ప్యాకేజ్ రైతుల కోసం తీసుకురమ్మనండి. మేము అభినందిస్తాము. గ్రామాన్ని యూనిట్‌గా పెట్టి ఆ విధంగా చేసే అవకాశం ఉంది...

MR. SPEAKER: It is over. This is not the way. This is nothing but misusing the mike. Please register your protest.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: వారు కూడా అలాగే మాట్లాడారు.ఇప్పుడిది అబ్జక్షనబులా?
మిస్టర్ స్పీకర్: మీరు ప్రొటెస్ట్ చేయాలంటే మళ్లీ అన్నీ మాట్లాడితే ఎలా? ఆల్‌రెడి పాయింట్స్ వారు చెప్పారు.

శ్రీ నాగం జనార్ధనరెడ్డి: ప్రొటెస్ట్ చేయడానికి కూడా అవకాశం ఇవ్వరా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: ఇది సభా సాంప్రదాయం. అపోజిషన్ పార్టీగా ప్రొటెస్ట్ చేస్తున్నాము. హౌస్‌లోబాధను ఎక్స్‌ప్రెస్ చేయకుంటే ఎలా? మీరు కూడా సభలో ఉన్నారు. ఎన్నోసార్లు మాట్లాడారు.

మిస్టర్ స్పీకర్: ఇది మాట్లాడే పద్ధతి కాదు. ఒక్క నిమిషం నన్ను మాట్లాడనివ్వండి. ప్రొటెస్ట్ అనే దాని గురించి పద్ధతులు ఉంటాయి.

( అంతరాయం )

You cannot challenge the chair. Please sit down. (Addressing Sri Y. Ramakrishnudu) Please enlighten the House about the procedure for registering protest.

( అంతరాయం )

మీరు ఎన్నోసార్లు సభలో చూశారుకదా.

శ్రీ వై. రామకృష్ణుడు: ప్రజాస్వామ్య వ్యవస్థలో , పార్లమెంటరీ వ్యవస్థలో ప్రతి ఒక్కరికి ప్రొటెస్ట్ చేయడానికి ఉంది. ప్రతిపక్షపార్టీలు చేస్తారు. గత ప్రిసిడెంట్స్ చూసినట్లయితే, అప్పుడు తమరు కూడా సభలో ఉన్నారు. రాజశేఖరరెడ్డిగారు ఆ

రోజున ప్రొటెస్ట్ చేస్తూ ఒక లిస్ట్ ఇందుకు నిరసనగా, ఇందుకు నిరసనగా, ఇందుకు నిరసనగాఅని ఇంచుమించు అరగంట ప్రొటెస్ట్ చేసిన సంధర్భాలు ఉన్నాయి. కాబట్టి ప్రొటెస్ట్ చేసేటప్పుడు మా డిమాండ్స్ చెప్పి ప్రభుత్వం ఒప్పుకోవడం లేదు కాబట్టి మేము ప్రొటెస్ట్ చేస్తున్నామని ప్రొటెస్ట్ చేస్తారు. చెప్పవలసిన బాధ్యత మా మీద ఉంది. మేం కంటిన్యూ చేస్తాము. మేము నిమిషం లోపల ప్రొటెస్ట్ చేస్తాము.

మిస్టర్ స్పీకర్ః మీరు మీ పార్టీ తరఫున చెప్పారు. వారి వారి పార్టీల నుండి చెప్పారు. నిరసన తెలపాలంటే చెప్పిందే చెబితే సమయం అవుతుంది కాబట్టి జిస్ట్ ఒక్కటే చెప్పండి, అంతా కాదు. బ్రీఫ్‌గా చెప్పండి, రిపీట్ చేయవద్దు, లీడర్ ఆఫ్‌ది అపోజిషన్ మాట్లాడండి....

SRI N. KIRAN KUMAR REDDY: He has been Chief Minister for about nine years. He is here for over nine years. It is very unfortunate that in his protest he is asking, requesting and seeking clarifications క్లారిఫై చేయండి, రిక్వెస్ట్ చేయండి, సజెస్ట్ చేయండి, మిమ్ములను అడుగుతున్నాను అంటే ఏమడుగుతున్నారు? ఇది ప్రొటెస్టా? There is a way of expressing protest. Let him protest and let him do it in the right way. He cannot ask clarifications while expressing protest. I request him to follow the rule.

MR. SPEAKER: It has been well clarified. The "protest" has been well defined. Now, kindly register your protest.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః ప్రొటెస్ట్ చేసే ముందు తమ దృష్టికి ఈవిషయాలు తీసుకురాదలచాను. నేను హౌజ్‌కి కొత్త కాదు. 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నాను. ఇప్పటి ముఖ్యమంత్రి అప్పుడు అపోజిషన్ లీడర్‌గా ఉన్నారు. గంటల తరబడి క్లారిఫికేషన్స్ అడిగి, అడిగి మేము గంటల తరబడి చెప్పిన తరువాత చివర్లో ప్రొటెస్ట్ చేసేవారు. ఇప్పుడు తప్పా? ఒక్క నిమిషంలో ప్రొటెస్ట్ చేయాలంటే ఎలా? ఏమి ప్రొటెస్ట్ చేయాలో వారినే రాసిచ్చి ప్రొటెస్ట్ చేయమంటే బాగుంటుంది. దయచేసి అర్థం చేసుకోవాలి. ప్రజాస్వామ్యంలో ఎవరి గొంతులూ ఎవరూ నొక్కలేము. అది కరెక్ట్‌అప్రోచ్ కాదు. వారు చెప్పిన పాయింట్లన్నీ చేయాలి, ఎందుకు చేయలేదని అడిగే అవకాశం లేకుండా ఉంది. మేము అధికారంలో 16,17 సంవత్సరాలు ఉన్నాము. వారు 5 సంవత్సరాలు ఉన్నారు. మళ్లీ వచ్చారు. ఇవన్నీ చూస్తున్నాము. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి హక్కు ఉంది. వారది గుర్తు పెట్టుకోవలసిన అవసరం ఉంది. ఆక్వా కల్చర్‌కి ఫ్రీ పవర్ ఇవ్వము అన్నారు. విత్తనాలకు 50 శాతం సబ్సిడీ ఇవ్వనందుకు , కావలసిన విత్తనాలు అవైలబుల్‌గా లేనందుకు మూడు శాతం వడ్డీ చెప్పి ఇంతవరకూ నిర్ణయం తీసుకోకుండా రైతులకు అధోగతి పట్టించినందుకు, ఆల్టర్నేటివ్ క్రెడిట్ లేకుండా చేసినందుకు, రైతుల కోసం స్పెషల్ ప్యాకేజ్ లేనందుకు, ఆక్వా కల్చర్‌కి ఫ్రీ పవర్ ఇస్తామని ఇంకా నిర్ణయం తీసుకోనందుకు , ఈ విధమయిన రైతుల ఇబ్బందులను కనీసం ప్రాక్టికల్‌గా ఆలోచించే విధంగా లేరు. వారి పార్టీ మాటలు చెప్పి ప్రజలను మోసం చేసి ఈ రోజు అధికారంలోకి వచ్చిన తరువాత ఈ నిర్ణయాలు ఉన్నాయి. తెలుగుదేశం పార్టీలో ఆ రోజు చేసినవి కూడా సరిగ్గా చేయలేకపోతున్నారు. వారు వ్యవసాయ రంగాన్ని బాగు చేస్తే మనస్ఫూర్తిగా సంతోషిస్తాము. వ్యవసాయ రంగాన్ని అగమ్యగోచరంలో పడేసి లేని పోని సమస్యలను సృష్టించే పరిస్థితిలో ఉన్నారు. ఆ విధంగా ఖరీఫ్ సీజన్‌లో రైతులను ఇబ్బందుకులకు గురి చేసిన ఈ ప్రభుత్వం, వారిన గుర్తించనందుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ వాకౌట్ చేస్తున్నది.

( గౌరవ తెలుగుదేశం పార్టీ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు.)

MR. SPEAKER: That is not the way.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: నిజంగా నిరసన నిర్మాణాత్మకంగా ఉంటుందని ఆశించాను. పూర్తి డొల్లతనం కనిపించింది. వారిలో భయం, బాధ కనబడుతోంది ప్రభుత్వం మంచి పేరు తెచ్చుకుంటుంది, రైతాంగం మీద ఏ విధంగా బురద చల్లాలనే మాట స్పృశించింది తప్ప ఇంకోటి లేదు. వారేమన్నారంటే, టిడిపి వారడిగారు, కాంగ్రెస్‌వారడిగారు అనడం కాదు. మా సమాధానం మా ప్రభుత్వ విదానపరంగా ఉంటుంది. ఎవరో ఏదో అడిగారని దానిలో మార్పు ఉండదు. మా విధానాలు వారు కొనసాగిస్తున్నారని వారు చెప్పారు. మరి అలా అయితే ఇంకెందుకు బాధ . మళ్లీ వారే మాట్లాడుతూ, మా విధానాలు సరిగ్గా కొనసాగించడం లేదన్నారు. అసలు మాకు వారు మాట్లాడేది అర్ధం కావడం లేదు. అట్టర్ కన్‌ఫ్యూజన్‌గా ఉంది. కృష్ణా వాటర్ క్రింద అడిగారు. ఆ రోజు వర్షాలు లేవన్నాము. ఈనాడు అదే మాట మాట్లాడుతున్నారు. ఆ రోజు వారి ముఖ్యమంత్రి వెళ్లి కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడారు. మంత్రిగారిని కూడా పంపించారు. వారు ఊరికే ఉన్నారు. కానీ ఆ నాడు మా పి.సి.సి ప్రెసిడెంట్, సి..ఎల్.పి నాయకులు కూడా మేము అధికారంలో లేకపోయినా కూడా కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడడం జరిగింది. ఈనాడు ముఖ్యమంత్రి నేరుగా వారితో మాట్లాడడానికి వెళ్లారు. ఈనాడు ప్రజలు అర్ధం చేసుకోవలసిన అవసరం ఉంది. ఏ విధంగా ఫెయిల్ అయ్యిందో ఒక్క ఉదాహరణ చెబుతాను. ఇంతకు ముందు వారు మాట్లాడారు. పోయిన సంవత్సరం పరపతికి రు.9,667 కోట్లు అప్పులు ఇస్తామని చెప్పి, రు.7,900 కోట్లు అంటే is is not failure.

మ. 2.40

11,205 కోట్లు ఇప్పించాలని మేము నిర్దేశించాము. దానికి మేము అన్ని విధాల చర్యలు తీసుకొంటున్నాము. మానిటరింగ్ చేస్తున్నాము. ప్రత్యేకమైన స్క్వాడ్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. జి.ఓ. కి సంబంధించి వారు చెప్పారు. మేము దీని విషయమై స్పష్టంగా క్యాబినెట్‌లో చర్చించడం జరిగింది. నాన్ డ్రౌట్ ఏరియాల్లో , విల్‌ఫుల్ డిఫాల్టర్స్ ఎవరైతే ఉన్నారో అక్కడ వారి నుండి వసూలు చేయడం తప్పా. Can they dare to say that? willful defaultersని ప్రోత్సహించడానికి వారు సిద్ధంగా ఉన్నారా? కాదు. ఇబ్బందుల్లో ఉన్న ఏ రైతుని ఇబ్బంది పెట్టి బలవంతం చేసే పరిస్థితి లేదు. ఎవరైతే చెల్లించడానికి సిద్ధంగా ఉన్నారో అటువంటి చోట జి.ఓ. యింప్లిమెంట్ అవుతుంది. Required seed లేదన్నారు. ఎక్కడ లేదో చెప్పమనండి. అవసరం ఉన్నంత సీడ్ ఉంది. ఖచ్చితంగా ఇస్తాము. గత ప్రభుత్వ వైఫల్యం వల్ల అన్ని సీడ్స్‌కి సబ్సిడీ ఇవ్వలేము. ఎందుకంటే, they slept over the matter. మేము అధికారంలోకి వచ్చిన ఈ 30 రోజుల్లో చాలా వరకు సేల్స్ పాయింట్స్‌కి ఖచ్చితంగా పోవడం జరిగింది. ఇది గమనించాలి. మూడు శాతం ఇంట్రస్ట్‌కి ఇవ్వడం జరుగుతోంది. ఆత్మ హత్యల గురించి చాలా పరేషాన్ అవుతున్నారు. అందరికి ఇవ్వమంటున్నారు. వీరికి విధానం ఏమి ఉందని అడుగుతున్నాను. నిన్న ఏమి మాట్లాడారు, నేడు ఏమి మాట్లాడుతున్నారు. రైతుల ఆత్మహత్యల విషయంలో నిన్న, నేడు మా స్టాండ్ ఒకటే we will continue to do so. Alternative loans గురించి చెప్పారు. ముఖ్యమంత్రి గారు తీసుకొన్న అనేక నిర్ణయాలు, బొంబాయి పోర్టల్ ద్వారా గానీ, ఢిల్లీ పోర్టల్ ద్వారా గానీ, నాబార్డు, ఆర్.బి.ఐ., గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అనేక నిర్ణయాలు తీసుకొంటున్నారు. ఏదేమైనప్పటికి, కాంగ్రె స్ ప్రభుత్వం రైతుల శ్రేయస్సుకి, ఖరీఫ్‌లో మంచి పంటలు తీసుకోడానికి కావాల్సిన అన్ని ఏర్పాట్లు ఈ ప్రభుత్వం సమర్ధవంతముగా చర్యలు తీసుకొని రైతు వెంట నిలబడుతందని తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు నోముల నర్సింహయ్య గారు ఇంతకు ముందు సభలో లేరు. **' అగ్రికల్చర్ మిషన్'** ని ముఖ్యమంత్రి గారి అధ్యక్షతన ఏర్పాటు చేస్తున్నాము. మాకు ఒక విజన్ ఉంది. This is the top priority. ఎవరూ దీనిని శంకించాల్సిన అవసరం లేదని తెలియజేస్తున్నాను.

MR. SPEAKER: The House is adjourned to meet again at 8.30 a.m., tomorrow the 23rd June, 2004.

(Then the House adjourned at 2.43 p.m., to meet again at 8.30 a.m., tomorrow i.e., Wednesday, the 23rd June, 2004.)